గుంటూరు జిల్లా

# గ్రామ కైఫియ్యత్తులు

Volume : III

సంపాదకులు :

డా॥ వి.వి. కృష్ణశాస్త్రి



cI

ఆంధ్రప్రదేశ్ రాజ్య అభిలేఖాగారము - రెగ్యులర్ మోనోగ్రాఫ్

# గ్రామ కైఫియ్యత్తులు

## గుంటూరు జిల్లా

**మూడవ భాగము**


సంపాదకులు

**డా॥ వి. వి. కృష్ణశాస్త్రి,** యమ్.ఎ., పి.హెచ్.డి.

డైరెక్టరు

ఉప సంపాదకులు

**శ్రీ అన్వర్థుల్‌హక్,** ఆర్కాయిస్టు

**శ్రీ ఈమని హనుమశాస్త్రి,** ఆర్కాయిస్టు

**శ్రీ అక్కిదాస్ జాన్,** ఆర్కాయిస్టు



ఆంధ్రప్రదేశ్ రాజ్య అభిలేఖాగారము

తారనాక, హైదరాబాదు – 500 007.

1990


Rs - 235

# గ్రామ కైఫియ్యత్తులు

గుంటూరు జిల్లా (నాలుగవ భాగము)

ప్రథమ ముద్రణ : మార్చి, 1990
ప్రతులు : 200

ద్వితీయ ముద్రణ : ఏప్రిల్, 2010
ప్రతులు : 200

కాపీరైటు :

ఆంధ్రప్రదేశ్ రాజ్య అభిలేఖాగారము

తార్నాక, హైదరాబాద్ - 500 007.

ముద్రణ : మందాకినీ ప్రింటర్స్, రాంనగర్, హైద్రాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 048.

# విషయసూచిక


| | | పేజీ నంబరు |
|---|---|---|
| 1. | అప్పాపురం కథ | 1 |
| 2. | అప్పాపురం | 4 |
| 3. | అప్పాపురం | 6 |
| 4. | ఆరిమండ్ద | 9 |
| 5. | కట్టెంపూడి కథ | 12 |
| 6. | కసువుకుర్రు | 14 |
| 7. | కాట్రపాడు | 17 |
| 8. | కొండ్ద పాటూరు | 19 |
| 9. | కొమ్మూరు | 25 |
| 10. | కొలిఁమలంక | 31 |
| 11. | గరికెపాడు | 36 |
| 12. | జూపూడి | 39 |
| 13. | దండమూడి | 41 |
| 14. | దండ్దమూడి | 44 |
| 15. | పొన్నూరు | 47 |
| 16. | దొప్పలపూడి | 49 |
| 17. | నిడుబ్రోలు | 52 |
| 18. | పొంన్నూరు | 57 |
| 19. | పచ్చల తాడిపర్రు | 67 |
| 20. | పూసులూరు | 72 |
| 21. | పెదనందిపాడు | 78 |
| 22. | బ్రాంహ్మణకోడూరు | 81 |
| 23. | మన్నవ | 86 |
| 24. | మామిళ్ళపల్లి | 91 |
| 25. | మునిపల్లె | 93 |
| 26. | ముల్లుకుదురు | 97 |
| 27. | రేటూరి కథ | 100 |
| 28. | వల్లూరు | 105 |

| | | |
|---|---|---|
| 29. | వల్లూరు | 106 |
| 30. | అప్పికట్ల కయిఫియ్యతు | 113 |
| 31. | అల్లూరి కయిఫియ్యతు | 117 |
| 32. | గుడిపూడి | 122 |
| 33. | చంద్దవోలు | 127 |
| 34. | చుండూరు కైఫియ్యతు | 136 |
| 35. | నరసయపాలెం | 142 |
| 36. | పూండ్ల కథ | 145 |
| 37. | బాపట్ల | 147 |
| 38. | బుద్దాం | 159 |
| 39. | అంగలూరు కైఫియతు | 161 |
| 40. | అగ్నిగుండాల కైఫియతు | 162 |
| 41. | కల్లూరు | 164 |
| 42. | కనుమర్లపూడి కైఫియతు | 167 |
| 43. | కొచ్చెఱ కయిఫియ్యతు | 169 |
| 44. | గండి గనుమల కైఫియతు | 171 |
| 45. | గుంటుపల్లె కైఫియతు | 172 |
| 46. | గుంట్లపల్లి, గంగుపల్లి, జాలకల్లు యొక్క కైఫియతు | 181 |
| 47. | బొల్లాపల్లి కైఫియతు | 182 |
| 48. | జంగ్గాల కైఫియతు | 183 |
| 49. | జంగ్గాలపల్లె | 185 |
| 50. | యీపూరు కైఫియతు | 187 |
| 51. | రామలాపురం కైఫియ్యతు | 190 |
| 52. | వడ్డెంగుంట్ల, పేరూరిపాడు, నాయునిపాలెం, కనుమలచెర్వు గ్రామాదుల కైఫియతు | 191 |
| 53. | వితంరాజుపల్లె | 193 |
| 54. | శానంపూడి కైఫియ్యతు | 195 |
| 55. | శావల్యాపురం కైఫియతు | 197 |
| 56. | సరికొండపాలెం కైఫియతు | 199 |
| 57. | యింజినంపాడు | 201 |
| 58. | యినగర్తిపాడు | 202 |
| 59. | వొణుకుబాడు | 204 |
| 60. | చిన నందిపాడు కయిఫియ్యతు | 206 |
| 61. | పెద చర్కూరు | 207 |
| 62. | వేరూరు | 215 |
| 63. | భట్ల అన్నవరం | 220 |
| 64. | బొప్పూడి | 221 |

# 1. అప్పాపురం - కథ

కయిఫియ్యతు మౌజే అప్పాపురం పరగణె వినికొండ్డ రాజా మలార్రాజు వెంకట గుండ్డా రావు సరుదేశముఖు మంన్నెవారు సర్కారు మృతు ర్జా జాంన్నగరు.

యీ అప్పాపురాన్కి కరణాలు అయ్ని బ్రంహ్మాండం వారు ఈ గ్రామం యేర్పడ్క ముంద్దు రేటూరుకు పూర్వం గజపతి గణపతి గారి మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారి వల్లనుంచ్చింన్ని శాలీవాహనం ౧౦౬౭ శక (1145 AD) మంద్దు ప్రతిగ్రహించబడి నటువంటి కరిణీకపు మిరాశి కలవారు సదరహి గజపతి వారు. వీరి తరుణమంద్దు రెడ్లు అధికారం చేశ్ని తర్వాతను నరపతి శింహ్వాసనస్తుడయ్ని కృష్ణదేవ మహారాయలు పురహ గజపతి వారిని జయించ్చి శాలివాహనం ౧౪౩౭ శకం (1515 AD) లగాయతు రాజ్యం చేస్తూ వుండి తమ పట్టాన్కి మహాప్రధానులయ్ని తిమ్మర్సు గార్కి అగ్రహారం యివ్వవలస్ని వారై వినుకొండ్డ శీమలో చేర్ని రేటూరు పొలంలో కు ౨౦ మరిం న్ని కొండ్డ పాటూరి గ్రామం పొలంలో ౨౦ కొండ్డవీటి శీమలో చేర్ని కాకుమాని గ్రామంలో పొలం ౨౦ కుమ్మమూరి పోలంక్కు ౮ వెరసి ౬౮ కుచ్చళ్ళు పొలంము సదరహి గ్రామాదుల పొలంలో విడతీయించ్చి వేరే గ్రామం చేయించ్చి పొలిమేర హద్దులు నిర్ణయించ్చి ‹ · గ్రామాన్కి అప్పాపురం అని పేరు పెట్టి మొఖాసాగా యిచ్చినారు గన్కు తదారభ్యా అప్పాపురమని వాడికె వచ్చినది. సదరహి తిమ్మరుసు గారిని కృష్ణరాయులు అప్పా అని పిలిచేవారు గన్కు యేతంన్నిమిత్త్యం వల్లనుంచ్చిన్ని ప్రియం చేతను అప్పాపురమని అన్నారు.

శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు పడ్డె రెడ్డి కర్నాటక ప్రభుత్వములు జరిగిన తరువాత మజుకూరి మిరాశి దారుడయ్ని బ్రంహాండ్డం దివాకరుడు ప్రభాకరప్ప యిద్దరు అన్నదంమ్ములు యీ గ్రామంలో విష్ణు స్తలం కట్టించ్చి శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేశినారు. నారాయణాచార్లు అనే విప్రునుంణ్ని పూజించ్చడాన్కి నిర్ణయించ్చినిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలంద్దుకు కు ౧౫ భూమి యినాము యిప్పించ్చి అఖండ దీపారాధనకు గ్రామఖర్చులో జరిగేటట్టు చేశినారు.

యితని కొమారుడయ్ని పేర్రాజు శివాలయం కట్టించ్చి భీమలింగ స్వామి అనే లింగమూర్త్తిని ప్రతిష్ఠ చేశి అర్చన చేయడాన్కి అచ్చన అనే తపోధనుణ్ని నిర్ణయించ్చి నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగగలంద్దుకు కు ౧౦ భూమి యినాము యిప్పించ్చినారు.

శా ౧౫౦౨ శకం (1580 AD) లగాయతు మొగలాయి ప్రాబల్యమాయగన్కు దేశముఖ దేశపాండ్యా మొదలయ్ని బారాముతస్సద్ది హూదాలు నిర్ణయించ్చి అమీళ్ళ పరంగ్గా అమాని మామిలియ్యతు జరిగించినారు.

తాలూకా జమీదార్లకు తేరు గడలు చేశే యడల యీ పరగణా రాజామ్రాజు సూరంన్న గారి జమీందారిలో వచ్చె గన్క సూరంన్న గారు నీలాద్రి రాయనింగారు, సూరంన్న వెంక్కట నర్సారాయనింగ్గారు పెదగుండారాయనింగ్గారు ప్రభుత్వములు చేశ్ని తర్వాత పయిన వ్రాశ్ని వెంక్కట నర్సారాయనింగారి కొమారుడయ్ని రాజామ్రాజు వెంక్కట గుండ్డా రాయనింగ్గారు ప్రభుత్వం చేస్తూ వున్నారు

రిమాకుర్ గ్రామ గుడి కట్టు కుచ్చళ్ళు ౬౮

కిమ్ని హాలు

| | | |
|---|---|---|
| ౧ ౪ ౦ | గ్రామ కంఠం | |
| ౦ ౪ ౦ | మాలపల్లె | |
| ౪ఌ ౪ఌ ౨ (*) | చెరువులు ౮ కి | |
| ౧ | వూర చెరువు | |
| ౦ ౪ఌ ౬ (*) | చింత్తల కుంట్ట | |
| ౨ | దాసప్ప కుంట్ట తోటలు సమేతు | |
| ౦ ౪ఌ ౬ (*) | తిమ్మిశెట్టి కుంట్ట | |
| ౦ ౪ఌ ౬ (*) | నూతివారి కుంట్ట | |
| ౦ । - | పేన్నిర్దు చెరువు తోటలు | |
| ౦ ౪ఌ - | గొల్లవాని కుంట్ట | |
| ౦ ౪ఌ ౬ (*) | కుమ్మర కుంట్ట | |
| ౪ | రహదారి డొంక్కలు సముతు | |
| ౮ | చవుళ్ళు రెల్లు దబ్ర వగయిరా సంద్దు సంద్దుల వుంన్నది. | |
| ౮ । ౨ | యినాములు | |
| | ౨ । ౦ | శ్రీ వేణు గోపాలస్వామి వార్కి |
| | ౧ । ౦ | శ్రీ భీమ లింగ్గస్వామి వార్కి |
| | ౧ | గ్రామ పురోహితులకు |
| | ౦ । ౦ | రాజ పౌరోహితులు అవ్వారి సర్వ భొట్ల శాస్తుల్ర |
| | ౧ | పంన్నాల రాంమన్న శాస్తుల్ర గార్కి |
| | ౦ । ౦ | కరణాలు పొలిమేర తొక్కి వేయించిన యినాము |
| | ౦ ౪ ౨ | సపర్ వైద్యుడు వోగేటి బుచ్చయ్యకు |
| | ౦ । ౦ | నూతి చిన వన పెద్ద కాపుకు |
| | ౧ | అమీను బాబుకు |
| | ౧ | గ్రామ చాకిరి చేశె వెట్టి వాండ్లకు |

౨౬।౦

* యీ అంకెలు ౨ ($\frac{1}{8}$)గా భావించేది.

ఌ యీ అంకెలు (౦) సున్నగా భావించవేది.

గాక తతిమ్మా పంట్టకు పనికి వచ్చే శేరి భూమి. ౪౧౫౦

యీ గ్రామాన్కు పొలిమేర నిర్ణయించే శీమా చిహ్నాల వలయ శాసనం. గ్రామం దక్షిణాన్కు ఆనకట్ట వారు వేయించ్చిన చింత్తలకుంట్ట రేటూరి పొలిమేర హద్దు వక్కాడి దక్షిణపు కట్ట, అక్కడ నుంచ్చి పొలిమేర పడమరగా నడిస్తే మజుకూరి కొండ్డ పాటూర్కు రేటూరు అక్కడే......మూడు......ని నల్ల శిలరాయి హద్దు అక్కడి నుంచ్చి వుత్తరం నడిస్తే మధ్యను గుండా......................కాకుమాను సంద్దున సూతి వారి కుంట్ట ............గాను వుత్తరంగా పోయి తూర్పుగా మళ్ళి కొండ్డయ కుంట మీదుగా పోయి మధ్యను మూల గట్ట దెగ్గిర నుంచ్చి వుత్తరంగ్గా పోయి భోగం వీసాని కుంట్ట హద్దు, అక్కడి నుంచ్చి తూర్పుగా నడిస్తే దూరం నడిచిన తర్వాతను వుత్తరంగా పోగా గరికపాడు మజుకూరి పొలిమేరను తియ్యగూర వారి కుంట హద్దు, అక్కడి నుంచి తూర్పుగా పోగా గరికిపాడు మజుకూరు మూలగట్టు హద్దు, అక్కడి నుంచ్చి తూర్పు నడవగా మధ్యను కుమ్మమూరు రేటూరు మజుకూరు పొలిమేర మీదుగా రాగా మధ్యను పుల్లయకుంట్ట మీదుగా రేటూరు రుద్ర భూమి వుత్తరపు దరిపట్టుకుని తిరిగి పడమరగా కోమటి కుంట్ట పేరిణాడు కుంట సందుగా పేరిణాడు చెరువు పడమటి కట్ట గ్రామాన్కు తూర్పు హద్దు, అక్కడి నుంచ్చి దక్షిణంగ్గా పోయి తిరిగి వుత్తరంగా పోయి మళ్ళీ అక్కడి నుంచి పడమరగా పోతే చింతలకుంట హద్దు యిక్కడికి కావలశ్నిది ఇంది పొలిమేర నిర్ణయం.

కైఫియ్యతు మొత్తజాం.

ఆ. న. ౧౮౧౨ (1812 AD) సంవత్సరం ది 30 దిశంబరు అంగ్గిరస నామ సంవత్సర మార్గశిర బహుళ ౧౪ శుక్రవారం

ద. పులిగడ్డ మల్లయ్య గుమస్తా.

# 4

# మౌజే అప్పాపురం

కైఫియ్యతు మౌజే అప్పాపురం పరగణె వినుకొండ్డ సుప్పాతికె వంట్టు స్న.....
ఫసలి సహా.........సంవ్వత్సర మాఘ శుద్ధ ౮ బుధవారము.

యీ గ్రామం పూర్వ్వాన నుంచ్చి రేటూరు కింద్ధ జరుగుతూ వుండ్డెను. తదనంత్తరం కుళోత్తుంగ చోళ మహారాజు శాలివాహన శక వర్షంబ్బులు ౧౦౧౫ (1093 AD) సంవత్సరం విక్కృతి నామ సంవత్సరం పట్టాభిషిక్త్తులయి రాజ్యం చేస్తును. ఆ తదనంత్తరం గజపతి శింహ్వాసనస్తుడైన గణపతి మహారాజు శాలివాహనం ౧౦౫౬ (1134 AD) ప్రమాదీచ నామ సంవ్వత్సరం లగాయతు రాజ్యం చేస్తూ వుండ్డగా వీరి ప్రధానులైన గోపరాజు రామంన్న గారు ధర్మసంస్తాపనార్ధమయి శాలివాహనం ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్త్తాక్షి నామ సంవ్వత్సర భాద్రపద బహుళ ౩౦ అంగ్గార్క వారం సూర్యోపరాగ పుణ్య కాలమంద్ధు ప్రభువు దగ్గిర దానం పట్టి సమస్త్తమయ్ను నియ్యోగులకు గ్రామ మిరాశీలు యిచ్చినారు తదనంత్తరం సదరహి గజపతి వారు వీరి తరుణమంద్దు అధికారం చేశ్ని తరువాత నరపతి శింహ్వాసనస్తుడైన కృష్ణదేవ మహారాయులు పునహ గజపతి వారిని జయించ్చి శాలివాహనం శకం ౧౪౩౭ శకంలో (1515 AD)...............రాజ్యం చేస్తూ వుండ్డిరి. యీ పట్నానకు మహా ప్రధానులయిన..........తిమ్మరుసు గారు స.........వానకు వెళ్ళుతూ వుండ్డ....................వుంన్న వుదకములు గల బూ.........క అక్కడికి వచ్చి నిలిచి బా............శ్ని తదనంత్తరం అంన్నదంమ్ములు యీ స్త్తళం పట్టున గ్రామం కట్టింస్తే బాగా వుండ్డును అని ఆలోచ్న చేసుకుని అక్కడ నిల్చి గ్రామం కట్టించ్చి అప్పాపురం అనే నామాంక్కితం యేపర్చి ఆరువేల నియ్యోగి అయ్ని రేటూరులో వుండ్డుకుంన్న బ్రహ్మండం పెద్దిరాజును యేకభాగం అష్టభోగ సహితంగ్గా యీ గ్రామ కరిణీకపు మిరాశి యిచ్చినారు. యీ మిరాశి ఆ...................................... ..........................గలవు ౪ మేరలు మ ౮ జుములా మ ౧౨ చొప్పున నుంన్ను ముగ్గవలెను......ల్లరి యాదోస్తులకు వేచి వు ౪౨............స్ను యీ ప్రకారం అనుభవిస్తూ వున్న వారము తదనంత్తరం శాలివాహన శకం ౧౫౦౧ (1579 AD) సంవ్వత్సరం.....................నాను సంవ్వత్సరములో వడ్డె రెడ్డి కన్నాటకములు ప్రభుత్వం చేశిరి. శాలివాహనం ౧౫౦౧ (1579 AD) సంవ్వత్సరము లగాయతు ౧౫౬౯ (1647 AD) సంవ్వత్సరం వర్కు మొగలాయి ప్రభుత్వములో........................ ........................దారుడైన............................................ అనుభవిస్తూవుంన్నారు. ఆ తదనంత్తరం యీ దేశాన్కు అమీనులుగా వుంట్టూ వచ్చి

మ్మృతుఁ జాంన్నగరు చేర్చి వినుకొండ్ల శీమ జమాబంద్ధి చేశే యడల దేశ పాండ్యా దేశముఖు దోమరాజు పెదమంద్రప్ప గారు భాస్కరు రాయుని భాస్కరుని గారు ................ ముత్తరాజు గారు అమాని మామిలియ్యాతు వీరి పరంగ్గనే జరుగుతూ వుంన్నది. ఆ తద నంత్తరం శాలివాహన శకం ౧౦౨౧ (1099 AD)..........................నామ సంవ్వత్సరం వారు హైదరాబాదు సుబా..............................మామిలియ్యాతు జరిగిస్తూ వుడ్డిరి. శాలివాహన శకం..........................సంవత్సరములో జమీందారు గారు అయ్ని రాజా మల్రాజు వెంకటన్న గారు...................... సంవ్వత్సరం వర్కు ప్రభుత్వం చేస్తూ వుండ్డిరి తదనంత్తరం రామారాయనింగ్గారు శాలివాహన శకం ౧౬౬౭ (1746 AD) సంవ్వత్సరంలో................................. ప్రభుత్వం చేస్తూ వుండ్డెను. తదనంత్తరం మల్రాజు నీలాద్రి రాయనింగారు శాలివాహనం ౧౬౭౨ (1750 AD) సంవ్వత్సరము వర్కు ప్రభుత్వం చేస్తూ వుండ్డెను. తరువాత చ్చి సూరంన్న గారు శాలివాహన శకం ౧౬౮౨ (1760 AD) సంవ్వత్సరం వర్కు ప్రభుత్వం చేశినారు. మల్రాజు నర్సారాయనింగారు శాలివాహన శకం................ వర్కు ప్రభుత్వం చేశినారు. తదనంత్తరం మల్రాజు వెంకట గుండ్డారావు శాలివాహన శకం...............సంవ్వత్సరం వర్కు......................ప్రభుత్వం చేశినారు లోగడ శాలివాహన శకం ౧౬౨౧ (1699 AD) సంవ్వత్సరం విక్రయనామ సంవ్వత్సరం మజ్కూరి కరణాలు.......................................................... ................వార్చి ప్రతిష్ఠ చేశినారు యీ........................................ ................శాలివాహనం ౧౬౬౯ (1747 AD) అగు నేటి..................... నామ సంవ్వత్సరం చయిత్ర శుద్ధ ౧౪...............................మిరాశి దారుడైన రాయులప్ప శ్రీ వేణుగోపాలస్వామి వారి................................ ........................ప్రతిష్ఠ చేశినారు. యిందుకు అర్చకులు వైఘానసుల నారాయణం వెంకటరాయుడు...................................తంద్వంశీకులు యీ మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు.

# 3. అప్పాపురం

భూ బంధు జాబితా మవుంజె వెంకట్రాయుని అప్పాపురం పర్గణె వినుకొండ ముప్పాతికె వంట్టు యిలాకె వాశిరెడ్డి రామనాధ బాబు సర్కారు ముత్తుర్జానగరు జిల్లా గుంటూరు సన్ ౧౨౨౮ ఫసలీ (1818 AD) ఆ.స. ౧౮౧౯ సంవత్సర... ముప్పైప్యాణ్యారు మూర అర పగ్గానకు ౧కి ౭౪ కుంటల ప్రాప్తిని అయిన కుచ్చళ్ళు ౮౦౹౦ కి మినహా భూములు.

౧ ౹ ౭ గ్రామకంఠ పాలెలు సమేతు

౧ గ్రామకంఠం మాలపల్లి మాదిగెపల్లి సమేతు

౦ ౹ ౦ గ్రామాన్కు వుత్తరం మాచెల్ల వారి పాలెము

౦ ౦ ౭ గ్రామానకు వుత్తరం శ్రోత్రియ ధారులైన కుల నృశింహ్యా శాస్త్రులు కట్టించ్చిన పాలెం ౧ కి

౧ ౹ ౭

౨ చెర్వ్యు కుంట్టలు ౪ కి

౦ ౹ ౦ గ్రామాన్కు వుత్తరం చెరువు తిప్పల బాలమూర్తి కమ్మసంసారి వేయించ్చినది.

౦ ౹ ౦ చిన చెర్వ్యు గ్రామాన్కు వుత్తరం జంధ్యాలకొండ రాజు గ్రామ కణం వేయించ్చినది.

౦ ౹ ౦ గ్రామాన్కు తూర్పు లో రామిరెడ్డి పెదకంటిరెడ్డి వేయించ్చిన కుంట్ట ౧ కి

౦ । ౦ గ్రామాన్కు వుత్తరం లో వుంచి రాముడ అనే గంప్పన మ్మ (?) వేయించ్చిన కుంట్ట ౧ కి.

౨

౮ ౹ ౭

౪ * గ్రామాన్కు దక్షిణం నేలచట్టు గట్టులు మేడివాగు సమేతు

౪ * చవుట భూములు సేద్యానికి పనికి రానిది-

౧ డొంక్కలు నాలుగింటికి ౪ కి.

౦ ౦ గ్రామాన్కు దక్షిణం పుచ్చ నూతుకపొయ్యే డొంక్క ౧ కి

* — ౨గా భావించేవి.

| | | |
|---|---|---|
| | ౦ ౹ ౦ | గ్రామాన్కు పద్మర యెద్దులు డొంక్క ౧ కి వుండేది |
| | ౦ ౹ ౦ | మారేళ్ళ వారి పాలెం కు పద్మర యెద్దుల డొంక ౧ కి- |
| | ౦ ౦ ౨ | వుత్తరం వినుకొండ పొయ్యే డొంక్క ౧ కి |
| | ౦ ౦ ౨ | వుత్తరం కొండ్రప్రోలు పొయ్యే డొంక్క ౧ కి |
| | ౧ | |
| ౦ ౹ ౨ | గ్రామానకు వుత్తరం రుద్రభూమి | |
| ౫ ౹ ౨ | గ్కా తతింమ్మా | |

| | | | |
|---|---|---|---|
| ఈ | ౨ ౻ ౦ | కి సర్వ దుంబ్బాలాయినాములు తాలూకూ ౮ | |
| | | ౧ | శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి |
| | | ౦ ౹ ౦ | గ్రామ పౌరోహితుడు జొన్నాభట్లు బుచ్చం భట్లుకు. |
| | | ౦ ౹ ౦ | గ్రామసరాబు అలపాటి బంగ్గారుకు |
| | | ౦ ౺ ౦ | ముదాం చల్లా రాముడికి |
| | | ౦ ౹ ౦ | గ్రామ చాకరి కుమ్మర చెంచ్చుకు, |
| | | ౦ ౺ ౦ | బెట్టి మాదిగెలు కొత్తపాపడు |
| | | ౨ ౻ ౦ | |
| | ౦ ౺ ౦ | శ్రీ ఆంజ్జనేయ స్వామి వారికి | |
| | ౩ | కరణాలకు | |
| | | ౦ ౺ ౦ | జంధ్యాల పేరాజుకు |
| | | ౦ ౺ ౦ | యీా శేషం రాజుకు |
| | | ౦ ౺ ౦ | యీా కేశిరాజుకు |
| | | ౧ ౺ ౦ | యీా త్రిపురాంతకునకు |
| | | ౩ | |
| | ౧ | పెద్ద కమ్మర్లకు | |

౦ ౺ ౦ జక్కంపూడి శంభుడు
౦ ౺ ౦ యీ వీరభద్రయ
———
౧
———

౦ ౺ ౦ భజంత్రీ కుమ్మర్ల చెంచుకు
౦ ౹ ౦ చాకల అక్కడికి-
———
౫ ౹ ౦
———

సావరం రాజా వాశిరెడ్డి జమీదారు రామనాధం తాల్కూ—కు ౨ ౻ ౦.
జుమలా సర్వదుంబాలా సావరం సమేతు—కు ౧౦౻౦

గాక తతిం్మా—కు ౫౭
కి జరిబు తాలూకు కు ౦ ౹ ౦
గాక తతిం్మా—౫౯౻౦
కు ౧౫ వుత్తమం కు ౧౫ మధ్యమం
కు ౧౦ కనీసము కు ౧౯౻౦ బీళ్ళు
——— ———
కు ౨౫ కు ౩౧౻
కి గర్వ్యే పొలం శిస్తు నిర్ణయం మినహాలు
హాస్నులు —

౧ ౨ ౦ (౧) తరం కుచ్చళ్ల ౧౫కి కు ౧ కి ౮ ప్రకారం
౧ ౮ ౯ (౨) తరం కు ౩౧౺౦కి కు ౧ కి ౬౯ ప్రకారం
౪ ౦ (౩) తరం కుచ్చళ్ల ౧౦కి కు ౧ కి ౪ వరహాల ప్రకారం
౪ (౪) జరీబు తాల్కూ కు కు ౦౹౦ కి కు ౧ కి ౮ ప్రకారం.
౨ ౨ (౫) సావరం తాలూకు కు ౦౨౻కి కు ౧ కి ౮ ప్రకారం
———
౩ ౭ ౫ హాలు శిస్తు
———

మాగాణి తాలూకు కు ౦౹౦ పొలం అమానిగన్కూ అందుకు శిస్తు నిర్ణయం లేదు. అయినజు మీద ఏరహాలు సర్కారుకు వసూలు అవుతూ వున్నది. గనుక మొకద్దముగా వ్రాయడానికి లేదు.

# ౯

# ఆరిమండ్డ

కయిఫియ్యతు మౌజే ఆరిమండ్డ సంతు పౌంస్నూరు సర్కారు ముత్తు౯ జాంన్నగరు.

యీ గ్రామాన్కి పూర్వం నుంచ్చి ఆరిమండ్డ అనే పేరు వున్నంది. యీ గ్రామాన్కి దక్షిణ పాశ్వ౯ మంద్దు తుంగ్గభద్ర, కొండ్డేరు. కూడలి సంగ్గమ ప్రదేశమంద్దు బహు అనాది సిద్దమయ్ని శివాలయం వుంన్నది. అదేమున్కి సంగ్గమేశ్వరుడు అని నామాక్కితం చేశి పూర్వము ఋషులు ప్రతిష్ఠచేసినారు అన్నవాడికె వుంన్నది.

శాలివాహన శకమంద్ధు గజపతి శింహ్వాసనస్థుడైన గణపతి మహారాజులుంగ్గారు యీ దేశములు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గర మహా ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు బ్రాంహ్మణులకు గ్రామ మిరాశీలు నిన్న౯యించ్చే యడల యీ ఆరిమండ్డకు రుక్ శాఖాధ్యాయనులుంన్ను జామదగ్ని గోత్రోద్భవులుంన్ను అయ్ని ఆరిమండ్డ వెంకట్రాజు అనే అతన్కి శాలివాహనం ౧౦౬౬ శక (AD 1144) మగునేటి రక్తాక్షి సంవ్వత్సర భాద్రపద బహుళ 30 అంగ్గారక్క వారం సూర్యగ్రహణ కాలమంద్దు కరిణికము మిరాశి ధారా గ్రహితం చేశినారు, తద్వంశజులు అనుభవిస్తూ వుంన్నారు.

రెడ్లు ప్రభుత్వము చేసే కాలమంద్దు మజ్కూరి మిరాశీదారుడైన ఆరిమండ్డ తిమ్మరాజు గ్రామ మధ్యమంద్దు విష్ణు స్థలం కట్టించ్చి శాలివాహనం ౧౨౬౪ శక (AD 1342) మంద్దు వేణుగోపాలస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి పూర్వీకమయిన సంగ్గమేశ్వర స్వామి వారి ఆలయం జీర్ణో౯ద్ధారం చేయించ్చినారు గన్కు ఖామంద్దులు చేశ్ని స్వాస్త్యములు కు ౫ శ్రీ సంగ్గమేశ్వర స్వామి వారికి ఖండ్డికె పంకి ౦౪౦ శ్రీ వేణుగోపాల స్వామి వారికి ౩౧౦ వెరశి, యీ ప్రకారంగ్గా నిన్న౯యించ్చి సకలోత్సవములు జర్గె లాగ్ను కట్టడి చేశినారు.

గజపతి వారు తిర్గి ప్రభుత్వాన్కి వచ్చి రాజ్యం చేశేటప్పుడు పురుషోత్తమ గజపతి వారి అధికారంలో శాలివాహనం ౧౪౧౯ శక (AD 1497) మంద్దు మజ్కూరి మిరాశిదారుడయ్ని ఆరిమండ్డ అప్పలరాజు గ్రామ మధ్యమంద్దు వుంన్న వేణుగోపాల స్వామి వారి ఆలయాన్కి వుత్తర పాశ్వ౯మంద్దు శివాలయం కట్టించ్చి భీమేశ్వరుడనే లింగ్గ మూత్తి౯ని ప్రతిష్ఠ చేశినారు గన్కు యీ దేమున్కి నిత్యనైవేద్య దీపారాధనలు జర్గగలంద్దుకు కు ౦౪౦ అరకుచ్చల పొలం యినాం యిప్పించ్చినారు.

వడ్డె కన్నా౯ట్క ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (AD 1578) వరకు జర్గిన తర్వాతను దేశములు మ్లేచ్ఛాక్రాంత్త మయినంద్ను హకీములు దేశముఖ దేశపాండ్యాలు మొదలయ్ని బారామత సద్ధీ హోదాలు యేప౯రచి కొండ్డపీటి శీమ సముతు బంద్దీలు చేశే

యడల యీ గ్రామం పొంన్నూరు సముతులో చేర్చినది. మాణిక్యారావు వారు మంన్నేవారు గానుంన్నూ మానూరు వారు మజ్ముందార్లుఙాంన్నూ పాత్రుని వారు దేశపాండ్యాలుగా నుంన్నూ యేపఙారచి నారు గన్కు సముతు ఆమీలు దేశస్థుల పరంగా౯ అమాని మామ్లియ్యతు చాలా దినములు జర్గినవి. అప్పట్లో దేవ స్తలములు౯ అర్చనాదులు జర్గక వుండ్డెను.

స్న ౧౧౨౨ ఫసలీ (AD 1712)లో కొండ్డవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదార్లఙాకు పంచ్చి పెట్టెయడల యీ గ్రామం రమణయ్యా మాణిక్యరాయినింగ్గారి వంట్టులో వారు కొంన్ని దినములు ప్రభుత్వము చేశ్ని తర్వాతను వారి తంమ్ముఁడయిన మల్లంన్న గారుంన్ను శీతన్న గారు మొదలయిన వారు ౩౩ సంవ్వత్సరములు స్న ౧౧౬౦ పసలీ (AD 1750) వర్కు ప్రభుత్వం చేశే కాలమంద్దు వారి దగ్గర దివాను అయ్ని కోటంరాజు రామన్న భీమేశ్వర స్వామి వారి ఆలయం జీర్నోఙాద్ధారం చేయించి స్వామి వార్కి సంప్రోక్షణ చేశి యీ దేమున్కి పూర్వం వుండ్డుకుంన్న మాన్యం కుచ్చల్లు ౦౺౦ అరకుచ్చల్లు పొలమును జర్గించ్చినారు.

తదనంత్తరం గోపాల మాణిక్యరాయుని గారు స్న ౧౧౬౮ ఫసలీ (AD 1758) వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను జంగ్గన్నా మాణిక్యరాయినిం గారు స్న ౧౧౬౮ ఫసలీ (AD 1758)లో ప్రభుత్వాన్కు వచ్చి మామ్లియతు చేస్తూ యిచ్చిన యినాములు.

కు ౦౺౦ దావలి శేషం భట్ల గార్కి
కు ౦౺౦ చింత్తలపాటి రామభట్ల గార్కి
కు ౦౹౦ శుక యోగుల వెంకట్టశాస్త్రులఙా గార్కి

కు ౧౹౦

యినాం యిప్పించ్చి స్న ౧౧౮౨ ఫసలీ (AD 1772) వర్కు ౧౪ సంవ్వత్సరములు ప్రభుత్వము చేశ్ని తర్వాతను తమ్ముఁడయిన తిరుపతి రాయినింగారు స్న ౧౧౮౩ ఫసలీ (AD 1773)లో తాలూకా సఖం పంచ్చుకొంన్నారు గన్కు యీ గ్రామం తిరుపతి రాయినిం గారి వంట్టులో వచ్చి రాచూరి తాలూకాలో దాఖలయినంద్ను ఆయ్న ప్రభుత్వము చేస్తూ యిచ్చిన యినాములు

కు ౦౺౦ కిడాంచి బుచ్చయ్య అయ్యవార్లఙా గార్కి
కు ౦౺౦ మంత్రవాది లక్ష్మి నృశింహ శాస్త్రుఙా గార్కి
కు ౦౺౦ వింజమూరి రామానుజాచార్యులు
కు ౦౨= యద్దనపూడి యఱ్ఱ రామభట్ల గార్కి
కు ౦౺౦ మండ్డవ రామచంద్రాచార్యుల గార్కి

యీ యినాములు యిప్పించి స్న ౧౨౦౧ ఫసలీ (AD 1791) వర్కు ప్రభుత్వము చేశిన తర్వాతను వీరి కుమారులయ్ని అప్పారాయునింగ్గారు స్న ౧౨౦౮ (AD 1798) ఫసలీ వర్కు సంత్తు లేకుండా చనిపోయిరి గన్కు పయ్ని వ్రాశ్ని జంగన్నా మాణిక్య రాయునింగారి కొమారులయ్ని భావన్నా మాణిక్యరాయునింగ్గారు స్న ౧౨౦౯ ఫసలీ (AD 1799) లగాయతు స్న ౧౨౧౧ ఫసలీ (AD 1801) వర్కు మూడు సంవ్వత్సరములు ప్రభుత్వము చేశ్ని తర్వాతను స్న ౧౨౧౨ ఫసలీ (AD 1802)లో మహారాజు శ్రీ కుంఫిణి వారు రాచూరి తాలూకా యాలం వేశిరి గన్కు రాజా మ॥రాజు వెంక్కాటగుండ్డా రాయినిం గారు కొనుక్కొని ప్రభుత్వము చేస్తూ వుండగా మజ్కూరు కరిణీకులు అయ్ని అరిమండ్ల పేర్రాజు కామరాజు యీ గ్రామంలో మొగలాయి నాటి నుంచ్చి అర్చనాదులకు ల్కే వుండ్డి వున్న శ్రీ సంగ్గమేశ్వర స్వామి శ్రీ గోపాలస్వామి వాళ్లకు ఆలయములు జీర్నోద్ధారము చేయించ్చి సంప్రోక్షణలు చేయించ్చిరి గన్కు యీ స్వామి వాళ్లకు.

కు ౦ ౪ ౦ శ్రీ సంగ్గమేశ్వర స్వామి వారికి
కు ౦ ౪ ౦ శ్రీ వేణుగోపాల స్వామి వారికి

కు ౧

వెరశి కుచ్చెల భూమి యినాం యిప్పించ్చి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౨౧ ఫసలీ (AD 1811) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమార్కు

తోటలు :

| | |
|---|---|
| ౧ | శుక యోగులవారి తోట ౧కి |
| ౨ | చిల్ల బత్తుని వారి తోటలు |
| ౧ | కాటంరాజు వారి తోట |
| ౧ | భూపతి వారి తోట |
| ౧ | బందా వారి తోట |
| ౬ | |

చర్వులు :

| | |
|---|---|
| ౧ | బూరగ చర్వు |
| ౧ | వర్ఖుల వారి చర్వు |
| ౧ | చాపలి వారి చర్వు |
| ౩ | |

కయిఫియ్యతు ముత్తజా—

# 7. కట్టెంపూడి కథ

కయిఫియ్యతు మవుంజె కట్టెంపూడి సంతు పొన్నూరు తాలూకె రేపల్లె యిలాకె రాజా మాణిక్యారావు భావనారాయణరావు సర్కారు ముత్తుజాంనగరు.

ఈ గ్రామానికి పూర్వము నుంచి కట్టెంపూడి అనే పేరు వున్నది. గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగ్గారు ప్రభుత్వము చేశేటప్పుడు వారి దగ్గర ప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శాలివాహన శకవరుషంబులు ౧౦౬౭ (1145 AD) అగు నేటి రక్తాక్షి నామ సంవత్సరం భాద్రపద బహుళ 30 అంగారకవారం సూర్యోపరాగ కాలమంద్దు తమ ప్రభువు అయ్ని గణపతి వారి చేతను కృష్ణా స్నానకాలమంద్దు దానంపట్టి బ్రాంహ్మణులకు మిరాశీ స్థలములు వ్రాసి యిచ్చే యడల యీ కట్టెంపూడికి తుము లింగ్గన్న గారికి యేక భోగముగా మిరాశీ వ్రాశి యిచ్చినాడు. గన్కు తద్వంశజులయినవారు తదారభ్య యీ వరకు గ్రామ కరిణీకపు మిరాశీ రక్షితేజోపార్జనలు పిడివరు పీడీలుగా (పరంపరగా) అనుభవిస్తూ వున్నారు వయిన వ్రాస్ని లింగంన్నగారు మిరాశీ సంప్పాదన చేసుకుని స్తలంలో ప్రవేశించ్చి గ్రామము బస్తిచేశి యీ గ్రామానకు దక్షిణ భాగమంద్దు విష్ణు స్తలము కట్టించ్చి కేశవస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి ఈ గ్రామాన్కు వుత్తరం భాగమందు శివాలయం కట్టించి శ్రీ మల్లికార్జునస్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వాముల వార్లకు నిత్యనైవేద్య దీపారాధనలు జరుగగలందులకు అరకుచ్చల మాన్యం యిప్పించ్చి వుత్సవములు జరిగించినారు గన్కు యిదే ప్రకారం వడ్డెరెడ్డి కనాటక ప్రభుత్వము ఆఖరు శాలీవాహనం ౧౫౦౦ శక (1578 AD) వర్కు అన్నాదులు జరిగినవి. తదనంత్తరం మొగలాయి ప్రభుత్వం వచ్చిన తర్వాతను షావు డాంబ్బర్యముల చాతను స్తళాలు అంతరువు పడ్డవి. తరువాత కొండ్డవీటి శీమ సంతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొన్నూరు సముతులో దాఖలు అయ్నది గన్కు దేశముఖులున్ను మాణిక్యారావు వారు దేశపాండ్యాలయిన పాత్రునివారు సముతు చవుదల్లుగా అయిన అలవత్రివారు వీరి గుండ్డ సముతు అమీలు పరంగ్గా కరణాలు అమానీ జమా బంద్దీ ఫయిసలు చేనుకుంటు వచ్చినారు. స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి శీమ మూడు వంట్లు చేశి వంచ్చిపెట్టే యడల రమణయ్య మాణిక్యరాయనింగారి వంట్టులో చేరినది గన్ను ఆయన ప్రభుత్వం చేస్ని తర్వాతను వారి తమ్ముళ్లయ్ని మల్లంన్న శితన్న మాణిక్యరాయనింగ్గారు స్న ౧౧౨౭ ఫసలీ (1717 AD)లో ప్రభుత్వానికి వచ్చి తూము లచ్చన్న గారికి అరకుచ్చల మాన్యము యిప్పించినారు. వారు అన్నదమ్ములు ఆరు వరుసక్రమేణ ప్రభుత్వం చేశ్ని తర్వాతను తదనంత్తరం గోపాల మాణిక్యరాయనింగారు స్న ౧౧౬౮ (1758 AD) సంవత్సరము వర్కు ప్రభుత్వము చేశ్ని తర్వాతను స్న ౧౧౬౯

ఫసలీ (1759 AD)లో పయిన వ్రాశ్ని శీతన్నా మాణిక్యరాయనింగారి కొమారుడు జంగన్నా మాణిక్యరాయనింగారు ప్రభుత్వాన్ను వచ్చి యిచ్చిన మాన్యాలు

| | |
|---|---|
| ౦ ५ ౦ | చింతచిపాటి బుచ్చన్న పేరపగార్కి |
| ౦ । ౦ | పాతూరి రామస్వామిక్కి |
| ౦ । ౦ | బుచ్చన్న సోమయాజులు |
| ౦ । ౦ | ఓరుమల తిరువెంగళా చార్లుగారివి |
| ౦ ५ ౦ | హనుమంతులు పిసిపాటి ముత్తసాని కు...... |

కు ౦॥౦ యినాములు యిప్పించిన్ని స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD) పర్యం యీ మూడు సంవత్సరములు ప్రభుత్వం చేశిరి. తదనంతరం వీరి కుమారుడయ్ని భావయ్య మాణిక్యారాయనింగారు స్న ౧౨౦౨ ఫసలీ (1792 AD)లో ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౨౨౧ ఫసలీ (1811 AD) ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమాకు గ్రామ గుడి కట్టు ౧౬౨కి
మ్నిహా భూములు.

| | |
|---|---|
| ౧ | గ్రామకంఠం |
| ౦ ५ ౦ | డొంకలు |
| ౦ ५ ౦ | తుంగభద్ర వంచ్చలు |
| ౦ ५ ౦ | వనం తోటలు |
| | యీ గ్రామానకు పుత్తరాన తూము నర్సంన్న గారి వనం తతిమ్మా. |
| | ౦ । ౦ పడమర తూము వెంక్కటరాయని తోట వ ౧ కి |
| | ౦ । ౦ గ్రామానికి దక్షిణం అత్తలూరి బు ............ |
| ౨ । ౦ | సదర్న వ్రాయించిన యినాము |
| ౪ ॥ ౦ | |

న్కా తతిమ్మా భూమి - ౧ ౩ ५
కయిఫియ్యతు మొతజా :

అ. న ౧౮౧౨ (1812 AD) సంవత్సరం ది 30 డిశంబరు ఆంగ్గీరస నామ సంవత్సర మార్గశిర బ॥ ౧౪ శుక్రవారము.

# కసువుకుర్రు

కైఫియ్యతు మౌజే కసువుకుర్రు సంతు పొంన్నూరు తాలూకె చిల్కలూరుపాడు సర్కారు ముతుర్జా జాంన్నగరు రాజామానూరు వెంక్కట కృష్ణారావు.

పూర్వం యీ స్తలమంద్ధు విస్తరించి కసువు వుండ్డు గన్కు యిక్కడ గ్రామం యేర్పడి కసువు కుర్రు అనే వాడికె వచ్చినది. చాళుక్య వంశీకుడయ్ని విష్ణువర్ధన మహారాజుంగారు రాజమహేంద్రవరం రాజధానిగా వశియించ్చి రాజ్యం చేశేటప్పుడు యిక్షుపురి ప్రతి నామ దేయమయ్ని చెర్కూకు త్రివిక్రమ స్వామి వార్కి యీ కసువు కుర్రు అగ్రహారంగ్గా ధారాగ్రహితం చేశ్ని వారై తదనంత్తరం యీ స్తలమంద్ను విష్ణు స్తలం కట్టించ్చి శ్రీ వేణు గోపాల స్వామి వార్ని ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారాధనలు మొదలయ్ని వుత్సవాదులు విశేషములుగా జర్గించినారు.

యిది కలియుగ ప్రవేశమైన తర్వాతను యుదిష్టి శకమంద్ధు ౧౮౨౬ (1904 AD) సంవ్వత్సరమంద్ధు జర్గిన క్రమము.

విక్రమశక మతిక్రమించ్చి శాలీవాహన శక ప్రవేశమయ్ని తర్వాతను యేత ఛకగత వత్సరంబ్బులు ౧౦౫౫ (1133 AD) జర్గిన మీదట గజపతి విశ్వంభర ప్రభువు కొమారు డయ్ని గణపతి దేవ మహారాజు శాలివాహనం ౧౦౫౬ (1134 AD) మంద్ధు పట్టాభిషిక్తుడై రాజ్యం చేశేటప్పుడు వీరి మహ ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు సమస్తమయ్ని నియ్యోగులకు శాలీవాహనం ౧౦౬౭ శక (1145 AD) మంద్దు గ్రామ కరిణీకపు మిరాశీలు సిన్నహయించ్చే యెడల యీ గ్రామాన్కు వెలనాడు పరాశర గోత్రుడయ్ని యెండ్డవల్లి సాంబ్బ శివున్కి ఏకభోగంగ్గాను మిరాశీ నిన్నహయించ్చినారు గన్కు తదారభ్యా యేత ద్వంశజు లైనవారు చింత్తలపూడివారు అనే అభివాదం చాతను అనుభవిస్తూ వున్నారు.

శాలీవాహనం ౧౨౪౨ శకం (1320 AD) వర్కు అనుమ కొండరాజులు అధికారం చేశ్ని తర్వాతను రెడ్లు ప్రభుత్వం చేస్తూ వుండ్డగా స్వస్తి శ్రీ శాలివాహన శక వరుషంబులు ౧౩౨౫ (1403 AD) అగునేటి తారణ సంవ్వత్సర పుష్య బహుళ 30లు సూర్యగ్రహణ పుణ్యకాలమంద్దు కోమటి వేమారెడ్డింగారు తుంగ్గభద్రావతి తీరాన్కు స్నానార్ధమై వచ్చి యీ గ్రామం పునహా చర్కూరు త్రివిక్రమ స్వామి వార్కి అగ్రహారంయిచ్చ్ మజ్కూరిలో వుంన్న వేణుగోపాలస్వామి వార్కి ఆలయమంటపములు మొదలయ్నివి కట్టించ్చి నిత్యోత్స వములు మొదలయ్నివి విశేషముగా జర్గెటట్టుగా కట్టడి చేశినారు గన్కు పెద్దెరెడ్డి కన్నాటక రాజులు ప్రభుత్వము శాలివాహనం ౧౬౦౦ శకం (1678 AD) వర్కు జర్గెను.

అంత్తట మొగలాయి ప్రభుత్వము వచ్చె గన్కు అప్పట్లో షామదాంబ్బరములు చాతను దేవస్తానాన్కు అచణనాదులు జర్గక పోయను. మొగలాయి ధొరలు సర్కారు సముతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు సముతులో దాఖలు చేశి సముతు అమీలు చౌదరు దేశ పాంణ్యాలపరంగ్గా అమాని మామ్లియ్యతు జరిగించ్చినారు.

స్న ౧౧౨౨ ఫసలి (1712 AD)లో సుభావారు కొండ్డవీటి శీమ జమీదాలణకు పంచ్చిపెట్టె యడల యీ గ్రామం సర్కారు మజ్ముదారులు అయ్ని మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులో వచ్చె చిల్కలూరి పాటి తాలూకాలో దాఖలయ్నిది గన్కు వెంకన్న పంత్తులు అప్పాజి ఫంత్తులు వెంకటాయునింగారు వెంకట కృష్ణునింగారు ప్రభుత్వం చేశ్ని తిర్వాతను వెంకటకృష్ణునింగారి కొమారులయ్ని నర్సంన్నారావు గారి ప్రభుత్వంలో మజ్కూరి మిరాశీదారుడైన చింత్తలపూడి భగవానులు నరసరాజు పూర్వ్వం విష్ణు వర్ధన మహారాజు ప్రతిష్ఠచేశ్ని వేణు గోపాలస్వామి వార్కి పునహా దేవాలయం కట్టించి స్న ౧౨౧౮ ఫసలీ (1808 AD) శుక్ల నామ సంవ్వత్సర జ్యేష్ఠ శు ౨ లు రోజున పునః ప్రతిష్ఠ చేశిరి గన్కు శ్రీ స్వామి వార్కి నిత్య నైవేద్య దీపారాధనలు జర్గ గలంద్లుకు కు ౦॥౦ ముప్పాతికె భూమి యినాము యిప్పించ్చినారు. స్న ౧౨౧౮ ఫసలీ (1809 AD) వర్కు నరసన్నా రావు గారు ప్రభుత్వం చేశినారు.

తదనంత్తరం సదరహి ఫసలీలో వెంకట కృష్ణునింగారు ప్రభుత్వాన్కు వచ్చె యీ వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమార్కు గ్రామ గుడి కట్టు

కుచ్చళ్లు ౨౪కి మ్నిహాలు—

| | | | |
|---|---|---|---|
| ౦ ౪ ౦ | గ్రామ కంఠం | | |
| ౦ ౹ ౦ | మాలపాడు | | |
| ౦ ౹ ౦ | చెరువు కుంట్టలు ౨కి | | |
| | | ౦ ౭ = | చజ్కుల భావప్ప చెరువు ౧ కి |
| | | ౦ ౭ = | నాగలింగ్గం చరువు ౧ కి |
| ౦ ౹ ౦ | తోటలు ౨ కి. | | |
| | | ౦ ౭ = | వెలగతోట వ ౧ కి |
| | | ౦ ౭ = | చింత్తతోట వ ౧ కి |
| ౦ ౻ ౦ | డొక్కలు ౪ కి | | |
| ౦ ౻ ౦ | తు ............ద్రధం కొడుమూడు వైపులు | | |
| ౪ ౻ ౦ | యినాములు | | |

| | | |
|---|---|---|
| | ౦ ౻ ౦ | శ్రీ వేణు గోపాలస్వామి వారిది |
| | ౦ ౻ ౦ | ఫీలుఖానా వెంకట రాయుడు అని .........ద్ధి రాయుడు గారికి వెంకట కృష్ణం గారుకు. |
| | ౦ ౹ ౦ | కసుకుర్తి గ్రామాన్కు వెం...............గారు యిచ్చిన ఆధరా పురపురామ శేషుకు నర్స.........గార్కి |
| | ౧ | కాశికం అప్పయ్య ......... పంతులు నర్సన్న రావు గారు............... |
| | ౧ | కా ............ అప్ప............ నర్సన్న గార్కి |
| | ౦ ౻ ౦ | యినాము |
| ౦ ౹ ౦ | కరణాలుకు | |
| | ౦ ౹ ౦ | చింతపూడి భగవానులు |
| ౦ । ౦ | ౘయినాములు | |

———

౮ । ౦

గ్కా తఖీంమ్కా ౧౨౻౦

శేరి—౧౪౻౦

వెంకట కృష్ణసింగారి సావరం ౧

కయిఫియ్యతు మొతడా జా—ఆ. న. ౧౮౧౨ 1812 సంవ్వత్సరం డి. 30 డిశింబ్బరు ఆంగ్గిరస నామ సంవత్సర మాగడాశిర బహుళ ౧౪ శుక్రవారం.

# కాట్రపాడు

కైఫియ్యతు మౌజే కాట్రిపాడు సంతు గుంటూరు సర్కారు ముతుజా
జాంన్నగరు తాలూకే రాచూరు రాజా మల్రాజు వెంకటా గుండారావు.

యీ గ్రామాన్కి పూర్వం నుంచ్చి కాట్రపాడు అనే పేరు వుంన్నది. గజపతి శింహాసనస్తుడయ్ని గజపతి మహారాజు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గర మహాప్రధాను లయ్ని గోపరాజు రామంన్నగారు. శా ౧౦౬౭ శకం (1145 AD)లో సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామ మిరాశీలు నిన్ణయించ్చే యడల యీ కాట్రపాట్కి వెలనాడు కౌశిక గోత్రులయ్ని కొండార్రాజు ఏకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు. గన్కు గ్రామ నామం కాట్రపాటి వారనే అభిదానం చేతను అనుభవిస్తూ వున్నారు.

వడ్డెరెడ్డి కనాటకములు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వంలో లింగ్గమల్లు లక్ష్మినారాయణ అనే కోమటి గ్రామమధ్యమంద్దు విష్ణుస్తలం కట్టించ్చి, శా॥ ౧౫౨౦ శకం (1598 AD)లో వేణుగోపాలస్వామి వారివి ప్రతిష్ట చేశినారు గన్కు అప్పట్లో దేశస్తులు ఆమీలు దాతను యీ దేవునికి నిత్య నైవేద్య దీపారాధనలకు జరగగలంద్లుకు కు ౧౻౦ కుచ్చలంన్నర భూమి యినాం యిప్పించ్చినారు.

కొండవీటి శీమ సముతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం గుంట్టూరి సముతులో దాఖలు చేసినారు. సన్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి శీమ జమిదాలకు పంచ్చి పెట్టే యడల యీ గ్రామం రమణయ్య మాణిక్యరాయనింగారి వంత్తు వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు రమణయ్యామాణిక్యారాయునిగారు ప్రభుత్వం చేశే టప్పుడు మజ్కూరి మిరాశీవారుడయ్ని కాట్రపాటి యల్లంరాజా గ్రామాన్కి వాయువ్యమంద్దు శివస్థలం కట్టించ్చి శ్రీ మల్లేశ్వరస్వామి వారనే లింగ్గమూత్రిని ప్రతిష్ట చేశివారు. గన్కు యీ దేవున్కి నిత్యనైవేద్య దీపారాధనలకు జరగగలంద్లుకు ఆమీవారు గారు కు ౧౻౦ కుచ్చ లంన్నర భూమి యినాము యిప్పించ్చినారు. రమణయ్య మాణిక్యారాయునింగారు, మల్లంన్న గారు, శీతంన్నగారు, గోపంన్నగారు, సన్న ౧౧౬౮ ఫసలీ (1758 AD) వరకు ప్రభుత్వం చేశ్ని తర్వాతను సన్న ౧౧౬౯ ఫసలీ (1759 AD) లగాయతు జంగ్గన్నగారు ప్రభుత్వాన్కి వచ్చి సన్న ౧౧౮౮ ఫసలీ (1778) వర్కు పదునాలుగు సంవ్వత్సరములు అధికారం చేశ్ని తర్వాతను. తమ్ములయ్ని తిరుపతి రాయునింగారు పదరహి ఫసలీలో తాలూకా సఃం పంచ్చుకునే యడల యీ గ్రామం తిరుపతి రాయునింగారి వంత్తు వచ్చి రాచూరి తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు తిరుపతిరాయునింగారు వీరి కొమారులయ్ని అప్పారాయునింగారు శీతయ్యాగారు సన్న ౧౨౦౮ ఫసలీ (1798 AD) వర్కు అధికారం చేశ్ని మీదట జంగ్గంన్న

మాణిక్యరాయునింగారి కొమారులయ్ని భాసంన్నగారు స్న ౧౨౧౧ (1801 AD) ఫసలీ వర్కు అధికారం చేశ్ని మీనట తదనంత్తరం స్న ౧౨౧౨ ఫసలీ (1802 AD)లో కుంఫిణీ వారు తాలూకా యాలం వేశినందున్న రాజా మల్రాజు వెంకటగుండారాయునింగారు కొనుక్కుని స్న ౧౨౨౨ ఫసలీ (1812 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమాకుఃా గ్రామం గుడికట్టు కుచ్చళ్లు ముప్పయి ఆరు మూర అరపగ్గాన అరుసయి నాల్గు కుంట్టల ప్రాప్తిని ౪౦కి.

మ్నిహాలు

౦ । ౦ గ్రామకంఠం

౦ ౪ ౦ చెరువులు కుంట్టలు ౨ కి

౧ । గ్రామ చెరువు

౦ ౪ ౦ దున్నిపాపి శెట్టి కుంట్ట

౦ ౪ ౬ డొంకలు

---

౨ । ౬

గ్కా తతింమ్మా ౩౨౪౬ కి యినాములు

౨ కిళంబ్విపరదాచాలుఃా గారికి

౦ ౪ ౦ గ్రామచర్వు మాన్యం

౦ ౪ ౦ కుంట్ట మాన్యం

౦ ౪ ౦ కంన్నాల భద్రవు

౦ ౪ ౦ గ్రామ పౌరోహితుడు తూటుపల్లి విసంన్న

౦ ౪ ౦ చలివేంద్ర సుబ్బంన్న

౧ కంచ్చిని నాసరు మహమ్మదు లింగ్గకక

౧ దేముళ్ళ తాలూకు

---

౮ ౪ ౬

గ్కా తతింమ్మా ౨౬కి

రాజుగారి సావరం ౨

గ్కా తతింమ్మా ౨౬ కి

---

౩ శాదన నీరు కింద్ను

౪ అనవాటు కింద్ను

---

౭ గ్కా తతింమ్మా ౨౦

కయిఫియ్యతు మతుఃాజా ఆ. స. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం ది ౧౫ నవ్వెంబ్బరు ఆంగ్గీరస నామ సంవ్వత్సరం కార్తీక శుక్ల ౧౧ ఆదివారం.

# కొండ్ర పాటూరు

కై ఫియ్యతు మౌజే కొండ్రపాటూరు పరగణే వినికొండ సర్కారు మృతుర్జాంన్నగరు. రాజా మల్రాజు వెంకట గుండా రావు సరు దేశముఖు మన్నేవారు.

ఈ గ్రామాన్కు పూర్వం నుంచ్చి కొండ్ర పాటూరు అనే పేరు వున్నది. కలియుగ ప్రవేశమయ్ని తర్వాతను యుదిష్టిర శక గత సంవత్సరంబులు ౧౮౧౩ శకం (1903 AD) వర్కు చాళుక్య వంశీకుడై నవువంటి విష్ణువర్ధన మహారాజు రాజమహేంద్రవరం రాజధానిగా వసియించ్చి రాజ్యం చేస్తూ మంత్రి సామంత్ర ప్రధాన సేనాపతి సేనా సమేతంగ్గా దిగ్విజయార్ధమై బయల్ దేరి నరేంద్ర వర వాహనుడై సమస్త దేశములు సాధించ్చి అక్కడి నుంచ్చి బయల్ దేరి నౌకానౌక సమయమందు యిక్షుపురి ప్రతి నామధేయమయ్ని చేర్యూరు ప్రవేశించి శ్రీ త్రివిక్రమ స్వామి వారి దరిశినం చేశి శ్రీ స్వామి వారికి చర్యూరు పొలంలో గ్రామాన్కు

| | |
|---|---|
| తూపుర్భాగం వుండ్రాల పాలెం ఖండ్రికె వ ౧ కి కుచ్చళ్లు | ౩౫ |
| దక్షిణ భాగం వోబుసాని పాలెం ఖండ్రికె వ ౧కి కుచ్చళ్ళు | ౩౫ |
| | ౭౦ |

కుచ్చళ్లంన్ను మరింన్ని కసుకుర్తి, యినగర్తి, కొండ్రపాటూరు అనే గ్రామములు మూడుంన్ను అగ్రహారములు చేశి త్రివిక్రమపుర త్రయములని నామాంక్కితం చేశి యుదిష్టర శకం ౧౮౧౪ శక (1904 AD) మంద్దు ధారా గ్రహితం చేశినారు. గన్కు బహు దినములు జరిగెను......................యిదియుదిష్టిర శక వృత్తాంతం.

విక్రమ శకమతిక్రమించ్చి శాలీవాహన శక ప్రవేశమయి యే తఛక గతవత్సరంబులు ౧౦౫౫ (1133 AD) జరిగిన మీదట శాలివాహన ౧౦౫౬ శకం (1134 AD) మొదలుకొని గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి దేవమహారాజు రత్న శింహాసనాసీనుడై పృథివీరాజ్యము చేయుచుండ్డగ్గాను. వీరి దగ్గర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శాలీవాహనం ౧౦౬౭ శక (1145 AD) మందు సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు నిర్ణయించే యడల కొండపాటూరి వెలనాడు కౌండిన్యస గోత్రులయ్ని గంగవాహిని తిక్కనకు యేక భోగంగ్గా గ్రామ కరిణీకపు మిరాశి యిప్పించ్చినారు గనుక అతను గ్రామ కరిణీకం అనుభవిస్తూ వుండి శ్రీ శైల యాత్ర వెళ్ళిన వారయి మల్లికార్జున స్వామి వారిని దరిశనం చేశి అక్కడి నుంచ్చి లింగ్గమూర్తిని తీసుకుని వచ్చి కొండ్రపాటూరు ప్రవేశించ్చి

గ్రామానక్కు పశ్చిమ పార్శ్వమందున్ను శివాలయం కట్టించి శ్రీశైలం నుంచి తీసుకువచ్చిన లింగ్గమూర్తిని శ్రీగిరిమల్లికార్జున స్వామి వారనే నామాంకితం చేశి శాలివాహనం ౧౦౭౮ శక (1156 AD) మందున్ను ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారిని పూజించడానక్కు వెలనాడు శ్రీ వత్స గోత్రులయిన్ను శంకర్కరమంచ్చి అయ్యం భొట్లును నిరర్ణయించి యీ స్వామి వార్కి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలందులకుకుచ్చళ్ళు ౧ కుచ్చెల భూమి యినాము యిప్పించి మరిన్ని యీ శివాలయానక్కు యీశాన్య భాగమందు విష్ణు స్తలం కట్టించి శ్రీ చన్నకేశవర స్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారిని పూజించ్చడానకు నారాయణు నృశింహాచార్యులు అనే వైఘానసుణ్ని నిరర్ణయించి యీ స్వామి వారినిత్య నైవేద్య దీపారాధనలకు జరుగ గలందులకు కు ౧ భూమి యినాము యిప్పించినారు.

వడ్డె రెడ్డి ప్రభుత్వములు శాలివాహనం ౧౩౪౨ శకం (1420 AD) వర్కు జరిగిన తరువాతను తిరిగి గజపతి వారు దేశం ఆక్రమించ్చి ప్రభుత్వం చేస్తూ వుండ్డగా శాలివాహనం శకం ౧౪౧౭ శక (1495 AD) మందు నరపతి శింహాసనస్తుడయ్ని కృష్ణదేవ మహారాయలు గజపతి వారిని జయించి వీరభద్ర గజపతిని పట్టుక్కొని దేశం స్వవశీ కృతం చేసుకునెను గన్కు అప్పటిలో యీ వినికొండశీమ రాయని భాస్కరునికి అధికారిగా నిర్ణయించినారు గన్కు శాలివాహన ౧౪౫౫ శకం (1533 AD) వరకు శ్రీ కృష్ణరాయలు వారి ప్రభుత్వం వరకు భాస్కరుని వారి పరంగ్గా అధికారం జరిగెను. తదనంత్తరం అచ్యుతరాయులు సదాశివ రాయలు రామరాయలు శ్రీ రంగరాయలు మొదలయిన కర్నాటక రాజులు శాలివాహనం ౧౫౦౦ శకం (15‾8 AD) వరకు ప్రభుత్వం చేసిరి. శాలివాహనం ౧౫౦౨ శకం (1580 AD)లో కర్నాటక పాదుశహా అయ్ని శ్రీ రంగ్గరాయలును జయించి మల్కివిభురాం పాదుశహ వారు దేశం ఆక్రమించుకుని దేశముఖు దేశపాండ్య మొదలయ్ని బారాముతస్పద్దీ హోదాలు నిరర్ణయించే యడల యీ పరగణాకు పూర్వీకులయిన భాస్కరుని వారు గంట్టుపల్లి వారు అనే రెండు సంప్రతులవారికి దేశపాండ్యాగిరీ మొకర్రరు చేసి అమాని మామలీయ్యతు జర్గేటట్టుగా కట్టడిచేసి పయిన వ్రాశ్ని మల్కి విభురాం పాదుశహ వారున్ను యితని కొమారు డయిన మమ్మదుశా పాదుశహ వారున్ను యితని కొమారుడయిన మమ్మదుశా పాదుశహా గారున్ను ప్రభుత్వం చేస్తూ వుండగా గుంట్టుపల్లి ముత్తరాజు గారు శాలివాహనం ౧౫౩౫ (1613 AD) లగాయతు కొన్ని సంవత్సరములు బహు ప్రకాశితగా ప్రభుత్వం చేసినారు.

తదనంత్తరం మల్రాజు సూరంన్నగారు తమ పౌరుష విశేషం చాతను యీ పరగణె జమీందారి సంప్పాదన చేసుకొని ప్రభుత్వం చేస్తూ స్వస్తిశ్రీ శాలివాహన శక వరుషంబ్బులు ౧౬౨౪ (1702 AD) అగునేటి చిత్రభాను నామ సంవ్వత్సరమాఖ శు ౨ లు శ్రీ మధ్యజనాది షట్కర్మనిరతులయ్ని రావూరి మల్లప్పగారికి మౌజే మజుకూరిలో కేసరి పాటిని కు ౧ పొలం యినాము యిప్పించినారు. మరింన్ని యీ శకమందే కొండ్డ గుంట్టూరి అక్క జోస్యుల గారికి ౦౪౦ అరకుచ్చెల పొలం యినాము యిప్పించ్చినారు. సదరహి సూరంన్నగారు నారాయ రాయనింగారు వెంకట్ట నర్సారాయనింగారు పెదగుండ్డారాయనింగారు ప్రభుత్వములు చేశ్ని

తరవాతను పయ్ని వ్రాశ్ని వెంకట నర్సారాయినింగారి కొమారులయ్ని వెంక్కట గుండ్డా రాయినింగారు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

శాలీవాహనం ౧౬౭౪ (1752 AD) అగునేట్కి ఆంగ్గీరస నామ సంవ్వత్సర వైశాఖ శు ౧౦ ల రోజ్ను మజ్కూరి మిరాశీదారులయ్ని గంధవాహిని ప్రీతి నామధ్ధేయమైయ్ని కొండ్లపాటూరి శీతారాముడు భద్ద్రరాజు మొదలయ్ని వారు గ్రామాన్కి వుత్తరభాగమంద్దు శివాలయం కట్టించి మల్లేశ్వర స్వామి అనే లింగమూర్తిని ప్రతిష్ఠచేశి పయ్ని వ్రాశ్ని శంక్కర మంచివారినే అర్చకత్వానికి నియామకం చేశినారు. గన్కు ఆ దినములలో ప్రభుత్వము చేస్తూవుంన్న రాజామల్రాజు వెంక్కట నర్సారాయునింగారు యీ స్వామి వారికి నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగగలంద్లుకు కు ౧ పౌలం యినాము యిప్పించినారు. తదనంత్తరం శంకర మంచ్చివారు రెండ్డు శివ స్థళాలలో అర్చకము చేయదమున్కి స్వకీయ్యులు లేనంద్ను నంద్దూరి గురులింగం అనే శివద్విజుని తీసుకవచ్చినాడు గన్కు సలజ్లులు విచారించి గురులింగాని పూర్వీకులయిన మల్లేశ్వర స్వామి వారిన్ని అర్చన శాయ డాన్కు నియమించి పూర్వీకులయిన శంకర మంచ్చివారిని పునహప్రతిష్ఠ చేశ్ని మల్లేశ్వర స్వామి వార్ని పూజించడాన్కు నిర్ణయించినారు గనుక పయ్ని వ్రాశ్ని ప్రకారంగ్గా వుభయులు అర్చన చేస్తూ వుంన్నారు శ్రీ చంన్న కేశ్వరస్వామి వారి ఆలయం శాలీవాహనం ౧౬౦౮ (1686 AD) అగునేటి అక్షయ సంవత్సరములో దేశాన్కి మహత్తు అయ్ని క్షామము సంభవించ్చినది. గన్కు అప్పట్లో స్వామివార్కి నిత్యనైవేద్యాలు జరుగకుంద్డా వుంద్దె గన్కు శాలివాహనం ౧౭౧౬ (1794 AD) అగునేటి ఆనంద్దనామ సంవ్వత్సర చైత్ర శు॥ ౧౩ల రోజ్ను గ్రామస్తులు శ్రీ స్వామి వారికి ఆలయంకు రావడం చేయించ్చి పునఃప్రతిష్ఠ చేశి మాస్వామి వారిని పూజించ్చడాన్కు నారాయ అరుణం రమణాచార్యులు పెదింట్టి నరశింహా చార్యులు అనే విమనుసులను నిర్ణయించ్చినారు గన్కు యీ స్వామి వార్కి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలంద్లుకు దేశ ప్రభువులయ్ని రాజా మల్రాజు వెంక్కట గుండ్డారాయినింగారు కు ౧ పౌలం యినాము యిప్పించినారు.

రిమార్కు: గ్రామ గుడికట్టు కుచ్చళ్లు ౧౪౦ కిమ్నిహాలు

౨ ౫ ౦ గ్రామ కంఠం భాస్కరయ పాలెం బయటి వాండ్ల పాద్రున పౌలం.

౧ ౫ ౦ క॥ మజ్కూరు.

౦ । ౦ భాస్కరయపాలెం

౦ ౻ ౦ బయటి వాండ్ల పాలెం.

౮ ౫ ౦ చరువులు మిట్టలు ౦౪ కి.

౨ ౦ ౬ చరువులు ౮ కి

౧ । ౦ వూర చరువు కాల్వొద మొత్తం

| | | |
|---|---|---|
| | ౦ ౪ ౽ | కాటూరి వారి చెరువు. |
| | ౦ ౪ ౦ | రావికుంట్ట............గల చెరువు. |
| ౩ ౪ ౽ | కుంట్టలు ౧౧కి | |
| | ౦ ౹ ౦ | బయ్యని కుంట్ట |
| | ౦ ౹ - | తాదమయికుంట్ట |
| | ౦ ౹ - | వహణామూ త్రిణకుంట్ట |
| | ౦ ౦ ౽ | నాగతాయి కుంట్ట |
| | ౦ ౪ ౦ - | బాపిరాజు కుంట్ట |
| | ౦ ౪ ౦ - | పుచ్చావారి కుంట్ట |
| | ౦ ౪ ౦ - | నారు వానికుంట్ట |
| | ౦ ౹ ౦ | మానికొండ్డ కుంట్ట |
| | ౦ ౪ ౦ ౦ | వి.........అమరునేని కుంట్ట |
| | ౦ ౹ ౦ | వ.........కుంట్ట |
| | ౦ ౹ ౦ | .........చ్యుతాయపాత్రుని చెరువు. |
| ౪ ౻ ౦ | డొంక్కలు ౧౧ కి—— | |
| | ౦ ౻ ౦ | గుట్టు పాటి దారి |
| | ౦ ౪ - | గుట్టావారి డొంక్క |
| | ౦ ౪ - | కాకుమాను దారి |
| | ౦ ౹ ౦ | రేటూరునుంచ్చి వుత్తర కాకుమానుకు పోలేరుకు......... |
| | ౦ ౻ ౽ | రేటూరు దారి |
| | ౦ ౹ ౽ | దాఖనే? వారి పొలము పొయ్యె కాలువకుం......... |
| | ౦ ౹ ౦ | పాతూరి వారి డొంక్క రేటూరి నుంచ్చి దక్షిణం |
| | ౦ ౪ ౦ | చెర్కూరి వారి తూపుణ నుంచ్చి............ |
| | ౦ ౪ ౦ | కాట్ర వారిచెరువు పడమర నుంచ్చి కొమ్మూరివాలి కింద్ద కుంట్ట |
| | ౦ ౹ ౦ | అప్పాపుర్పు దారి డొంక్కలు—— |
| ౧ ౪ ౦ | గంట్టలు ౩ కి | |
| | ౧ | పరివాసు దొమ్మలి వారి అతమట్టు నుంచ్చి చెరుకూరు చేరిన కట్టములు. |

యీ అంకెలు ౪ (1/4) పాతికగా భావించవలెను.

| | | |
|---|---|---|
| | ౦ ౪ ౦ | చెర్యాకాిరి దారి నుంచి అవకాడి కుంట్ట. |
| ౧౬।౭ | యినాములు. | |
| | ౩ | శ్రీ స్వామి వార్లకు నిత్య నైవేద్య దీపారాధనలకు. |
| | ౨ | శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయములు ౨ కి. |
| | ౧ ౦ | శ్రీ చన్న కేశవ స్వామి వారికి. |
| | ౧ | రావూరి దక్షణమూర్తిలా మల్లు బొట్లు గారికి |
| | ౦ ౪ ౦ | కొండ్డ గుంట్టూరి రామప్ప గారికి |
| | ౧ | భువనగిరి...............రామయ సోమయాజులు గారికి. |
| | ౧ | రావు చిహాచు శ్రీ.......................... |
| | ౦ ౪ ౦ | పయిడి మర్రి కేశబొట్లు. |
| | ౦ । ౭ | హాగ్రేటి బుచ్చయ్య సుబ్బయ |
| ౨ । ౭ | కళావంతులు— | |
| | ౦ । ౭ | కొప్పాలు వేద అంకి |
| | ౦ । ౭ | యీచిన అంకి |
| | ౦ । ౭ | బుచ్చి అంకి. |
| | ౦ ౪ ౭ | కరణాలకు పొలిమేర మాన్యం. |
| | ౦ । - | ఆకిరికుంట రుద్రయ్యకు. |
| | ౦ । ౭ | వడ్లకమ్మరలకు. |
| | ౨ । ౭ | |

తతిమ్మా- ౧౦౧౪౦

కెరి ౬౨౪౦ సావరం ౧

రాజా వెంకట గుండ్డా రాయనింగారి నామమునకి ధారగాయిచ్చిన్న యినాములు.

| | |
|---|---|
| ౪ | పిసపాటి రాజు అనే....................మర్తికి |
| ౧ | .................................... |
| ౫ | |

అప్పాపురం 7

౦ । ౦ గ్రామాన్కు పడ్మర యెద్దులు డొంక్కు ౧ కి వుండేది

౦ । ౦ మారేళ్ళ వారి పాలెం కు పడ్మర యెద్దుల డొంక ౧ కి-

౦ ౦ ౨ వుత్తరం వినుకొండ పొయ్యే డొంక్కు ౧ కి

౦ ౦ ౨ వుత్తరం కొండ్రప్రోలు పొయ్యే డొంక్కు ౧ కి

———

౧

౦ । ౨ గ్రామానకు వుత్తరం రుద్రభూమి

———

౫ । ౨ గ్కు తతింమ్మా

———

కు ౨ ॥ ౦ కి సర్వ దుంబాలాయినాములు తాలూకూ ౮

౧ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారికి

౦ । ౦ గ్రామ పౌరోహితుడు జొన్నాభట్లు బుచ్చం భట్లుకు.

౦ । ౦ గ్రామసరాబు అలపాటి బంగ్గారుకు

౦ ౪ ౦ ముదాం చల్లా రాముడికి

౦ । ౦ గ్రామ చాకరి కుమ్మర చెంచ్చుకు,

౦ ౪ ౦ బెట్టి మాదిగెలు కొత్తపాపడు

———

౨ ॥ ౦

———

౦ ౪ ౦ శ్రీ ఆంజ్జనేయ స్వామి వారికి

౩ కరణాలకు

౦ ౪ ౦ జంధ్యాల పేరాజుకు

౦ ౪ ౦ యీ శేషం రాజుకు

౦ ౪ ౦ యీ కేశిరాజుకు

౧ ౪ ౦ యీ త్రిపురాంతకునకు

———

౩

౧ పడ్ల కుమ్మర్లకు

# కొమ్మూరు

కయిఫియ్యతు మౌజే కొంమ్మూరు సంతు చర్కారు సర్కారు ముత్తుర్జాంన్నగరు తాలూకే సత్తెనపల్లి.

పూర్వం యీ స్థలం బహు అరంణ్యంగ్గా వుండ్డు గన్కు తప ప్రభావ సంపన్నులయ్ని షు వంట్టి అగస్త్యులు యిక్కడ వుండ్డబడ్డషు వంట్టి వూగేర్కు ఓంక్కారనది అనే పేరు బెట్టి ఆ నదీ తీరమంద్దుఆశ్రమం చేస్కుని కొంన్ని దినములు తపస్సు చేశి శివలింగ్గ ప్రతిష్ఠ చేశినారు, గన్కు యీ స్వామి వారు అగస్త్యేశ్వరులు అనే నామం చాతను బహు దినములు రుషుల చేతను పూజింపబడ్డారు. ఆ దినములలో యీ స్తలం శివపురం అనే అభిదానం వహించ్చేను. శృంగేరితో సమానమయ్ని స్తలమని శృంగ్గిపురి అనిపించ్కి అనిరి. ప్రాకృత భాషేణా కొంమ్మూరు అని అంటున్నారు.

తదనంత్తరం వర విక్రమ కాలం ౫౩ అగు నేటి విళంబ్బి నామ సంవ్వత్సరమంద్ధు శ్రీ మచ్చాళుక్య వంశీకుడయ్ని శ్రీ త్రిభువన మల్లదేవ మహారాయిలుంగారు మహా సామంత్త సేనా సమేతంగ్గా బయల్‌దేరి దుష్ట నిగ్రహ శిష్ట పాలన చేస్తూ యీ స్థలాన్కు వచ్చి యీ స్థల పూర్వోత్తరం విచారించ్చి యిక్కడ కొన్ని దినములు నిల్చి శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్కి ఆలయ ప్రాకార మంటపములు కట్టించ్చి యీ స్వామి వాన్నిని పూజించడాన్కు శ్రీశైల పర్వతమంద్ధు జంగ్గాలను నియమించ్చి యీ స్తలము బస్తీ చేశి శ్రీ స్వామి వార్కి నిత్యనయివేద్య దీపారాధనల్కు వుత్సవములు వగయిరా జర్గగలంద్లుకు కొంమ్మూరు పరగణా రావిపాడు గోనెమూరి అనేవి నాల్గు గ్రామములు సర్వాగ్రహారములుగా సమర్పించ్చి వీటి వల్లి వచ్చిన ఫలసాయం స్వామి వార్కి సకలోత్సవములు జర్గుగా మిగిలిన తశ్శేష పదార్థ ములు శ్రీ పర్వత మల్లికార్జున దేవున్కి సమర్పించ్చే లాగ్న నిర్ణయించ్చినారు గన్కు యీ ప్రకారంగ్గా బహు దినములు జర్గెను.

తరువాత కుళోత్తుంగ్గ చోడ మహరాజు ప్రభుత్వాన్కు వచ్చి శ్రీ స్వామివార్కి సక్క లోత్సవములు మామూలు ప్రకారంగా జర్గించ్చి శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్కి అఖండ్డవత్తిని దీపంబ్బులకు సమర్పించ్ని ధర్మంబ్బులు శాలీవాహనం ౧౦౫౩ శక (1131 AD) మంద్ధు శాసన స్తంభంబ్బుల మీద లిఖింప చేశి ప్రభుత్వము చేశెను.

అటు పింమ్మట గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు ప్రభుత్వాన్కు వచ్చి శాలివాహనం ౧౦౫౩ శకం (1184 AD) లగాయతు రాజ్యం చేస్తూ పూర్వీకమున్న దేవ బ్రాంహ్మణ స్వాస్త్యములు జరిగించ్చి రాజ్యం చేస్తూ వుండ్డగా వీరి దగ్గిర మహాప్రధానులయ్ని గోపరాజు రామన్నగారు బ్రాంహ్మణులకు మిరాశీలు నిర్ణయించ్చే

యడల యీ గ్రామాన్కి గంగ్గరాజు వారు కొంమ్మరాజు వారు నాగరాజు వారు సోమన వారు వెరశి నాల్గు సంప్రితుల వార్కి మిరాశి నిర్ణయించ్చిరి. యీ మజ్కూరు పొలములో కురు భూమి యినాం యిప్పించినారు. గణపతి మహారాజులుంగారున్ను వీరి కొమారులైన కాకతీయ్య గణపతి తత్పుత్రుడైన కాకతీయ్య రుద్ర దేవ మహారాజులుంగారున్ను అధికారములు చేశ్ని మీదు రెడ్లు బలవంతులై యీ దేశములు యేల్ని తదనంతరం తిర్గి గజపతి వారు శాలివాహన ౧౪౩౬ శకం వర్కు (1514 AD) ప్రభుత్వము చేశిరి.

శాలివాహనం ౧౪౩౭ శకం (1515 AD) కర్నాటక రాజయ్ను కృష్ణరాయులు గజపతి వార్ని జయించ్చి కొండవీటి దుర్గ్గం పుచ్చుకొని ప్రభుత్వం చేశే యడల వీరి ప్రధానులయ్ను హరి బలపు తింమ్మరసయ్య గారి కొమారులయ్ను లక్ష్మీకాంతర్సులు గారు ప్రచ్ఛన్న కేశవ స్వామి వార్కి ఆలయం కట్టించ్చి శ్రీ స్వామి వార్ని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వార్కి సకలోత్సవములు జరిగించ్చినారు.

తదనంతరం అచ్యుతరాయుల వారి అధికారం జర్గిన తర్వాతను శ్రీ మన్మ మహా రాజాధి రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప సదాశివ దేవ మహారాయలుంగ్గారు రత్న శింహ్వాసనా రూఢులై పృథ్వీసాంబ్రాజ్యము చేయుచుండి శ్రీ మన్మహా మండ్డలేశ్వర రామ రాజయ్య దేవ మహారాజులుంగార్కి యీ దేశాన్కి మానవయంత్రానకు పాలించ్చ నవధరించ్చిరిగన్కు వారు ప్రభుత్వము చేస్తూ కొంమ్మూరు పరగణే రావిపాడు గోకులమూడి గ్రామాల కరణాలు బ్రాహ్మలు స్థానం వారు వూడిగె సాని బోగాల వార్కిన్ని యిచ్చ్ని ధర్మ శాసన క్రమ మెట్లంటన్నను శ్రీ మన్మహా రాజాధిరాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప సదాశివ దేవ మహా రాయులుంగారు శింహ్వాసనస్థులై సాంబ్రాజ్యం శేయుచు మాకు పాలించ్చినవధరించ్చిన పర్వతాల మల్లికార్జున లింగ్గానకు జేరి వచ్చి కొంమ్మూరు గ్రామాలను శ్రీ అగస్తేశ్వర శ్రీ మన్మమహా దేవుని అంగ్గ రంగ్గ వైభవాల్కున్ను సాగివచ్చి గ్రామాల వారు వూడిగె సాని బోగుల వారు కరణాలు బ్రాహ్మలు చేశ్ని వ్యవసాయాలకు పూర్వ మర్యాదను కోరువెట్టి వారు. యీ చేశ్ని వ్యవసాయాల్కు పంటన్ను కట్నం కానికె విరాశలు మొదలయ్ను రొఖ్కం కాసు సర్వ మాన్యము యిస్తిమి. కొంతమంద్ది అన్య గ్రామాలకు వెళ్ళిపోయ్ను వార్ని గ్రామాల్కు రప్పించ్చి వ్యవసాయం చేయించ్చిరి. మీ పుత్ర పౌత్ర పారం పర్యంగ్గాను ఆ చంద్రార్కం స్థాయిగాను శ్రీ అగస్తేశ్వర శ్రీ మన్మహాదేవుని ముఖమంటపాన ఉత్థాన ద్వాదశి పుణ్యకాలాన శిలా ధర్మశాసనం వేయిస్తిమి. యీ ధర్మ శాసనం యెవరు గన్కు తప్పి రొఖ్కం కాసు వీసాలు కొంన్నాను. గంగ్గ దగ్గిర గోవు బ్రాహ్మణునిన్ని తమ తల్లి తండ్రాదులు గో హత్య బ్రంహ్మత్య దేవ హత్య పాత కాల బోవువారు.

శ్లో॥ స్వదత్తాం ద్విగుణం పుణ్యం । పరదత్తాను పాలనం ।
పరదత్తా పహారేణ స్వదత్తాని ష్ఫలం భవేత్ ॥

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శక వరుషంబ్బులు ౧౪౭౦ (1548 AD) అగునేటి ప్లవంగ్గ సంవ్వత్సర కార్తీక శుద్ధ ౧౧ సోమవారం రోజ్జు యేతద్ధర్మంబ్బులు శాసన స్తంభంబ్బుల మీద లిఖింపచేశినారు.

తదనంతరం శ్రీ రంగ్గ రాయ దేవ మహారాయలుంగ్గారు ప్రిభుత్వము చేశే కాలమంద్ధు చతుర్ధకులుడైన శేషాద్రినాయుడు గార్కి యీ దేశాన్కి ప్రభుత్వం యిచ్చిరి గన్కి అతను అధికారం చేస్తూ వుండ్డి స్వామి వార్కి బయట ప్రాకారం కట్టించ్చి రాజులుంగారు కట్టడి చేశ్ని ప్రకారం జరిగించ్చి గుడి పారత్తి స్థానీకులు మొదలయ్ని వారు స్వామి వారి యొక్క హక్కు వంచ్చన చేశి హరింవ్చకుండ్డా స్వస్తిశ్రీ శాలివాహన శక వర్షంబ్బులు ౧౪౮౬ (1564 AD) అగు నేటి యువ్వసంవ్వత్సర కార్తీక బహుళ 30లు గురువారం రోజ్ను యేత ధర్మంబ్బులు శాసన స్తంభంబ్బుల మీద లిఖింప్ప చేశి ప్రమాణంబ్బులిడి శాలివాహనం ౧౫౦౦ (1578 AD) వర్కు ప్రభుత్వము చేశెను.

తదనంతరం కర్నాటక్కు రాజులను జయించ్చి మ్లేచ్ఛులు దేశములు ఆక్రమించ్చి బారామహల సద్ధీ హోదాలను నిర్నయించ్చి సర్కారు సముతు బంద్ధీలు చేశే యెడల యీ గ్రామం చర్కారు సముతులో చేర్చినారు గన్కి సముతు ఆమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా బహుదినములు అమాని మామ్లియ్యతు జర్గించ్చినారు. అప్పట్లో యీ స్వామి వాల్లకు పూర్వీకమయ్ని అగ్రహారములు మొదలయ్నివి జప్తు చేస్కని నిత్య నైవేద్య దీపారాధనల్కు స్వామి వారి యొక్క పరిజనానకుంన్ను చేశ్ని నగలు—

ర శ్రీ స్వామి వాల్లకు

వ ౩ శ్రీ అగస్త్యేశ్వర స్వామి వార్కి

౩ శ్రీ చన్న కేశవ స్వామి వార్కి

౧ ౫ । ౦ పరివారాన్కి

వ ౧ స్థానాచార్లకు

ర స్వస్తి వాచకులు

౩ భజంత్రీలకు

౩ భోగం వాండ్లకు

౦ । ౦ భట్టు మాధవునికి

---

౨ ౩ । ౦

గగ ౧ ర వుత్సవాదులు మొదలయిన వాట్కి సాలీనా

౧ ౦ శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారికి

ర శ్రీ చన్న కేశవ స్వామి వారికి.

యీ ప్రకారంగా నిన్నర్ణయించ్చినారు.

స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో కొండ్డపేటి శీమ జమీవాల్లకు మూకు వంట్లు చేశి పంచ్చి పెట్టే యడల యీ గ్రామం సర్కారు మజ్కుందార్లుర్ణ అయ్ని మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులో చేరి చిల్కలూరి పాటి తాలూకాలో ధాఖలు అయినందున్న వెంకన్న పంత్తులు అప్పాజీ పంత్తులు వెంకట్రాయనింగారు వెంక్కట కృష్ణునింగారు ప్రభుత్వము చేశ్ని తర్వాతను వెంక్కట కృష్ణునిం గ్గారి కొమారులయ్ని నర్సంన్నారావు స్న ౧౧౭౬ (1766 AD) ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౧౮౧ (1771 AD) ఫసలీ వర్కు ప్రభుత్వము చేశ్ని తర్వాతను ఆపయ్ని ఖ్రాశ్ని అప్పాజీ పంత్తులు గారి కొమారులయ్ని వెంకటేశం రావు గారు. స్న ౧౧౮౨ (1771 AD) ఫసలీలో తాలూకా సఖం పంచుకున్నారు గనుక యీ గ్రామం సత్తెనపల్లి తాలూకాలో దాఖలు అయ్నిందున్న వెంకటేశం గారు సదరహీ ఫసలీ లగాయతు ప్రభుత్వం చేస్తు వున్నారు.

౧ గుంటై సూర్యనారాయణ సోమయాజులు
౦ ౪ ౦ తాడేపల్లి అనంత రామంన్న గార్కి
౧ కాలిచ్ని పాపంన్న సోమయాజులు గార్కి
౩ శ్రీరంగ్గ పురవు గుడి మళ్ళ నరసింహ్వాచార్యులుగార్కి
౦ ౪౪ ౦ పయ్ని వాశ్ని భట్టు మాధవుని మనుమడయ్ని బుచ్చయ్యకు
———
౬ । ౦

యినాము యిప్పించ్చి ౧౨౦౫ (1795 AD) ఫసలీ వర్కు ౨౪ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను.

తదనంత్తరం [illegible]రులయ్ని వెంకటరమణయ్య గారు ప్రభుత్వానకు వచ్చి
౧ పంన్నల [illegible].........
౦ ౪ ౦ క[illegible]వ్వల పాటి లక్ష్మయ్యకు
———
౧ ౪ ౦

యినాములు యిప్పించి సదరహీ దేవ బ్రాహ్మణ స్వాస్త్యములు పూర్వము నుంచ్చి కరిణీకులకు నాల్గు సంప్రతులకున్ను వుండుకున్న మాన్యాలు కు ౨ కుచ్చెళ్లు నడిపిస్తూ స్న ౧౨౨౧ (1811 AD) ఫసలీ వర్కు ప్రభుత్వము చేస్తూ వున్నారు.

రిమాక్కు గ్రామం గుడి కట్టు - రమారమి ............................కి మినహాలు.

౪ పాలెములు ౪ కి

౧ గ్రామానక్కు...............వుత్తరం కటరిపాడు పాలెం

౧ గ్రామానకు ఆజ్ఞేయం పెద్దదరి పాలెం.

౧ గ్రామానక్కు దక్షిణాన గాలరపాడు.

౧ గ్రామానక్కు పశ్చిమం నాగుల పాలెం.

౧౫౦ కొంమ్మూరు గ్రామ కంఠం

౫ చర్వులు కుంట్లలు ౨౩కి

౫ కసుబాలో చర్వులు

౧ గ్రామానక్కు పశ్చిమ భాగం మానూరి తవ్వించ్చిన చరువు.

౧ యీశాన్య భాగమంద్దు మంగలి వాని చర్వు యిప్పుడు చంన్నపాటి రామచంద్రుడు మరామతు చేయించినది. యీ రెండు పెద్ద చర్వులు.=

౧ కట్రపాడు పాలెం పడమట గంగ్గరాజు సర్రాజు వేయించ్చి చర్వు.

౧ పెద్ద దరిపాలెం తూపున పెద్దివారు వేయించ్చి చరవు.

౧ గాలరపాడు దక్షిణానను మన్ని కుంటవారు వేయించ్చి చర్వు.

౨ నాగులపాడు

౧ పౌలానక్కు వాయువ్య భాగం ఆ స్వామి వేయించ్చిన చర్వు.

౧ దినక్కు పశ్చిమం నాగులు చర్వు

౨ మాలపల్లెలు ౨౹

౧౪ పాలెంలో కుంట్లలు చర్వులు.

౩ అడ్సుమల్లి జమీదారు

౧ వేలిరాజు గుంట్ట

౧ పగ్గాబత్తుని కుంట్ట

౧ సమామి వారి కుంట్ట

౧ గ్రామాన్కు నైరుతి భాగం వేయించ్చివి.

౧ గ్రామాన్కు పశ్చిమం కరి చంద్రాయ కుంట్ట

౨ గ్రామాన్కు వాయువ్యం

  ౧ పుల్లికుంట్ట

  ౧ .........కుంట్ట

౧ గ్రామామ్కు వుత్తరం మూతిఁకుంట్ట

౧ గ్రామాన్కు యీశాన్యం ఆంకక్కమ గుంట్ట

౧ తూర్పున రాయప్ప కుంట్ట

౨ ఆగ్నేయమూలను

౧ దంట్టా కుంట్ట.

౧ వెంకక్కటమ్మ కుంట్ట

౩ దక్షిణాన్కు

  ౧ పుట్టలంమ్మ కుంట్ట

  ౧ అమిరిసేడి అక్కుల చర్వు

  ౧ తిక్కరాయచర్వు దక్షిణపు పొలిమేర మీస దొంక్కలు ౪కి.

౧ వోంకార్కర నదీ పగ్గైరా యేర్లు ౪కి

౨ వనం తోటలు ౨కి.

  ౧ కసుబాకు యీశాన్యం చంన్నుపాటి పర్వతాలు సుంన్నె వారు వేయించ్చి తోట కట్రపాడు దగ్గెర పాలేన్కి.

  ౧ వుత్తరం కందిమళ్ళ పాపయ్య వేయించ్చిన వనం తోట—

---

౨౬౫౦ యినాములు

౭ ౨౮ ఫెబ్రివరి అ. న. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం.

మల్లయ వ్రాలు.

# కొర్లిమర్ల

కయిఫియ్యతు । మౌజె కొర్లిమర్ల సంతు పొంన్నూరు తాలూకా చిల్కలూరు పాడు మృతుర్జాంన్నగరు యిలాకే రాజా మానూరి వెంక్కట కృష్ణారావు-

యీ గ్రామానకు పూర్వం నుంచ్చి కొర్లిమర్ల అనే వాడికి వుంన్నది. గజపతి శింహ్వాసనస్తుడయ్ను గణపతి మహారాజులుంగారు. శాలివాహనం ౧౦౫౬ (1134 AD) శకం లగాయతు ప్రభుత్వం చేస్తూ వుండ్డి వుండ్డగా వీరి దగ్గర మహా ప్రధానులయ్ను గోప రాజు రామంన్నగారు, శాలివాహనం ౧౦౬౭ (1145 AD) శకమంద్ధు బ్రాంహ్మణులకు మిరాశీ నిర్ణయించ్చె యడల కొర్లిమర్లకు వెలనాడు మౌద్గల గోత్రులయ్ను ప్రభాకరునికి మేక భోగంగ్గా గ్రామ కరిణీకపు మిరాశీ నిర్ణయించ్చినారు గన్కు అతను కొన్ని సంవ్వత్సరములు అనుభవించ్చిన తర్వాతను అతని కొమారుడయ్ను మూర్తిరాజు శాలివాహనం ౧౧౧౭ (1195 AD) శకమంద్ధు గ్రామంకు తూర్పుభాగమంద్ధు వారికి యిష్టదైవమయ్ను ఆదిలక్ష్మి కామేశ్వరి అమ్మవారి పేరను చెర్వు వేయించ్చి యీ చెరువు పడమటి కట్ట మీదను శివాలయం కట్టించ్చి శ్రీ రామలింగ్గ స్వామి వారనే లింగ్గమూర్తిని ప్రతిష్ఠ చేశి యీ ఆలయా నకు వుత్తర భాగమంద్ధు కామేశ్వరి అమ్మవారికి శింహ్వాసనమని శిలాఫలకం వేయించ్చి అక్కడ వుయ్యాల యేర్పరచి గ్రామానకు వాయువ్యమూలను విష్ణు స్తలం కట్టించి శ్రీ వేణు గోపాల స్వామి వారిని ప్రతిష్ఠ చేశి శ్రీ ఆంజనేయ ప్రతిష్ఠానుంన్ను చేయించ్చిన వారయి యీ గ్రామా నకు వుత్తర భాగమంద్ధు గణాధిపతి ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారాధనలకు యిచ్చిన యినాములు.

| | |
|---|---|
| ౧ | శ్రీ రామలింగ్గ స్వామి వారికి గణాదిపతికి యిచ్చిన యినాము. |
| ౧ | శ్రీ గోపాల స్వామి వారికి ఆంజనేయస్వామి వారికి యిచ్చిన యినాము. |
| ౨ | రెండు కుచ్చళ్ళున్ను గజపతి వారిచాతను సదరు వ్రాయించ్చి యిప్పించ్చి స్వామి వార్లకు సకలోత్సవములు జరిగించ్చినారు. |

తదారభ్యా ప్రభాకరుడు మూర్తిరాజు వంశీకులయ్నువారు. కొర్లిమర్ల వారనే గ్రామనామం అగ్రహా నామం కలిగి పిశివలి దలిపిడీలుగా మిరాశీ రశ్మితేజో పార్జనుల అనుభవిస్తూ వుండ్డి వున్నారు. రెడ్డి పెద్దె కర్నాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వరకు జరిగిన తర్వాతను మ్లేచ్ఛ ప్రభువులు ఆయ్ను మలికి విభురాం పాదుశహా వారు హింమూ రాజయ్ను శ్రీ రంగ్గరాయలు వారిని జయించ్చి యీ దేశము ఆక్ర

మించ్చుకుని ఆమీనుముల్కు అనే అతంన్ని యీ దేశాన్కు ప్రభుత్వం నిమిత్తం పంపించె గన్కు ఆతని ఆపడి చాతను దేవాలయముల్కు అర్చనాదులు జరగకపోయెను.

తదనంతరం మొగలాయీ వారు యీ కొండ్డవీటి శీమ సర్కారు సంతు బంద్ధీలు చేశే టప్పుడు యీ గ్రామం పొన్నూరు సముతులో దాఖలు చేసినారు. గన్కు సంతు ఆమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా బహుదినములు అమాని మామలియ్యాతు చేస్కుంన్నారు.

స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో యీ సర్కారు జమీదార్లకు పంచ్చి పెట్టే యడల యీ గ్రామం మానూరి వెంక్కంన్నా మజుందారు గారి ంత్తు వచ్చి చిల్కలూరి పాటి తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు వెంక్కంన్న పంత్తులు గారు అప్పాజీ పంత్తులు గారు ప్రభుత్వములు జరిగిన తర్వాతను. వెంక్కట రాయనింగారు స్న ౧౧౪౪ ఫసలీ (1734 AD)లో ప్రభుత్వానకు వచ్చి స్న ౧౧౬౩ (1753 AD) ఫసలీలోను బాలకి పెద సంగ్గంన్న గారికి.

కు ౦౪౦ అరకుచ్చల యినాము యిచ్చి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౧౬౪ ఫసలీ (1554 AD) వర్కు ౨౧ సంవ్వత్సరములు రాజ్యం ప్రభుత్వం చేశెను.

తదనంత్తరం వెంక్కట కృష్ణనింగారు స్న ౧౧౮౫ (1775 AD) ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి అధికారం చేశేటప్పుడు వీరిది వాసులయ్ని వృమ్మెత్తాల నరుసు పంత్తులు గారు గ్రామానకు దక్షిణం పంట్ట చెరువు త్రివ్వించ్చినారు. వీరి అనుజులయ్ని కృష్ణంమ్మ గారు, గ్రామాన్కు పశ్చిమం పంట్ట చెరువు త్రవ్వించ్చినారు. యీ వెంక్కట కృష్ణనింగారుంన్ను సదరహి ఫసలీ లగాయతు ప్రభుత్వం చేస్తూ యిచ్చిన యినాములు.

౦ । ౦ వేదాంతం వెంగ్గళా చార్యులు గార్కి ఖరనామ సంవ్వత్సరములో యిచ్చ్ని యినాము.

౦ । ౦ పూర్వోత్తరము నుంచ్చి గ్రామ పౌరోహితుడైన రామదును రంగ్గప్పకు యిచ్చిన యినాము.

౦ । ౦ బాలకి వీర రాఘవులకు.

౦ ౪ ౦ మజ్కూరి కరణమయ్ని కొలిచె౯మల౯ పేరాిజు యిచ్చిన యినాము.

౦ । ౦ స్న ౧౧౮౦ ఫసలీ (1770 AD) ఖరనామ సంవ్వత్సరములో గ్రామాన్కు వాయవ్య భాగమంద్దు చెరువు త్రవ్వించినాడు గన్కు యిచ్చ్ని యినాము.

౦ । ౦ కరణీకపు యినాము రాయించ్నిది.

౦ ౦ స్న ౧౧౮౪ (1774 AD) ఫసలీలో వోరుగంటి జటావల్లభుని గారికి.

౦ ౦ స్న ౧౧౮౪ (1774 AD) ఫసలీలో భాగవతుల శివన్న వెంకటరామన్న గారికి.

———

౧ ౻ ౦

యినాములు యిప్పించ్చి స్న ౧౧౬౫ (1755 AD) ఫసలీ లగాయతు స్న ౧౧౮౪ (1774 AD) వర్కు యిరవై సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను.

తదనంతరం వీరి కొమారుడయ్ని నరసన్నగారు ప్రభుత్వానకు వచ్చి యిచ్చిన యినాములు.

౦ । ౦ ..................న్నా రాయనిం గారికి స్న ౧౧౮౬ ఫసలీ (1776 AD) హీవళంబి సంవ్వత్సరం యిచ్చిరి.

౧ ౪ ౦ యీ ఫసలీలోనే బాడి వెంకటరాయునింగారికి యిచ్ని ది.

౦ । ౦ కుంచ్చబొట్లు వెంకట జోశ్యుల గారికి స్నదు కు ౦౪౦ పొలము స్న ౧౨౦౨ ఫసలీ (1792 AD) ప్రమాదీచ సంవ్వత్సరములో యిచ్ని యినాము.

౦ ౪ ౦ తాడికోట శ్రీనివాసాచార్యుల గారికి.

౦ । ౦ కొత్తపల్లి వెంకటాచలానికి.

౧ సరశాదా కృష్ణాజీ పంతులు గారికి.

౦ ౪ ౦ యీ అచ్యుత రామన్నకు.

౦ ౪ ౦ కండ్దబాల పద్మనాభునికి పాలెపు చెర్వు యినాము.

౦ ౪ ౦ పెద్ది పాపయ్యకు చెర్వు యినాము.
స్న ౧౧౯౦ ఫసలీ (1780 AD)లో యిచ్నిది.

౦ ౪ ౦ శ్రీ కళ్లెపల్లి నాగేశ్వర స్వామి వారికి. స్న ౧౧౯౯ ఫసలీ (1789 AD)లో యిచ్నిది.

౦ ౪ ౦ కొలిచెమఃచె వీరాాజు స్న ౧౨౧౮ ఫసలీ (1808 AD)లో యిచ్నిది అధరా వుయ్య వెంకట నరశింహ్వాచార్యులు గారికి పూర్వం వెంకన్న పంతులు గారు యిచ్ని యినామ్కు తిరిగి స్నదు (సనదు) వ్రాయించ్చి యిప్పించ్నిది.

౧ ............మజ్కూరిలో వున్న పూర్వీకమయ్ని గోపాల స్వామి వారికి శ్రీ అంజనేయ స్వామి వారికి మజ్కూరి మిరాశీదారుడయ్ని కొలిచెమలచె వెంకన్న స్న ౧౨౦౭ ఫసలీ (1797 AD)లో

పునహ ఆలయం జీర్ణోద్ధారం చేయించ్చి పునహ ప్రతిష్ఠ చేయించ్చి నాడు. గన్కు రాజా రంగ్గన్నగారు యిచ్చి యినాము.

---

२ । ०

యినాము యిప్పించ్చి స్న ౧౧౮౫ (1775 AD) ఫసలీ లగాయతు స్న ౧౨౨౦ (1810 AD) ఫసలీ వర్కు ౩౫ సంవ్వత్సరములు ప్రభుత్వము చేశెను.

తదనంత్తరం వీరి తంమ్ములయ్ని వెంకంన్న గారి కుమారులగు వెంక్కట కృష్ణసిం గారు ప్రభుత్వానకు వచ్చి స్న ౧౨౧౯ (1809 AD) ఫసలీ లగాయతు స్న ౧౨౨౨ ఫసలీ (1812 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వుంవ్నారు.

రిమార్కు : గ్రామం గుడి కట్టు కుచ్చళ్లు ౧౨౦కి మ్నిహాలు (మినహాలు).

| | | |
|---|---|---|
| ౧ | గ్రామ కంఠం పాలెము- | |
| ౦ । ౦ | మాలపల్లెలు ౨ కి- | |
| ౧౨౻౦ | చెరువులు ४ కి- | |
| | ౦ ౹ ౦ | కొలిమల్ల పెద మూర్తి రాజు కామేశ్వరి అమ్మ వారి పేరను తవ్వించ్చిన చెరువు ౧కి. గ్రామ చెరువుకు. |
| | ౦ । ౦ | కొలిమల్ల వీరారాజు త్రివ్వించ్ని చెరువు- |
| | ४ | వుమ్మెత్తాల నరుసు పంత్తులు గారు......... |
| | ౮ | కుంట్టలు ४కి- |
| ౦ । ౦ | కొండ బాల పద్మనాభుని కుంట్ట | |
| ౦ । ౦ | పెద్ద పాపయ కుంట్ట వ ౧కి | |
| ౦ । ౦ | నాగయ కుంట్ట | |
| ౦ । ౦ | నల్లకుంట్ట- | |
| ౧ | డొంక్కలు ౨ కి- | |
| ౦ । ౦ | వుమ్మెత్తల వెంక్కంన్న గారు వేయించ్ని వనం తోట వ ౧ కి. | |
| ౨ ౹ ౦ | అవ్వరుకాడు | |
| ౧ | యినాములు | |

---

౫ ౻ ౦ గ్కు తలిమ్మా २०

శేరి ౬౧౹౦ సావారం. ౮౻

**కయిఫియ్యతు మొతుకా**

దినం ౬ డిశంబరు అన ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం అంగ్గీరస నామ సంవ్వత్సర మాగశిర శుద్ధ ౩ ఆదివారం

# గరికెపాడు

కయిఫియ్యతు మౌజే గరికెపాడు సంతు పొంన్నూరు తాలూకె చిల్కాలూరు సర్కారు మృతుజా జాంన్నగరు రాజా మానూరి వెంకట కృష్ణా రావు మజుంద్దారు.

ఈ గ్రామాన్కు పూర్వం నుంచ్చిన్ని గరికెపాడు అనే వాడికె వుంన్నది. గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగ్గారు ప్రభుత్వం చేశెటప్పుడు వీరి దగ్గిర మహా ప్రధానుఃయ్ని గోపరాజు రామంన్న గారు శాలీవాహనం ౧౧౬౭ శకం (1145 AD) మంద్ను సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు నిరణాయించే యడల యీ గ్రామాన్కు వెలనాడు పరాశర గోత్రులయ్ని అమ్మిరాజు గంగరాజుకు ఎక భోగంగా మిరాశి నిరణాయించి యిచ్చినారు. గన్కు తదారభ్యయే తద్వంశీకులయ్ని వారు గరికపాటి వారు అనే అభిదానం చాతను అనుభవిస్తున్నారు.

సదరహి గంగరాజు కరిణీకం అనుభవిస్తూ వుండి గ్రామంలో శివాలయం కట్టించి లింగ ప్రతిష్ఠ చేశినారు.

వడ్డె రెడ్డి కర్నాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జరిగిన తర్వాత మొగలాయి ప్రభుత్వం వచ్చె గన్కు కొండ్డవీటి శీమ సముతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు సముంతులో దాఖల్ చేశి సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా బహు దినములు అమాని మామిలియ్యతు జరిగించినారు. కొండ్డవీటి జమిదార్లకు పంచి పెట్టె యడల యీ గ్రామం సర్కారు మజుందారులయ్ని రాజా మానూరి వెంక్కంన్న పంత్తులు గారి వంట్టులో వచ్చి చిల్కాలూరి పాటి తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు వెంక్కన్న పంత్తులు వెంక్కట్రాయనింగారు స్న ౧౧౬౫ ఫసలీ (1775 AD) వర్కు అధికారం చేశ్ని తర్వాతను స్న ౧౧౬౬ ఫసలీ (1756 AD) లగాయతు వెంకట్రాయనింగారు ప్రభుత్వం చేస్తూ వుండ్డగా వీరి రాజ బంధువులయ్ని పులుగుండం హయిగ్రీవ పంతులు యీ గ్రామానకు దక్షిణ పార్శ్వమంద్ధు, గ్రామ మధ్యమందు విష్ణు స్తలం కట్టించ్చి శ్రీ వేణు గోపాల స్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వార్ని పూజించడాన్కు కాకమాను బుచ్చయ్య అనే విప్రునుణ్ని నిరణాయించినారు గన్కు నిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలంద్దుకు కు ౧ కుచ్చల భూమి యినాము యిప్పించి వెంకట కృష్ణమ్మ గారు వీరి తనూజులయిన నరసన్న రావు గారు స్న ౧౨౧౮ ఫసలీ (1808 AD) వర్కు ప్రభుత్వం చేశ్ని తరువాతను వీరి తమ్ములయ్ని వెంక్కంన్న పంతులు గారి కొమారులయ్ని వెంక్కట కృష్ణనింగారు స్న ౧౨౧౯ ఫసలీ (1809 AD)లో ప్రభుత్వం వహించి అధికారము చేస్తూ వున్నారు.

రిమార్కు గ్రామం గుడి కట్టు కుచ్చళ్ళు ౨౦౦

కిమ్మిహాలు—

| | | |
|---|---|---|
| ౪ | గ్రామ కంఠాలు | |
| ౧ ౪ | కసుపా | |
| ౨ ౻ ౦ | పాలేంలు ౪ కి. | |
| | ౦ । ౦ | తెల్లయ పాలెం |
| | ౦ ౻ ౦ | వెసనపాడు. |
| | ౦ । ౽ | చింతల చెరువు వారి పాలెం |
| | ౦ । ౽ | కానసపూడి వారి పాలెం |
| ౪ | చెరువులు కుంటలు ౮ కి. | |
| ౨ | చెరువులు ౪ కి | |
| | ౦ ౻ ౦ | చెరువు ౧ కి |
| | ౦ ౻ ౦ | కొండపాపడు వేయించ్ని చెరువు |
| | ౦ ౻ ౦ | చేరాల కానప్ప పంత్తులు వేయించ్ని చెరువు |
| | ౦ ౻ ౦ | కరణం కేశవులు వేయించ్ని చెరువు. |
| ౨ | కుంటలు ౪ కి. | |
| ౩ | పంటకు పనికి రాని చవిటి భూమి | |
| ౧ | డొంక్కలు ౩ కి. | |
| ౨ | పొంన్నూరు డొరక్క ౧ కి. | |
| ౨ | కాకమాను డొంక్క ౧ కి. | |
| ౨ | జలిలుఖాముని పాలెపు డొంక్కప ౧ కి | |
| ౧ ౻ ౦ | రేటూరి డొంక్క ప ౧ కి | |
| ౧ ౻ ౦ | అప్పాపురం డొంక్క ప ౧ కి. | |
| ౧ | పాంౘదపాటి డొంక్క ప ౧ కి. | |
| ౧ ౧ | వాగేరు పడ్మటి పొలిమేర నుంచ్చి తూపుఋ పొలిమేర మట్టుకు | |
| ౩ ౦ | కుమ్మమూరు చెరువు తట్టున ఆగి వున్నది. | |
| ౧ ౦ | నండ్డూరి చెరువులో తట్టున ఆగి వున్నది. | |

———

౮ ౨

గాక తరిం్మా ౧ ౦ ౮

యినాములు

౧ శ్రీ స్వామి వారికి మానూరి వెంకట కృష్ణనిం గారు చేశ్నది
౨ బోడి వెంకంన్న గారిది.
౧ తాటిపాక వెంక్రామా చార్యులకు.
౩ మానూరు భారతెమ్మ గారు
౦ ౪ ౦ భాగవతుల అన్నేశ్వర సోమయాజులు గారికి
౦ ౪ ౦ శిష్టా పౌన్నం భొట్లకు
౧ పులుగుండం వెంకయ్య
౦ । ౦ కరణం యంగన్న రాజు
౦ ౪ ౦ కాజ పాపయ్య
౧ మరిశి శాయంన్న
౧ చెరెల కోనప్ప
౦ ౪ ౦ రాపాలు కామయ్య
౧ పాలవేటి అచ్చోతాలు

౧ ౩ । ౦

గాక తరిం్మా ౯౪౪౦

శెరి ౮౪౪౦ రాజు గారి సావరం ౧౦

కయిఫియ్యతు మొతకా. అంగ్గిర్స నామ సంవత్సరం పుష్య బహుళ ౧౩ శిరవారం ది. ౨౮ జనవరి అ. న. ౧౮౧౩ (1818 AD) సంవత్సరం.

# జూపూడి

కైఫియ్యతు మౌజే జూపూడి సంతు పొంన్నూరు తాలూకె చిల్కలూరి పాడు సర్కారు ముతుజా జాంన్నగరు ఖూలాకే రాజామానూరు వెంకట కృష్ణారావు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చిన్ని జూపూడి అనే వాడ్కి వున్నది. గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు యీ రాజ్యం చేశేటప్పుడు వీరి దగ్గిర మహా ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు శాలివాహనం ౧౦౬౭ శక (1145 AD) మంద్ధు బ్రాంహ్మణుల్కు గ్రామ కరిణీకములు వ్రాయించ్ని యిచ్చే యడల యీ గ్రామాన్కు వెలనాడు భారద్వాజ గోత్రుడయ్ని కాపల్లె సూరపరాజుకు యేక భోగంగ్గా మిరాశి నిన్నహించ్చినారు గన్కు తదారభ్యా యేతద్వంశీకులయ్ని వారు అనుభవింస్తూ వుంన్నారు. వడ్డెరెడ్డి కన్నాటక్కు ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జర్గిన తర్వాతను మొగలాయి ప్రిభుత్వం వచ్చె గన్కు ఆ అధికారులు దేశముఖు దేశపాంఢ్యా మొదలయిన బారాముత సర్ధీ హోదాలు నిన్నహాయించ్చి కొండ్డవీటి శీమ సముతు బంధ్దీలు చేశే టప్పుడు యీ గ్రామం పొంన్నూరు సంతులో దాఖలు చేశి సంతు ఆమీలు చౌదరి దేశపాంఢ్యాల పరంగ్గా సన్న ౧౧౨౧ ఫసలీ (1711 AD) పర్కు అమాని మామ్లియ్యతు జర్గించ్చినారు. సన్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో యీ కొండ్డవీటి శీమ జమీదాల్లహాకు పంచ్చి పెట్టె యడల యీ గ్రామం చిల్కలూరి పాడు తాలూకాలో మానూరి వెంకన్న పంత్తులు గారి వంటులో వచ్చినది. గన్కు వెంకంన్న పంత్తులు గారు అప్పాజీ పంత్తులు వెంకట్రాయినింగారు వెంకట కృష్ణునింగారు నర్సన్నగారు సన్న ౧౨౧౯ (1809 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను వెంకట కృష్ణునింగారు సదరహి శకము లగాయతు ప్రిభుత్వం చేస్తూ వుంన్నారు.

రిమాకుల గ్రామగుడి కట్టు కుచ్చళ్లు ౮ంకి మిన్నహాలు

౧ గ్రామ కంఠం

౦ । ౦ మాలపాడు

౦ ౪ ౦ బత్తూల పాపయ వనం తోటకు

౧ । ౦ చర్వ కుంట్టలు ౩కి

౦ ౪ ౦ గ్రామ చర్వునకు ౧కి

౦ । ౦ మామిడి కుంట్టవ ౧కి

౦ ౦ ౨ మాల కుంట్ట వ ౧కి

| | | |
|---|---|---|
| | ౦ ౦ ౨ | మాదిగె కుంట్ట వ ౧కి |
| | ౦ । ౦ | కనుకయ కుంట్ట వ ౧కి |
| ౧ | డొంక్కలు ౪కి | |
| ౧ ౦ | కొడుక్క | |

———

౧౪ గ్రా తతింమ్మా ౨౬

# దండమూడి

కయిఫియ్యతు మవుంజే దండ్డమూడి సంతు నాదేండ్ల తాలూకే సత్తెనపల్లి సర్కారు మృతుజా జాంన్నగరు యిలాకే రాజా మానూరి వెంకట రమణయ్య రావు మజుందారు —

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి దండ్డమూడి అనే పేరు వున్నది.

గణపతి శింహాసనస్థుడయ్ని గణపతి మహారాజులుంగారు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గిర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు శాలీవాహనం ౧౦౬౭ శక (1145 AD) మందు ప్రభువు దగ్గర దానంబట్టి సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామ కరిణీకవు మిరాశీలు నిర్ణయించ్చే యడల యీ గ్రామాన్కు నందవరీకులు రుక్శాఖాధ్య యనులున్న శ్రీవత్సస గోత్రులున్ను అయ్ని ఆధానంతిమ్మరాజు అనే అతనికి ఏకబోగంగ్గా మిరాశి నిర్ణయించ్చినారు గన్కు తదాది మొదలుకొని యే తద్వంశజు లైనవారు గొట్టిపాటి వారు అనే అభిదానం చాత అనుభవిస్తూ వున్నారు.

వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు శాలివాహానం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జర్గిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చెను గన్కు కొండ్డవీటి శీమ సంత్తు బంధ్డీలు చేశేటప్పుడు యీ గ్రామం నాదేండ్ల సంతులో దాఖల్ చేశి సముతుకమీలు దేశస్తుల పరంగా బహుదినములు అమాని మామిలియ్యతు జరిగించ్చినారు.

కొండ్డవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదాలర్కు పంచిపెట్టేయడల యీ గ్రామం సర్కారు మవుంద్దారులయ్ని మానూరి వెంకన్న పంత్తులు వంట్టులో వచ్చి చిల్కలూరిపేట తాలూకాలో దాఖలు అయ్నది. వెంకన్న పంత్తులు అప్పాజీ పంత్తులు వెంకటాద్రియనిం గ్గారు, వెంకట కృష్ణుఁంగారు ప్రభుత్వం చేశ్ని తర్వాతను వెంకటకృష్ణుఁంగారి కొమారు లయ్ని రాజా నరసంన్నారావు గారు ప్రభుత్వం చేస్తూ వుండగా వయ్ని వాశ్రి అప్పాజీ పంత్తులు గారి కొమారులయ్ని వెంకటేశ్వర రావు గారు తాలూకా సఖం పంచుకునే యడల యీ గ్రామం వెంటేశం రావు గారి పంత్తువచ్చి సత్తెనపల్లి తాలూకాలో దాఖలు అయ్నది గన్కు వెంకటేశం రావు గారు సన్ ౧౨౦౪ ఫసలీ ౧౨౦౪ (1794 AD) వర్కు అధికారం చేశ్ని తర్వాతను తత్పుత్రులయ్ని వెంకట రమణయ్య రావు అధికారం వహించ్చి యిది వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు,

మవుజే మజ్కూరిలో నూరు సంవత్సరముల్కు పూర్వం మొగలాయి అమానీలో మజ్కూరి కాపు అయ్ని దేవినేని బసవన అనే అతను రాజలింగేశ్వర స్వామి వారనే శివస్తలం

కట్టించ్చి వుండెను. ఇటు తర్వాతను ఆ స్తలం శిలమయి పోయినందునను క్రోధన సంవ్వత్సరములో మజ్కూరి కాపు అయ్ను వెల్లంకి బసవన అనే అతను తిర్గి శివాలయం కట్టించి శ్రీ రాజలింగ్గేశ్వర స్వామి వారిని తత్సంవత్సర ఆశ్వీజ శు ౧ ల రోజ్ను పునః ప్రతిష్ఠ చేశినాడు గన్కు యిదేమన్కి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగ గలందులకు కు ౦॥౦ అర కుచ్చెల మాన్యం జమీదార్లయిన మానూరి వెంకట రమణయ్య రావు గారు యిప్పించినారు.

రిమార్కు గ్రామం గుడి కట్టు కుచ్చేళ్ళు ౨ంకి మ్నిహాలు

౦ ॥ ౦ గ్రామ కంఠాలు

౦ ॥ ౽ వనం తోటల్కు

౦ । ౽ వెల్లంకి బసవయ్య చింత్తల వనం

౦ ౦ ౽ సంన్యాయల రామయ్య చింత్తవనం

౦ ౦ ౽ కంసాల గురప్ప చింత్తల వనం.

౦ । ౦ చెరువు కుంట్టలు ౨కి.

౦ ౦ ౽ శివ్వడ్డి రాయుడి కుంట

౦ ౦ ౽ మూరేశ్ని వెంకయ కుంట

౦ । ౽ మడుగులు వాగులు ౩కి

౦ ౦ ౽ పావులూరి వారి గోగల మడుగు

౦ ౦ ౽ పావులూరి వారి తీగె మడుగు

౦ ౦ ౽ రంగ్గయ్య తోట మడుగు.

౦ ॥। ౦ డొంకలు ౨ కి.

౦ । ౽ మజుకూరి నుంచి చిల్కలూరిపాడు పోయే డొంక

౦ । ౽ పసుమర్తి నుంచి రేటూరు పొయ్యే డొంక

౨ యీనాములు

౦ ॥ ౦ శ్రీ రామలింగ్గేశ్వర స్వామి వారికి

౦ ॥ ౦ గ్రామ పౌరోహితుడు తెలికెపల్లి చలమయ్య

౦ ॥ ౦ కంతేటి..............య్య

౦ ॥ ౦ పమిడి శివ..............భొట్లు

౦ ॥ ౦ అదరాపురం.........మదేవాచార్యులు

౦ । ౦ రామగోవింధము

౧ కరణాలు

| | |
|---|---|
| ౦ । ౦ | శ్రీరామ కవచం వెంకట భట్టు |
| ౦ ౫ ౦ | మెహతాదునాగం ముత్యాలు |
| ౦ ౫ ౦ | పడ్ల కమ్మెలకు |

——

౨ ౫ ౦ ।   గాక తతింమ్మా   శేరి - ౧౨౫౦

కయిఫియ్యతు మొత్తె జాం—

ఆ. న. ౧౮౧౩ (1813 AD) సంవ్వత్సరం జనవరి నెల తేది ౨౮

అంగ్గీరస నాం సంవ్వత్సర పుష్య బహుళ ౧౩ స్థిరవారం.

# దండ్లమూడి

కయిఫియ్యతు మౌజే దండ్లమూడి సంతు పొంన్నూరు సర్కారు మృతుజా జాంన్నగరు పరగణే తాలూకే చిల్కలూరిపాడు యిలాకే రాజామసూరి వెంకట కృష్ణారావు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి దండ్లమూడి అనే పేరు వుంన్నది.

గజపతి శింహాసనస్తుడయ్న లాంగ్లూల గజపతి మహారాజులుంగ్గారు పరాక్రమ వంతులై రెడ్డి కన్నాటక రాజులను జయించి ప్రభుత్వం చేశేటప్పుడు యజుశ్శాఖాధ్యాయనులుంన్ను కాస్యపస గోత్రోద్భవులుంన్నూ అయిన మంథవ శ్రీ రామనునులు గారు బహు శాస్త్రవేత్తలుంన్ను స్సంపన్నులుంన్నూ అయివుంద్దురు గన్కు వారి వల్ల నుంచ్చింన్ని సమస్త ధర్మశాస్త్రములు తెలియడాన్కు పౌరాణికత్వమునకు నిర్ణయించ్చే వారివల్ల నుంచ్చింన్ని సృతిస్మృతి పురాణేతిహస సత్యాది పలుకులు విని సంతోషించ్చి వారయి పౌరాణికులు పుత్రపౌత్ర పారంపర్యం జరగడాన్కు శాశ్విత జీవనములు చాయవలెనంన్న తాత్పర్యము చాతను శ్రీ రామమునులు గార్ని సన్మానించ్చి స్వస్తిశ్రీ శాలివాహన శకంబ్బులు ౧౩౪౧ (1419 AD) శకమంద్దు దండ్లమూడి అనే అగ్రహారం చేసి అష్ట భోగ సహితము గాను ధారా గ్రహీతం చేశినారు గనుక శ్రీరామునులు గారు అగ్ని హోత్రములతోటి యీ దండ్లమూడి అగ్రహారములోకి వచ్చి ప్రవేశించ్చి గృహ నిర్మాణములు చేసుకొని శిష్యులకు వేద శాస్త్రములు చెప్పుతూ నిరతాంన్న దానపరులై శ్రీరామమునులు గారుంన్ను వీరి కుమారులయ్ని రామానుజా చార్యులు వీరి పుత్రులు వెంకటాచార్యులు కన్నాటక ప్రభువు అయ్ని రామరాయలు వారి అధికారం పర్కు జర్గిన తర్వాతను శ్రీ రంగ్గ రాయలు వారు ప్రభుత్వంలో శితాపతి అయ్యావారుగారు బ్రింహ్మ విద్వాంసులు అయివుంద్దురు గన్కు వీరిని చాలా సన్మానించ్చి అగ్రహారములు యిచ్చినారు గన్కు అయ్న యీ స్తలమంద్దు దేవస్తానములు కట్టించ్చి శ్రీకేశవస్వామి వారిను ప్రతిష్ట చేశి నిత్య నయివేద్య దీపారాధనలు జరుగ గలందులకు.

కు ౦ ౫ ౦ శ్రీ రామేశ్వర స్వామి వారికి—

కు ౧ శ్రీ కేశవ స్వామి వారికి—

———

౧ ౫ ౦ పుచ్చళ్ళ భూమి యినాము యిప్పించినారు.

తదనంతరం మ్లేచ్ఛా క్రాంతమయ్యిన్నందున్ను అగ్రహారపు సౌజ్ఞ తప్పి మ్లేచ్ఛ ప్రభువులు కరిణీకపు హోదాలో వుండేలాగున్ను పయ్యిన వాస్రిన్ని శీతాపతి అయ్యవారి కుమారుడు రామకృష్ణయ్యను నిర్ణాయించ్చి కొండపీటి శీమ సముతు బంద్దీలు చేశేటప్పుడు వీరు యీ గ్రామం పొంన్నూరు సముతులో చేర్చి మాణిక్యారావు గార్ని దేశముఖి మన్నేవారుగా నున్ను మానూరి వారిని మజుందారులుగానున్ను పాత్రుని వారిని దేశపాండ్యాలుగా నున్ను నిర్ణాయించ్చి అల్లవర్తివారిని సముతుకు మాత్రం చవుదలుగానున్ను యేపరిచినారు గనుక్కు సముతు అమీలు గండ్గా పయ్ని వాస్రిన్ని దేశస్తుల పరంగ్గా తమ గ్రామం యొక్క కమాయిషు (కమామీసు) చేసుకుంట్టూ వచ్చినారు పయిన వాస్రిన్ని రామ కృష్ణయ్య అతని కొడుకు మంగ్గళాద్రి మొగలాయిలో ప్రవర్తించ్చినారు.

మొగలాయీ అమానీ ఆఖరులోనే దేవాలయములకు అర్చనాదులు జరుగక ఖిలమయి పోయినవి. ౧౧౨౨ ఫసలీలో (1712 AD) కొండపీటి శీమ జమిందారుకు మూడు వంట్లు చేసి పంచ్చిపెట్టె యడల యీ గ్రామం మానూరి వెంకన్నమజమ్దారు గారి వంట్టులో వచ్చినది. వెంకంన్న గారు ప్రభుత్వం చేస్తూ యిచ్చిన యినాములు—

కు ౦ ౪ ౦ వుపద్రష్ట శీతారామ శాస్తులు గారికి

౦ ౪ ౦ మండ్డప గంగ్గాధర శాస్తులు గారికి.

౧ కుచ్చర్ల్ల యినాము యిప్పించ్చి స్న ౧౧౬౦ (1750 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను అ...పంతులు వెంకటరాయనింగ్గారు ౧౧౬౦ ఫసలీ వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను వెంకట కృష్ణనింగారు స్న ౧౧౬౧ ఫసలీ (1751 AD) ప్రభుత్వానుక్కు వచ్చి యిచ్ని యినాములు.

కు ౦ ౪ ౦ వుమ్మెత్తాల కృష్ణప్ప పంతులు గారికి

౧ శివలంక్కు బుచ్చయ్య అయ్యవారు గారికి

౦ । ౦ మండ్డప రామకృష్ణ గారికి

౦ । ౦ యీ వెంకంన్న గార్కి

౦ । ౦ లక్ష్మీనారాయణ గార్కి

౧ సుబ్బరాజు రాయలు పంతులుకు

౩ ౦

యినాములు యిప్పించ్చి స్న ౧౧౭౮ ఫసలీ వర్కు (1768 AD) ప్రభుత్వం చేశెను. తరవాత వీరి కొమారులయ్ని నరసన్నా రావు గారు స్న (1769 AD) ఫసలీలో ప్రభుత్వానకు వచ్చి యిచ్ని యినాములు.

కు ౦ । ౦ మండ్డవ వెంక్కటాచార్యుల గారికి
౦ । ౦ యీ సోమంన్న గారికి
౦ । ౦ యీ వెంక్కంన్న గారికి
౦ । ౦ గ్రామ పౌరోహితుడు పాతూరి శ్రీ గిరిభొట్ల గారికి
౦ । ౦ ఆలపాటి వీరంన్న చెరువు వేయించ్చినాడు గనుక్క యిచ్చిన మాన్యం

౧ । ౦

యినాములు యిప్పించ్చి స్న ౧౨౧౯ (1809 AD) ఫసలీ వర్కు ప్రభుత్వంచేశెను. తరువాత వీరి తమ్ముడి కొమారుడయ్ని వెంక్కట కృష్ణసింగారు ప్రభుత్వాన్కి వచ్చి స్న ౧౨౨౧ (1811 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

యీ గ్రామాన్కు పూర్వపు అగ్రహారీకుల సంప్రతి వారయిన పంన్న వ్రాశ్ని మంగ్గశాద్రి యితని కొడుకు వెంక్కంన్న అతని కొమారుడు భావప్ప వీరి జ్ఞాతి వగైరాంతో కూడా కరిణీకం మిరాశీ అనుభవిస్తూ వున్నారు.

కయిఫియ్యతు వండ్డమూడి—

ఆ. స. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం డి. 30 డిశంబ్బరు అంగ్గీరస నామ సంవ్వత్సర మాగశిర బహుళ ౧౪ శనివారం—

# పొన్నూరు

కయిఫియ్యత్తు మౌజే దండ్డమూడి సంతు పొన్నూరు సర్కారు ముర్తుజాంన్నగరు మౌజే తాలూకే చిల్కలూరిపాడు.

యీ గ్రామాన్కు పూర్వంనుంచ్చి దండమూడి అనే పేరు వుంన్నది.

గజపతి సింహ్వాసనస్తుడైన లాంగూల గజపతి మహారాజులుంగారు పరాక్రమవంతులై రెడ్డి కనాటక్కరాజులను జయించి ప్రభుత్వము చేసేటప్పుడు యజుశ్శాఖాధ్యయనులుంన్ను కాశ్యపస గోత్రోద్భవులుంన్ను అయ్ని మండవ శ్రీరామ మునులు గారు బహుశాస్త్ర వేత్తలుంన్ను తపస్సంపన్నులుంన్ను అయివుందురు గన్కు వారివల్ల నుంచింన్ని సమస్త ధర్మ శాస్త్రములుంన్ను తెలియడాన్కు పౌరాణికత్వముంన్ను నిర్ణయించి వారివల్ల నుంచిన్ని శ్రుతి శ్మృతి పురాణేతిహాస తత్వార్ధములు వినిసంతోషించ్చినవారై పౌరాణీకుల్కు పుత్రపౌత్ర పారంపర్యం జర్గడాన్కు శాశ్వత జీవనములు చాయవలెనన్న తాత్పర్యం చేతను శ్రీరామమునులు గారి్ సన్మానించ్చి, స్వస్తిశ్రీ శాలివాహన శకవరుషంబులు ౧౩౪౧ (1419 AD) మందు దంతమూకి అనే గ్రామం అగ్రహారం చేశి అష్టభోగసహితంగ్గాను ధారాగ్రహీతం చేసినారుగన్కు శ్రీరామమునులుగారు అగ్నిహోత్రముతోటి యీ దండమూడి అగ్రహారంలోకి వచ్చి ప్రవేశించి గృహనిర్మాణముచేసికొని శిష్యుల్కు వేదశాస్త్రములు చెప్పుతూ నిరతాంన్నదానపరులై యీ శ్రీరామమునులు గారుంన్ను వీరి కొమారులయ్ని రామానుజాచార్యులు వీరి పుత్రులు వెంకటాచార్యులు కనాటక్క ప్రభువులైన రామరాయలు వారి అధికారం వర్కు జర్గిన తర్వాతను శ్రీరంగ్గరాయలు వారు ప్రభుత్వములో శీతాపతి అయ్యవారుగారు బ్రంహ్మ విద్వాంసులు ఆయి వుందురు గన్కు వీరిని చాలా సన్మానించి యీ అగ్రహారం జర్గించ్చినాడు గన్కు ఆయన యీ గ్రామమందు దేవస్తానములు కట్టించ్చి, శ్రీ కేశవస్వామి, భీమేశ్వరస్వామి వాల్లను ప్రతిష్ఠ చేశి నిత్యనయవేద్యముల్కు కేశవస్వామి వారికి కు ౧ భీమేశ్వర స్వామి వార్కి కు ౦౪౦ వెరశి కు ౧౪౦ భూమి యినాం యిప్పించ్చినారు.

తదనంత్తరం మ్లేచ్చాక్రాంతమయ్నందున్ను అగ్రహారపు సంజ్ఞతప్పించ్చి మ్లేచ్ఛ ప్రభువులు కరిణీకపు హోదాలో వుండ్డేలాగ్ను పైన వ్రాశ్ని శీతాపతి అయ్యవారు కొమారుడు రామకృష్ణయ్యను నిణయించ్చి కొండ్డవీటి శీమ సముతుబంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొన్నూరు సముతులో చేర్చి మాణిక్యరావు గార్ని దేశముఖి మంన్నెవారు గానుంన్ను, మానూరివార్ని మజ్ముంవాల్లుగానుంన్ను పాత్రుని వారిని దేశపాండ్యాలుగానుంన్ను నిణయించ్చి అలపత్తివార్ని సముత్కు మాత్రం చౌదలుగానుంన్ను యేపరచినారు గన్కు సముతు అమీలు గూడా పయిన్ వ్రాశ్ని దేశస్థుల పంగ్గా తమ గ్రామం యొక్క కమామీషు

చేస్కుంటూ వచ్చినారు. పయిన్రాశ్ని రామకృష్ణయ్య అతని కొమారుడు మంగ్గళాద్రి మొగలాయిలో ప్రవర్తించినారు. మొదలాయి అమాని ఆఖరులోనే దేవాలయములుక్కు అర్చనలు జర్గక బలమైపోయ్నిది స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి శీమ జమీదారులకు మూడు వంట్లు చేశి పంచిపెట్టే యెడల యీ గ్రామం మానూరి వెంకన్న మజ్ముందారిగారి వంట్టులో చేరినందున్ని వెంకన్న గారు ప్రభుత్వం చేస్తూ యిచ్చిన యినాములు—

కు ౦ ౪ ౦ వృపన్రిష్ట సీతారామ శాస్త్రుల్లు వారికి
౦ ౪ ౦ మంత్రవాది గంగ్గాధర శాస్త్రుల్లు గారికి.

యినాములు యిప్పించ్చి ౧౧౪౧ ఫసలీ (1731 AD) వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను అప్పాజీ పంత్తులు వెంక్కటాద్రియునింగారు స్న ౧౧౭౦ ఫసలీ (1760 AD) వరుకు ప్రభుత్వంచేస్ని తర్వాతను వెంక్కట కృష్ణనింగారు స్న ౧౧౭౧ ఫసలీ (1761 AD) లో ప్రభుత్వాన్కు యిచ్చిన యినాములు.

కు ౦ ౪ ౦ వుమ్మెత్తాలి కృష్ణప్ప పంతులు గారికి
౧ శివలంక్క బుచ్చయ్య అయ్యవాలగారికి
౦ ౧ ౦ మండవరామకృష్ణప్ప గారికి.
౦ ౧ ౦ యీ వెంకన్నగారికి
౦ ౧ ౦ యీలక్ష్మినర్సుకు
౧ నంబిరాజు రాయలు పంత్తులు గారికి

———
౩ ౧ ౦
———

యినాములు యిప్పించి స్న ౧౧౭౮ ఫసలీ (1768 AD) వర్కు ప్రభుత్వం చేసెను. తదనంతరం వీరి కుమారులయ్ని నర్సంన్నారావు స్న ౧౧౭౯ ఫసలీ (1769 AD)లో ప్రభుత్వానకు వచ్చి యిచ్చిన యినాములు—

కు ౦ ౧ ౦ మండవ వెంక్కటాచార్యులు గారికి
౦ ౧ ౦ యీ సోమంన్న గారికి
౦ ౧ ౦ యీ వెంకంన్న గారికి
౦ ౧ ౦ గ్రామ పౌరోహితునికి పోతూరి శ్రీగిరి భట్లు
౦ ౧ ౦ ఆలపాటి పీరంన్న చెర్వు వేయించినాడు గన్కు యిచ్చిన మాన్యం.

———
౧ ౧ ౦

యినాములు యిప్పించి స్న ౧౨౧౯ ఫసలీ (1809 AD) వరుకు అధికారము చేశెను. అటు పింమ్మట వీరి తమ్ముడి కొమారుడయిన వెంక్కట కృష్ణనింగ్గారు ప్రభుత్వాన్కు వచ్చి ౧౨౨౧ ఫసలీ (1811 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నార్రు.

నవంబరు నె 24 తారీఖు ౧౨౨౨ (1812 AD) సంవ్వత్సరం.

# దొప్పలపూడి

కయిఫియ్యతు మౌజె దొప్పలపూడి సంతు పొన్నూరు సర్కారు మృతుజా జాంన్నగరు తాలూకే చిల్కలూరుపాడు యిలాకె రాజామానూరి వెంకట క్రిష్టారావు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి దొప్పలపూడి అనే వాడికె వున్నది. గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి ప్రధానులంన్ను గోపరాజు రామంన్న గారు సమస్తమయ్ని నియోగులకు గ్రామ కరణీకపు మిరాశీలు యిచ్చే యడల యీ దొప్పలపూడికి వశిష్ట గోత్రులయ్ని మోదుకూరి భాస్కరునికి ఏకభోగంగ్గా మిరాశీ నినణయించ్చినారు గన్కు తదారభ్యాతద్వంశీకులు అనుభవిస్తూ వున్నారు. శాలివాహనం ౧౧౬౦ (1238 AD) లగాయతు కుమార కాకతీయ రుద్రదేవ మహారాజు ప్రభుత్వం చేశే టప్పుడు వఖ సమయమంద్దు యీ స్తలానకు వచ్చిన వారయి యీ గ్రామాన్కు యీశాన్య భాగమంద్దు శివస్తలం కట్టించ్చి మల్లేశ్వర స్వామి అనే లింగ్గమూత్తిణని ప్రతిష్ఠ చేసి మరింన్ని గ్రామానకు పశ్చిమ పాశ్వణమంద్దు విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారిణకు నిత్య నైవేద్య దీపారాధనలకు గాను చేశిన జీవనం.

| | | |
|---|---|---|
| కు ౧ | శ్రీ స్వామివారిణకు నిత్య నైవేద్య దీపారాధనలకు | |
| | ౦ ౪ ౦ | శ్రీ మల్లేశ్వర స్వామివారికి |
| | ౦ ౪ ౦ | శ్రీ వేణు గోపాలస్వామివారికి |
| పూ ౨ | పండ్డుగ దీపారాధన మహోత్సవాలకు— | |
| | ౧ | శ్రీ మల్లేశ్వరస్వామి వారికి |
| | ౧ | శ్రీ వేణుగోపాలస్వామి వారికి |

యీ ప్రకారంగ్గా నినణయించ్చినారు గన్కు తదారభ్య అదే మామూలుగా జర్గుతూ వున్నది.

వడ్డెరెడ్డి కనాణటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ (1578 AD) శకం వర్కు జరిగిన తరువాతను మొగలాయీ ప్రభుత్వం వచ్చె గన్కు యీ కొండ్డవీటి శీమ సంతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు సమతులో దాఖలు చేశినారు.

సన్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండవీటి శీమ మూడు పంట్లు చేశి జమీదారిణకు పంచ్చి పెట్టేయడల యీ గ్రామం సర్కారు మజుంద్దారులయ్ని మానూరి వెంకంన్న

పంత్తులు గారి వంట్టులో వచ్చి చిల్కలూరిపాడు తాలూకాలో దాఖలు అయినది. వెంకన్న పంత్తులు, అప్పాజీ పంత్తులు, వెంకటరాయునింగారు స్న ౧౧౬౪ (1754 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేశిన తరువాతను వెంకట కృష్ణునింగారు స్న ౧౧౬౫ (1755 AD) ప్రభుత్వానకు యిచ్చిన యినాములు :

| | |
|---|---|
| ౦ । ౦ | గ్రామ పౌరోహితుడైన పోతూరి వెంకట జోష్యులు గారికి. |
| ౦ । ౦ | గ్రామకరణం మోదుకూరి లింగ్గరాజుకు కరణీకపు మాన్యం. |
| ౦ । ౦ | గుడిమెళ్ళ వెంకటాచార్యులు గారికి |
| ౦ । ౦ | గడ్డిపాటి వెంకటాచలముకు యిప్పించిన యినాము. |
| ౧ | కుచ్చెల పోలం యినాము యిప్పించిన వెంకట కృష్ణునింగారు వీరి కొమారులయ్ని నరసంన్న గారు |

స్న ౧౨౧౯ శకం (1809 AD) వర్కు ప్రభుత్వం చేశిన తర్వాతను నరసంన్న గారి తమ్ములయ్ని వెంకన్నగారి కొమారుడు వెంకట కృష్ణనింగారు సదరహి ఫసలీ లగాయతు ప్రభుత్వానకు వచ్చి అధికారం చేస్తూ వున్నారు.

రిమార్కు : గ్రామం గుడికట్టు కుచ్చెళ్లు ౩౽౪౦కి మినహాలు

౧ గ్రామ కంఠం

౧ వనం తోటలు ౪కి

| | |
|---|---|
| ౦ । ౦ | గడ్డిపాటి వెంకటాచలం వనంత్తోట గ్రామన్కు వాయువ్య భాగానను. |
| ౦ । ౦ | గడ్డిపాటి అంకంప్ప గ్రామాన్కు తూపు భాగమంద్ధు |
| ౦ । ౦ | యలవర్తి చవుదరి దక్షిణభాగమంద్ధు |
| ౦ । ౦ | యడ్లనారాయణ వనంత్తోట వూరి వుత్తర భాగమంద్ధు |

౧ చెరువులు ౩కి

| | |
|---|---|
| ౦ ౪ ౦ | గడ్డిపాటి వెంకటాచలం చర్వు గ్రామాన్కు వుత్తర భాగమంద్ధు |
| ౦ । ౦ | గోపకుంట్ట గ్రామాన్కు వుత్తర భాగమంద్ధు |
| ౦ । ౦ | చింత్తగుట్ట వూర్కి పడమంటి భాగమందు |

౧ డొంక్కలు ౫ కి

౦ । ౨ కోశూరి డొంక్క

౦ । ౦ మంన్నవ డొంక్క

౦ ౦ ౨ తాడిపత్రిఅ డొంక్క

౦ ౦ ౨ కట్టెంపూడి డొంక్క

౦ ౦ ౨ పొంన్నూరు డొంక్క

౦ ౦ ౨ మాలపాడు

౩ కాడు

౧ చవుడు

---

౪ ౦ ౨ గ్రా తతింమ్మా కి యినాములు

౨ రాజా వేంకట కృష్ణనింగారి సావరం ౪ గాక [illegible] తతింమ్మా ౨ఌఅ మజ్కూరిలో వున్న దేవాలయములకు అర్చకుల్కు

౧ శ్రీ మల్లేశ్వరస్వామి వార్కి అర్చన చేశేవాడు పొంన్నూరు బాపంన్న జోస్యుల్కు

౧ శ్రీ వేణుగోపాలస్వామి వార్కి అర్చన చేశేవాడు పరాశర గోత్రుడయ్ని పరాశరం వెంక్కటరాముడు.

కయిఫియ్యతు మొతఅజా

ది. ౨ డిశంబరు ఆ. స. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం అంగ్గిరస నామ సంవ్వత్సర మార్గశిర శుద్ధ ౪ ఆదివారం.

## 52

# నిడుబ్రోలు

**కయిఫియ్యతు మౌజె నిడుబ్రోలు సంతు పొంన్నూరు సర్కారు మృతు ఱ ఙాంన్నగరు మం॥ తాలూకే చిల్కలూరుపాడు-రాజామానూరి వెంక్కటకృష్ణారావు మజుంద్దారు.**

పూర్వంనుంచ్చి యీ గ్రామాన్కు నిడుబ్రోలు అనే పేరు వుంన్నది.

శాలివాహనం ౧౦౩౯ (1117 AD) శకం లగాయతు కుళోత్తుంగ్గ చోళ మహారాజు రాజ్యం చేస్తూ వుండే దినములలో కాశీలో ఃఖయతీశ్వరుడు నివాసంగ్గా వుండి మణికర్ణికా ఘట్టానను స్నానాన్కు వెళ్ళి అక్కడ వకశాసనపు బండ్ల వుండగా పరీక్షించ్చేవరకు శీమలో వేమూరు అనే గ్రామాన్కు తూర్పుభాగాన అరకలపాడు అనేపాటి మీదను అనేకషయ్ని ధనం వున్నట్టును ఆధనాన్కు కాలభైరవుడు కాపలి వుండ్డి నిరంత్తరం గంగ్గా స్నానాన్కు వెళ్ళి యేడుఘడియలకు తిరిగి వచ్చి ప్రవేశించ్చునన్నట్లుగా తాత్పర్యమాయ గనుక ఆ యతీశ్వరుడు గ్రహించ్చినవాడై కాశినుంచ్చి బైలుదేరి వేమూరు ప్రవేశించ్చి ఆ గ్రామాన్కు తూర్పుభాగాన అర్కెలపాటి మీద ధనం వుంన్న ప్రదేశంకని అక్కడినుంచి చోళరాజు దగ్గిరకు వెళ్లి ధనవృత్తాంత్తం బోధ పరిచి రాజును వెంట బెట్కుని వేమూరు ప్రవేశించ్చి భైరవుడు కాశికి వెళ్లిన సమయం కనిబెట్టి స్త్థలమంద్ను ఆగమంచె యించి భూమితవ్వించ్చి అన్కె మంద్ది కోమాటీలచాతను ధనం తీయించ్చి బండ్లమీదను యేనురులమీదను వంట్టెల మీదను కట్టించ్చి తరిలించ్చె వరకు భైరవాగారు కాల పరిమాణం యేడు ఘడియలకు మించ్చి భైరవుడు వచ్చి ఆవహించ్చి బండ్లు కదలకుండ్డా పట్టి మీ యిద్దరిలో వఖరు బలి అయి పదార్ధంతోలుకో పొమ్మను మనిభైరవుడుచెప్పె గన్కు యతీశ్వరుడు రాజును చూచి నీవు యీ ధనం చాతను నిత్య శివలింగ్గ ప్రతిష్టలు చేయమనింన్ని ఆ ఫలం తనకు ధారాపొయ్య మనింన్ని శివప్రతిష్టలేనిది నీవు భోజ్నం చాయవద్దనింన్ని యీ ప్రకారంగ్గా వచించ్చి వాడయి యతీశ్వరుడు బలి అయినాడు అటు తర్వాత చోడరాజు పధార్ధం తొవ్వించ్కుని పెరవలిలోకి వచ్చి అక్కడ శివలింగ్గ ప్రతిష్ట చేసి విష్ణుస్తలముంన్ను నిర్మాణం చేయించ్చిన వారయి తదనంత్తరం చేబ్రోలు ప్రవేశించ్చి మహాదేవప్రతిష్టచేశి ఆ స్త్థలంనుంచ్చి చంద్దవోలు వెళ్ళుతూ నిడుబ్రోలులో శివాలయం కట్టించ్చి శాలివాహనం ౧౦౪౨ (1120 AD) శకమంద్ను చోడేశ్వరస్వామి వారు అనే లింగ్గమూర్తిని ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారాధనలకు జరగ గలంద్కు కు ౧ భూమి మాన్యం యిప్పించ్చి యీ గ్రామంలో పండ్డిన గొల్లాకు ఖ ౧కి సం॥ ౦౹౦ మానెడు చొప్పున రాశికి నిత్య దీపారాధనలకు రోజు ౧ కి గం॥ ౮ చొప్పున యీ ప్రకారంగ్గా నిర్ణయంచేశినారు.

శా ౧౦౫౬ (1134 AD) శకం లగాయతు గజపతి గణపతి గారు ప్రభుత్వం చేశే టప్పుడు వీడి దగ్గిర మహా ప్రధానులయ్యి గోపరాజు రామన్న గారు శాలివాహనం ౧౦౬౭ (1145 AD) శకమందున బ్రాంహ్మణులకు గ్రామ కరణీకపు మిరాశీలు నిర్ణయించ్చే టప్పుడు యీ క్రమాన్కు

| | |
|---|---|
| ౧ | కట్టవారు అనే నంద్దవరీకులని సంప్రతి |
| ౧ | ఆరువేల వారు పూసపాటి సంప్రతి |
| ౧ | ప్రథములుకున పులివారి సంప్రతి |
| ౩ | వెరశి మూడు సంప్రతుల వారిని మిరాశీ యిచ్చినారు. |

అటు పింమ్మట రెడ్ల వారు ప్రభుత్వం చేశేటప్పుడు యీ గ్రామంలో విష్ణుస్తలం కట్టించ్చి నిత్య నైవేద్యాన్కు ౧ పొలముంన్ను నిత్య దీపారాధనకు పా ............న్కి పొలమున్ను గ్రామంలో పండ్డిన గల్లాకు ఖ ౧ కి మానెడు చొప్పున దోశిలింన్ని నిర్ణయించ్చి వుభయదేవస్తానములకు సమంగ్గానే జరిపించ్చినారు.

పడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౩౦౦ (1578 AD) శకం వర్కు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చె గన్కు సర్కారు సముతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొన్నూరు సముతులో దాఖలు చేశి చౌదరు దేశపాండ్యాల పరంగ్గా అమాని మామిలియ్యతు జరిగించే యెడల యీ స్వామివార్లకు చేశ్ని నిర్ణయాలు.

శ్రీ చోడేశ్వరస్వామి వారికి.

| | |
|---|---|
| కు ౧ | పొలము నిత్య నైవేద్యాన్కు |
| వు ౦ ౪ - | నిత్య దీపారాధనకు రోజు ౧ కి గ౦॥ ౪- చొప్పున మజ్కూరిలో వుండ్డినగొల్లాకు ఖ ౧కి. |
| కు ౧ | దాశిరి మానెడు. |

శ్రీ చన్నకేశవస్వామి వార్కి.

| | |
|---|---|
| కు ౧ | నిత్య నైవేద్యాన్కు పొలము. |
| వు ౦ ౪ - | నిత్య దీపారాధనకు రోజు ౧కి మజ్కూరిలో వుండ్డిన గొల్లాకు ఖ ౧ కి |
| కు ౧ | దాశిరి మానెడు. |

యీ ప్రకారం నిర్ణయం చేశినారు.

సన్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో కొండవీటి శీమ మూడువంట్లు చేశి జమీందార్లకు పంచ్చి పెట్టే యెడల యీ గ్రామం సర్కారు మజుందార్లు అయ్ని మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులో వచ్చి చిల్కలూరుపాడు తాలూకాలో దాఖలు అయ్నిది గన్కు వెంకంన్న పంత్తులు అప్పాజీ పంత్తులు వెంకటనారాయనింగారు వెంకటకృష్ణనింగారు

నరసంన్నగారు స్న ౧౨౧౮ (1809 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను అక్కడ కృష్ణునింగారు ప్రభుత్వం చేస్తు వున్నారు. యీ గ్రామంలో శా ౧౫౦౦ శకం (1578 AD) మొదలుకొని మొగలాయి అమాని ప్రభుత్వం జరిగేటప్పుడు కట్టా లింగ్గరాజు వగయిరా కరణాలు గోలకొండ్డ జమాబంద్దికి పోయి వచ్చేటప్పుడు ఢిల్లీ పాలశంమ్మ అనే దేవత వారితో కూడా వచ్చి గ్రామంలో ప్రవేశించ్చి సాలెవాండ్లు యేడుగురు తోడికోడండ్లు చక్క పిండ్డి బట్టలు అద్దె నిమిత్తము కొడుతూ వుండగా వాండ్లకు దృష్టమయినంత్తలో యేడుగురు తోడికోడండ్లు మూచాటగతులయి కొంత్తసేపటికి తెలిశి నేను ఢిల్లీ పాలశంమ్మను నేను యిక్కడ వెలశినాను పదకొండు రోజులు కొలువు అతిచయ్యవలశ్నిది అన్నిన్ని తన స్వరూపముగా యీ చక్క పిండికొట్టిన రోలు ప్రతిష్ట చెయ్యమని ఆవేశముఖమయి చెప్పినంత్తల్లో ఆ తదనంత్తరం ఆ సాలె స్త్రీలు చెప్పిన ప్రకారంగ్గా ఆ రోటికి ప్రాణ ప్రతిష్టచేశి పురం కట్టించ్చి పదకొండు రోజులు ఆగతి చేశినంత్తల్లో యిరువై వరహాలు వ్రయమాయ గన్కు అదే ప్రకారంగ్గా ప్రతి సంవ్వత్సరమున్ను సంవ్వత్సరం ౧కి సదరహీ ప్రకారం వ్రయం చేశి ఆ గతి జరిగిస్తూ వున్నారు.

తదనంత్తరం అద్దంకి నాంచ్చారంమ్మ అనే దేవత ప్రవేశించ్చి ఆమెకు వూరికి పడమటి భాగాన పురం కట్టించ్చి గ ౫ వరహాలు చొప్పున ఖర్చు చేశి అ గతి చేస్తూ వున్నాము. యిది పరియంత్తం జరుగుతూ వున్నది. యీ గ్రామంలో వుండ్డుకున్న దేముళ్ళు స్వస్తి వాచకులు మొదలయ్ని వారికి నడిచే యినాములు

దేముళ్ళు

కు ౧ శ్రీ చోడేశ్వర స్వామి వార్కి

కు ౧ శ్రీ చంన్నకేశవస్వామి వారికింన్ని -

శ్రీ ఆంజనేయస్వామి వారికింన్ని -

౦ । ౦ పొంన్నూను భావనారాయణస్వామి వార్కి

౦ ౪ ౦ స్వస్తి వాచకుల్కు

౦ ౦ ౽ పాత్రెవల్లి సుబ్బంన్నకు

౦ ౦ ౽ మల్లాది రామంభొట్లకు

౦ ౦ ౽ ఆరిపిరాలి పుల్లంభొట్లకు

౦ ౦ ౽ కాలటపాటి అక్కంమ్మకు

---

౫ స్ని దుమాన్యాలు

౦ । ౦ ఆలూరి సుంద్దర రామయ్య గార్కి

౦ ౪ ౦ ఆదిరాపుర్పు పుల్లయ్య గార్కి

| | |
|---|---|
| ౦ ౪ ౦ | యీ రామ శేషు |
| ౦ ౹ ౦ | అద్ధంకి శింగ్గరాచార్యులూ |
| ౦ ౪ ౦ | గౌరిమొళ్ళరామాచార్యులూ |
| ౦ ౻ ౦ | వుమ్మెత్తల సుబ్బారాయుడు |
| ౦ ౪ ౦ | అధరా పుర్వు వెంకట్టరెడ్డి |
| ౦ ౪ ౦ | సంఖ్యరాజు నాగంన్న |
| ౧ | మారెమండ్డ రంగ్గాచార్యులూ |
| ౦ ౹ ౦ | మహిపతి క్రిష్ణయ్య |
| ౨ ౻ ౦ | |

యీ యేడు కుచ్చళ్ళ ముప్పాతికె.........జరుగుతూ వుంన్నది.........దానములు తామ్ర శాసనములు.........డీలు మొనలయ్ని............

| | |
|---|---|
| ......... | పాటివారిది |
| ......... | పల్లెవారిది |
| ......... | శ్రీ రాజామానూరి నరసంన్న గారిది కట్టా బ్రంహ్మం గారిది. |
| ......... | పాముల తోటయ్యకు |
| ......... | యీ నారాయణకు |

ఆరుతాలీలూ

పొలిమేరలో వుండుకుంన్న చరువులు.

| | |
|---|---|
| ... | గ్రామ చరువులు |
| ... | పొలిమేరలో వుంన్న చరువులు |
| ... | కుంట్టలు |

౧ ౮

మజ్కూరిలో వుంన్న కులాలు

| | |
|---|---|
| ౧ | బ్రాంహ్మణులు |
| ౧ | కోమంట్లు |
| ౧ | కమ్మవారు |
| ౧ | కంసాలవాండ్లు |

| | |
|---|---|
| ౧ | తెలగాండ్లు |
| ౧ | సాలెలు |
| ౬ | |
| ౧ | చాకలవాండ్లు |
| ౧ | మంగ్గలవాండ్లు |
| ౧ | మాలవాండ్లు |
| ౧ | దూదెకుల వాండ్లు |
| ౪ | |

యీ ప్రకారంగ్గా నుంన్న వ్రాయించ్చినారు.

కయిఫియ్యతు మొతహజా ఆ.న. ౧౧౨౨ (1122 AD) సంవ్వత్సరం డి. 30 డిశంబ్బరు అంగ్గిరస నామ సంవ్వత్సర మార్గశిర బహుళ ౧౩ శుక్రవారం.

# కయిఫియ్యతు పొంన్నూరు తాలూకే రేపల్లె

పూర్వ కల్పాంత్యమందు యీ భూమి జలార్ణవంగ్గా వున్నందున శ్రీ మన్నారాయణుడు వటపత్ర శాయిగా శయనించ్చి ఆ సమయమంద్దు జగత్ సృష్టి నిమిత్తమై నాల్గు ముఖముల బ్రంహ్మదేవుని తననాభికమలమంద్దు పుట్టించ్చినంద్ను ఆ బ్రంహ్మదేవుడుప్రపంచ్చం గానక తన జనన కరణ హేతువును గురించ్చి తపస్సు చేశినంద్ను తపరితపః అనే వాక్యం వినిపించినంద్ను అంత్తట తపస్సు చేశే నిమిత్తమై యీ జలమధ్యమందు స్థల నిదేశాశం - విచారించ్చగా కొంచ్చం గుట్ట అగుపడినంద్ను అక్కడ నిల్చి యేకాగ్రచిత్తముతో తపస్సు చేశినంద్ను పరాపరవస్తులైన నారాయణుడు ప్రసంన్నడై జగత్సృష్టి చేయుమని ఆనతిచ్చినంద్ను అదే ప్రకారం జగత్తు నిమాణం చేశెను అనింన్ని త్రేతాయుగమంద్దు బ్రంహ్మదేవుడు యిక్కడ యజ్ఞం చేశినంద్ను యిక్కడికి వేంచ్చేశినారు. అప్పుడు బ్రంహ్మతోటి వేదాంత్త గోష్టి జరిపినంద్ను గోష్టి వనమయ్నిది.

తదనంత్తరం ద్వాపర యుగమంద్దు సత్యవ్రతుదనే రాజు యీ స్తలమంద్దు మహానిష్టాత తపస్సు చేశెనంద్ను ప్రసంన్నడైనాడు గన్కు బ్రంహ్మ సృష్టి మొదలుకొని యీ దివ్య దేశము వుంన్నది. అని స్తలమహాత్యమంద్దు విస్తరించ్చి చెప్పబడి వుంన్నది.

కలియుగ సంప్రాప్తమైన తర్వాతను స్వర్ణ కాపురస్తుడైన బ్రాంహ్మడు వల్లభరాయుడు అనే అతను సంతానం లేనంద్ను బహుదినములు విచారక్రాంతుడై సంతానం లేని జీవనం వ్యర్థమని విచారించ్చి భార్యాసమేతుడై గంగ్గా యాత్రకు వెళ్లెను. యితన్కి మేనల్లుడు గోవింద్దు గూనివాడుంన్ను గుజ్జు రూపుండుంన్ను యిత్యాది లక్షణముల ప్రపంచ మానవ రూపానకు విరూపంగ్గా వుండేవాడు. గన్కు ప్రపంచ జనులు యితన్కి యవ్వరూ చింన్నదాన్ని యివ్వనంద్ను వివాహం ల్కే బ్రంహ్మచారిగా పొంన్నూరికి రెండ్డు కోసులు వుంన్న సిడిమోలులో వుండ్డేవాడు అతను త్న మేనమామ గారైన స్వర్ణవల్లభరాయని సంగ్గతి విని తాను కూడా ఇల్లు బయలుదేరి మార్గంలో అత్తమామలను కల్సుకొని కాశ్కిపోయి గంగ్గయంద్దు స్నానం చేశి విశ్వేశ్వరబింద్దు మాధవాది దేవతలను శేవించ్చి........ వల్లభరాయుడు భార్యాసహితం పుత్ర కాంక్షియై తపస్సు చేశే యదల వీని మేనల్లుడు గూని గోవింద్దు విష్ణుభక్తుడుంన్ను సత్యవాక్యుడుంన్ను తపః ప్రభావ సంపన్నుడు గన్కు ఎవ్వత విచారించ్చి మీకు సంతానం కల్గునప్పుడు కుమార్తె పుడితే నాకు యిచ్చి వివాహం చేస్తారా అని ఆడిగినంతనే వధూవరులు త్మకు సంత్తానం కల్గదనే మాట దాతను మంచిదనిరి గన్కు షట్టిగా ఆ కాశీపట్టణమందు గంగ్గా తీరమున వుండ్డే దేవతలు రుషులు వృక్షముల్ను సాక్షిబెట్టి త్న చింన్నదాన్ని యిచ్చేటట్టు ప్రమాణం చేయించ్చుకున్నాడు అంత్తట వార్కి తపొఫలం

సిద్ధిన్ని అయ్నిది. తిరిగి స్వదేశాన్కు వచ్చిరి. అంత్తట కొంన్ని దినాల్కు స్వన్నా వల్లభరాయర్కి కుమాత్తె పుట్టి గన్కు దినదిన ప్రవర్ధమాన అయినంద్ను కుమాత్తెకు వివాహం చయ్యవలెనని విచారించ్చె వర్కు గూని గోవింద్ధు వెళ్ళి కాశీ తీరమంద్ధు సర్వ్వ దేవతా సాక్షిగా మాకు చింన్నదాన్ని యిప్పిస్తావని ప్రమాణం చేశి యిపుడు పరస్పరేణా విచారించ్చి నాకు యివ్వక వుండడం యెటవంట్టిది అని అడిగినంద్ను స్వన్నా వల్లభరాయని భార్య్ కాముకా నీకు చింన్నదాంన్ని యిస్తానని కరారు చేసినానా. చేయలేదని గూను మిట్ట మెసలు మిడిగడ్లు దొప్పచెవులు దోని కడ్పు యిటువంట్టి లక్షణములు గలవాన్కి దివ్యలక్షణ లక్షితు రాలయ్ని నా కుమాత్తెను యిస్తానా, యివ్వననెను. అంత్తట గోవింద్ధు మామను దూరి యిది ధర్మమేనా, గంగ్గాతీరమున చేశిన బాస తప్పతావా అని అంట్టే అందుకు వల్లభరాయడు నీతో నేను యెవర్ని సాక్షి బెట్టినానో వారు వచ్చి చెప్పితే యిస్తానని నిరాదరణ చేశినాడు గన్కు అంత్తట మహాఖిన్నుడై గోవింద్ధు కాశీకి పోయి.........విశ్వేశ్వర లింగ్గంను, దేవులను గురించ్చి అన్కే విధాలను స్తోత్రం చేశినందున శ్రీ..................ప్రసన్నుడై నీ కోర్కె యేమని అడిగినంద్ను తన స్థితి యావత్తు చెప్పి.......................... క్షి జగత్సాక్షి..................మ్మె వారిచె ప్రమాణం చేయించ్చినాను............. .................................................................. వేంచ్చేశి వల్లభరాయున్కి సాక్షి చెప్పి అతని కొమాత్తెను నాకు వివాహం చేయించ్చమని అన్నాడు గన్కు అదే ప్రకారంగ్గా చేయడాన్కు.................................

శ్లో॥ ఆనామ తరు యూ పస్వ తుంగ్గ భద్రాసవితటే ।
ఏతత్రైలోక్యనాథ స్వభావ స్వ గరుడాంచ్చితం ।
భావనారాయణం దైవ భవ బ్రాహ్మణ సాక్షిణాం ।
గోష్టి వనేముని వద్రైః శేవ్యమానము పాహ్మహే

శ్లో॥ ఆ రామ తరుకూపస్థం
తుంగభద్రా సరిత్తటే ।
ఏతత్రైలోక్య నాథస్య
స్వభావ గరుడాంచితం ॥

శ్లో॥ భావనారాయణం దైవం
భవ బ్రాహ్మణ సాక్షిణం
గోష్ఠి వనే ముని వరైః
సేవ్యమానము పాస్మహేః

తా॥ తుంగభద్రా నది యొక్క యొడ్డున- వృక్షములు, సరోవరములతో గూడిన ఆ రామమంద్నట్టి త్రిలోకనాథుని స్వభావ చిహ్నమైనట్టి భావనారాయణ దైవమును మహర్షులతో సేవింపబడుచున్న వానినిగా నుపాసించెదను.

స్వస్తి సమస్త సురాసుర ముని వంనుజరా.......... .......బరె.............ద చరణారవింద్ధు...నుస చ్చి తాసంద్దు.........రాంగ భగముల యంద్దు గూని గోపింద్దుతో ...............వ్రాశ్ని శ్లోకాలతో వుండ్డి పరిజన సమేతంగ్గా వచ్చి గోవింద్దుకు సాక్షి చెప్పి వివాహం చేయించ్చి............సమయమంద్దు భావనారాయణస్వామి గోష్టి వనం దగ్గిర బ్రహ్మగుండ్దం పశ్చిమ దిగ్భాగమంద్దు ద్వాపర యుగమంద్దు సత్యవ్రతుడికి ప్రసంన్నమై... .........తుంగ్గభద్రా తీరమంద్దు నిలిచిరి.................రుషు విశ్వేశ్వరుడు అప్పికట్ల పొలిమేరను నిలిచెను.

యీ సంగ్గతియంత్ర యీ స్తలమహత్యం............ఖిరదారుగా వస్తుంది గన్కు యింద్దులోని స్తలియ్యం వ్రాయించేది.

...............లో భావనారాయణుడు అక్కడ వసియించ్చినంద్న శ్రీ త్స... ................................దేవాలయం కట్టి అంద్దులో ప్రతిష్టచేశి నిత్యం పూ.........వచ్చిగా అన్ని దినములు జర్గిన మీద ఆవుకు శీమరాజు అనింన్ని అంద్దెల నారప రాజు రాచపుండ్డు వుట్టి చాలా శ్రమ పడుతూ.........................యుంద్న రాజ్యం వుంచ్చి గంగ్గా యాత్ర చేయవలెనని భార్యా సమేతంగ్గా స్తలంలోకి వచ్చి బహ్మగుండ్దంలోనికి దిగి వున్నంత్రలో నుంన్న................రా ఆ స్వప్నంలో...................... తూ.........................మవంట్టి శ్రీ భావనారాయణుడు త్మకు అలయ ప్రాకా రములు కట్టించ్చి............న్నుంచ్చి త్నకు మాన......జరిగించ్చమని ఆనతిచ్చినంద్న స్తలనిదేశారం బ్రహ్మగుండ్దాన్కి................భాగమంద్దు వల్మీకం మొదటను ఆలయం వుంన్నదింన్ని చె.......................త పూజశయ్యబద్ద నిమార్జల్యం.........న్కి కల్పితేని శ్రమని తారణం................శ్రీ స్వామి వారు చెప్పినారు గన్కు అదే ప్రకారం వూ.....................తర్వాత యీ సంగ్గతి యంత్ర తన మిత్రజనముల్కు....... ......వారి ఆనతి ప్రకారం వల్మీకం తవ్వించ్చె వరకు తనూం.............ర్వ ప్రకారం ఆలయముంన్నా అంద్దులో భావన్నారాయణస్వామి..................పూజచేశ్న పత్రి పుష్పాలుదృష్ట మాయాగన్కు సంత్రోష మహన్మ..................స్వామి వార్కి నమ స్కారం చేశి తత్ప్రసారం నిమార్జల్యం తీస్కుని అన్కే దినముల నుంచ్చి.............. మహా శ్రమ పడుతూ....రణాన్కు కట్టినంత్రలో తక్షణం శ్రీ..... ...వారణం అయినంద్న తన దేశము పొయ్యి అన్కే పదార్ధములు తెప్పించ్చి అరణ్యం ఛేదించ్చి త్మ దేశం నుంచ్చి దారాపుత్రాదులను రప్పించుకొని యీ స్తలమంద్దు అన్కే దినములు స్థాయిచేశి గోపుర ప్రాకా రములు కట్టించ్చి పూజ నిమిత్యం అర్చకులను విచారిస్తు వుంన్న సమయమంద్దు అయ్న స్వప్నమంద్దు వచ్చి స్వామి వారు చెప్పినలాగు తామ్ర పర్ణితీరాననుంచ్చి అయిత్తాయారు అనే వైఘానునసుడు ని.........అతని భార్యతోను తాను మార్గ్గపశాత్తున వచ్చి యిక్కడికి దక్షిణంగ్గా వుండ్డే పాత పొంనూరులో దిగి వుంన్నారు వారిని తీస్కువచ్చి అర్చకత్వానికి

వుంచ్చవలశింద్ధి అని చెప్పినంత్తలో వారు వున్న జాగాకు వ త్తా............పిలుపించ్చి మీరు యిక్కడ వుండ్డేస్వామి వార్కి అర్చకత్వం చేయవలెనని చెప్పినంత్తల్లో వారు చప్పిన సంగ్గతి మేము ఆ పుత్రికులము మాకు సంత్తానం లేని విధం చాతను గంగ్గా యాత్రకు పోవలెనని విచారించ్చి బహు దేశములయందుండి వచ్చినాము గన్కు యిక్కడ యెలాగ్ను వుంటాము అంన్నారు. గన్కు రాజువార్ని....................చేసి వేయించ్చి దాన్కు చాలా ...............విచారణియ్యేదై యుండెను. తదనంత్తరం శ్రీ స్వామి వారు ఆయుత్తారి వారి కలలో వచ్చి వెల్గపండ్డు యిచ్చి మీకు సంత్తానప్రాప్తి అవుతుంద్ధి యింద్కు సంద్ధేహం లేదు. అర్చకత్వాన్కి వప్పుకొంమ్మని చెప్పె గన్కు అంత్తట పూజ చేస్తూ వుండ్డగా ఆ యిద్ధర్కి నలుగురు కొడుకులు కలిగిరి.

పెదభావయ్య చిన భావయ్య ౧ పరాశరయ్య నారాయణయ్య ౧ యీ ప్రకారం క్రమేణ నల్గురు కొమాళ్ళు గలిగిరి గనుక పెద్ద భావయ్య సంత్తతివారు పెద్దింట్టి వారనింన్ని చ్ని భావయ్య సంత్తతివారు నడిపించ్చేవారనింన్ని పరాశరయ్య సంత్తతివారు పరాశరం వారని నారాయణయ్య సంతత్తివారు నారాయణం వారు అని నాల్గు భాగంలు యేర్పరచుకొని అవి చిత్తుగా యీ స్వామి వార్కి అర్చకత్వం జర్పుతూ వచ్చినారు యిప్పుడుంన్ను వారి........ ........................................కబె అస...................ప్రార్థన చేస్తూ.... వుంన్నారు.

సదరహి....................న్ని అనే మశీమాధి పతియైన నంద్దెల నారీప రాజు గారు స్వామి వార్కి ఆలయ ప్రాకార మంట్టపములు కట్టించ్చి వుత్సవములు జర్గేటటు కట్టిశి చేశి అట భావనారాయణస్వామి వారి ప్రభావం వల్లను తేజోవంత్తుడై తిర్గి త్న దేశాన్కు పోయా ...........................ట్ట వాడై నాడు.

తదనంత్తరం కుళోత్తుంగ్గ చోళయదేవ మహారాజులు యీ............లు యావత్తు అతిక్రమించ్చి ప్రభుత్వం చేస్తూ యీ స్థళాన్కి వచ్చి శాలివాహన శక వరుషంబ్బులు ౧౦౮౧ (1159 AD) అను త........................మీ సహోద్ధ్యక్షుసాక్షిగా వచ్చిన భావ నారాయణ దేవున్కి శా సాధె..................న వైశాఖ తిరుకోళ్ళకుంన్న అర్చకత్వాన కుంన్న స్థానికులుంన్ను అంగ్గరంగ్గ వైభవాలుంన్ను యిచ్చిన గ్రామాదులు.

గ్రామాదుల్కు తఫశీలు—

౧ పాదటూరు

౧ కొండ్డముది.

౧ వుంన్నవ

| | |
|---|---|
| ౧ | బావలపాడు |
| ౧ | ముల్కుదురు |
| ౫ | |

యీ అయిదు గ్రామాదులు ధారాగ్రహితముగా యిచ్చిరి.

తదనంతరం శాలివాహన శకం ౧౧౯౯ (1277 AD)...............యనమదల బలు—జగాత గోపాలురాసులు గనేశపాడు...........................అనే పరిద్య జనాలో తను కాలోచిత మూల్య మునేట్ట వివేచకావి శ్రీ స్వామి వార్కి యిచ్చిన క్షేత్రము.

| | | |
|---|---|---|
| ఖ ౦ ౻ ౦ | | గాతరాపాలదానము |
| | ఖ ౦ ౺ ౦ | మెట్టపొలము |
| | ఖ ౦ । ౦ | నీరు...............౦ |
| ౧ ౪ ౦ | | మర్ను వాక్యాయం వాటిను కాలోచితము............... మెట్ట కొనియిచ్చినది. |
| | ౨ ౺ ౦ | జంగ్గంరాజు |
| | ౧ ౺ ౦ | సంకృటరాజు |
| | ౧ । ౦ | ............రాజు |
| | ౧ | వెంకృరాజు |
| | ౨ ౺ ౦ | గోపాలుని అమరయ |
| | ౦ ౺ ౦ | కటవల్లి అప్పిరాజు |
| | ౨ | సూరి అప్పన్న |
| | ౧ | వల్లభుడు |
| | ౧ | ఊన్న............రాజు |
| | ౧ | అంన్నంరాజు |
| | ౧ ౪ । ౦ | అయ్ని |

౧ వీరు దీపారాధనల్కు యిచ్చిన గ్రాదం గరువు.

౦ ౦ శ్రీ మన్మహామండ్డలేశ్వర పరిచెతవేతురాజుగారు కంక్కయలు పాటిపొలమునంద్దు శ్రీ భావనారాయణస్వామి యిచ్చినది.

---

౧౫౪౦ క్షేత్రము.

సదరహి పరంగ్గా జర్గుతూ వుండ్డె గన్కుంన్ను తదనంత్తరం శా ౧౩౧౫ (1393 AD) శకమంద్దు................ల్లి భావనతముద్దై నలుంగ్గురి కమ్మమ................హూజావు చేతను కాలా దితమూల్యము బెట్టి విచిచి కొన యిచ్చిన క్షేత్రం :-

పొంన్నూరులో వుత్తర భాగానను పొలములో నఖములు యిచ్చిరి. ౮౧౦౪౦ చెరువుంన్న నను..............................వెరశి ౧౧౦.........................తశవైన

హక్కువెట్టికొని స్వామి వార్కి యిచ్చిన వాతాయమా.

తదనంత్తరం కూ.......................గారు శాలివాహనం ౧౩౩౮ (1416 AD) శకమంద్దు తుంగ్గభద్ర ప్వా.........హముగా బౌతవ దక్షిణానను నిత................ ............తాచి వూ వృక్షాలు సమర్పించ్చి స్వామి వార్కి అను.................. యిచ్చినాడు.

తదనంత్తరం ప్రతాపరుద్ర దేవమహారాయులు విజయనగరమంద్దు రత్న సింహాస నాశీనుడ్డై పృధివీరాజ్యం చేశే దినములలో ఆత్రేయ గోత్రికులైన ఘ వంట్టింన్ని సోమ వంశాధ్యక్షులయ్యె ఘవంట్టింన్ని శ్రీ మన్మహా మండ్డలేశ్వర కుంద్దన రామరాజు గారి పౌత్రులుంన్ను ముసలాజు గార్కి పుత్రులుంన్ను అయిసఘవంట్ట రామరాజయ్య దేవ మహారాజులుంగారు యీ చోటు యావత్తు ప్రభుత్వం చేశే యడల యీ స్వామి వార్కి స్కలోత్సవములు జపాలుంన్ను తమరు వేంచించ్చే లాగును.......................................................... ... .........................................యకు లైన స్వామి వార్కి తోట యావత్తు సమర్పించ్చి యిచ్చి శాలివాహనం ౧౪౩౭ (1515 AD) శకం మొదలుకొని బహుదినములు హజారి చేశి వీరి తరుణమంద్దు దేశములు యావత్తూ మ్లేచ్ఛాక్రాంత్తముల్తైనంద్ను యీ దేశము యావత్తు గుంట్టపల్లి ముత్తురాజయ్య................చేశే దినములలో వారి అనుమతి చాతను తిప్పరాజయ్య గారు శా ౧౫౩౫ (1613 AD) శకమంద్దు గోష్ఠి వననాధుడ్డైన పారనూరిపాటి భావనారాయణ దేవరకు.........................................యీ భట్టరు వెంకక్కటయ్య వెంకక్కయ్య పెద్దింటి కోనయ్య నడిముట్టి జనార్ధనుడు కృష్ణయ్య రంగ్గయ్య గారు మొదలయ్ని స్తానీకుల్కు యీ గ్రామంలోనే పది పుచ్చెళ్ళ ఖండ్రికె మాన్యముగా యిచ్చి వారి వంశాన నున్న వార్కి వ్రాయించ్చి యిచ్చి జర్పించ్చినారు.

యీయన్ను తరుణమంద్ధు ఈ దేశాలక్కు జమీదారీలు యేపఁడచె గన్కు పూర్వ ప్రతి పత్తులు నడవలేదు. ముత్తు రాజయ్య గారి..................ప్రకారం ఖండ్రికె మొగలాయి అమానిలోను జర్గినది, మాణిక్యారావు జంగ్గంన్న రావు గారి రెండ్డో శాననము వ్రాయించ్చి యిప్పించ్చినారు గన్కు ఆ ప్రకారంగ్గా జర్గుతూ వచ్చినది.

తదనంత్తరం మాణిక్యారావు జంగ్గంన్న గారు శ్రీ స్వామి వారి అనుగ్రహ చాతను చాలా ప్రబలుడై ప్రభుత్వం చేస్తూ వచ్చినాడు గన్కు ఈ భావనారాయణస్వామి వారు తమ్కు జర్గంగ్గా భూమి యిచ్చి అక్కె శేష్యం........దేవాలయాన్కి ప్రాకారములు వగయిరాలు కట్టించ్చె శా ౧౬౯౪ (1772 AD) అగునేటి వంద్ధన సంవ్వత్సరమంద్ధు స్వామి వార్కి నిత్య నైవేద్య దీపారాధన నిత్యోత్సవ వాసరోత్సవ పక్షోత్సవ మాసోత్సవముల్కు జర్గ గలంద్లుకు పొంన్నూరు........డ సైవేంద్ధు మూ........... గ్గాన............కు ౬౪ కుంట్టల ప్రాప్తిని రు ౧౨౯౦ భూమి ఖండ్రికె సర్వ....ప్నఁడ యత్రకరం స్వజు దానధారా పూర్వకముగా అపఁడణ చేసి................సంవ్వత్సరం ధ్వజారోహణ....ధి కన్యాణ మహేత........... ర చూ మహోత్సవ నవరాత్రోత్సవ జయంత్తా....వములు........ ..............గలంద్లులకు పొంన్నూరు సముతు గ్రామాదులు ఆయివేజులును వో ౨౨ వరహాలు నిన్కఁడయంచేశి ఈ ప్రకారం చాలా దినములు జర్గించ్చినారు గన్కు వారి తరుణమంద్ధు ఆయ్న కుమారుడు రాజా భావంన్నా మాణిక్యరాయనింగారు బహుసౌమ్యులు గన్కు తమ తండ్రిగారు చేశ్ని వుత్సవాదులు వారిత్తో కాకుంఢ్డా జర్గిస్తూ వచ్చినారు. రక్తాక్షి సంవత్సరమంద్ధు మాణిక్యారావు గాద్కి యిష్ట దైవమైన పాలురు...........ములకూ దై వీరి వల్ల రాజా వాశిరెడ్డి వెంకట్టాద్రినాయుడు గారు వచ్చిన తర్వాత వ్రాశి యిచ్చి వుంన్నారు గన్కు వారి అధీనమై వుంన్నది.

స్వామి వారి ఆలయంలో వుండ్డే దేవతలు :-

౧ గర్భఁడగుడియంద్ధు భావనారాయణస్వామి వారు వూ ౧

౨ వార్కి ముఖ మంట్టపంలో వుత్తరపు వయిపు......................... నాయకులు...........వుండ్డగా క్రింద్దటి సంవ్వత్సరం వెంకట్టాద్రి నాయుడు గారు తమకి వారు.........................................

౩ భావనారాయణస్వామి వారికి ఆలయం వెలుపల నైరుతీ భాగమంద్ధు .........................దేవాలయం వుంన్నది.

౪ స్వామి వారి ఆలయంలోని ద్వారాన్కు ఆగ్నేయ భాగమంద్ధు గూడ గోవింద్ధు భార్యాయుక్తంగ్గా వుంన్ని విగ్రహం వుంన్నది.

౫ స్వామి వారి ఆలయాన్కి దక్షిణ పార్శ్వమంద్దు..........ఆయుంటీన్ని
జంగ్గంనాన్నారావు గారి నివాస కటరా..........ప్రతిష్ట చేశి వుండిరి.
ఆ విగ్రహాన్ని..............భూస్వాప్యతి చేయించ్చి..........ఆ
ఆలయ...........................................

౬ స్వామి వారి ఆలయాన్కి ఈశాన్య భాగమంద్దు కాశీవిశ్వనాథుని
ఆలయం వున్నది.

౭ తూర్పుగాపోగా దేవరా ద్వారులు......................

౮ విష్వక్స్వయి వారు వున్నది.
ఈ యొక్క దేవతలతోటి ఈ ఆలయం వున్నది. స్వామి వారి
దేవాలయం ముంద్దు బ్రంహ్మయాగం అని వున్నది.

పూర్వం బ్రంహ్మదేముడు యాగం చేశినప్పుడు హె..........కుండ్దం
దానిలో యంత్రదూరం తవ్వినా మశి బొగ్గులు వస్తుంన్నవి. మునుపు
సయ్యిగా వున్నద్ను మాణిక్యరావు......................కట్టించ్చి
వారు..............భావనారాయణస్వామి వార్కి అర్పె వృత్తులు
వుత్సవాలు మొదలయినవి.

పదితరం రాజు——

శె ౦-౦ దధ్యాన్నం బవిహారం
మ ౧౦ మధ్యాం..............రాత్రి
శె ౦॥౦ మిన్ముల
శె ౦।౦ బియ్యం
౨।౦ మాస దీపారాధనల్కు
శె ౦।౦ అఖండ్దాలు ౨కి.
తు ౧ మంచ్చిగంధం
తు ౧ సాంబ్రాణి
శె ౧ మంద్దిరాన్కు..............నలు
తు ౪ బెల్లం

ఏకాదశి.

మ ౪ మిన్ముల
శె ౬ నూనె దీపారాధనల్కు

౩ ౬ నెయ్యి

---

ఈ ప్రకారం సంవ్వత్సరము ౧కి ఏకాదశలు ౨౪కి

జర్గె....మ........

శుక్రవారం శేవలు సాలులో ౪౮కి

పడితారం శేవలు

మ ౧ బియ్యం
మొక్కజొన్న వగయిరాలు

తు ౨ పసుపు

తు ౧ కుంకు్మ

వూ ౦ . ౦ ...............

౩ ౬ దీపారాధన నూనె

---

వూరణి శేవాలు.

౨ ౪ ............

౪ ౮ శుక్రవారములు

౧ ౮ కురుక్షేత్రాలు

౧ ౦ మహానర్ణవములు

౧ ౦ పద్యాలు

---

౧ ౧ ౦

శేవలు

కళ్యాణోత్సవం వైశాఖ శు ౬బు కాశీ విశ్వనాధునికి. పడితరం,

౩ బియ్యం యిందుకు తగిన రసవనర్ణములు.

౩ ౦ । ౦ నూనె

తు ౧ మైసాక్షి

తు ౨ బెల్లం సంవ్వత్సరం ౧ కి.

మ ౦ ౪ ౦ గంధ తాక్షితలు

యీ వస్తువులు.

మహోత్సవ శివరాత్రి-

మాన్యాలు :-

కు ౧-౨౻౦ భావనారాయణస్వామి వార్కి............యిండ్లుల వచ్చిన రశ్మివల్లపు పడితరం వల్లపు సదరహి బ్రాహ్మి వుత్సవాలు జర్గించ్చి తతింమ్మా ............

కు ౦ ౻ ౦ స్తానాచార్యులు భట్టము వార్కి-వీర్కి- అగ్రశరగోపతీర్థ ప్రసాదములు. ...............స్వామి వారిని యోగాదులు ప్రసాదులు............

కు ౩ । ౦ అర్చకుల్కు-

కు ౧ । ౦ అద్యాపకుల్కు-

కు ౦ । ౦ సేవాణీకుల్కు-

---

మ ౧౨౻౦ యీ వృత్తు విష్ణుసంమ్మంధములు.

౧ ౻ ౦ కాశీ విశ్వనాధుడు...............స్వాస్యములుకు పాదను

.... .... .... .... .... .... .... ....

కు ౦ ౻ ౦ కౌంమ్మ మూరులు.

.... .... .... .... .... .... .... ....

.... .... .... .... .... .... .... ....

---

౧౬ । ౦

చళిలులు భాగం పయ్ని నాగాయ.... .... .... .... .... .... .... ....

.... .... .... .... .... .... .... .... .... .... .... .... .... ....

పూర్వం కుళోత్తుంగ్గ చోడమహారాజు వగయిరా యీ అగ్రహారములు ఖండ్రికెలు మొదలయిన వాటిని.... .... .... .... .... .... ....

.... .... .... .... .... .... .... .... .... .... .... .... .... ....

ప్రమోదూత నామ సంవత్సర పుశ్య శు ౧౩......వారం ది ౮ జాన్ నెల అ. స. ౧౮౧౧ సంవత్సరం.... .... .... .... .... .... ....

ద॥ పులిగడ్డ మల్లయ్య వ్రాలు.

# పచ్చల తాడిపత్రు

**కైఫియ్యతు మౌజే పచ్చలతాడిపత్రు సంతు వుంన్నూరు ముత్తుఃఅాంన్నగరు తాలూకే సత్తినపల్లి.**

యీ గ్రామంలో పూర్వం తాడిపత్రు అనే నామం కల్గి తదనంత్తరం రవలు సానల పనిచేశే కంస్సాలులు వచ్చి యీ గ్రామంలో నివాసం చేశి పచ్చల సానబట్టి యిలాగ్ను కొంన్ని దినములు జర్గినందున బహు దేశముల నుంచ్చి పేరుబడి పచ్చల తాడిపత్రు అని యీ గ్రామాన్కు పేరువచ్చినది. గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహా రాజులుంగ్గారు ప్రభుత్వమంద్దు వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ శక (1145 AD) మంద్నుగు రక్తాక్షి సంవ్వత్సరమంద్ధు బ్రాహ్మణుల్కు మిరాశి స్నదులు వ్రాయించ్చి యిచ్చే యడల యీ పచ్చలతాడిపత్రుకు కౌండిన్యసగోత్రికులు తాడిపత్రి వారి సంప్రతి భారద్వాజ సగ్గోత్రికులయ్ని శింగ్గంపల్లి వారి సంప్రతి ౧ వెతశి రెంఢ్డు సంప్రతుల వారికి ఆరువేల వారికి మిరాశి నిర్ణయించ్చినారు గనుక గ్రామస్తులు యీ గ్రామంలో బ్రంహ్మేశ్వరస్వామి వారనే లింగ్గమూర్తి ప్రతిష్ఠ చేశి అలయం కట్టించ్చినారు శ్రీ గోపాల స్వామి వారిని ప్రతిష్ఠ చేశి అలయం కట్టించ్చినారు పడ్డెరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వములు జర్గె యడల యీ కొండ్డవీటి శీమ సముతు బంద్ధీలు చేశే యడల యీ గ్రామం పొంన్నూరు సముతులో చేర్చి యీ గ్రామాన్కు దాసరి శింగ్గం నేడు అనే కంమ్మవార్ని చౌదరిగా నిర్ణయించ్చినారు. గన్కు సముతు ఆమీల పరంగ్గా గ్రామం యొక్క చౌదరి కరణాల సుభావారి కింరను అనూని మాఫిలియ్యతు జర్గించ్చె యడల దేశాన్కి మహత్తైన క్షామం సంభవించ్చినంద్ను గ్రామంలో వున్నా దేవస్తళముల్కు అర్చ నాదులు జర్గక అంత్తర్వ్యపడ్డవి. స్న ౧౧౨౨ (1712 AD)లో కొండవీటి శీమ జమీందార్లకు మూడు వంట్లు చేసిపంచ్చిపెట్టేయడల యీ గ్రామం పొంన్నూరు సముతు ౨౮ గ్రామములు వెంక్కంన్న మజ్ముదారు గారి వంట్టులో వచ్చి చిల్కలూరిపాడు తాలూకాలో దాఖలయినంద్ను తదారభ్యా వెంక్కంన్నగారు అప్పాజీపంత్తులు గారు వెంక్కట్రాయునింగారు, వెంక్కట క్రిష్ణనింగారు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను, వెంక్కట కృష్ణనింగ్గారి కుమాళ్ళు అయ్ని నర్సంన్నగారు ప్రభుత్వము చేస్తూ వుండ్డగా వెంక్కటేశంగారు తాలూకా చేరి సఖంగా పంచ్చు కునే యడల యీ గ్రామం నియమోలు (నిడుబ్రోలు) వంట్టులో దూరి ముఠాలో చేరి పద్నాల్గు వూళ్ళల్లో కలిపి సత్తినపల్లి తాలూకాలో దాఖలు అయ్నది గన్కు విశంబ్చి సంవ్వత్సరం మొదలుకొని ఆనంద్ద సంవ్వత్సరం వరకు అధికారం చేశ్ని తరువాతను వెంక్కటేశం గారి

కోమారులయ్ని వెంకట్టరమణయ్యారావుగారు ఆ సంవ్వత్సరమంద్దే ప్రభుత్వాన్కి వచ్చి ఆ గ్రామంలో వుండ్డసన్నా దేవాలయములు ఖిలపడి వున్నవి గన్క గ్రామస్తులు పింగ్గళనామ సంవ్వత్సరమందు వేణుగోపాలస్వామి వారి ఆలయం జీర్నోద్ధారం చేయించ్చి సంప్రోక్షణ చేయించ్చినంద్ను యీ స్వామి వార్కి నిత్యనైవేద్య దీపారాధనలకు కు...మాన్యం యిప్పించ్చి మరిన్ని క్రోధన సంవత్సర ఫాల్గుణ శుద్ధ ౧౩ మిలు గ్రామస్తులు పూర్వోత్తరిమయ్ని బ్రాంహ్మేశ్వరస్వామి వారి ఆలయం జీర్నోద్ధారం చేశి సంప్రోక్షణ చేసినంద్ను యీ దేవునికి నిత్య నైవేద్య దీనారాధనలకు కుం (కుంటల) మాన్యం యిప్పింప్చి సన్న ౧౨౨౧ ఫసలీ (1811 AD) వరకు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు.

శ్రీ స్వామి వారి అర్చకులు.

శ్రీ వేణుగోపాలస్వామి వార్కి శ్రీనివాసుల రంగ్గాచార్లు విఖనసుడు.

వీరి పూర్వీకులు గ్రామాస్తులు నిర్ణయించ్చినారు.

యినాములు.

౧ శ్రీ స్వామి వార్లకు

కు ౦ । ౦ వేణుగోపాలస్వామి వార్కి

కు ౦ । ౦ బ్రహ్మేశ్వరస్వామి వార్కి
గ్రామ చౌధరి అయిన దాసరి పాపన్న త్రవ్వించ్చిన చెరువులు ౨కి యినాము.

బ్రహ్మేశ్వరస్వామి వారికి-

పల్లూరి శరభన అనే తపోధనుడు అధరాపురం వాసుదేవాచార్యుల వార్కి పూర్వం వెంకట్టా కృష్ణసింగారు యిచ్చినది.

౧ । ౦ .........బూడ భూపానా చార్యుల గారికి

౧ । ౦ వుప ద్రష్ట పాపన్నా శాస్త్రుల వారికి

౧ తూము ను బన్దగా............

౦ ౪ ౦ మండ్డన రామచంద్రుడు.........

౧ ౪ ౦ మత్కవల్లి నరసింహం అనే కవికి

౧ । ౦ గ్రామ పురోహితు చంగ్గిపేరు బొట్లు.

———

౬ ౩ ౦

మొగలాయి రాజ్యం అయెను గన్కు కొండవీటి సీమకు మృతుజాం నగరు సర్కారు లేము జేబు పధ్నాల్గు వంతులు యేపరిచే యెడల ఝా గ్రామం కూచిపూడి వంతులో దాఖలు చేశినంత అమీళ్ళ పరంగ్గా బహుదినములు అమానీ మాహ్లియ్యతులు జరిగించినారు.

సన్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి శీమ వంట్లు దేశి జమీదారలకు పంచ్చి పెట్టేయెడల యీ గ్రామం బలభద్రపాత్రుని అప్పన్న దేశ పాండ్యాగారి వంతు ౪౨ నలభై అయిదు గ్రామాదులు చేరినందున అయన ప్రభుత్వం చేస్తూ మ ౧౻ మజ్కూరిలో వుండే శ్రీ మండలేశ్వర వేణుగోపాల స్వామి వారి ఆలయములు పునహా మరంమ్మతు చేయించ్చి పూర్వీకమయ్ని వృత్తులు మొగలాయి అమానీలు జరగక్పోయెను గన్కు వును......... ధారకంగా శ్రీ స్వామి వార్లకు శ్రీ స్వామి వాల్లను సంన్నిధానమంద్ను స్వస్తి వాచకములు చెప్పగలంద్లుకు శ్రీ బ్రాహ్మణులకు యిచ్చిన వృత్తులు మొదలయినవి :-

కు ౧ ౻ ౦ నిత్యనైవేద్య దీపారాధనలు జరగగలంద్లులకు స్వామి వారికున్ను స్వస్తి వాచకం చెప్పే బ్రాహ్మడికి యిచ్చిన పొలం వేసరిపాటు.

౧ ౪ ౦ శ్రీ స్వామి వారికు

౦ ౪ ౬ శ్రీ మండ్డలేశ్వరస్వామి వార్కి

౦ ౪ ౬ శ్రీ గోపాలస్వామి వార్కి

౦ । ౦ స్వస్తి వాచకం చెప్పుతూ వుండ్డవలశ్ని పురాణం నర్సన్న గార్కి

౧ ౨ శ్రీ రామనవమి గోకుల అష్టమి నవరాత్రము శివరాత్రి వగయిరా సంవత్సరోత్సవములకు స్వామి వారికు సాలీనా నిర్ణయించినవి :

౬ శ్రీ మండ్డలేశ్వర స్వామి వారికి

౬ శ్రీ గోపాలస్వామి వారికి

యీ ప్రకారంగా నిర్ణయించ్చి సదరహి ఫసలీ మొదలుకుని కొన్ని సంవత్సరములు వుత్సవం చేసి చనిన పిమ్మట యీయన కుమారుడయ్ని పాపంన్న బహుకర్మరుడుగా వ్యవహారం జరిగించ్చుకుంట్టూ వుండ్డే సమయంలో యీ మాణిక్యరావు బలవంత్తం చేతను యీ తాలూకా ఆక్రమించుకుని యీ పాత్రుని వారు కాపురం వుంన్నా వలివేరు యద్దపల్లియందురు. చినగాదెలపర్రు అంగలకుదురు, కండెపాడు వగయిరా గ్రామాదులు వీరి...................................... ..న్ను గ్రామాములోనే చేరినంద్ను పాపంన్నగారు కొన్ని ధినములు అనుభవించ్చిన తరువాతను వీరి అంన్నగారు అయ్ని చన్నప్పగారికి మజ్కూరిలో కు. ౫ అయిదు కుచ్చళ్ళ మాన్యంబులు యిచ్చినారు గనుక అనుభవిస్తూ వీరి కొమారుడయ్ని

అప్పంన్న గారు సదరహి ప్రకారం యీ గ్రామములు మనోవృత్తి అనుభవిస్తూ యీ గ్రామం మాన్యాలు

| | | |
|---|---|---|
| ౦ ౪ ౦ | అంబడిపూడి అన్నంభొట్లుగార్కి | |
| ౦ । ౦ | తంగ్గిరేల కుంచంభొట్లుకు | |
| ౦ ౪ ౦ | పిట్ల వెంకట్కట భొట్లుకు | |
| ౦ ౪ ౦ | పురాణం వెంక్కట నరసుగార్కి | |
| | ౧ ౪ ౦ | పుల్లలకు |
| | ౧ | ఆచిణా రామవాచాలుణ గారికి |
| | ౦ । ౦ | గుడిమెళ్ళ నరశింహాచాలుణగారికి |
| | ౨ ౪ ౦ | రెండు కుచ్చళ్ల ముప్పాతిక యినాములు |

యిప్పించి అప్పంన్న గారు వీరి కొమారులు అయ్యి జంగంన్నా చన్నప్పగారు స్న ౧౨౧౦ ఫసలీ (1800 AD) వర్కు మనోవృత్తి అనుభవించ్చిన తరువాతను ఆ ఫసలీలోనే మహారాజు కుంఫిణివారు దేశపాండ్యాల వారు మిరాశీతాజా చేసిరి గన్కు జమీదారులుంన్న యీ గ్రామాదులలో మనోవృత్తి జరిగించ్చలేదు గన్కు ౧౨౧౧ ఫసలీ (1801 AD)లో రాచూరు తాలూకా యాలం వేశినందున్న యీ గ్రామం రాచూరు తాలూకా అయ్యినది గన్కు రాజామల్రాజు వెంకట్కటగుండ్డారాయని గారు సదరహి తాలూకా కొనుక్కుని యిదివర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు గన్కు ఆచిణ రాఘవాచాలణగారు గుడిమెళ్ళ నరశింహాచాలణగారి మాన్యములు-కు ౧।౦ శివాయి తతింమ్మా యినాములు జరిగిస్తూ వున్నారు. రిమాకుణ గ్రామ గుడికట్టు కుచ్చళ్ళు ౬౦

కి మ్నిహాలు

| | | |
|---|---|---|
| ౦ ౪౪ ౦ | గ్రామ కంఠం | |
| ౦ ౪ ౦ | మాలపల్లెలు ౨కి | |
| ౩ | చవుడు కాడు | |
| ౨ | చెరువును 3 కి | |
| | ౧ ౪ ౦ | బలభద్రపాత్రునివారు వేయించ్చిన దేవతలు ౨కి |
| | ౦ ౪ ౦ | యడ్లపల్లివారు చేయించ్చిన చెరువు ౧కి |
| ౦ । ౦ | కుచ్చలు 3 కి | |

౦ ౦ ౨ మదులర్ల గుట్ట

౦ ౦ ౨ యల్లప్ప గుట్టలు

౧ ౪ ౦ డొంక్కలు

౮ । ౦ యినాములు

---

౧ ౮ ౪ ౦ యీ దినం వర్కు జరుగుతూ వున్నవి.

---

గ్కా తతింమ్మా ౪౧౦౨

ఆంగ్గీరస నామ సంవత్సరం—

కార్తిక బ—౧౩.

# పూసులూరు

కయిఫియ్యతు మవుజే పూసులూరు సంతు గుంటూరు సర్కారు మృతుజా జాంన్నగరు మవుజే తాలూకె చిల్కలూరుపాడు రాజామానూరు వెంకట కృష్ణా రావు మజ్ముందారు గారు.

యీ గ్రామానక్కు పూర్వం నుంచ్చి పూసులూరు అనే పేరు వున్నది.

గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగ్గారు శాలీవాహనం ౧౦౫౬ (1134 AD) శకం మొదలుకొని ప్రభుత్వం చేశేటప్పుడు పీరి దగ్గర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు స్వస్తిశ్రీ శాలివాహన శకవషంబ్బులు ౧౦౬౭ (1145 AD అగునేటి......రక్తాక్షి నామ సంవత్సర భాద్రపద బ ౩౦ అంగ్గార్క వారం సూర్యోపరాగ కాలమంద్ధు కృష్ణానది స్నాన కాలమంద్ధు ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయ్ని నియ్యోగు లకు గ్రామ కరిణీకపు మిరాశి సనదులు వ్రాయించ్చి యిచ్చే యడల గ్రామానక్కు వెలనాడు భారద్వాజ గోత్రులయ్ని చంన్నాప్రెగడ వారి సంప్రతి ౧కి అరుపీసాలు యాజ్ఞ్య (జ్ఞ) వల్కుల సంప్రతులు ౨కి కౌండిన్యస గోత్రులయ్ని గంధం వారి సంప్రతి ౧కి అయిదు పీసాలు శ్రీవత్సగోత్రులయ్ని పూసలూరి వారి సంప్రతి ౧కి అయిదు పీసాలు వెరశి మూడు సంప్రతులు వారికి పదహారు మిరాశి నిరణయించ్చినారు. గన్క తదారభ్యాయే తద్వంశజు లైన వారు............గా గ్రామ కరిణీకపు మిరాశీ రస్మితేజోపాజనలు అనుభవిస్తూ వున్నారు. తదనంతరం కోటకేతరాజు గారు శాలివాహనం ౧౧౦౪ (1182 AD) శకం లగాయతు ధరణీకోటలో నివశించ్చి ప్రభుత్వం చేశేటప్పుడు వొకానొక సమయమంద్ధు యీ గ్రామం యెదురుగా యిమపురి ప్రతి నామధేయమయ్ని చెర్కురు ఆ ప్రాంత్యములక్కు వెళ్లుతూ యీ గ్రామంలో దేవస్తలములేక్క వుండే గన్క అప్పుడు యీ గ్రామానక్కు పశ్చిమ భాగం నైరుతి మూలను శివానియం కట్టించి శ్రీ మల్లేశ్వరస్వామి వారనే లింగమూతిని ప్రతిష్ట చేశి యీ స్వామివారిని పూజించడానకు వల్లూరి శివలింగం అనే శివద్విజుణ్ని నిరణ యించ్చి అటుపిమ్మట పయ్ని ప్రాశ్ని మల్లేశ్వరస్వామ వారి దేవాలయానక్కి యీశాన్యం గ్రామానక్కు సహజా పశ్చిమం విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ట చేశి పూజించడానక్కు వేదాంత్తం నరసాచాలు అనే వైఘానసులను నిరణయించ్చి యీ స్వామి వాలకు నిత్యనైవేద్య దీపారాధనలకు జరగగలందులకు చేశ్ని వృత్తులు-

| | |
|---|---|
| కు ౨ ౻ ౦ | శ్రీ మల్లేశ్వరస్వామి వారికి |
| కు ౨ ౻ ౦ | శ్రీ వేణుగోపాలస్వామి వారికి |
| ౫ | యినాములు నిరణయించ్చినారు. |

తదనంతరం కాకత గణపతి కుమార కాకతీయ రుద్రదేవమహారాజులుంగారున్ను శా ౧౨౪౧ (1319 AD) శకం వర్కు ప్రభుత్వం చేశిరి. సదరహి స్వామి వార్లకున్ను వుండుకున్న వృత్తులు నిరాటంక్కంగా జరిగించ్చి వారయి నిత్యోత్సవములు మొదలయ్ని ప్రభలోత్సవములు జరిగించ్చినారు. అటుపిమ్మట రెడ్లు బలవంతులై పరసవేది వల్ల అన్కే ధనం కూచిన్ని గిరి దుగన్ని స్తల దుగన్నములు నిర్మాణం చేసుకుని కొండ్డవీడు రాజధానిగా వశియించ్చి ఆరుగురు రెడ్లు శా ౧౨౪౨ (1320 AD) శకం లగాయతు శా ౧౩౪౨ (1420 AD) శకం వర్కు నూరు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశినారు. గన్కు వారున్ను యీ దేవస్తానములు మరామతు చేయించ్చి మామూలు ప్రకారం జరిగించ్చినారు.

తర్వాత వడ్డెరెడ్డి కర్నాటక రాజులు శా॥ ౧౩౦౦ (1578 AD) శకం వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చెగన్కు కొండవీటి శీమ సముతు బంద్దీలు చేచేటప్పుడు యీ గ్రామం గుంట్టూరు సముతులో దాఖలు చేశి మల్కి విభురాం సుల్తానబ్దుల్లా తానీషా అలంగ్గీరు పాదుశహాలు తమ తరపు అమీళ్ళ పరంగ్గా దేవస్తుల మూలముగా స్న ౧౧౨౧ (1711 AD) ఫసలీవర్కు అమానిహూమలీయ్యతు జరిగించ్చినారు గన్కు బహూస్వాస్త్యములు జరగలేదు. స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో కొండవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదార్లున్నకు పంచ్చి పెట్టేయడం యీ గ్రామం సర్కారు మజుంద్దారులయ్ని మానూరి వెంకన్న పంతులు గారి వంట్లులో వచ్చి చిల్కలూరిపాటి తాలూకాలో దాఖలు అయ్నిది. గనుక వెంకన్న పంతులు గారు ప్రభుత్వం చేస్తూ శ్రీ స్వామి వారి యొక్క దేవాలయములు మరామతు చేయించ్చి మొగలాయివారు నిర్ణయించ్ని ప్రకారం జరిగించిన స్వాస్త్యములు-

శ్రీ స్వామి వారి నిత్య నైవేద్య దీపారాధనలకు యిచ్చి మిరాశీలు

........ శ్రీ మల్లేశ్వరస్వామి వార్కి

........ శ్రీ వేణు గోపాలస్వామివార్కి

......................నా వచ్చె పండ్డుగలు శ్రీ రామ నవమి గోకుల అష్టమి నవ.... ...........శివరాత్రి శ్రావణ కార్తీక మాస అభిషేకములు మొదలయ్ని వి.

...............మొదలయ్ని వుత్సవములు్కు...........చునిచాయించ్చె................ నిర్ణయించ్ని వెంన్నులు (హొన్నులు).

౧౨॥౦ శ్రీ............స్వామివార్కి

౧౨॥౦ శ్రీ వేణుగోపాల స్వామి వార్కి

యీ ప్రకారంగ్గా నిర్ణయించ్చి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౧౪౦ (1730 AD) ఫసలీ వర్కు ౨౦ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను. తదనంతరం అప్పాజీ పంతులు

స్న ౧౧౪౧ (1731 AD) ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౧౪౩ (1733 AD) ఫసలీ వర్కు 3 మూడు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను.

అటుపిమ్మట స్న ౧౧౪౪ (1734 AD) ఫసలీలో రాజా వెంకృటరాయనింగ్గారు ప్రభుత్వాన్కు వచ్చి పయ్ని వ్రాశ్ని ప్రకారంగ్గా స్వామి వార్కి సకలోత్సవములు జరిగిన్తూ యిచ్ని యినాములు.

రావూరి సంజీవరాయనింగార్కి కు ౧ కుచ్చల యినాములు యిప్పించ్చి స్న ౧౧౬౪ (1754 AD) ఫసలీ వర్కు ౨౧ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను.

తదనంత్తరం వెంకృట క్రిష్ణనింగారు ప్రభుత్వాన్కు వచ్చి యిచ్ని యినాములు.

కు

| | |
|---|---|
| ౦ ౪ ౦ | కుంపాల పొన్నయ్య చార్లు గార్కి |
| ౨ ౪ ౦ | విరిరాజ బంధుపులయ్ని కాడికనప్ప మూర్తులు గారికి స్న ౧౧౮౩ ఫసలీ (1773 AD) లోను |
| ౦ । ౦ | ............కుంచ్చరకు బాదికి |
| ౦ । ౦ | ............నారాయణా చార్లు గార్కి |
| ౦ । ౦ | ............తాడదేవగిరి |
| ౦ । ౦ | ............ఆకృంబొట్లు స్న ౧౧౮౧ (1771 AD) ఫసలీలో యిచ్నిది. |
| ౦ ౪ ౦ | మైదువోలు రామంన్నకు. |
| ౦ ౪ ౦ | తాడికొండ్ల వెంకృయ్య సరాభు మాన్యం. |

౫

యినాములు యిప్పించ్చి స్న ౧౧౬౫ (1755 AD) ఫసలీ లగాయతు స్న ౧౧౮౪ (1774 AD) వర్కు ౨౦ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను. తరువాత కొమారులయిన రాజా నరసంన్న గారు ప్రభుత్వాన్కు వచ్చి యిచ్చిన యినాములు.

| | |
|---|---|
| ౧ | మద్దూరు కాపు బుచ్చయ్యకు స్న ౧౧౮౫ ఫసలీ (1775 AD)లో యిచ్ని యినాములు. |
| ౧ | మచ్చ పరుశరాములప్పకు స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD)లో యిచ్ని యినాములు- |

౧ ............శు బ్రంహ్మణ్యచార్యులుకు స్న ౧౧౮౦ ఫసలీ(1780 AD)లో యిచ్చిన్న యినాము.

౧ రాచూరి రామచంద్రచార్యులు గార్కి స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD)లో యిచ్చిన్న యినాము.

౧ ............బ........స్నతులయిన్న మానూరి నరసంన్నగార్కి యిచ్చిన్న యినాము.

............లయిన్న........పేరాల...........ప్ప గార్కి స్న ౧౧........ యిచ్చిన్న యినాము.

౧ బుడుగు వెంకయ్యకు స్న ౧౧౯౨ ఫసలీ (1780 AD)లో యిచ్చిన్న యినాము.

.... ....యలవర్తి వెంకటరామంన్నకు స్న ౧....౦ ఫసలీలో యిచ్చిన్నది.

........ వెంకట రాముడికి స్న ౧౧౯౫ ఫసలీ (1785 AD)లో యిచ్చిన్నది

........ నరసంన్నకు స్న ౧౧౯౩ ఫసలీ (1783 AD)లో యిచ్చిన్నది.

........ రంగాచార్యులుకు స్న ౧౧౯౦ ఫసలీ (1780 AD)లో యిచ్చిన్నది.

........ భాస్కరాచాలు స్న ౧౧౯౭ ఫసలీ (1787 AD)లో యిచ్చిన్నది.

........ ణ్యాళ్ళ రామంన్నకు స్న ౧౧౯౦ ఫసలీ (1780 AD)లో యిచ్చిన్నది.

............వెంకట నరుసు స్న ౧౧౯- ఫసలీ (178- AD)లో యిచ్చిన్నది.

పమిట బుచ్చన్నకు చెరువు మాన్యం స్న.......ఫసలీలో యిచ్చిన్నది.

౦ । ౦ దీపాళ్ళ బస్వయ్య చంచ్చయ్య గ్రామాన్కు వచ్చి పాళ్వెంద........ చెరువు కుంట్టలు తవ్వించినారు గన్కు మరామతు నిమిత్తం యిచ్చిన్న యినాములు.

౧ కుందుర్తి వెంకట నారాయణప్పకు స్న ౧౧౯౫ ఫసలీ (1785 AD)లో యిచ్చిన్నది.

———

౧౩।౨

యీ యినాములు యిప్పించ్చి స్న ౧౧౮౫ ఫసలీ (1775 AD) లగాయతు స్న ౧౨౧౯ ఫసలీ (1809 AD) వర్కు ౩౫ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను.

తదనంత్తరం వీరి తమ్ములయిన్న వెంకంన్న గారి కొమారులయిన్న వెంకట కృష్ణునింగారు ప్రభుత్వాన్కు వచ్చి యిచ్చిన్న యినాములు.

నిడుదవోలు పుండరీకాక్షుడు స్న ౧౨౨౧ ఫసలీ (1811 AD)లో యిచ్చినది.

ముదిగొండ్ల బ్రహ్మంన్న అయ్యావార్లు గార్కి స్న ౧౨౨౦ ఫసలీ (1810 AD)లో యిచ్చినది.

యినాములు యిప్పించ్చి సదరహి ఫసలీ లగాయతు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

యీ గ్రామంలో వుండే కరణాల్కు పూర్వం నుంచ్చి జరుగుతూ వున్నవి.

౧ గంధం పుల్లయ్య

౦ ౪ ౦ గంధం కృష్ణంమ్మ

౦ । ౨ చరన్నా ప్రెగడ కృష్ణంమ్మ

౦ । ౨ యీ రుకు

౦ । ౨ పూసులూరి వెంకన్న

౦ ౦ ౨ గంధం నరసింహ్వులూ

౦ । ౦ గంధం మదుగు చిలా బొట్లం రాజు

౦ । ౩ గంధం అయ్యప్పకు

౦ । ౦ పద్లకమ్మలకు

౦ । ౦ స్వరాభూ

౩ ౫ ౨

...౪ ౦ వేదాలవారు గ్రామ పౌరోహితులు

...౮ ౮ చరువు మాన్యం

..........................

..........................

రిమార్కు గ్రామ గుడి కట్టు కుచ్చళ్ళు ౧.....౨౮ కి. మ్నిహాలు

౧ । ౦ గ్రామ కంఠాలు

౧ గ్రామ కంఠం

౦ । ౦ శివరామూడి బుచ్చనపాలెం

౧ । ౦ వనం త్రోటలు ౪కి

౦ ౪ ౦ గంధం పాపు కృష్ణంమ్మ వేయించ్చి వనం తోట గ్రామ........వ ౧ కి

| | | | |
|---|---|---|---|
| | | ౦ । ౦ | తపులం అంక్కయ్య వనం తోట వ ౧ కి |
| | | ౦ ౦ ౽ | కొండ్రరెత్తు వనం త్రోటకు |
| | | ౦ । ౦ | గంధంగా వాళు వనం త్రోటకు |
| | | ౦ ౦ ౽ | వెహళ్ళ వేద బసవయా |
| ౩ ౻ ౦ | డొంక్కలు ౮ కి | | |
| ౮ । ౦ | వాగులు కాలువలు | | |
| ౫ ౻ ౦ | వాగేరు | | |
| ౧ ౻ ౦ | వల్లూరి కాలవ | | |
| ౧ । ౦ | పోతరాజు వడియ కాలువ | | |
| ౨ । ౦ | చెరువులు ౭ కి | | |
| | | ౦ ౻ ౦ | గ్రామ చరువు వ ౧కి |
| | | ౦ । ౦ | వనం.........బుచ్చన చెరువు |
| | | ౦ ౻ ౦ | దాని వెన్నుంచ్చియ చెరువు |
| | | ౦ ౦ ౽ | తమటం అక్కయ చెరువు |
| | | ౦ ౦ ౽ | కొంగ్గర కుంట్ట చంచ్చయ్య తోట |
| | | ౦ ౻ ౦ | కుంచ్చడు వారి చెరువు |
| | | ౦ । ౦ | వేపాళ బసవయ చెరువు |

గ్రామ తఖిమ్నా - ౧౦౮౻౦

దినచర్యలుకి యినాములు ౨౬౻౽

గాక తఖిమ్నా - ౭౬౻౽

శెరి ౨౧౻౽ సావరం ౮

కయిఫియ్యతు మొతజా.........

ఆ. న. ౧౮౧౨ సంవ్వత్సరం ది 30 డిశంబరు అంగ్గిరసనామ సంవ్వత్సర మాగశిర బ॥ ౧౪ శుక్రవారం.

# పెదనందిపాడు

కైఫియ్యతు మౌజె పెదనంద్ధిపాడు పర్గణె వినుకొండ్డ పాతికె వంట్టు తాలూకె చింత్తపల్లి.

పూర్వం యీ స్తలం అరణ్యంగ్గా వుండ్డు గన్కు దక్షిణ దేశము నుంచ్చి పెదనంద్ది రెడ్డి అనేవారు యిద్దరు అంన్నదమ్ములు పశువుల మంద్ధతోటి యీ స్తలముకు వచ్చి పశువులు మేపుతూ వుండ్డి తత్సమీపమంద్ధు వక గొల్లవాడు మేకల మేపుతూ వుంట్టే యీ ప్రదేశం యెన్నడయినా పాడా అని అడిగితె ఆ గోపకుడు యంన్నట్కి పాడుగాదు అని చెప్పినాడు గన్కు ఆ పెదనంద్ధిరెడ్డి అర్ధవంత్తుడైనందున్న యీ ప్రదేశమంద్ధు పాలెం కట్టించ్చి తన పేరిట పెదనంద్ధిపాడు అని పేరు బెట్టినాడు యీ పెదనంద్ధి రెడ్డి తమ్ముడైన చిననంద్ధిరెడ్డి త్మఅంన్న కట్టించ్చిన గ్రామాన్కు కోశెడు దూరానను పూర్వం తాను పశువులు మేపుకొన్న స్తలం పట్టున పాలెం కట్టి తనపేరిట చ్చిననంద్ధిపాడు అని పేరు బెట్టినాడు.

పయ్ని వ్రాశ్ని పెదనంద్ధిరెడ్డి తాను కట్టించ్ని పాలేన్కి పశ్చిమ పార్శ్వం చెర్వు తవ్వించి ఆ చర్వు వుత్తరవు కట్టమీదను శివాలయం కట్టించ్చి సోమేశ్వరస్వామి వారనే లింగ్గ మూర్తిని ప్రతిష్ఠ చేసినాడు గన్కు అప్పట్లో ప్రభుత్వం చేశే వారు యీ దేవున్కి నిత్య నైవేద్య దీపారాధనల్కు కు ౦౹౦ భూమి మాన్యం యిచ్చినారు.

తదనంత్తరం గణపతి మహారాజులుంగారి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు శా ౧౦౬౭ శక (1145 AD) మంద్ధు బ్రాహ్మణుల్కు గ్రామాల మిరాశీలు నిర్ణయించ్చే యెడల యీ పెదనంద్ధి పాట్కి యజుశ్శాఖాధ్యాయనులుంన్ను కౌండ్డిన్యస గోత్రులుంన్ను అయ్ని సంకు గుర్రాజు అనే అరువేల నియ్యోగ్కి మజ్కూరి కర్ణీకం మిరాశి యిచ్చినారు గన్కు అతను మిరాశి రస్మితేజోపార్జనలు అనుభవిస్తూ యీ గ్రామమంద్ధు వున్న శివాలయాన్కు వుత్తరం కొంచ్చెం యీశాన్య భాగమంద్ధు విష్ణుస్తలం కట్టించ్చి మదనగోపాల స్వామి వార్ని ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారాధనల్కు కు ౦౪౦ భూమి మాన్యం యిచ్చి కరిణీకం చేస్తూ వుండ్డే యడల యీ గుర్రాజు కుమార్తె పుట్టినందున్న భారద్వాజ గోత్రుడయ్ని రాపూరి రమణప్ప అనే చింన్నవాడ్కి తన కుమార్తెను యిచ్చి వివాహం చేశి మజ్కూరి మిరాశిలో అయిదో భాగం మిరాశి నిర్ణయించ్చినారు గన్కు ఉభయులు అనుభవిస్తూ వున్నారు.

వడ్డె రెడ్డి ప్రభుత్వములు జర్గిన తర్వాతను కన్నాటక రాజైన కృష్ణరాయులు వారి అధికారంలో రాయిని భాస్కరుని గారు యీ తాలూకా ప్రభుత్వం చేశినారు.

శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు కన్నాటక్క ప్రభుత్వములు జరిగినతర్వాతను మొగలాయి ప్రభుత్వములో గుంటుపట్టి ముత్తు రాజయ్య గారు చాలా దినములు ప్రభుత్వం చేశినారు. తదనంత్తరం పాదుశాహలు దేశముఖు దేశపాండ్యా మొదలయ్ని బారామూత సద్ది హోదాలు నిన్నఁయించ్చే యడల రామరాజు వార్కి దేశముఖు హోదా యేపఁడి ప్రభుత్వం చేశిరి. తదనంత్తరం గుంట్టుపల్లి భాస్కరుని వారు మొగలాయి వారికింద్ధను అధికారం చేస్తూ వుండ్డి రాచకార్యం తొంద్ధరను గురించ్చి వినుకొండ్డ పర్గణా జమీదారి చేస్తూ వున్న మల్రాజు సూరంన్న గార్ని తీస్కువచ్చి వినుగొండ్డ తాలూకా వారి పరం చేశి వీరు స్తల కరిణీకము హోదాలో వుండ్డుకుంన్న తర్వాత సూరంన్న గారి అధికారం జర్గిన తర్వాతను రామారాయి నింగ్గారు ప్రభుత్వం చేశేటప్పుడు అర్ధఁతొందరను గురించ్చి వినుకొండ్డశీమలో పాత్కి వూళ్లు వంట్టుచేశి వాశిరెడ్డి నర్సంన్నగార్కి విక్రయించ్చి యిచ్చిరి గన్కు యీ గ్రామం పాతికె వంట్టులో చేరినది గన్కు నర్సంన్న గారు సూరంన్నగారు చిన్న నర్సంన్నగారు చిన్న రామ లింగ్గంన్నగారు జగ్గయ్యగారు రామంన్నగారు ప్రభుత్వములు జర్గిన తర్వాతను పైయ్ని వ్రాశ్ని జగ్గయ్యగారి కొమారుఁయ్ని రాజా వెంక్కటాద్రి నాయుడు గారు పరిభుత్వాన్కు వచ్చి న్న ౧౨౨౧ ఫసలి (1811 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమాక్కుఁ గుడికట్టు కుచ్చళ్లు ౧౦౮ కి మినహాలు-

౧ గ్రామకంఠం

౮ చెర్వులు ౮కి

- ౧ గ్రామాన్కు పశ్చిమం గ్రామచెర్వు
- ౧ నైరుతి భాగం నూతివారిది
- ౧ దక్షిణం నెపు...వారిది
- ౧ పశ్చిమ తుమ్మలి వారిది
- ౧ దక్షిణం గర్కిపాటి వారిది
- ౧ పడ్మట సాలె వారిది
- ౧ పశ్చిమాన నూతి బొల్లప సాలెం దగ్గిర
- ౧ దక్షిణం సుంకవారిది

---

౮

తోటలు ४కి

| | |
|---|---|
| ౧ | గ్రామాన్కి దక్షిణం నంద్దిపాటి వారిది |
| ౧ | గ్రామాన్కి పశ్చిమం నూతి వారిది |
| ౧ | గ్రామతాపు |
| ౧ | గ్రామాన్కి దక్షిణం కోగూరి వారిది. |
| ४ | |

| | | |
|---|---|---|
| ० ५ ० | డొంకలు ४కి | |
| ० ५ ० | యేళ్ళు కాలువలు | |
| ८ । ० | యినాములు | |
| ౧ | శ్రీ స్వామి వాల్లకు | |
| ० ५ ० | శ్రీ రామేశ్వరస్వామి వారికి | |
| ० ५ ० | మదనగోపాలస్వామి వారికి | |
| ० ५ ० | భజంత్రీలకు | |
| ० ५ ० | భోగం వాండ్లకు | |
| ० । ० | గ్రామ పౌరోహితునికి | |
| ० । ౨ | అవ్వారి రామభట్టుకు | |
| ० ५ ० | గోమఠం శ్రీనివాసాచార్లకు | |
| ० । ० | శ్రీ రామానుజ కూటం తుంమ్మల రఘుణప్పకు | |
| ० ० ౨ | పీర్లకు | |
| ౩ ५ ० | కరణాలకు | |
| | ౩ | నంద్దిపాటి వార్కి |
| | ० ५ ० | రావూరి వారికి |
| ० । ० | వెట్టివాండ్లకు | |
| ౧ ౧ ५ ० | | |

నిలువ ౨౮।౨

# బ్రాంహ్మణకోడూరు

కైఫియ్యతు మౌజె బ్రాంహ్మణకోడూరు సంతు పొంన్నూరు సర్కారు ముర్తుజాంనగరు తాలూకే సత్తినపల్లి.

యీ గ్రామం పూర్వం గొల్లలమంద్ద చేయకుని పాలెంకట్టుకుని వుండ్డినంద్ధున్ను గొల్లల కోడూరు అని ఆ గ్రామానిక్కి పేరు వచ్చిన్నది.

దొంత్తిఅల్లారెడ్డి కొడుకులయ్ని పెదవేమారెడ్డి మొదలయ్నివారు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను, అనవేమారెడ్డిగారు ప్రభుత్వానిక్కి వచ్చి శాత్రవంతుడయినందున్ను, వినికొండ్ద, బెల్లంకొండ, కొండవీడు మొదలయిన ౨౨ దుర్గములు పాలన చేస్తూ యీ కొండ్దవీటిశీమలో బ్రాంహ్మణులుక్కి ౪౪ అగ్రహారములు ధారాగ్రహితం చేశినారు. యిందుక్కి శ్లోకం.

శ్లో॥ తేషాం శ్రేష్టతమో రాజన్ వేమ భూ
పాల నుత్తమ: బ్రాంహ్మణే భ్యశ్చ పంచగ్రామ।
వెలనాటి కులేభ్యశ్చ షట్త్రింశ గ్రామ నుత్తమం ॥

శ్లో॥ తేషాం శ్రేష్ఠతమో రాజా
వేమ భూపాల సత్తమ!
వేగినాటికులేభ్యశ్చ....
బ్రాహ్మణేభ్యశ్చ పంచమం
గ్రామత్రయం తథాదత్తం
తథా ద్రావిడేభ్యశ్చ
పంచమం - వెలనాటికులేభ్యశ్చ
షట్త్రింశ గ్రామ ముత్తమం ॥

తా॥ ఆ రాజులలో వేమరాజు చాల మంచివాడు - అతడు వేగినాటి బ్రాహ్మణులకు 3 అగ్రహారములను, ద్రావిడ బ్రాహ్మణులకు అయిదగ్రహారములను - వెలనాటి బ్రాహ్మణులకు 6 అగ్రహారములను దానము చేసెను.

యీ ప్రకారంగ్గా వేగినాటి వారికి 3 ద్రావిడులుక్కి, వెలనాటి వారికి ౩౬ వెరసి ౪౪ గ్రామాదులు అష్ట భోగసహితముగా అగ్రహారములు యిచ్చినారు గనుక్కి యీ గ్రామం వెలనాటి సంఖ్యలో చేర్ని ౩౬ అగ్రహారములలోది గనుక్కి యీ బ్రాంహ్మణకోడూరు అగ్రహారమయ్ని వయినం, మాధవ పెద్ది నాగేశ్వర శాస్త్రులుగారు బహుతపస్సంపన్నులుంన్ను

బ్రాహ్మవిద్వాంసులుంన్ను అయి వుందురు గన్కు అనవేమారెడ్డి గారు వీరియంద్ధు కరుణించి మీకు అష్టభోగ సహితముగా గ్రామం అగ్రహారం యిస్తున్నాము కోరుకుంమ్మని ఆనతి యిచ్చి నంచ్చు పయ్ని వ్రాశ్ని నాగేశ్వర శాస్త్రుల్లుఁ గారు సదరహి గొల్లల కోడూరు కోరుకొంన్నారు గన్కు శాలివాహన శక వర్షంబ్బులు ౧౨౮౪ శక (1362 AD) మంద్ధు దానధార పూర్వకంగ్గా ధారాగ్రహితం చేశి తామ్రి శాసనములు వ్రాయించ్చి యిప్పించ్చినారు. స్వకుటుంబ్బ సమేతముగా వచ్చి యీ స్తలమంద్ధు ప్రవేశించ్చినారు. వీరు వాడుకుంన్న హేతువు వల్ల నుంచ్చింన్ని బ్రాహ్మణకోడూరు అని పేరు వచ్చినది గన్కు సదరు శాస్త్రులుఁ గారు యీ గ్రామమంద్ధు ప్రవేశించ్చి గృహనిర్మాణములు చేసుకుని అన్నదానం చేస్తూ అష్ఠ భోగసహితంగ్గా అగ్రిహారం అనుభవిస్తూ యీ గ్రామ మధ్యమంద్ధువిష్ణు స్తలం కట్టించ్చి వేణుగోపాలస్వామి వార్ని ప్రిథిష్ఠ చేశి యీ దేవుని పూజించడాన్కు శ్రీనివాస వెంకటా చాలుఁ అనే విష్ణుసుంణ్ణి నిర్ణయించ్చి స్వామి నిత్య నైవేద్య దీపారాధనలు జర్గుగలందుల్కు కు ౨ మాన్యం యిప్పించ్చినారు. వీరి తదనంత్తరం తద్వంశజుల్తైన మల్లు శాస్త్రుల్లుఁ గోవింద శాస్త్రులుఁ నాగేశ్వర శాస్త్రులుఁ మొదలయ్నివారు పిడిదరు పిడేలుగా శాలివాహన శకం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు రెడ్డి వద్దె కర్ణాటక ప్రభువులు ధర్మవంత్తులు గన్కు జరిగించ్చినారు.

అంత్తట నుంచ్చి మొగలాయి అధికారములు వచ్చుట వల్ల యీ గ్రామం సౌంజ్ఞ తప్పి కోరుకింద్ధ దాఖలవుట వల్లను యీ అగ్రిహారీకులు యీ గ్రామాన్కు కర్ణీకపు సౌంజ్ఞ చాతను యజమానులని త్వవ్యవహారం జర్గించ్చేలాగ్ను హకములు కట్టడి చేశినారు. యీ కొండ్డవీటి శీమ సముతుబంద్ధీలు చేశే యడల యీ గ్రామం పొంన్నూరు సముతులో చేరినంద్ను సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా అమాని మామ్లియ్యతు జర్గినది. అప్పట్లో దేశాన్కి మహత్తైన క్షామ డాంబ్బరములు సంభవించ్చినంద్ను యీ అగ్రహారముల దగ్గిర వుంన్న తామ్ర శాసనములు వగయిరా దస్తావయిజులు హరించ్చబడ్డవి. సన్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో యీ కొండ్డవీటి శీమ జమీదాల్లుఁకు మూడు వంట్లు చేశి పంచ్చి పెట్టేయడల యీ గ్రామం మానూరి వెంకటంనా మజ్ముదారు గారి వంట్టులో చేరినది గన్కు రాజా వెంకటంన్నారావు గారు ప్రభుత్వం చేశేటప్పుడు మజుకూరి యజమానులయ్ని మాధవరెడ్డి గోవింద్ధప్ప, నోరిలింగ్గం భొట్లు అనే అతని కొమాత్తెఁను యిచ్చి వివాహం చేశి పాతికె భాగం మిరాశీ వ్రాశియిచ్చి తతింమ్మా ముప్పాతికెలో తద్వంశజులైన సంగప్ప అనే అతనికి భోగ నిర్ణయ ప్రకారం వీ ౩ మూడు వీసాలు మిరాశీ యిచ్చెగన్కు అంత్తట నుంచ్చి అతని సంత్తతి వారు సంగ్గ వారనే యింటి పేరు కల్గి సదరహి వీ ౩ మూడు వీసాలు అనుభవిస్తూ వుంన్నారు తతింమ్మా వారు పూర్వనామం చాతనే తొంమ్మిది వీసాలు అనుభవించ్చేలాగ్ను నిర్ణయం చేసుకుంన్నారు. సదరహి తాలూకా ప్రభువులయ్ని వెంకటంన్నగారు అప్పాజీ పంత్తులు వెంకటాద్రియునింగ్గారు వెంకట కృష్ణునింగారు అధికారము చేశ్ని తర్వాతను వెంకట కృష్ణునింగారి కొమారులయ్ని నరసంన్నారావు గారు ప్రభుత్వం చేస్తూ వుంద్దగా

వీరి జ్ఞాతి ఆయిన వెంక్కటేశం రావుగారు కట్టబెట్టినంద్ను విళంబ్బి సంవ్వత్సరములో తాలూకా నర్సంన్న గారు వెంక్కటేశం గారు చేరి సఖంగ్గా పంచ్చుకున్నంద్ను యీ గ్రామం వెంకటేశంగారి వంట్టులో చేరినది గన్కు సదరహి సంవ్వత్సరం లగాయతు ఆనంద్ధ సంవత్సరం వర్కు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను తత్పుత్రుడైన వెంక్కట రమణయ్యా రాయనింగారు ప్రభుత్వానికి వచ్చి స్న ౧౨౨౧ (1811 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు.

పూర్వం జమిందార్లు వంట్లు పంచ్చుకోక మునుపు అమాని మాఖ్లియ్యతు జరిగే కాలమంద్ధు యీ గ్రామాన్కు పెద్ధకాపు అయ్ను రామనేని పాపినేడు యీ గ్రామాన్కు తూర్పు భాగమంద్ధు శివాలయం కట్టించ్చి శ్రీశైలం నుంచ్చి లింగ్గాంన్ని తెప్పించ్చి, ప్రతిష్ఠ చేశి మల్లేశ్వరుడనే పేరు బెట్టి యీ దేవుంణ్ని అర్చన చాయడాన్కు వల్లూరి నర్సప్ప అనే తపోధనుంణ్ని నిల్పి కు ౧ భూమి యినాం యిప్పించ్చినాడు గన్కు తదారభ్య యీ వర్కు అంతర్వు లేకుండ్డా అర్చన జర్గుతూ వుంన్నది. విష్ణుస్తలం అంతర్వు పడి వుండ్డె గన్కు ఆక్షయ సంవ్వత్సరమంద్ధు చేరు మఘురాదాసు అనే సాహుకారు యీ గ్రామం యిజారాకు తీసుకుని వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేశి ఆలయం జీర్ణోద్ధారం చేశినారు.

యీ దేవున్కి నిత్య నైవేద్య దీపారాధనల్కు పూర్వం అగ్రహారీకులయ్ను వారు యిచ్చిన ప్రకారం కు ౨ పొలం మాన్యం జారీ చేయించ్చి తదారభ్య యీ వర్కు రథోత్సవములు మొదలయ్నువి జరిగిస్తూ వుంన్నారు.

రిమార్కు ను—

యినాములు—

3 స్వామి వార్లకు

౧ మల్లేశ్వరస్వామి

౨ వేణుగోపాలస్వామి

౦ । ౭ పిల్లలమర్రి వెంక్కయ్య పురోహితున్కి

౦ ౪ ౭ అధ్యాపకులు వుప్పలూరి వెంకయ్య

౦ । ౦ కంచ్చిభొట్లు రామబ్రంహ్మసోమయాజుల్కు

౦ । ౦ వలుడి కుంద్ద బ్రింహ్మంన్న అయ్యవార్ల గారికి

౪ । ౦

| | |
|---|---|
| ౧ | శిష్ట్లా నారాయణ సోమయాజుల్కు |
| ౧ | గొల్లపూడి సుబ్బంన్న |
| ౧ | గంట్టం రాజు సుబ్బంన్న |
| ౧ | రావూరి వెంకటాద్రియుడు |
| ౧ | పాలెం వారికి |
| ౦ । ౦ | రాలినేని సుందరాద్రముడు |
| ౦ ౺ ౦ | చెర్వు మాన్యం యిచ్చినది |
| ౩ ౻ ౦ | |
| ౧ | యజమానులు |
| ౬ ౻ ౦ | |
| ౪ | |
| ౧౦ ౻ ౦ | |

చెరువులు :

| | |
|---|---|
| ౨ | యీ గ్రామాన్కు తూర్పునోరి వారికి |
| ౧ | పడమర గుంట్టూరి కన్కం భొట్లు వేయించ్చినది. |
| ౧ | ఆగ్నేయ భాగమందు గుడివాడ వెంక్కట కృష్ణుడనే కోమటిది........ .................. |
| ౩ | కుంట్టలు |
| | ౧ కావుతింమ్మప్ప |
| | ౧ నేతి నర్సంభొట్లు |
| | ౧ రాయలు కుంట |
| ౩ | |

వనం తోటలు

| | |
|---|---|
| ౧ | గ్రామాన్కు తూర్పున మాధవ పెద్ది అన్నం భొట్లు వేశ్నిది. |
| ౧ | కంచిభొట్లు నరసింహ్వా సోమయాజులు |
| ౧ | యీ గ్రామాన్కు వాయువ్య భాగమంద్ధు సంగ్గం వెంకటభొట్లది |
| ౧ | గ్రామాన్కు పశ్చిమం ఉమ్మెత్రాల నర్సంభొట్లు గారిది. |
| ౪ | |

రిమార్కు గ్రామగుడి కట్టు ౬౪కి.

మిన్నహాలు

| | |
|---|---|
| ౧ | గ్రామ కంఠం |
| ౧ । ౦ | మాలకుంట్ట |
| ౧ | తోటలు ౪కి |
| ౧ ౫ ౦ | చెరువులు ౨కి |
| ౧ | కోళ్ను |
| ౩ । ౦ | డొంక్కలు |
| ౧౧ | |

ఆ. న. ౧౮౧౨ (1812 AD) నంవ్వత్సరం నవంబ్బరు ది. ౧౩ తేదీ అంగ్గీరస నామ సంవత్సర కార్తీక శు॥ ౧౧ ఆదివారం.

# మన్నవ

కయిఫియ్యతు మంన్నవ సంతు పొంన్నూరు సర్కారు ముత్తుఃజాంన్నగరు తాలూకే రాచూరు యిలాకే రాజా మల్రాజు వెంక్కట గుండ్డారావు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చింన్ని మన్నవ ఆనే పేరు వుంన్నది.

కుళోత్తుంగ చోళ మహారాజులుంగారు శాలివాహనం ౧౦౩౯ శక (1117 AD)మందు పట్టాభిషిక్తుడై రాజ్యం చేశేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు భావనారాయణస్వామి వారికి అగ్రహారం యిచ్చినారు గన్కు కొన్ని దినములు జరిగెను.

గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు శాలివాహనం ౧౦౫౬ శకం (1134 AD) లగాయతు రాజ్యం చేస్తూ వుండ్డగా వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు ధర్మసంస్థాపనార్థఃమై శాలివాహనం ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్తాక్షి సంవ్వత్సర భాద్రపద బహుళ 30 అంగ్గార్కవారం సూర్య్యగ్రహణ కాలమంద్ధు ప్రభువు దగ్గిర సూర్య గ్రహణ కాలమంద్ధు ప్రభువు దగ్గిర దానం బట్టి సమస్తమయ్ని నియ్యోగుల్కు గ్రామ మిరాశీలు నిర్ణయింఛ్చె యడల యీ గ్రామాన్కు గౌతమ గోతృడయ్ని తల్లప్పకు ఏకభోగంగ్గా గ్రామ మిరాశి యిచ్చినారు గన్కు యెతద్వంశజులైన వారు తదారభ్యామంన్నవ వారనేయింటి పేరు కల్గి గ్రామ కరణీకపు మిరాశీ అనుభవిస్తూ వున్నారు సదరహి గజపతి గారి ప్రభుత్వము లోనే మజ్కూరు శ్రీ చన్నకేశవ స్వామి వారికి ఆలయం కట్టించ్చి శ్రీ స్వామి వార్ని ప్రతిష్ఠ చేశినారు గన్కు నిత్య నైవేద్య దీపారాధనలు మొదలయ్ని వుత్సవాదులు విశేషంగ్గానే జర్గిస్తూ వచ్చినారు తదనంత్తరం రెడ్లు ప్రభువులై రాజ్యం చేశేటప్పుడు యీ గ్రామాన్కు వుత్తర భాగమంద్ధు శివస్తలం కట్టించ్చి శ్రీ సోమేశ్వరస్వామి వారనే లింగ్గమూర్తిః ప్రతిష్ఠ చేశినారు. పెద్దెరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జర్గిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చి అప్పట్లో అమీనుముల్కు వారు యీ దేశాన్కు అమీలుగా వచ్చి దేవాలయములు మొదలయ్ని వాటిని వృత్తిక్షేత్రాలు జర్గనియ్యక పోయినారు గన్కు అప్పట్లో అర్చనాదులు వుభయ దేవస్తానముల్కు జర్గలేదు. కొండ్డవీటి శీమ సర్కారు సముతు బంద్దీలు చేశేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు సముతులో దాఖలు చేశి సముతు ఆమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా అమాని మామ్లియ్యతు జర్గె యడల యీ గ్రామంలో నంన్నాపనేని వారు శ్రీ సోమేశ్వరస్వామి వారి యొక్క కాపపెత్తనం చేశే పోవూరి చౌదరి శ్రీ కేశవస్వామి వారి ఆలయాలు జీర్ణోద్ధారం చేయించ్చి శాలివాహనం ౧౫౭౪ (1652 AD) శకం వర్కు పునఃప్రతిష్ఠలు చేయించ్చినారు గన్కు స్తల కరణాలయ్ని బలభద్రపాత్రుని వారు సముతు సౌకలాజా అయ్ని అంపతిదారు ఆమీలుపరంగా యిప్పించ్చిన మాన్యాలు

కు ౧ ౪ ౦ నిత్య నైవేద్య దీపారాధనలు
కు ౧ శ్రీ కేశవస్వామి వారికి
౦ ౪ ౦ సోమేశ్వరస్వామి వారికి
౪ శివారు ధనమహోత్సవములకు-
౨ శ్రీ కేశవస్వామి వారికి
౨ శ్రీ సోమేశ్వరస్వామి వారికి

యీ ప్రకారంగా నిన౯యించ్చి స్న ౧౧౨౨ ఫసలీ (1711 AD) వర్కు హాయిదరాబాదు సుభా కింద్ధ అమాని మామ్లియ్యతు జర్గించ్చినారు. స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదాలఁకు పంచ్చిపెట్టేయడల యీ గ్రామం రాజా రమణయ్యా మాణిక్యరాయనింగారి వంట్టుతో వచ్చి రేవల్లె తాలూకాలో దాఖలయ్నుది. గన్కు రమణయ్య గారు మల్లంన్న గారు శీతంన్నగారు, రామంన్నగారు స్న ౧౧౬౮ ఫసలీ (1758 AD) వర్కు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను పయ్ను వ్రాశ్ని శీతంన్నగారి కొమారులయ్ను జంగ్గంన్నా గారు ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౧౮౩ వసలీ (1773 AD) వర్కు ౧౪ సంవ్వత్సరములు అధికారం చేశ్ని తర్వాతను యితని తంమ్ములయిన తిరుపతిరాయనింగ్గారు తాలూకా సఖం పంచ్చుకున్నంద్ధున యీ గ్రామం తిరుపతి రాయనింగారి తాలూకాలో దాఖలయ్నుది గన్కు వారు ప్రభుత్వం చేస్తూ యిచ్చిన యినాములు.

| | | |
|---|---|---|
| కుచ్చెళ్లు ౧ | | శ్రీ పొంన్నూరు భావనారాయణస్వామి వారికి పూర్వం నుంచ్చి వున్న యినాం జారీ చేశినది. |
| | ౧ | సోమలేశ్వర............మహాచార్యుల గారికి పూర్వం రఘునాయకులు గారు యిచ్చినది. |
| | ౦ ౹ ౦ | రామ............చంద్ర సోమయాజులు గారికి |
| | ౦ ౪ ౦ | గుండ్డి మ..............ఁ గారికి |
| | ౦ ౹ ౦ | అద్దంకి వెంక్కట............లఁ గారికి |
| | ౦ ౹ ౦ | పెండ్లెల పాప............ |
| | ౦ ౹ ౦ | యీ జింపా..............ర్యులు గారికి |
| | ౧ | యింజు మూరి..............చాలఁ గార్కి |
| | ౦ ౹ ౦ | గుడిమెళ్ళ రాఘవా............చార్యులు గారికి |
| | ౧ | శ్రీ కృష్ణజయంత్తి శేవకు............<br>కు ౪ ............... |
| | | పూ ౨ వతి తరారి (?) మూడు దినముల్కు మూడు వరహాలు |
| | ౧ | మకర సంక్రాంత్తికి మహానైవేద్యాగి యిప్పించేది పూ ౧ వరహా వకటి |

౧ నయ............తాదికి వ్రూ ౧ వరహా యిచేది

౧ చైత్రమాసం ప్రతి వంత్తు మొదలుకొని శ్రీ రామనవమి పరియంత్తం తొంమ్మిది రోజులు కళ్యాణాల్ను.......జర్గిస్తున్నారు.

వ్రూ ౧౫౦ సుమారు అయ్యే ఖర్చు.

వ్రూ ౧।౦ అఖండాన్కి................

యీ ప్రకారం వుత్సవం జర్గుతున్నది.

౩ శ్రీ వుమా మహేశ్వర స్వామి వార్కి జర్గి శ్రీ వారి యినాం కుచ్చళ్ళు

కు ౨౹౦ శ్రీ స్వామి వారికి మెట్టపొలం

౦ ౹ ౦ మల్లయ గాని పొలం

కు ౦ ౹ ౦ భజంత్రీలకు యివి జర్గుతుంన్నవి.

౪ నిత్య దీపారాధనలు వుత్సవాదులు మొదలయ్నివి.

శె ౧ । ౦ నిత్య దీపారాధనల్కు

శె ౫ సోమవారం శేవలు ప్రతివారం వారాన్కి కూ పీశెడు

శె ౧ శెనగలు

శె ౧ కావికెళకలు

శె ౦ ౹ ౦ బెల్లం

౧ శ్రావణ మాసం లింగ్గ సంత్తర్పణ ణ

బ్రాంహ్మణులు బు ౫కి శె ౬।౦ బియ్యం

......... శె ౧ । ౦ చొప్పున................

౦ ౹ ౬ రొఖ్కం..................

౦ ౪ ౬ చొప్పున

యీ ప్రకారం యిస్తున్నారు సంతర్పణ కూడ చేయిస్తున్నారు.

యీ శ్రావణ మాసంలో స్వామి వారికి రోజు ౧కి.

శె ౫ దీపాల్కు కరాశె నైవేద్యానకు

కు ౨ బియ్యం

కు ౦ ౹ ౦

శె ౦ ౹ ౦

౦ ౹ ౦ చిల్లర

యీ ప్రకారం యిస్తున్నారు.

కార్తీక సోమవారాలు అభిషేకాల్కు బ్రాంహ్మలు............

౩ ౧ ౻ ౦ బియ్యం....౩ ౧ ౹ ౦ చొప్పున

౧ ౹ = రొఖ్కం...

శ్రీ స్వామి వారి వార్కి సోమవారం రోజ్ను మ ౪ బియ్యం

౧ ...............

౩ ౧ ...............

౦ ౺ ౦ రొఖ్కం

౧ కార్తీక శు ౧ ౦ ౹............ సెవ ఖర్చు మ ౨ కూ౩

మ ౨ పడితరం శ్రీ స్వామి వార్కి రెండు రూపాయలు

మకర సంక్రమణాన్కి

వో ౧ వరహా మహాశివరాత్రికి

మ ౮ దీపారాధనకు నూనె తొమ్మిది మణుగులు

వో ౨ పడితరం.........పం డెండ్లు వరహాలు

వో ౫౦ మధ్యాహ్న కుం వుత్స.........ఖర్చు యాభై వరహాలు.

౧ సంవత్సరాదికి పడితరం..............వో ౧ ఒక వరహా

౧ వి.........నవరాత్రములు జర్గుతూ వున్నారు.

.........గోపాలస్వామి వారి వో ౧............పం ౻ కు...

.........వున్న శిలావిగ్రహం తాంమ్ర విగ్రహం.

౧ శ్రీ గోపాలస్వామి వారి ఆలయంలో మూలస్వామి శిలావిగ్రహాలు

౧ ౨ పంగ్గిద్ధ రాళవాడు

౧ అంబ్బ

౧ ౪ అయ్ను

౮ తాంమ్రవిగ్రహాలు

౨ ౨ యిరవై రెండ్లు

| | |
|---|---|
| ౧ | వాహనాలు |
| ౧ | గరుడవాహనం |
| ౧ | అశ్వవాహనం |
| ౧ | పొన్న వృక్షం |
| ౧ | హనుమంత వాహనం |
| ౨ | అయ్ని |
| ౧ | శ్రీ వుమా మహేశ్వర స్వామి వారి ఆలయంలో |
| ౧ | లింగ్గ మూర్తి |
| ౧ | విఘ్నేశ్వరుడు |
| ౧ | వీరభద్రుడు |
| ౦ | నందికేశ్వర్వుడు |
| ౧ | శిలావిగ్రహాలు |

# మామిళ్ళపల్లి

కైఫియ్యత్తు మౌజే మామిళ్ళపల్లి సంత్తు పొంన్నూరు సర్కారు ముర్తుజా నంగరు తాలూకె సత్తినపల్లి

యీ గ్రామానక్కు పూర్వం నుంచ్చి మామిళ్ళపల్లి అనే పేరు వుంన్నది.

యీ స్థలమంద్దు పూర్వం అగస్త్యులు శివలింగ్గ ప్రతిష్ఠ చేసినారు గనుక్క అగస్త్యేశ్వర స్వామి వారని ఆ లింగ్గమూర్తికి పేరు వచ్చినది.

తర్వాతను గజపతి శింహాసనస్తుడయ్ని గణపతి దేవ మహారాజులుంగ్గారు శా ౧౦౫౬ (1134 AD) శకం మొదలుకుని ఈ దేశములు సాధించ్చి ప్రభుత్వం చేశే యెడల వీరి దగ్గర మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు శా ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్తాక్షి నామ సంవ్వత్సర భాద్రపద బ ౩౦ అంగ్గారక్క వారం తమ ప్రభువులయ్ని గణపతి గారి దగ్గిర ధారాగ్రహితం బట్టి సమస్తమయ్ని బ్రాంహ్మణులక్కు గ్రామ మిరాశీ సనదులు వ్రాయించ్చి యిచ్చే యెడల యీ మామిళ్ళపల్లికి యజుశ్శాఖాధ్యాయనులుంన్ను కౌండిన్యసగోత్రోద్భవులుంన్ను అయ్ని మామిళ్ళపల్లి పెరుమాళ్ళప్పకు ఆరువేల నియ్యోగికి యేక భాగంగ్గా మిరాశీ నిర్ణయించ్చినారు. వుద్దెరెడ్డి కర్నాటక్క ప్రభుత్వములు జర్గిన తర్వాతను తురకాణ్యం ప్రబలమయ్ని తర్వాతను పాదుశాహిలు కొండ్డవీటి శీమ సర్కారుకు సముతుబంద్దీలు మొదలయ్ని వ్యవహారపు ఖాయిదాలు యేర్పరచి జాగాముతసద్ధి హోదాలు నిర్ణయించ్చే యెడల ఈ గ్రామం పొంన్నూరు సముతులో చేర్చి పాత్యని వారిని దేశపాండ్యాలుగా నుంన్ను మానూరి వారిని మజుముదార్లుగా నుంన్ను మాణిక్యారావు వారిని దేశముఖులు గా నుంన్ను యేర్పరచి చాలదినములు అమాని మాష్లియ్యతు జర్గంన్సినారు స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో కొండ్డవీటి శీమ ౪ పంట్లు చేశి జమీదార్లకు పంచ్చిపెట్టే యెడల యీ గ్రామం మానూరి వెంకన్న మజ్ముదారు గారి పంట్టులో చేరినది గనుక్క రాజా వెంకన్న రావు గారు యీ గ్రామం త్మ బావమరుదులయ్ని నెలిసుండ్డం నురహరి పంత్తులు గార్కి మనవర్తి కింద ఇచ్చిరి. గనుక్క ఆంన్ను యీ స్థలమందు వుంన్న కోటలో ప్రవేశించ్చి మనవర్తి అనుభవిస్తూ వుండగా వెంకన్న గారు అప్పాజీ పంత్తులు గారు వెంకట్రాయునింగ్గారు వ్యవహారములు చేస్తూ నురహరి పంత్తులు గార్కి మజ్కూరు మనవర్తి జరిగించినారు.

తదనంత్తరం వయ్ని వ్రాశ్ని వెంకన్న గారి తంమ్ములయ్ని జోగన్న గారి కుమారులయ్ని వెంకట కృష్ణునింగ్గారు ప్రభుత్వానకు వచ్చి వెలుగుండం నురహరి పంత్తుల కుమారులయ్ని హయగ్రీవ పంతులుకు యీ గ్రామం పూర్వ ప్రకారమే వసతి క్రింద్ద అనుభ

వింపజేసినందున్ను హయగ్రీవునింగారు మజుకూరు కోటలో వుండ్డి వెంక్కట కృష్ణునింగారి వ్యవహారము ప్రబలంగ్గా జర్గిన్తూ అప్పట్లో అగస్త్యేశ్వర చంన్న కేశవస్వామి వాల్లకు ఆలయములు కట్టించ్చి స్వామి వాల్లను సంప్రోక్షణ చేయించ్చి యీ స్వామి వాల్లకు నిత్య నైవేద్య దీపారాధనల్కు జరగగలందుల్కు

కు ౦ ౹౹ = శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారికి

౦ ౹౹౹ = శ్రీ చన్న కేశవస్వామి వాల్లకు

---

౧ ౹ =

---

ప్రభుత్వం చేశ్ని తర్వాతను వెంక్కట కృష్ణునింగ్గారి కుమారులయ్ని నర్సంన్నరావు గారు ప్రభుత్వాన్కి వచ్చి అధికారం చేస్తూ వుండ్డగా మృత్తుజాంన్నగరు సర్కారుకు మంన్నెవారయ్ని మాణిక్యరావు తిరుపతి రాయునింగ్గారు హేవలంబి సంవ్వత్సర పుష్య శు ౧ ల రోజ్ను యీ గ్రామం మీదను పదావు పడి కోట తీసుకొని గ్రామం దరోబస్తు దోచ్కొని కోట పడగొట్టి వేయించ్చిపోయినారు. శార్వరి సంవ్వత్సరమంద్దు వెంక్కటేశం గారు తాలూకా చేరి సఖంగ్గా పంచ్చుకుంన్న తర్వాతను వెలుగుండం వారికి కొంన్ని ద్నిములు గ్రామం మనవత్తిక్రింద జరిగించ్చి యిటు తరువాతను గ్రామం మనవత్తి యివ్వకను యీ గ్రామంలో పూర్వం వెంక్కంన్న పంత్తులు గారి నాటి నుంచ్చి వుంన్న తన సావరము పొలంలో కు ౧౦ న్ను వారి క్రిందనే వుంచ్చి మామూలు ప్రకారం జరిగిస్తూ వుంన్నారు. అంత్తట నుంచింన్ని గ్రామంలో వుండే మిరాశీదాలు జిరాయితి చేసె రహితు (రైతు) వల్లను వ్యవహారం జర్గించ్చి ఆనంద్ద నామ సంవ్వత్సరం వర్కు ప్రభుత్వం చేశినారు. తదనంత్తరం వెంక్కటేశం గారి కొమారులయ్ని వెంక్కట రమణయ్య రాయినింగ్గారు ఆ సంవ్వత్సరమంద్దే ప్రభుత్వాన్కి వచ్చి వ్యవహారం చేసుకొంటూ మజ్కూరులో వుంన్న శివకేశవుల్కు పూర్వ ప్రకారమే యినాములు జర్గిస్తూ నిత్య నైవేద్య దీపారాధనల్కు జరిగిస్తూ వుంన్నారు.

ఆ. న. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం నవంబ్బరు ది ౧౪ తేది అంగ్గీరస నామ సంవ్వత్సర కార్తీక శుద్ధ ౧౧ లు ఆదివారము.

# మునిపల్లె

కైఫియ్యతు మౌజె మునిపల్లి సంతు పొంన్నూరు సర్కారు ముర్తుజా నంగరు తాలూకే చిల్కలూరిపాడు-

పూర్వము ద్వాపర యుగమంద్ధు యిది మహత్తైన దండ్ధకారణ్యమయినంద్ధున్ను యీ స్థళమంద్ధు అనేకమయ్ని రుషుల తోటి అగస్త్య మహాముని వశియించ్చి సదాశివుని ధ్యానం చేశే వర్కు అతని అభిప్రాయము తెలిశి యీశ్వరుడు స్వయం వ్యక్తమయ్ని లింగ్గ స్వరూపంగ్గా భూమిలో నుంచ్చి అవతరించ్చిరి గన్కు అగస్త్యులు ఆ లింగ్గమూర్తిని ప్రతిష్ఠ చేశినారు. తదనంత్తరం రుషి బృందములు యీ సదాశివుని పూజిన్తూ వర్ణ కుటీరములు కల్పన చేస్కుని వాసం చేశినారు గన్కు మునిపల్లి అనే పేరు వచ్చినది. అగస్త్యుల వల్ల నుంచ్చిన్ని ప్రతిష్ఠ చెయ్యబడ్డంద్ధున్ను యీ లింగమూర్తికి అగస్తేశ్వరుడు అని నామాంకితము యేర్పడ్డది.

కలియుగ ప్రవేశమయిన తర్వాతను అరణ్యములు భేదించ్చబడి గ్రామములుగా యేర్పడే కాలమంద్ధు యిక్కడ గ్రామం యేర్పడి పూర్వ ప్రకారంగ్గానే మునిపల్లె అనేవాడికె వచ్చినది.

శాలివాహన శక ప్రవేశమయ్ని తర్వాతను కొన్ని దినముల్కు అప్పుడు రాజ్యం చేశే రాజులు ధర్మవంత్తులు గన్కు యీ స్థలం పూర్వోత్తరం విచారించ్చి యీ లింగ్గమూర్తికి ఆలయం కట్టించ్చి వుత్సవాదులు జర్గించ్చినారు. గజపతి శింహాసనస్తుడైన గణపతి మహా రాజులుంగారు శా ౧౦౫౬ (1134 AD) శకమంద్ధు పట్టాభిషిక్తుడై రాజ్యం చేశే యడల వారి దగ్గర మహాప్రధానియైన గోపరాజు రామంన్నగారు బ్రాంహ్మణుల్కు గ్రామ మిరాశిలు వ్రాయించ్చి యిచ్చే యడల యీ మునిపల్లెకు యజుశ్శాఖాధ్యాయనుడుంన్నూ కణ్వాస గోత్రోద్భవులుంన్నూ అయ్ని ఆరువేల నియ్యోగికి ఏకభాగంగ్గా కరిణీకం మిరాశీ నిర్ణ యించ్చినారు గన్కు తదారభ్య మునిపల్లెవారనే గ్రామ నామాంకితులై వుంటూ వచ్చిరి. సదరహి వ్రాశ్ని అగస్త్య రాజు మిరాశిలో ప్రవేశించ్చి అగస్తేశ్వర స్వామికి భక్తుడై స్వామి ప్రసాదము చాతను దినదిన ప్రవర్ధమానుడై భాగ్యవంత్తుడై వుండి గ్రామం బస్తీ చేసి యీ గ్రామమంద్ధు చతుర్దిక్కుల వనం ఆకుతోటలు వేయించ్చి శ్రీ అగస్తేశ్వర స్వామి వారి ఆలయం జీర్ణోద్ధారం చేయించి గర్భగుడి అంతరాళికములు మంటపములు కట్టించ్చి అందోళికాశ్వ వాహన ప్రాప్తిని పొంద్ది వుంన్డే యడల వయ్ని వ్రాశ్ని అగస్త్యరాజు భార్య అయ్ని పశ్మమ్మ యీ గ్రామంలో వుంన్ని ఆకు తోటలు చూచే నిమిత్తం పల్లకీ సవారి అయి

బయలుదేరి వస్తూ వుండ్డగా సదరహి ఆకుతోటలు చేశే కాపు పళ్ళమ్మకు గ ౬౦ వరహా లున్నూ అరువై చీరలున్నూ కట్నాలు యిచ్చిరి గన్కు ఆమె ఆ వరహాలు తెచ్చి అగస్తేశ్వర స్వామి వారి కిరీటాన్కు బంగ్గారు నీరు చేయించ్చినది. ఆ కిరీటం యిప్పుడు వున్నది.

తదనంత్తరం రెడ్లు ప్రభుత్వం చేశే కాలమంద్దు గ్రామస్తులు గ్రామ మధ్యమంద్దు విష్ణు స్త్థలం కట్టించ్చి పంన్నిద్దరు ఆళ్వారాదులను వుంచ్చి చంన్న కేశవస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి సదరహి అగస్తేశ్వర స్వామి వార్కిన్ని చంన్నకేశవస్వామి వార్కిన్ని వుత్సవములు జర్గించుకుంటూ వుండ్డిరి.

రెడ్డిగద్దె అధికారములు గడ్చి కర్నాటక ప్రభుత్వము వచ్చి కృష్ణరాయలు రాజ్యము చేశేటప్పుడు స్వస్తిశ్రీ శాలివాహన శక వరుషంబ్బులు ౧౪౪౬ (1524 AD) అగునేటి తారణ సంవ్వత్సర మార్గ్గశిర శు (శుద్ధ) ౧౦ లు సోమవారం స్వస్తి సమస్తభువనాధీశ్వరుం డైన ముని పల్లె అగస్తేశ్వరునికి గభేణశ్వర మహాపాత్రుని కొమారుడు తిరుమలయ సాష్టాంగ్గ దండ్డములు సమర్పించ్చి యిచ్చిన ధర్మశాసనం మాకు కొండ్డవీటి శీమలోను తింమ్మర్సు అయ్యవారు వుంమ్మడి పాలించ్చి నవ ధరించ్చి మునిపల్లెకు దక్షిణాన తాడిపత్త్రి చర్సు పడమటి మామిళ్ళ వుశిరికలు మొదలయ్ని తోట ఫలముల వల్ల వచ్చిన ఆదాయము నిత్య మహోత్సవాన్కు సాలీనా పనుల్కు సమర్పణ చేశి పూర్వ్వం నుంచ్చి జర్గుతూ వుండ్డే క్షేత్రాలు బోడపాట్ని బ ౧ వెల్లటూరి పొలిమేరను ఖ ౦౧౦ యీ క్షేత్రములు జర్గించ్చినారు కర్నాటక ప్రభుత్వం వర్కు నడ్చి తదనంత్తరం మొగలాయి వచ్చెను. గన్కు సదరహి వృత్తులు జర్గలేదు. కొండ్డవీటి శీమ సముతు బంద్దీలు చేశే యడల యీ గ్రామం పొంన్నూరు సముతులో చేర్నిది. గన్కు సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా చాలాదినములు అమాని మాన్లియ్యతు జర్గినది. ఆ దినములలో మజ్కూరి కరణమయిన కొండ్రాజు అగస్తేశ్వర స్వామి కిరీటం చేయించ్చి దాని మీద తన పేరు విలాసం చెక్కించ్చుకుంన్నాడు.

స్న ౧౧౨౨ ఫసలీలో (1712 AD) కొండ్డవీటి శీమ జమీదార్లకు మూడు వంట్లు చేశి పంచ్చిపెట్టే యడల యీ గ్రామం వెంకన్నా మజుందారి గారి తాలూకాలో దాఖలు అయినది గన్కు వెంకంన్న వంత్తులు గారు తాలూకా ప్రభుత్వాన్కు దఖలై అధికారం చేయిస్తూ యిచ్చిన మాన్యాలు

కు ౧ మజ్కూరిలో వున్న దేవస్తానముల్కు మొగలాయి అమానిలో నిర్ణయించ్చిరి.

కు ౦ ౪ ౦ శ్రీ అగస్తేశ్వర స్వామి వారికి

కు ౦ ౪ ౦ శ్రీ చన్నకేశవస్వామి వారికి

౦ । ౦ యీ గ్రామ పౌరోహితులు

౦ । ౦ రావూరి కేశవభట్లుకు

౧ ౪ ౦

యీ యినాములు యిప్పించ్చి స్న ౧౧౮౦ (1780 AD) ఫసలీ వర్కు ౧౬ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను. తదనంతరం అప్పాజీ పంతులు గారు స్న ౧౧౮౧ ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి స్న ౧౧౮౩ (1783 AD) వర్కు మూడు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశెను. తదనంతరం వెంక్కట్రాయునింగారు స్న ౧౧౮౪ ఫసలీలో (1784 AD) ప్రభుత్వాన్కు వచ్చి యిచ్చిన యినాములు.

కు ౦ ౪ ౦ ఆలూరి మంగన్న శాస్తుల్ల గారికి

కు ౦ ౪ ౦ పాలపత్తిల తంబళ శివప్ప అనే వైద్యునికి.

౧

యినాములు యిప్పించ్చి స్న ౧౧౬౦ (1750 AD) ఫసలీ వర్కు ౧౨ సంవత్సరములు ప్రభుత్వం చేశెను. అటుపింమ్మట వెంక్కట కృష్ణనింగ్గారు ౧౧౬౧ ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి చేయించ్చిన యినాములు.

౧ సదరహి ఫసలిలో శిష్టా దక్షిణామూర్తి శాస్తుల్ల గార్కి

౦ ౪ ౦ చిల్లంగె అంతన్న పంతులు గారికి

౦ ౪ ౦ వెలిగుంట చిన్న వెంక్కన్న గారికి

వెరశి ౨

యినాములు యిప్పించ్చి స్న ౧౧౭౮ (1768 AD) ఫసలీ వర్కు ౧౮ సంవ్వత్సరములు ప్రభుత్వము చేశెను. అటు వెన్కు ఆయ్న కొమారుడైన నర్సన్నారావు గారు స్న ౧౧౭౯ (1769 AD) ఫసలీలో ప్రభుత్వాన్కు వచ్చి

౧ అధరవు నరసింహాచార్యులు గారికి

౦ ౪ ౦ యీ వెంకటాచార్యులు

౦ ౪ ౦ గొల్లపూడి రామలింగ్గం గార్కి

౧ నోరి హనుమంన్న నాగన్న అనే సంగ్గీత పాఠకులకు

౧ తెనాలి జంగం చెన్న కేశవులు

౦ ౦ ౨ వుప్పులూరి వెంక్కయ్య....

| | |
|---|---|
| ౨ | పులిగుండ్ల వెంక్కన్న గారు |
| ౨ | మానూరి వెంక్కట భట్లు |
| ౩ | తూము నర్సంన్న గారు |
| ౨ | వాశిరెడ్డి వీరయ్య గారికి |
| ౦ ౫ ౦ | గొల్లపూడి పాటి చర్వు |
| ౦ ౫ ౦ | మునిపల్లె చర్వులు |
| వెరశి ౧ ౪ ౭ | |

యినాములు యిప్పించి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౧౯ (1809 AD) ఫసలీ వర్కు ౩౦ సంవత్సరములు ప్రభుత్వము చేశెను. తదనంతరం వెంక్కట కృష్ణునింగారు ఆ ఫసలీలోనె ప్రభుత్వాన్కు వచ్చి యీపని సాంబ్బన్న కు కుంటలు ౦౫౦ పొలం మాన్యం యిప్పించి స్న ౧౨౨౧ (1811 AD) ఫసలీ వర్కు ప్రభుత్వము చేస్తూ వుంన్నారు.

| యీ గ్రామంలో వున్న చెర్వులు | తోటలు |
|---|---|
| ౧ గోళ్ళమూడి పాటి చరువు రామినేని బోయిందు వేయించ్చినది | ౧ మునిపల్లె లింగ్గరాజు తోట |
| ౧ పాపచర్వు | ౧ రామినేని తోట |
| ౧ గ్రామ చర్వు | |
| ౩ | ౨ |

గ్రామ గుడికట్టు కుచ్చళ్ల కింకి తఫిశీలు

| | |
|---|---|
| కు ౨ | గ్రామ కంఠం |
| ౧ | వనం తోటలు |
| ౧ ౫ ౦ | చర్వులు |
| ౧ | డొంక్కలు |
| ౦ ౧ ౦ | రుద్రభూమి |
| ౨ | ఆకు తోటపద్దులు |
| ౦ ౧ ౦ | చవట భూమి |
| ౮ | వెరశి |

గాక శతమ్కు......౫౦

ది ౨౮ ఫిబ్రవరి ఆ. స. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం.

మల్లయ్య వ్రాలు

# 97

# ముల్లుకుదురు

కయిఫియ్యతు మౌజే ముల్లుకుదురు తాలూకే రాచూరు.

పూర్వం అత్రిమహాముని కృతయుగమంద్ధు శ్రీమన్నారాయణుని గూర్చి యేకాగ్ర చిత్తత చాత తపస్సు చేశినంద్ను భగవంతుడు ప్రసంన్నుడై వరం వేడుమనే అప్పుడ్కు అత్రి సంత్తోషించ్చి హతాత్పర్య విశేషం చాతను. నమస్కారించ్చి సదా రూపన భక్తింన్ని భూత దయాళు త్వమున్ను దయ చాయవలెను. మరిన్ని మీరు యిక్కడ వశియించ్చి నా చాత పూజింప్పబడుతూ యీ పుణ్యాక్షేత్రము అయ్యేటట్టుగా దయచేశినంన్ను కృతార్థుణానిగా చెయ్యా మని వేడుకొన్నంద్ను భక్త వశీకృతుడు గన్కు స్వామి వారు అత్రి మహాముని వాక్య ఆలించ్చి అతని యిష్ట ప్రకారం చంన్న కేశవస్వామి రూపం వహించ్చి స్వయం వ్యక్తంగ్గా నిలిచిరి. అత్రిమహాముని స్వామి వార్ని ప్రతిష్ట చేశి తాసుంన్ను అక్కడనే ఆశ్రమం చేస్కొని వశియించినంద్ను అన్కే మునులు యీ దేశాన్కు వచ్చిస్వామి వార్ని శేవించ్చి స్వామివారి దర్శణ కావించ్చి అత్రి మహాముని తోటి సాంగ్గత్యం చాతను యీ స్తలమంద్దే నివాసం చేశి నారు. తదనంత్తరం త్రేతాయుగమంద్ధు అంగ్గీరస మహాముని యీ స్తలమంద్ధు తపస్సు చేశినారు గన్కు ప్రసంన్నులయినారు. ద్వాపర యుగమంద్ధు జైమిని మహాముని వ్యాసోప దేశం చాతను యిక్కడికి వచ్చి తపస్సు చేశినంద్ను అతను ప్రసంన్నులైనారట. యీ ప్రకారంగ్గా కృత త్రేత ద్వాపర యుగములయంద్ధు మహా రుషులు తపస్సు చేసుటచాతను వార్కి ప్రసంన్నులైనారు గన్కు అక్కడ మునులు నివాసం చేశియుండ్డుట చాతను ముని కుదరని నామం వహించ్చినది అని భాగణవ పురాణమంద్ధు చెప్పబడి వుంన్నది.

కలియుగమంద్ధు య - రు మానారు వార్కి ప్రసంన్నులయినారట. తదనంత్తరం శాలివాహనం ౧౩౦ - సంవ్వత్సరమంద్ధు లక్ష్మి నామ - అనే వైష్ణవ భక్తుడు స్వామివార్కి ఆలయ ప్రాకార మంట్టపములు కట్టించ్చి స్వామి వార్కి నిత్యోత్సవ మాసోత్సవ సంవ్వత్సర ములు చేయించ్చి వారు గన్కు అదే ప్రకారం అన్కే దినములు జర్గుతూ వుంన్నది- అటు పింమ్మట గుంట్టుపల్లి ముత్త రాజయ్యగారు కొండ్డవీటి శీమ ప్రభుత్వాన్కి వచ్చిన తర్వాతను ఆయ్న ధర్మవంత్తుడు గన్కు యీ................దేవస్తానముల్కు వనములు ఖండ్రిక్రోలు మొదలయ్నివి యేపఱరచి జర్గెను. అంత్త సమయమంద్ధు శాలివాహనం ౧౫౩౨ (1610 AD) శకం వర్కు ముత్తరాజయ్య గారి ఆనతి........ప్పరాజయ్య గారు స్వామి వారి నిత్యోత్సవ మాసోత్సవ సంవ్వత్సరోత్సవముల్కు గాను సంన్నిధి అయ్యంగాళ్లు వేతాచిత్తం వేంకట శేషయ్య యీ వెంకన్నయ్య శింగ్గయ్యరంగయ్య గారు మొదలయ్ని వారి పరంగ్గా కు ౧౫ పదిహేను కుచ్చళ్ళ ఖండ్రికె మాన్యముగా యిప్పించ్చిరి గన్కు అంద్దులో శ్రీ స్వామి వార్కి

స్త్రం కైంకర్యములు జర్పుతూ వచ్చినారు యింత్తలో యీ దేశాన్కు షామడాంబ్బరములు వహించ్చినంద్ను స్తానాచార్యులు మొదలయ్ని వారు నిత్య..................నంద్ను దేశాంత్తరం పోయినారు గన్కు యీ జీవనములు వృత్తులు మొదలయ్నివి శిలమయిపోయినంద్ను శా ౧౬౧౦ (1688 AD) సంవ్వత్సరం మాణిక్యారావు తిరుపతి రాయిసింగ్గారు స్వామి వారి వరుమాన యేపణ రచి కు ౧౨ పంన్నెండ్లు కుచ్చల ఖంద్రికె యిప్పించ్చి నిత్య పడితరములు వగయిరాలు వో..........లు నిర్ణయం చేయించ్చినారు గన్కు ఆ ప్రకారం అయ్న కొమారుడు శీతయ్య మాణిక్యారావు ప్రభుత్వం వచ్చి రౌద్రి సంవ్వత్సరం వర్కు జర్గినది శీతయ్య గారు సంత్తు లేకుండ్డా జర్గినారు గన్కు వారి తాలూకా భావయ్య గారి పరం చేశ్నింద్న ఆయ్న కుమారులు....... ... ... ........యిచ్చినారు ఆటు తర్వాతను మాణిక్యారావు భావయ్య గారు (వా) కాశీ వొద్దె వెంక్కటాద్రి రాయసింగార్కి యీ తాలూకా బాకీ పంట్టు కింద్దను ధరావతు వుంచ్చినంద్ను ఆదే సంవ్వత్సరం వెంక్కటాద్రి నాయుడు గారు తాలూకా మామ్లియ్యతు చేశినారు గన్కు దుందుభి నామ సంవ్వత్సరములో వచ్చిన సయివేజు ప్రకారం జర్పించ్చినారు. యీ తర్వాతను రుధిరోద్గారి నామ సంవ్వత్సరము మొదలుకొని రాజా మల్రాజు వెంక్కట గుండ్దారావు గారు తాలూకా యీనంలో కొంన్నారు గన్కు వారు నిన్నర్ణయించ్చి జర్పిన లాగున్కు

| | |
|---|---|
| ౯ | స్వామి వారి నిత్య నయివేద్య దీపారాధనల్కు |
| ౧ | అధ్యాపకునికి |
| ౧ | అచర్ణకునికి |
| ౧ | భజంత్రీలకు మాన్యం |
| ౧౨ | |

యింద్కు తఫిశీలు... ..........................................

సదరహిలో వుంన్న వార్కి జర్గుతూ వుంన్నది. కళావంత్తులకు నడిచే యినాము స్వామి ఖంద్రికెలోనె దాఖలు అయ్నది. యింద్కు లోవయినం మాణిక్యారావు తిరుమల రాయిసింగారు యేపణరచ్ని ప్రకారం హొంన్నులు ౧౨ం౮ గుండ్దారాయిసింగారు జర్పుతూ వుంన్నారు.

| | |
|---|---|
| పడితరం | ............ |
| శే ౧ | ............ |
| ౪ | మహ్వావ 30 |
| శే ౫ | అయ్ని |

శే ౧ । ౦ వేగులు

శే ౧ । ౦ పండ్లు

శే ౧ ౪ ౦ నేయి

శే ౦ ౪ ౦ హోమాన్కి

శే ౧ నైవేద్యాన్కి

శే ౩ దీపారాధనల్కు

...............

తు ౧ సాంబ్రాణి

ద ౪ ఆకులు

ద ౪ రాత్రి నైవేద్యాన్కు కొబ్బరి—

ద ౨ దధ్యోజనం

ద ౨ శాం....వగైరా

శేవలు

---

౨ ౪ వికాసనులు

౪ ౮ ఘూతోత్తరములు

౧ ౮ తిరునక్షత్రాలు

౧ ౦ మహన్నవ........

౪ గోకుల అష్టమి, శ్రీ రామనవమి.........జయంతి.........

౧ ౦ సత్యములు

---

౧ ౧ ౪

యీ పడితరాన్కు శేవల్కు తిరుమల రాయినింగారు యేర్పరచి నూట యిరువై వరహాలంన్నూ జర్పుతూ వున్నారు.

యీ స్థలములో వుండ్డే దేవాలయం పాడు పడ్డందున్ను లింగ్గాంన్ని భూస్వాస్త్యం చేశినారు.

ప్రమోదూత నామ సంవ్వత్సర పుష్య శు ౧౩ సోమవారం ది ౮ జనవరి ఆ. స. ౧౮౧౧ (1811 AD) సంవ్వత్సరం

గుమాస్తా మల్లయ్యా వ్రాలు.

# రేటూరి కథ

కయిఫియ్యతు మౌజే రేటూరు పరగణే విని(ను)కొండ్డ సర్కారు మృతుజ జాంన్నగరు తాలూకె రాజామల్రాజు వెంకట్కట గుండ్డారావు సరు దేశముఖు మన్నె వారు—

ప్రస్తుత నామం గల రేటూరు అనే గ్రామాన్కు యీశాన్య భాగమంద్దు పూర్వం జయినులు రాజ్యం చేశేటప్పుడు కొంద్రాజుపాడు అనే గ్రామం జయన బస్తిగా వుండు ముక్కంటి రాజ్యకాలమంద్దు కాశీనుంచ్చి వచ్చిన బ్రాంహ్మణులకున్ను జయనులకుంన్ను వివాదములు జరిగి హీనవాదులు అయివోయిరి. గన్కు ఆ కాలమంద్దే యీ కొంద్రాజుపాడు అనే జయన బస్తిపాడు అయివోయ్నిది.

తదనంత్తరం యీ రేటూరు అనేది. అప్పుడు రేగుచెట్ల తోటి కూడ గూడుకుని మెట్టభూమిగా వుండ్డి జలవసతింన్ని కలిగి వుండ్డె గన్కు ఆ ప్రదేశమంద్ధు గ్రామం కట్టి రేటూరు అనే నామం యేపజరచినారు.

గణపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజులుంగారు రాజ్యం చేశేటప్పుడు వీరి దగ్గిర మహాప్రధానులయ్ని గోపరాజు రామన్నగారు సమస్తమయ్ని నియ్యోగుల్కు గ్రామ కరిణీకపు మిరాశీలు నిసజయించె యడల యీ గ్రామాన్కు వెలనాడు శ్రీవత్స గోత్రులయ్ని బ్రహ్మండ్డం నాగరాజుకు ఏకభోగంగ్గా గ్రామ కరిణీకపు మిరాశి నిసజయించ్చినారు గన్కు ఆ నాగరాజు గ్రామ కరిణీకం చేస్తూ వుండ్డి. యీ గ్రామాన్కి పశ్చిమ పాశ్వజమంద్ధు విష్ణుస్తలం కట్టించ్చి గోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేయవలెనని విగ్రహాంన్ని సంప్పాదనచేశి ప్రతిష్ఠ చేయవలెనని యత్నీకృతం చేస్తూ వుండగా క్షామ దశ చాతను అవాంత్తరం సంధి వచ్చె గన్కు ఆ విగ్రహాంన్ని జలస్తాపన చేశి మరికొన్ని దినములకు అతను స్వగజస్తు డయినాడు గన్కు అతని కొమారుడయ్ని లక్ష్మీపతి ప్రబలుడై తన తండ్రి చేశిన ధర్మకార్యం నెరవేరకపోయెనని విచారిస్తూ వున్నంతలో స్వప్న లబ్ధమంద్దు లక్ష్మీ నృశింహ్వస్వామి వారు మీ ఆవరణం చొప్పదొడ్లోచొప్ప వామిలో స్వయం వ్యక్తంగ్గాను స్వల్ప విగ్రహముగా అవతరించి వున్నాను. నన్ను తీసుకవెళ్ళి మీ తండ్రి కట్టించిన దేవాలయములో ప్రతిష్ఠ చేయ్యమని అనతిచ్చినారు గన్కు అదే ప్రకారంగా లక్ష్మీనృశింహ్వస్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారిని పూజించ్చడాన్కు నారాయణం రంగ్గాచార్యులు అనే విఖానసుణ్ని (విఖనసుని) నిసజయించ్చి యీ స్వామి వారికి నిత్య నైవేద్య దీపారాధనలకు మహోత్సవములకు జరుగుగలంద్లుకు ౧॥ కున్చపాతిక భూమి యినాము యిప్పించ్చి అఖండమున్ను సాలియానా వచ్చె పండుగలు మహోత్సవములకు గ్రామఖచజాలలో యిచ్చేటట్టు నిసజయించినారు. ఇతని కొమారుడు

రామానుజులు తండ్రి కన్న ప్రబలుడై యీ గ్రామాన్కు యీశాన్య భాగమందున్న శివాలయం కట్టించ్చి శ్రీ రామలింగ్గస్వామి వారనే లింగ్గమూర్తిని ప్రతిష్ఠచేశి యీ స్వామి వారిని పూజించ్చడాన్కు కంచ్చిభట్లు పాపంన్న అనే వెలనాటి బ్రాంహ్మణ్ణి నిన్నయించ్చి యీ స్వామి వారి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలంద్లుకు కు ౧।౦ కుచ్చలపాతికె భూమి యినాములు యిప్పించినారు అఖండం సాలియానా వచ్చే పండగలు మొదలయ్ని వుత్సవములున్కు పయిన వ్రాశ్ని ప్రకారంగ్గానే జర్గెటట్టు మామూలు చేశినారు.

వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వములు శా ౧౫౦౦ శకం (1578 AD) వరకు జరిగిన తర్వాతను తుర్కాణ్యం ప్రబలమాయెగన్కు జమీదారు దేశముఖు దేశపాండ్యాలు మొదలయ్ని హోదాలు యేపన్నరచి బహు దినములు అమాని మామిలియ్యాతు జరిగించ్చినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD) తాలూకా జమీదాలన్నకు తెరుగడలు చేశే యడల యీ వినికొండ పరగణా రాజా మల్రాజుసూరంన్న గారి జమీదారిలో వచ్చెను గన్కు సూరంన్న గారు రామారాయునింగారు నీలాద్రి రాయునింగారు వెంకట్కటనరసారాయునింగారు పెదగుండ్డా రాయునింగారు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను పయిన వ్రాశ్ని పెదవెంకట్కట నర్సారాయునింగారి కొమారులయ్ని రాజా వెంకట్కట గుండ్డారాయునింగారు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమారుకు గ్రామ గుడి కట్టు కుచ్చళ్ళు ౮౦

కి మ్ని హాలు

గ్రామ కంఠాలు

౨ ౦ కంద్ధసాల—

౦ కొంద్రాజు పాడు అనే చెనెదిబ్బ

౪ ౧ నంద్దికుంట్ట కాశి కాలవారి పాడు

౧ ౪ ౨ మాలపాడు

చెరువులు కుంట్టలు ౧౦ కి

౧ చెరువులు ౩కి

౦ । ౦ మజ్జ్యారి వూర చెరువు

౦ । ౨ పెనీఅడు చెరువు

౦ ౦ ౨ మల్లయ చెరువు

౦ ౦ ౨ పాల్నీడు కుంట్ట

౦ ౦ ౨ వెంకట్కట కుంట్ట

౦ ౫ ౨ కుంట్టలు ౩కి

౨ । ౨ నాగరాజు కుంట్ట

| | |
|---|---|
| ం ం ౽ | వుమ్మడి శెట్టి కుంట్ట |
| ం ం ౽ | యల్లాబత్తుని కుంట్ట |
| ం ం ౽ | పులివాని కుంట్ట |
| ం ం ౽ | నారశింహ్వాడి కుంట్ట |
| ం ం ౽ | వెంక్కటపతి కుంట్ట |

రహదారి డొంక్కలు ౪ కి

యినాములు

| | | |
|---|---|---|
| ౨ ౻ ం | శ్రీ స్వామి వారలకు | |
| | ౧ । ం | రామలింగ్గస్వామి వారికి |
| | ౧ । ం | శ్రీ లక్ష్మీ నృశింహస్వామి వార్కి |
| ౩ ౹ ౽ | గ్రామ పౌరోహితుడు రాజు పౌరోహితుడు పగయిరా । | |
| | ౧ | గ్రామ పౌరోహితుడు భాగవతుల శేషంబొట్లకు. |
| | ౧ | రాజుపౌరోహితుడు అవ్వారి వెంకయ్య పంన్నాల వెంకయ్యకు. |
| | ం । ం | గుంట్టూరి అక్కం బొట్లు పగయిరాలు |
| | ం । ం | మజ్జూకరి మల్లయ కుంట్ట మాన్యం |
| | ం ం ౽ | ఆలూరి రామస్వామి సర్ప వైద్యుడు |
| | ం ౻ ం | జెహరాబీబికి బిడ్డ కాశింబీబీది— |
| | ౨ | బాపట్ల సత్రానకు యిప్పించ్చినది. |
| | ం ౻ ం | అశ్వధాటి వీరసానికి |
| | ం । ం | గ్రామం నౌకరలకు. |

---

| | |
|---|---|
| ౩ ౹ ౽ | ఆమీశ |

| | | |
|---|---|---|
| ౧ ం | మజ్జూకరి మాగాని చెరువు పగయిరా | |
| | ౨ | మాగాని పోలం |
| | ౭ | చెరువు |
| ౧ ౪ | దక్షిణపు వైపుగ బాపట్ల చెరువు లోదట నీళ్ళు పడకను పడ్డది. ౪౨౹౻ం గాక తతిమ్మా ౭౨।ం | |

కైఫియ్యతు మొతఖా.

మవుజే రేటూరు గ్రామాన్కి శీమా చింహ్నాలు పొలిమేర నిన్ణయము :

గ్రామం పడమటం నుంచ్చి పరికెడు పడమటకుని యిందు కోశి తూపుణకు యెదుకు నడవగాను పూరికి వుత్తరవు దిశ యెదురు నడవగాను వూరికి వుత్తరపు దిశ అప్పాపురపు పొలిమేర వెంబడి వుత్తరంకుని అక్కడ నుంచ్చి అప్పాపుర్వు కాల్వ తూపుణగా మల్లయ కుంట పడమర గాను పొలిమేర వెంబ్బడిని ఉత్తరాన్కు యెదురు నడవగాను దానప్ప కుంట్ట తూపుణనకు యర్రరాయి శిలాస్తంభం. అక్కడనుంచి పడమర పొగాను యింద్గు కోశి ఉత్తరానకు అప్పాపురం కుమ్మమూరు నుంచి వచ్చేదారి కూడలి యేంచికుని యింద్ధు కోశి తూపుణకు యెదురు నడవగాను యేటి తూము అక్కడ నుంచ్చి వుత్తరం యెదురునకు మానుయెజ కాలువకుని అక్కడ నుంచ్చి తూపుణకు నడవగాను కుమ్మమూరి పొలిమేరకుని అక్కడ నుంచి యెదురు నడవగాను వుత్తరాన్కుకుని, అక్కడ నుంచి పోగాను పడమరకుని తూపుణకు యెదురు నడవగాను వాగేటి వెంబడిని వుత్తరంకుని, అక్కడ నుంచీ దక్షిణానకు నడవగాను కుమ్మ మూరి పొలిమేరలో కునికి తిరిగి పొలిమేర కుంట్ట వుత్తరపు కట్టుకుని అక్కడ నుంచ్చి తూపుణకు యెదురు పోగా నాగరాజు కుంట్ట పడమటి కట్ట కాడికి కుమ్మమూరి పొలిమేర కాల్వ వెంబడిని రెండు వూళ్ళ కూడలి అక్కడి నుంచ్చి దక్షిణాన్కు యెదురు నడవగాను నందు పోయి కాలువ వెంబ్బడిని పొలిమేరకుని అక్కడ నుంచ్చి తూపుణనకు పోగా తాడేళ్ళగుంట్ట హద్దు అక్కడ నుంచి నండ్డూరి పొలిమేర వాగేటి పల్లమే కుని అక్కడి నుంచ్చి పోగాను వాగేటి పల్లమే బెండ్ల గుట్ట హద్ధు అక్కడి నుంచ్చి తూపుణకు పోగాను నండ్డూరి పొలిమేర పాత పోగేటి పల్లము పడ్మటికిన జాలింగయ కుంట్ట హద్దు, అక్కడి నుంచ్చి తూపుణగా పోగాను నండ్డూరి గోపాపురం మజుకూరి కుంట్ట పడియహద్ధు, అక్కడినుంచ్చి పుండ్ల రేటూరు జిల్లెళ్ళమూడి కూడలి డుబ్బుల పడియ జిల్లేళ్ళమూడి రేటూరి పొలిమేర వెంబడిని తూర్పుగా పోగాను బాపట్ల జిల్లెళ్ళమూడి మజుకూరి కూడలి అమ్మడిశెట్టికుంట్ట కట్ట దక్షిణానకు నిలువు నల్లరాయి శిలాస్తంభం, అక్కడి నుంచ్చి పడమటికి పోగాను బాపట్ల పొలిమేర మజూకూరి పొలిమేర యల్లాబత్తుని కుంట్ట పడమటి కట్ట మీదను, యర్రరాయి శిలాస్తంభం కొద్దిది. అక్కడనుంచ్చి పోగా బాపట్ల శివారు జమ్మలపాడు త్రోవ దక్షిణంకుని పడమరగా పోగా పులివాని కుంట్ట కూడలి మజుకూరికి బాపట్లకు చెరుకూరికి బాపట్లకు చెరుకూరికి పులివాని కుంట్ట పడమటి కట్ట మీదను శిలాస్తంభం యర్రరాళ్ళు అక్కడ నుంచ్చి పడమరగాపోగాను చెర్కూరి మజ్కూరి పొలిమేర పోగా మూలగుట్ట వకటి, అక్కడ నుంచ్చి పడమర వొప్పు గాను పోంగ్గా చెరుకూరి మజుకూరి చెరుకూరి రావిపాలంలోనె పడిబాలుణ యెచ్చుతగ్గు వుంద్రల కుంట్ట కట్టుబడి దేవతా గహారం హద్దు. అక్కడి నుంచ్చి పడమరంగా పోగా తూపుణ మిప్పు గాను చెరుకూరి కొండ్డపాటూరు మజుకూరి కూడలి నల్లరాయి శిలాస్తంభం కూడలి అక్కడి నుంచ్చి పోగాను కొండ్డపాటూరి రేటూరి పోలిమేర చాకలనాగని కుంట్ట తూపుణ హద్దు అక్కడ నుంచికుని తిర్గి దక్షిణానకు కొండపాటూరి పొలిమేరె పొగాకుని, తిర్గి పడమరగా పోగా కొండపాటూరు అప్పాపురం మజుకూరి కూడలి నల్లగుండు శిలాస్తంభం వకటి—

అక్కడి నుంచ్చి తూపుణగాను పోగా అప్పాపుర్పు పొలిమేరకుని, అక్కడి నుంచ్చి పడమరకుని తిరిగి తూపుణగాను పోగా చింత్తలకుంట్ట హద్ధు, అక్కడి నుంచ్చి తూపుణగా పోగాను పడమటికి కుని వ౽౧౦ ఆకుని తిరిగి తూపుణగా పోగా పెరినేడు చెరుపు పడమటి కొత్త చెరువు కట్ట కాడికి కలశ్నిది. యిది పొలిమేర నినణయం హద్దులు.

కయిఫియ్యతు మొతణజా—

ఆ. స. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం ది 30 డిశంబ్బరు అంగ్గిరస నామ సంవత్సర మార్గశిర శు౹౹ ౧౪ శుక్రవారం.

# వల్లూరు

కై ఫియ్యతు మౌజే వల్లూరు సంతు వినుకొండ్ద యిలాకే మలరాజు వెంక్కట గుండ్డారావు స్న ౧౧౨౨ ఫసలి మజ్కూరి కరణాలు దంమ్మాపళం నర్సరాజు వ్రాయించినది.

పూర్వం నుంచ్చి యీ గ్రామాన్కి వల్లూరు అనే వాడికె వుంన్నది. తదనంత్తరం గజపతి వంశస్తుడయ్ని గణపతి మహారాజులుంగారి దినాలలో వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు మిరాశీలు నిర్ణయించ్చే యడల యీ గ్రామానికి శ్రీ వత్సప గోత్రులయ్ని యల్లమరాజు అనే నంద్దవరీకికి యేకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు గన్కు తదారభ్యం అనుభవిస్తూ వుంన్నారు. శాలివాహన శకం ౧౫౦౦ (1578 AD) వర్కు వద్దెరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వంలో మలరాజు వెంక్కట రామారాయనింగ్గారు యీ మిరాశీ......................యిచ్చిరి. తదారభ్యం రామారాయనింగ్గారు పెదనర్సంన్న గ్గారు చ్ని రామారాయనింగ్గారు వెంక్కట గుండ్డారాయనింగ్గారు పెదగుండ్డా రాయనింగ్గారు ప్రభుత్వం చేశ్ని మీదట వెంక్కట నృశింహారాయనింగ్గారి కొమారుడయ్ని వెంక్కట గుండ్డా రాయనింగ్గారు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు.

యీ గ్రామం మధ్యమంద్ధు ఆంజ్జనేయులు విగ్రహం వుంన్నది. దానికి కుచ్చల మాన్యం జర్గుతూ వుంన్నది.
..........................ద్దు నుంచ్చి యీ గ్రామం అకిపినేని కోదండ్దరాముడు అనే యత్రశాలి స్వామికి 40 వరహాలు కట్టుబడి నిర్ణయించ్చి ౧౦౦ జవాములు కొల్చేటట్టు నియామకం చేయింన్చినారు గన్కు తదారభ్యం కట్టుబడి కింద్ద చెల్లుతూ వుంన్నది.

కరణం దంమ్మాపళం నర్సరాజు వ్రాలు.

# వల్లూరు

కయిఫియ్యతు మౌజే వల్లూరు సంతు పొన్నూరు సర్కారు మృతుజా జాంన్నగరు తాలూకె రేపల్లె యిలాకే రాజా మాణిక్యారావు భావ నారాయణ రావు.

యీ గ్రామానికి పూర్వము నుంచ్చిన్ని వల్లూరు అనే వాడికె వున్నది. శాలీవాహన శక ప్రవేశమయిన తరువాతను యీ దేశాన్కు గజపతి, నరపతి, అశ్వపతి అనే మూడు శింహ్వాసనాలు యేర్పరుచుకొని ముగ్గురు రాజులు ప్రభుత్వం చేస్తూ యుండిరి గన్కు యేతచ్ఛక గతవత్సరంబ్బులు ౧౦౫౫ (1133 AD) జరిగిన మీదట గజపతి శింహ్వాసనస్తు డయిని గణపతి మహారాజులుంగారు శాలీవాహన శక వర్షంబులు ౧౦౫౬ శకం (1134 AD) మొదలుగొని రాజ్యము చేశేటప్పుడు యీ గ్రామాన్కు తూర్పు భాగమంద్ధు శివాలయం గట్టించ్చి స్వనామాంక్కితంగ్గా గణపేశ్వరుడు అనే లింగ్గమూర్త్తిని ప్రతిష్ఠ చేసి తదనంతరం యీ స్వామి వారి దేవాలయాన్కి దగ్గిరనే యీశాన్య భాగమంద్ధు దేవాలయం కట్టించ్చి శ్రీ భద్రకాళీ సమేతముగా వీరభద్రస్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వార్లను పూజించ్చడాన్కు మూర్త్తి అనే శివద్విజుంణ్ని నిర్ణయించ్చి శ్రీ స్వామి వార్ల యొక్క నిత్య నైవేద్య దీపారాధనలకు సకలోత్సవములకు జరుగగలంద్లుకు కు ౧ కుచ్చెల పొలం యినాం యిప్పించి మరిన్ని యీ కొండవీటి శీమలో బ్రాహ్మణులకు ౪౪ నలభైనాలుగు అగ్రహారములు సదరహి శకమందునే ధారాగ్రహితం చేశి ధర్మవంతులై ప్రభుత్వం చేశే కాలమంద్ధు యీ దేశములో పంచ్చాగ్నులు శూద్రులు యిత్యాదులు గ్రామ కరణీకపు హోదాలో యుండి దేవబ్రాంహ్మణ గౌరవములు తప్పించ్చి ప్రవర్తిస్తూ వుంన్న సంగ్గతి గజపతి గారి దగ్గర మహా ప్రధానులయ్ని గోపరాజు రామన్న గార్కి తెలిసి స్వస్తిశ్రీ శాలివాహన శక వరుషంబ్బులు ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్తాక్షి సంవ్వత్సర భాద్రపద బహుళ ౩౦ అంగారక వారము సూర్యోపరాగ గ్రహణ పుణ్యకాలమంద్ధు కృష్ణానదీ అవిస్నాన కాలమంద్ధు ప్రభువు దగ్గిర దానం పట్టి సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామకరణీకపు మిరాశీలు నిర్ణయించ్చే యెడల యీ గ్రామాన్కు వెలనాడు శ్రీ వత్సగోత్రులయ్ని వల్లూరి వారికి ఏక భోగంగ్గా మిరాశీ నిర్ణయించ్చి చాలా దినములు ప్రభుత్వం చేసినారు తదనంతరము అనుముకొండ్ద శింహ్వాసనస్తు లయ్ని కాకతీయ వంశజులయ్ని రాజులు కుమార కాకతీయ రుద్ర దేవ మహారాజులు గారు ప్రభుత్వం శాలీవాహనం ౧౨౪౦ శకం (1318 AD) వర్కు జర్గె గన్కు అప్పట్లో వీరి తరపున కోట భీమరాజు కేతరాజు మొదలయ్ని వారు ధరణికోటలో నివశించి ప్రభుత్వం చేశిరి.

అటుపిమ్మట రెడ్లు బలవంతులైన పరసవేది వల్ల అన్కే ధనం కూర్చి యీ దేశములు ఆక్రమించి గిరి దుర్గ స్థలములు నిర్మాణం చేయించ్చుకొని పోలయ వేమారెడ్డి మొదలయ్ని

వారు ౬ రెడ్లు శాలీవాహనం ౧౨౩౨ శకం (1310 AD) లగాయతు శాలీవాహనం ౧౩౪౨ శకం (1420 AD) వరకు ౧౦౦ సంవత్సరములు ప్రభుత్వం చేసిరి గన్కు ఆ దినములలో మజుకూరి మిరాశీదాల్లున్ను అయ్ని వారు పయ్ని వ్రాశ్ని గణపేశ్వర స్వామి వారి దేవాలయాన్కి పశ్చిమ పార్శ్వమంద్దు విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ చంన్నకేశవస్వామి వార్ని, శ్రీ ఆంజనేయస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారిని పూజించడాన్కు పుసులూరి అప్పళాచాలున్ను అనే విషునసుణ్ని నిన్నయించ్చి నిత్య నైవేద్య దీపారాధనల్కు జర్గుగలంద్లుకు ౧ కుచ్చల భూమి యినాము యిప్పించి ప్రభువుల చాత సనదు వ్రాయించినారు. తదనంతరం గజపతి వారు తిర్గి ప్రభుత్వాన్కు వచ్చిలాంగ్గూల గజపతి పురుషోత్తమ గజపతి ప్రతాపరుద్ర గజపతి ప్రభుత్వం చేశ్ని తర్వాతను వీరభద్రగజపతి గారు అధికారం చేస్తూ వుండ్డగా శా ౧౪౩౬ శక (1514 AD) మంద్దు నరపతి శింహ్వాసనస్తుడయ్ని కృష్ణదేవమహారాయులు వీరభద్ర గజవతి వారిని జయించ్చి కొండవీటి దుర్గం పుచ్చుకొని కృష్ణరాయలు అచ్యుతరాయలు సదాశివరాయలు, రామరాయలు వారి అధికారము జరిగిన తర్వాతను స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలీవాహన శకవరుషంబ్బులు ౧౪౯౫ (1573 AD) అగునేటి అంగ్గీరస నామ సంవ్వత్సర ఆషాడ శుద్ధ ౧౧లు శ్రీ మహ్రాజాధిరాజ పరమేశ్వర వీర ప్రతాప శ్రీ రంగ్గదేవ మహాదేవరాయలు విద్యానగరమందు రత్న సింహాసనాశీనులై పృధివి రాజ్యము చేయుచుండగాను వీరి కార్యకర్తన్ను అయ్ని అడ్డప నాగప్పనాయినింగారు యీ దేశం ప్రభుత్వం చేస్తూ వుండి పయిని వ్రాస్ని స్వామి వార్లయొక్క ఆలయములు మరామతు చేయించి సకలోత్సవములు జరిగేటట్టుగా కట్టడి చేయించినారు.

శా ౧౫౦౦ శకం. (1578 AD) వరకు శ్రీ రంగరాయల వారి ప్రభుత్వం జరిగిన తర్వాతను దేశము మ్లేచ్చాక్రాంత్రా మాయె గన్కు దేశముఖు దేశపాండ్యా మొదలయ్ని బారాముతసద్దిహోదాలు యేపన్నరచి సర్కారు సముతు బంద్దీలు చేసేటప్పుడు యీ గ్రామం పొంన్నూరు సముతులో దాఖల్ చేసి సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా అమానీ మామిలీయతు జర్గే యడల తానీషాపాదుశాహవారి అధికారంలో యీ గ్రామం గాలిబుఖాన్ అనే సరదారునికి జాగీరు యిచ్చిరి గన్కు అతను జాగీరు అనుభవిస్తూ యీ గ్రామంలో చెరువు వకటి తవ్వించినాడు.

ఆ దినములలో విస్తరించ్చి తుర్కలు యిక్కడ వుండి దేవస్థానములకు అచన్ననాదులు జరుగకుండా చేసినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండవీటి సీమ జమీదాలన్నకు పంచి పెట్టే యడల యీ గ్రామం రమణయ్య మాణిక్య రాయినింగారు వంట్టులో వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయినది గన్కు రమణయ్య గారు మల్లంన్న గారు శీతంన్న గారు స్న ౧౧౬౦ ఫసలీ (1750 AD) వరకు ప్రభుత్వం చేసిరి. తదనంతరం నిజాముల్ముల్కు బహద్దరు సుభావారి పెద్దకుమారులయ్ని నాసరజంగ్గు బహద్దరు గారు యీ సర్కారు ఫరాంశువార్కి

యిచ్చిరి. గన్కు స్న ౧౧౬౦ ఫసలీ (1750 AD) లగాయతు స్న ౧౧౬౭ ఫసలీ (1757 AD) వర్కు ఫరాంసు వారి ప్రభుత్వం చేసి అపజయులై పోయినారు శీతన్న మాణిక్య రాయునింగారి తరుణమందు వారి అన్న కొమారులయిన రాజా గోపాల మాణిక్యరాయునింగారు స్న ౧౧౬౮ ఫసలీ (1758 AD) వర్కు ప్రభుత్వం చేశ్ని తరువాతను శీతన్నగారి కొమారు లయ్ని రాజా జంగన్నా మాణిక్యరాయునింగారు స్న ౧౧౬౯ ఫసలీ (1759 AD)లో ప్రభుత్వాన్కు వచ్చి ధర్మసంతుడు అయి ప్రభుత్వం చేస్తూ వుండ్గగా స్న ౧౧౭౮ ఫసలీ (1768 AD) విరోధి సంవత్సరములో మజ్కూరి మిరాశిదార్లు అయ్ని వల్లూరి వెంక్కటా చలం పర్వతాలు శంకరప్ప విస్సంరాజు మొదలయ్ని వారు యీ గ్రామంలో యుండి గణ పేశ్వరస్వామి వీరభద్రస్వామి వార్ల ఆలయములు జీర్ణోద్ధారం చేయించ్చి స్వామి వార్లకు పునఃప్రతిష్ఠలు చేసి విష్ణుస్తలంలో పూర్వము నుంచి వుంన్న చంన్న కేశవస్వామి విగ్రహము మ్లేచ్చులు భిన్నము చేసిరి గన్కు అంద్కు వునహ వేణుగోపాల విగ్రహం చేయించ్చి ప్రతిష్ఠ చేయించ్చి పూర్వీకమయ్ని ఆంజనేయస్వామి వారిని ప్రతిష్ఠ చేసినారు గన్కు యీ స్వామివార్లకు నిత్య నైవేద్యదీపారాధనలకు జరుగ లంద్లుకు చేసిన వసతులు—

కు ౧ శ్రీ గణపేశ్వర స్వామి వీరభద్రస్వామి వార్లకు

కు ౧ శ్రీ వేణుగోపాలస్వామి వారికి.

కు ౨ నిత్య నైవేద్య దీపారాధనలకు

వూ ౧ ౨ సాలీయానా వచ్చె పండుగలు దీపారాధన వుత్సవములకు

వూ ౬ శ్రీ గణపేశ్వర శ్రీ వీరభద్రస్వామి వారికి

వూ ౬ శ్రీ వేణుగోపాల స్వామి వారికి.

యీ ప్రకారంగ్గా నిర్ణయించ్చి సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD) వర్కు ప్రభుత్వములు చేశినారు. స్న ౧౧౯౭ ఫసలీ (1787 AD)లో మహా రాజ శ్రీ కుంఫిణీ వారు మ్మతుర జాంన్నగరు సర్కారు ప్రభుత్వానకు వచ్చి మూడు సంవ్వ త్సరములు అమాని మామిలియ్యతు చేసి తిరిగి జమీదార్ల వరం చేసినారు. తరువాత వీరి కొమారులయ్ని రాజాభావయ్య మాణిక్యరాయునింగారు స్న ౧౨౦౨ ఫసలీ (1792 AD)లో ప్రభుత్వానకు వచ్చి యీ గ్రామంలో యుండే దేవ బ్రాహ్మణ స్వాస్త్యములు నిరాటంకముగా జరిగిస్తూ ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమార్కు గ్రామం గుడికట్టు కుచ్చళ్ళు ౧౭౦ కి మ్నిహాలు.

గ్రామ కంఠాలు.

౦ । ౦ ..........................................

౦ । ౦ .........చికిలింగయ్య పాలెం

౦ । ౦ ………ఈ గ్రామాన్కు పూర్వ భాగమంద్దు పెద్ది కేశవుల పాలెం.

………… ………కు వుత్తరం లింగ్గం గుంట్ట పాలెం

౧ ౻ ౨ ………

౦ ౦ ౨ మాలపల్లె తాలూకు గ్రామన్కు త్రోవను.

౪ ౦ ౨ చెరువులు కుంటలు వాగులు ౨౦ కి.

౧ ౻ ౦ చెరువులు ౪కి.

౧ । ౦ కసుబా తాలూకు చెరువులు ౨ కి.

౦ । ౦ గ్రామాన్కి తూపు భాగమంద్ను చెరువు ౧ కి.

౧ గ్రామాన్కి పశ్చిమ భాగమంద్ను చెరువు ౧

౦ ౺ ౦ పాలెములు చెరువులు ౨ కి.

౦ । ౦ బలి లింగయ్య పాలెం వుత్తరపు వైపు వున్న చెరువు.

౦ । ౦ లింగం గుంట్ట పాలెం దక్షిణపు వైపు వున్న చెరువు.

౨ కుంటలు ౧౬ కి.

౦ ౺ ౦ వల్లూరి మల్లపరాజు కుంట గ్రామాన్కు యీశాన్య భాగమందు.

౦ ౦ ౨ సదరహి భాగమంద్ను రావి ఆకుల కుంట వ ౧ కి.

౦ ౺ ౦ వెలినూతుల కుంట గ్రామాన్కి ఆగ్నేయ భాగమందు.

౦ ౦ ౨ నుగ్గు……………త్యాలు కుంట గ్రామాన్కి దక్షిణపు వైపున.

౦ ౦ ౨ సదరహి భాగమంద్దుననే చిన్నన్న కుంటను.

౧ ౦ ౨ సదరహి భాగమందుననే అత్తలూరి వీరవ్వ కుంటను.

౦ ౦ ౨ గ్రామాన్కు పడమట వీరాబత్తు కుంట.

గ్రామాన్కు వాయవ్య భాగమంద్ను నల్లబోయ్న నారాయడి కుంట.

౦ ౦ ౨ వుత్తర భాగమందు పాలకుంట అనే పేరు గలదు.

౦ । ౦ గ్రామాన్కు వుత్తర భాగమంద్దు కాజాపేట చెరువు.

౦ ౦ ౨ యీ వుత్తరమందే మదనరామి రెడ్డికుంట.

౦ ౦ ౨ యీశాన్య భాగమంద్ను పెద్దిపోకాయ కుంట.

౦ ౦ ౨ యీ పైన రేచిబ్బన కుంట అనే పేరు గలది.

౦ । ౦ మాలపల్లె ఉత్తరపు వైపు మాలకుంట.

౪ తెగిపోయ్ని వంటి చెరువు గండ్ల సమేతు రాజా జంగన్న మాణిక్యరాయునింగారు త్రవ్వించ్నివి.

౦ । ౦ గ్హాలీబుఖానుని చెరువు గ............వ ౧ కి మాకినేని వారు వేయించ్ని వనం తోటలు ౨ కి చిరిలింగయ పాలెము దగ్గర- కాలువలు యేరులు ౩ కి.

౦ ౻ ౦ పుసులూరి దగ్గర నుంచి వచ్చే యేరులు కాలువ కొల్లిమర్ల మిట్ట చెరువు గుడిగట్టున......రం తవ్వించిన కాలువ.

౦ । ౦ మిట్ట చెరువు దాక పోయె కాలువ.

౦ ౻ ౦ మిట్ట చెరువు దగ్గర నుంచి కొల్లిమర్ల ఉత్తరం పొయ్యే అడ్డరోడ్డు.

౨ ౺ ౽ డొంక్కలు ౧౦ కి.

౨ పెద్ద డొంక్కలు.

౦ । ౦ దక్షిణంగా పుసులూరు పోయె డొంక

౦ । ౦ పడమరగా మల్ని పోయ్యే డొంక.

౦ ౺ ౦ ఉత్తరంగా మట్టు చెర్కూర్కి పోయే డొంక.

౦ । ౦ ఈశాన్యంగా ముట్నూరు పోయె డొంక.

౦ ౺ ౦ తూర్పుగా ముట్నూరు పొయ్యే డొంక.

౦ । ౦ దక్షిణంగా జులాయి పాలెం పొయె డొంక.

౦ ౺ ౽ చిన్న డొంకలు ౪ కి.

౦ । ౦ చిరి లింగాయపాలెం నుంచీ జాలుపాలెం పోయె డొంక.

౦ ౦ ౽ సదరహి పాలెము నుంచి పాంఢ్రిపాడు పోయె డొంక.

౦ ౦ ౽ రాజుపేలి చెరువు దగ్గరి నుంచి కొల్లిమర్ల పొలిమేర

౦ ౦ ౽ దగ్గరకు పోయ్యే డొంక.

౦ ౦ ౽ లింగం గుంట నుంచి కట్టెపూడి పోయె డొంక.

యినాములు.

౨ శ్రీ స్వామి వార్లకు యినాములు.

౧ శ్రీ గణపేశ్వర స్వామి వీరేశ్వర స్వామి వార్కి.

౧ గోపాలస్వామి వార్కి

| | |
|---|---|
| ౦ ౪ ౦ | గ్రామ పౌరోహితుడు శిష్టా కేశవభట్లు వెంకట భట్లు గార్కి. |
| ౦ ౻ ౦ | స్వస్తి వాచకపు బ్రాంహ్మలకు. |
| ౦ । ౦ | పూసపాటి వెంకావధానులకు |
| ౦ ౪ ౦ | పేరా అవుధానులు గారికి |
| ౦ । ౦ | నెలవట్లు శేషంబొట్లు గారికి |
| ౦ । ౦ | తెలికపల్లి అక్కంభట్లు గార్కి |
| ౦ ౪ ౦ | కొండూరు వెంకటాచార్లు గార్కి |
| ౧ | మాడభూషి కుళందాచార్లు గార్కి |
| ౦ । ౦ | కుప్పా వెంకటావధానులు గారికి |
| ౦ ౪ ౦ | మునగపాటి దక్షిణామూర్తి గార్కి |
| ౦ ౦ ౨ | వెక్కి వెంకన్న గారికి |
| ౦ । ౦ | నాదెండ్ల అయ్యా అవధానులు గారికి |
| ౦ । ౦ | బొడ్డుపల్లి జగ్గావధానులు గారికి |
| ౦ । ౦ | కప్పగంతుల నాగావధానులు గార్కి |
| ౦ । ౦ | భాగవతుల శివప్ప అవధానులు గార్కి |
| ౦ ౪ ౦ | జలసూత్రం గంగయ్య గార్కి |
| ౦ ౦ ౨ | దైతా అక్కం భొట్లకు. |
| ——— | |
| ౩ | |

యినాములు

| | |
|---|---|
| ౦ ౪ ౦ | మల్లాది సుబ్బావధానులు గార్కి |
| ౧ | తిరుకన్నా జియ్యంగార్లకు వుండుకున్న యినాం వంగీపురం రాఘవాచార్లు వెంకటాచార్లు అనుభవిస్తున్నారు. |
| ౧ | రావిపాటి అయ్యపరాజు గార్కి |
| ౦ ౪ ౦ | రాజా లింగన్నయ్య గార్కి |
| ౧ | అ............శ్రీనివాసరాయునింగారికి |
| ౦ ౪ ౦ | వడ్ల కమ్మర్లకు |
| ౦ । ౦ | కమ్మరి పుల్లిబత్తు ముత్యబత్తునికి |

| | |
|---|---|
| ० ।० | పుసులూరి కుమ్మరి భద్రయ్యకు |
| ౧ | కళావతికాని లింగ......అనమ్మసానికి. |
| ० ।।० | .........పుల్లయ చల్లయ్యకు |
| ० ।।० | .........వీరణనికి. |
| ३ । ० | చెరువు మాన్యాలు |

| | |
|---|---|
| ० ।।० | చిరి లింగ్నాయపాలెం చెరువుకు |
| ౧ | గ్రామ చెరువుకు |
| ० । ० | లింగం గుట్టపాలెపు చెరువుకు |
| ० । ० | మదన రామిరెడ్డి చెరువుకు |
| ० । ० | వడ్డి చిన్నంన్న చెరువు |
| ० ।।० | మల్లప రాజు చెరువు |
| ० ।।० | రాజువేటి చెరువు. |

| | |
|---|---|
| ० । ० | శ్రీనివాసాచార్యులు ములుగు చిన్నంన్న అయ్యవార్ల గారికి |

౨।।० గాక తతిమ్మా ౧౩౨౩ కి.

కరణాలుకు వుండు కున్న యినాములు ౬

గాక తతిమ్మా ౧౩౧౮

శెరి టాల్కు ౧౧౬౮ రాజుగారి స్వాస్థ్యము. ౧౫ మొర్తజా

అ. న. ౧౮౧౨ (1812 AD) సంవ్వత్సరం డి. 30 నవంబరు ఆంగ్గీరస నామ సంవత్సర మార్గశిర బ॥ ౧౮ శుక్రవారమ్.

# అప్పికట్ల కయిఫియ్యతు

అప్పికట్ల కయిఫియ్యతు తాలూకే రేపల్లె సంతు బాపట్ల.

పూర్వం స్వర్ణ వల్లభ రాయడు కొమార్తెను గూని గోవిందుకు యిచ్చి వివాహం చేయించే నిమిత్తమై సాక్షి నిమిత్యం పొంన్నూరు భావనారాయణ జాగర్లమూడి సంగ్గమేశ్వరుడు యీ అప్పికట్లలో వుండీ విశ్వనాథుడు కాశీ నుంచ్చి వచ్చి - గూని గోవింద్దు వివాహం చేయించ్చితిర్గి వెళ్ళే సమయమంద్దు భరితె వూడి - యీ వూరు - అప్పికట్ల - యీ మూడు గ్రామాదుల పొలిమేర కూడలిని అప్పికట్లకు యీశాన్య భాగమంద్ధు విశ్వనాథస్వామి వారుంన్ను - పొంన్నూరు దగ్గర భావనారాయణ స్వామి వారుంన్ను చాగర్లమూడి దగ్గర సంగ్గమేశ్వరుడున్ను యీ స్థలాల నిలిచినారు. గన్కు తదారభ్యా అక్కడనే లింగ్గ స్వరూపంగా కొంనాళ్ళు వుంన్నారు.

## యీ స్వామి వారి గుడి ముంద్దర వున్న శిలా స్తంభం మీది దండ్డకవిలె శాసనం

పశ్చిమ దక్షిణం - అస్తి స్వస్తి మదుత్త మీక్షితి భృతా మృగేవర: కేసరి ప్రఖ్యాం ప్రౌఢ పరాక్రమిగుణ గణై క్రిందార్క చంద్రోపమః క్షీణీ రక్షణ దక్ష దక్షణ భుజా స్తంభ్యా జీకోసశ్య వ। ఘోర శ్రీ పలనాటి గొంక్కతనయ రాజేంద్ర చోడ ప్రభుః ॥ యశ్శంఖ్క చక్ర కల శాంక్కిత కల్పవృక్ష। వజ్రాబ్జ మత్స్య మకరాంక్కిత పాణిపావ: పత్యేక వృత్త శక లాకృత సంపూర్ణ శరదింన్దు సమిన ప్రక్త:॥ అత్యుత్తు మోత్తంగ్గ తురంగ్గ యూధ ఖురాగ సంమ్మూర్ధిణ తకోన్నజాలంలో ముత్త మాతంగ్గ మదాంబు సక్తా:॥ ప్రశామ్యతో యస్య జయ ప్రయాణా:। దానం యశ్యస మాగతార్ధి జనతో దారి ద్రవిద్రో వనార్। వియ్యోయస్య విరోధి రాజవసితో లంకార్రంభంగ్గా పహం కీర్తిర్ద్ధివ్యనది పయ్య విమావాద్య ప్రతిలోకస్తితో పృధ్వీ యస్య చతుస్సముద్ర వలయా నిత్యం వశీవర్తతె। కృతనంద ఖేంద్దు గణితే శకవత్సరావర్షశ రాజరాజ: తుంగ్గభద్రా దక్షిణ మస:॥ శ్రీ అప్పికట్లగ్రామస్య పూర్వత: పంట్ట పొలం సోమ క్షేత్రం సార్వ ఖంఢ్డ కత్రియ పరిమిత నిత్య నైమిత్తికకామ్య పూజార్ధం సర్వకర పరిహరణే ధారా పూర్వకమయా దత్తా। కంమ్మపాటి విషయ వాసి సౌరాష్ట్రకూట ప్రముఖానకు యిచ్చిన సమాహంయ మంత్రి పురోహిత ప్రధానాది జన సమీక్ష మేత్వమాజ్ఞా పయతి। విరిత మస్తువ:। తుంగ్గ భద్రాదక్షిణ తీరవాసిన: శ్రీ విశ్వేశ్వర మహాదేవాయనిత్య నైమిత్తిక కామ్య పూజా ర్ధం కమ్మనాటి విషయ అప్పికట్ల గ్రామస్య

పూర్వత: పంటపొలము। నామక్షేత్రం సార్వ ఖండక్కృతితయ పరిమితం సర్వా కారపరి హరేణ దారాపూర్వకం మయా దత్తమితి। అస్యక్షేత్ర స్యశీమాన: పూర్వతః చింతలచర్వు నకు బారిన వాగును బాకుల దామ్య కుంట్టయు। సీమా ఆజ్ఞేయతః వల్లి కుదిర్కి బారిన త్రోవ దక్షిణమున యామెఘట్టలు — శీమా దక్షిణత : తరువు మ్రెయాల ఘట్టలు — శ్రీ మానైరు తీతః। దేవి గుడి ముంద్దలి నామాలకుంట యశ్చి మా పశ్చిమతః పూరి తూపుర్ణ మునిమహా దేవరల గుడ్ల, తూపుర్ణ ముని ప్రాకారములను పూరికోట వెలుపలను శీమా వాయువ్యతః వాగు నుత్తరమున గురువు నుంన్నూ, శీమా పుత్తరతః। గురువు కుంన్ను విడిబోయచంచ్చు మాలని ఘట్టలు శీమ — యిశానతః।వాగు వెలపటి గురువు ఘట్టలు సీమా —॥ అస్మిన్న మోక్ష కల్లోలయ మోవ శ్రీ కుళోత్తుంగ రాజేంద్రచోళ రాజః అస్మశ్రీ విశ్వేశ్వర శ్రీ మహదేవాయైవ వూగిన మార్గ విషయ మ్రిపూడి గ్రామశ్య పూర్వతః పంన్ననామక్షేత్రం సార్వఖండు కద్వితియ పరిమిత నిత్య నైమిత్తిక కామ్యపూజాధర్ణం సర్వ కరపరిహరణ ధారా పూర్వక ముదత్వా। జిగిని మార్గ్గ విషయ సౌరాష్ట్రకూట ప్రమూకుటుంబ్బేన సమాహూయ మంత్రి పురోహిత ప్రధానాది జల సమక్షీన తమాజ్ఞా పయతి। విదిత మస్తువ:। తుంగ భద్రాదక్షిణ తీరవాసిన: శ్రీ.విశ్వేశ్వర మహా దేవయానిత్య నైమిత్తిక కామ్య పూజాధర్ణం జిగేని మార్గ్గ విషయ మరెపూడి గ్రామిస్య పూర్వ తపః పన్నగ నామ క్షే తం సార్వ ఖండ్రున ద్వితీయ పరిమితం సర్వ కారపరిహరణ ధారా పూర్వకం యా దత్తమతి। అస్య క్షేత్ర స్య సీమానః పూర్వత:। గోరమ్రె పడమట దారిన త్రోవయస్సీ మా ఆజ్ఞే యతః అప్పికట్ల మ్రిపూడి మయ్యువి కూడలి ఘట్టు యస్సీమా నైరుతిత:। మ్రిపూడి అప్పికట్ల పొలిమేర ఘట్టు యస్సీమా పశ్చిమత:। బర్రంకిక్ పొదలి గురువు సీమా.... యస్సీమా పుత్తరతః కాండ్డరు — శీమాం యీశాన్యత। కాండ్డరు జాగిన మార్గ్గ పొలిమేర యసీమా.

## తూర్పువైపు :

అస్తిస్వస్తి మదుత్త మక్షితి భృతో మృగేసరః కేసరి। ప్రఖ్యా ప్రౌఢ పరాక్రమా గుణి గణైంద్రాక్కర్ణచంద్రోపమః క్షొణిరక్షణ దక్ష దక్షిణ భుజా స్తంభాంబ్జకోనస్సనః। ఘోరత్ర పలనాటి గొర్కితన యా రాజేంద్ర చోడప్రభవుః। యశ్శంఖక్క చక్రకలశాంకుక్క కల్పవృక్ష వజ్రాబ్జ మత్స్య మకరాంకిక్త పాణిపాదః। పట్వేకవృత్తి శకలీకృత పూర్ణశర దింద్దు సమాన ప్రక్తః ॥అత్యుత్త మోత్తుంగ్గ తురంగ్గ మూధ ఖుర్రోగ సంమ్మర్ధితరాన్ను జాలం। లామత్త మాతంగ్గ మదాంబు సక్తాః ప్రశామ్యతో యస్య జయప్రయణాః దానం యస్య సమాగతాదిర్ణ సమాగతాదిర్ణ జనతా దార్రిద్య విద్రోపనాం వియ్యోయన్య సమాగతా ది౯జన ...విరోధి వనితో లంక్కార భంగ్గో వహం। కీతి౯దివ్య నది పయస్య విమబాధ్యప్స తిలోక స్త్రితా। పృథ్వీయ స్వచతుస్సముద్ర వలయా నిత్యం వశీవర్తతే।। తస్యాప్తస్యమ భూపతె ప్రియ సభోచోదస్య పృథ్వీపతేః ॥ శ్రీ మార్ణన్నాయనాయకో గుణనిధి

అప్పికట్ల కయిఫియ్యతు

సౌజన్య రత్నాకరం శ్రీ మత్పట్లనాయకః ప్రియసుతా శ్రీ బుద్ధహస్త ద్యక్తం। షోలాంచ్చా తనయాన యైకనిలయాః ప్రఖ్యాత సత్రాకృతిశః విశ్వేశం పరివారదేవని కర్తెః। సంస్థాప్యతన్మంద్దిరం। సత్ప్రాకార సమ్యగమంటప సమృద్ధా రామ సంరాజితం భక్త్యాతత్పర యాకృతె సమక రోదా చంద్ర తార స్తితం। శుధాంత్తః క్కరణో సుదోదవశితం యస్తుంగ్గ భద్రాతటే। శాకబ్దే శృతినంద ఖెంద్ధు గణితె సోయంతు వానంక్ర మాः। ప్రాదో దౌశశితార సంపర మతి విశ్వేశ్వరాయాదరాత్। దేవాయతే దశాచ్చిగా తాంమ్రఘింక మవాద్యం బ్యయవంద్యోత్మనః దీపం దీప్త మశేష లోక గురువె శ్రీ మానబంద్ధంముదా॥

స్వస్తిశ్రీ శక వరుషంబులు ౧౦౮౪ అగునేటితులా సంక్రాత్తినిమిత్యం అప్పికట్ల వ్నవ యువ నాయకుకు తమ తల్లితంండ్రులకు ధర్మార్ధముగా తుంగ్గభద్రా తటే విశ్వేశ్వర మహదేవర్కు నఖండ్ధ వతిగా దీపంబ్బునకు బెట్టిన బిరుదు గద్యలు ౧౨ పీనింజే కొనిలలు రాభట్ల ప్రోలురెడ్డి, యుమ్మిడి పీరెడ్డి, నారపరెడ్డి వీరు ముర్వురు కాపులు తమ పుత్రానుపౌత్రు కము ఆ చంంద్రాక్కముు నిత్యమానెకు నెయ్యి పెట్టి ఇద్దీపంబునకు పోయంగలవారు శ్రీ విశ్వేశ్వర మహాదేవర తోట గుడి పడమటి ప్రాకారమందు రక్ష దీనికి నెగ్గుతలచ్చి వారు గంగ్గ కడపుత్ర కామల వధించ్చిన వారు పెద్దకొక్కు కపాలమున గుడిచ్చి వారు.

ఆజ్ఞ్యాయ చోడ భూపస్య కార్యేక్షస్సభి పండితః ।కన్నూజ తన యాదీమాగా। రయమా చోత్రలేఖకః సోమేశ తల్లి దండ్రులకు ధర్మార్ధముగాను నుంగ్గుకోటి వెలి చెర్వులు ముయ్యలకుట్టు నంద్ధీశ్వర దేవరకు బెట్టిన పొలము ఖ ౧౪౦౧౦ ఖ్యాతో యంభం సంద్ధి నాయిక ఇతి। శ్రీ విశ్వనాధం శివం॥ ప్రత్యే ష్టాపయ దప్పికట్ల నికటా శ్రీ తుంగ్గ భద్రాతటి। తస్మికోదేవ ...మోహాష్ట్యాత్మగా మలేవ నిర్మల మలేశ్రీబోడధాత్రి పతిః। అన్య సమానః పూర్వతః గుడి పొలము శీమ । సీమ ఆగ్నేయతః గుడిపొలము పొలిమేర। కొండటి ముయ్యలకట్టు సీమా దక్షిణతః । కొండపీటి శీమ నైరుత్యతః బ్రాహ్మనిచేని ఈ రిటీవల సీమా వుత్తరుతః కణరు సీమా ఈశాన్యతః గుడి పొలము మెరకోట మొయ్యలి కట్టు సీమా — శ్రీ శాకాఖరవత్స రోగింనిధి వ్యోమెంద్దు సంఖ్యా గామగం । క్షేత్రం క్కాద్రవ ఖంద్రక ద్వయమితం నైవేద్యం సంపత్తంరుః॥ తుంగ్గభద్రా తటిని తటివిసత యే విశ్వేశ్వరాయదదతు అన్యబోద్ధలంకాక్యస్య క్షేత్రస్య సీమానః పూర్వతః పంత్తపోలు సీమా దక్షిణతః కోవూరు — శీమా పశ్చిమకః కొండకిపొలము శీమా వుత్తరతః లంక్క పొలం.

## ఉత్తర పార్శ్వము :

స్వస్తి సమస్త దేవతావసతి అయిన అప్పికట్ల శ్రీ విశ్వనాధునికి నిత్యనైవే ద్యానుక్క గంగ్గా పండితులు రామా పండ్డితులుంగ్గారు సుబ్బయ్య గుని పూకిని సుబ్బయ్యగారి మను

మకు నరసన అనుమతిని కట్టడ చేశిన ప్రకారం ఆ గుడి పూడిని పండ్డిన నానా ధాన్యాదులు పారిన పుట్లకల్లాను (ఖ౧కి) పుట్టి పకటింటికి అద్దెంట్టి లెఖ్కను సమర్పణచేస్తిమి గనుక యి చొప్పున గాన నవ ధరించితిని. యిందుక్కు యవ్వరు తప్పినా గంగ్గలో గో బ్రాహ్మణ వధ చేశ్ని వారి పాతకాన బోదురు. సదా శివున్కి చేసిన అపర్ణణం.

స్వామి వార్కి యిప్పుడు వుండే వసతులు. కుంభం మజుకూరిలో స్వామి వారికి నైవేద్య దీపారాధనలు జరుగగలిందులకు చెర్వు కిందను వున్న మాన్యం.

జరానా గ్రామాదులలో
యీ పూరు
భరితెపూడి
అప్పికట్ల

యీ దేవాలయం బహు పూర్వ ప్రతిష్ఠ లింగ్గమూర్తి స్వయమయినది. వపరాతి మీద అష్టశక్తులును విఘ్నేశ్వరునికి చేక్కి వున్నారు. అవి చాలా మజుబూతుగా వున్నవి. యీ స్థలానికి అర్చకులు శివబ్రాహ్మలు. అప్పికట్ల వారు వుండ్డగా ఖిలమైపోయినారు. గన్కు వారు దౌహిత్రులు నూతలపాటి వారు మూడు పురుషాంతాలనుంచి—బుచ్చన్న, వీరన్న.— మృత్యుంజయుడు వీరలు మట్టుకు అర్చన చేస్తూ వున్నారు. తుర్కలలో విశేషవుత్సవాలు జరగడం లేదు. పూర్వపు వృత్తులు జమీదాలు హరించ్చినారు.

గ్రామకయిఫియ్యతు శంకర లింగ్గము ఆలయ రహితంగ్గా వున్నది. వినాయకుడు వున్నాడు గ్రామ మధ్య శ్రీ వెంకటేశ్వర్లు ఆలయం వున్నది. మద్యను కొన్ని దినములు అచర్ణకత్వం జరిగినది. తిర్గి ఆరు సంవ్వత్సరముల నుండి అంతర్వుపడినది. ఆలయములో మూల విగ్రహం వున్నది. వుత్సవ విగ్రహాలు శ్రీ చూర్ణం తిరుమణి నేత్రాలు మొదలయి నవి గూడవల్లి కాపురస్థుడయ్ని బృందావనం నరసింహచార్యులవద్ద నున్నవి. ప్రమోదూత నామ సంవ్వత్సర పుష్య శు౬ సోమవారం శ్రీ స్వామి వుత్సవానకు గ్రామంలోను హెం౨ వరహాలు పరషాచనం వున్నది.

యీ గ్రామాన్కు దక్షణం యేనుగల కాడు అని వున్నది. దానికి యీ పేరు వచ్చ్ని వైనం కల్లపాలెం పాటి మీదను పూర్వజయిన పట్నం గన్కు జనార్ధన రాయ డనే జయ్నిరాజు యొక్క యేనుగులు యీ కాడు—అని పేరు వచ్చినది. తామ్ర శాసన ములు మొదలయినవి లేవు.

ప్రమోదూత నామ సంవ్వత్సర పుష్య శు౧౩ సోమవారం ఆన ౧౮౧౧ సంవత్సరం ది. ౮ జనవరి ॥

దస్తకతు పులిగడ్డ మల్లయ్య వ్రాలు.

—::—

# అల్లూరు కయిఫియ్యతు

కైఫియ్యతు మౌజే అల్లూరు సర్కారు నిజాంపట్నం యిలాకే రాజా వాశిరెడ్డి జగన్నాథబాబు సన౧౨౨౮ (AD 1818) ఫసలీ మజ్కూరి కరణాలు యల్లాప్రెగడ, చలమయ్య, యీ అప్పయ్య, యీ క్రిష్టయ్య, కరి సుబ్బరాజు మొదలయ్ని వారు వ్రాయించినది.

పూర్వం త్రేతాయుగ మంద్దు అత్రి మహాముని తీర్థ యాత్రాపరుడై దివ్య దేశములు సేవిస్తూ మహానది సాగర సంగ్గములంద్దు స్థానంచేస్తూ యీ శింధూ తీరమునకు వచ్చి యిక్కడ వుపాస్తిచేశి నంద్ను విష్ణులక్ష్మి నురిశింహ్మస్వరూపముతోటి పొద చూపి ముంద్ధు యీ స్థళం దివ్య దేశం కానుంన్నది. నీవు నంన్ను ప్రతిష్ఠచ్చాయమని ఆనతిచ్చి ఆచాను బింబ్బ రూపమయ్నింద్ను అత్రి మహాముని సంత్తశించ్చి శ్రీ స్వామి వార్ని ప్రతిష్టచేసి బహుదినములు అన్కే రుషిగణ సమేతముగా యిక్కడ వాసం చేశి పూజిస్తూ వచ్చినారు: గన్క ఆత్రేయ పురమని స్థళ మహాత్యం చెప్పబడ్డది. ॥

తదనంత్తరం త్రేత ద్వాపర యుగములు అతిక్రమించ్చి కలియుగం ప్రాప్తముయి యుదిష్టర విక్రమ శకంబులు గడచిన తరువాత, కలికాళచోళ కాలమంద్దు పుట్టిన కుళోత్తుంగ చోళమహారాజు శాలివాహనం ౧౦౩౯ శకం (AD 1117) మొదలుకొని రాజ్యంచేస్తూ వుండ్డి తుంగ్గభద్రానదీతీర మంద్ధుల వుండ్డే దివ్య స్థళాలకు అగ్రహారములు మొదలయ్ని వృత్తులు ధారాగ్రహితం చేశి అనేక దేవతాప్రతిష్ఠలు చేశి ఆకాలమందు.... .... .... .... బహు అరణ్యముగా ఉండునుగన్క ప్రస్తుత నామంగల అల్లూరు యీ అరణ్య మధ్యమందు కొద్దిపల్లెగా వుండ్డేది గన్కరాజు సముద్ర స్థానం నిమిత్తం యీ పల్లెమీదుగా వచ్చి తృణ కాష్టజల సమృద్ధిగల స్థళమని అరణ్యం బేధించి గ్రామం బస్తీచేశే యడల అల్లూరమ్మ అనే శక్తినొక పొద కింద భూగతమై వుండ్డి ఆ రాత్రి రాజు కలలో వచ్చి నీవు కట్టించే గ్రామం నా పేరు బెట్టి నాకు గుడి కట్టించ్చె నంన్ను ప్రతిష్ఠచేశి వుత్సవములు జరిగించుమని నేను గ్రామదేవరను అయి నీవు చేశిన ప్రతిష్ఠలు కాపాడుతూ వుంట్టాను. అని తాను వున్న స్థళం చెప్పె గన్క రాజు అదే ప్రకారం తాను కట్టించ్ని గ్రామానకు అల్లూరు అనే పేరు బెట్టి ఆ స్థళమంద్దు వున్న అల్లూరంమ్మ అనే శక్తిని గ్రామ దేవరగా ప్రతిష్ఠ చేశినాడు॥.

గన్క తదారభ్య అల్లూరు అనే నామాంకితం వహించినది తదనంత్తరం కృష్ణలో నుంచ్చి శీతానగరపు గండ్డిని పొంన్నూరు దగ్గర వుంన్న తుంగ్గభద్రలో నుంచి వచ్చే వుదకం సముద్రగామని గాకుండా యీ గ్రామాన్క పశ్చిమ భాగం ప్రస్తుతనామం గల

కర్లపాలెం అప్పుడు నెలకు దురుగన్కు ఆ వూరి ఉత్తరం గర్వు దగ్గెరె నుంచ్చి ప్రస్తుత నామంగల ఖాజుపాలెం విస్తరించి అప్పుడు వెంన్నవాద అనే గ్రామం వుండ్డేది గన్కు అంద్దుకింద్ధశివారుగా వుంచ్ఛేది గన్కు అది గొర్లపాలెం విస్తరించ్చి పశువులమంద్ధల గొర్ల మందలు వుండ్డి చాలాపాడి కలిగినంద్ను వెన్నవాద అనే పేరు వచ్చినది.............. ... ఆ పాలెం దక్షిణం గర్వకు అడ్డకట్టుగా పోయించ్చి పంట్ట చర్వుగా యేర్పరచి ప్రభుత్వం చేస్తూ వుండ్దగా గజపతి శింహ్వాసనస్థులైన గణపతి మహారాజు నెల్లూరు శీమ ఆఖరు వర్కు దేశములు ఆక్రమించ్చి చోళరాజును పలాయ్నం చేశి రాజ్యం తన వశీకృతం చేశి కొని ప్రభుత్వం చేశే యడల వీరి దగ్గర గోపరాజు రామన్న గారు ప్రధానులై వుండ్డి శాలి వాహనం ౧౦౬౭ (AD 1145) అగునేటి రక్తాక్షి సంవ్వత్సరం భాద్రపద బహుళ 30 సోమవారం సూర్యోపరాగమందు కృష్ణవేణ్యానదీతీర మంద్ధు ధారా గ్రహితం పట్టి సమస్త మయ్ను నియ్యోగులకు వైదీకులకు గ్రామ కరిణీకపు మిరాశీ స్నదులు వ్రాశి యిచ్చే సమయ మంద్ధు యీ అల్లూర్కు కరి నర్సరాజు అనే అధశాఖ నియ్యోగికి యాల్లా ప్రగడ కృష్ణంరాజు అనే అరువేల నియ్యోగికి యీ రెండ్డు సంప్రతుల వారికి కరిణీకములు నిర్ణయించ్చి కొంన్ని దినములు ప్రభుత్వము చేశ్ని మీదట వీరి వంశీకులైన కుమార కాకతీయ రుద్రగజపతి వారి రుద్రగజపతి వారి ప్రభుత్వం ౧౧౯౯ (AD 1277) సంవత్సరంవరకు ప్రభుత్వం జరిగెను. గనుక ఆ దినములలో చలకృత్తి వెంక్కట్రాద్రి గారికి ఈ శీమ అధికారంలో వుండ్డి వుంన్నారు. గన్కు వారికి స్వప్న లబ్ధంగా శ్రీ లక్ష్మి నృశింహ్మ స్వామి వారు శేవ యిచ్చి నేను వల్మీకం యంద్ధు పాల వృక్షం చాయను గోక్షీరం ఆరగిస్తూ అన్కేవత్సరముల నుంచి యీ ఆశ్రమం యందు మహర్షి వాక్య బోధితుడనై యిక్కడ ఉన్నాను.

నీవు యింతన్నుంచ్చి నాకు ఆలయ స్థళం కట్టి వైభవాదులు జర్పుమని భగవతాజ్ఞ ఆయగన్కు అదే ప్రకారం అయ్న వచ్చి ఆ వల్మీకం శోధన చేయించ్చిరి. గన్కు చేశి నంత్తలో ప్రసంన్నులైరి గన్కు మహాసంతోషించి నటువంటివాడై............యీ స్వామి వార్నిడోలాయ మంద్దు వేంచేపుచేశి సకల వుత్సవాదులుచేస్తూ కోవెల కట్టించ్చి స్వామివార్ని పెట్టి సకల వుత్సవాదులుచేస్తూ కయింక్కర్య నిమిత్తమై గ్రామం అగ్రహారం సమర్పించ్చి నారు. యీ స్వామి వారి సన్నిధానమంద్ధు అర్చనశాయదాన్కు వధ్యూల తిమ్మప్ప అనే విఘనశుంన్ని నిర్ణయించ్చినారు.

ఆయ్న కొంత్తకాలం తిరువారాధన చేశిత్న కామాత్రైను నల్లూరు అయ్య వారప్పకు యిచ్చి వివాహంచేశి యీ స్థళం అర్చకత్వమునకు బాధ్యుల చేశినారు. తాదాప్రభృతి అర్చకులైనషువంట్టి నల్లూరు వారు పరంప్పరా అర్చనచేస్తూ వుంన్నారు. తదనంత్తరం లాంగ్గూల గజపతిరెడ్లను జయించ్చి దినదిన ప్రవర్ధమానుడై శాలివాహనం౧౨౦౦ శకం (AD 1278) మొదలుకొని గజపతిని జయించ్చి పెద వేమారెడ్డి ప్రభుత్వం లగాయతు వీరభద్ర వేమారెడ్డిగారు ప్రభుత్వం సహోదర పరంప్పరా అరుగురు రెడ్లు శాలివాహనం

౧౨౦౦ (AD 1278) మొదలుకొని శాలివాహనం ౧౨౯౯ శకం (AD 1278) వర్కు నూరు వంవ్వత్సరములు ప్రభుత్వము చేశిరి.

తదనంత్తరం లాంగ్గూల గజపతి రెడ్లను జయించ్చి కటకం మొదలుకొని వుదయ గిరి పరియంత్తరం గిరిదుర్గములు అన్నీ సాధించ్చి ప్రభుత్వం చేశ్ని మీద అతని వంశీకులైన కపిలేశ్వర గజపతి, విద్యాధర గజపతి, కవి మొదలయ్ని వారుఅధికారం చేశ్ని తరువాత పురుషోత్తమ దేవ గజపతి మహారాయలవారి అధికారములో సర్వేపల్లి తిమ్మారెడ్డిగారికి యీ దేశం ప్రభుత్వం యిచ్చిరి గన్కు శాలివాహనం ౧౪౧౮ సంవత్సరము (AD 1496) వరకు దేశం అతని ప్రభుత్వంలో జరిగినది. తదనంత్తరం వీరభద్ర గజపతి రావుగారు శాలివాహనం ౧౪౧౯ శక(AD 1497) మందు పట్టాభిషిక్తుడై శాలివాహనం ౧౪౩౬ (1514 AD) వరకు ౧౮ సంవత్సరమునకు రాజ్యం చేశెను. సదరహీసంవ్వత్సరములకు తిమ్మారెడ్డి పరంగ్గానే అధికారం జర్గినది. తరువాత నరపతి శింహాసనస్థుడైన కృష్ణదేవ మహరాయలు యీ తూర్పు దేశములు సాధించ్చి వీరభద్ర రాయుంణ్ని దేశం వశీకృతం నేసుకొని సమస్తమయ్ని దివ్యస్థళాలకు అగ్రహారం ఖండ్రికెలు యిచ్చి శాలివాహనం ౧౪౩౦ (1508 AD) వరకు మొదలుకొని శాలివాహనం ౧౪౫౫ (AD 1533) సంవత్సరం వరకు ౨౫ సంవత్సరములు ప్రభుత్వం జర్గినది. ఆ పిమ్మట సదాశివదేవ మహారాయలు వారు విజయ నగరమంధ్ధు సింహ్వసనారూఢుడై పృథ్వీవి పాలనశాయగా రామరాజయ్యగారు దండ్డనాయకుడై ప్రవృత్తించ్చగా శాలివాహనం ౧౪౫౩ శకం మొదలుకొని ౧౪౭౮ సంవత్సరం (1556 AD) వర్కు ౨౨ సంవ్వత్సరములు రాజ్యం చేశ్ని మీదట రామరాజయ్యగారు సర్వాధికారులై (AD 1556) ౧౪౭౮ శకం (1556AD) లగాయతు ౧౪౯౪ శకం (1572 AD) వర్కు ౧౬ సంవ్వత్సరములు ప్రభుత్వం చేశినారు.

తదనంత్తరం ౧౪౯౪ శకం (AD 1572) మొదలుకొని స్న....? ఫసలీ వర్కు యీ దేశం తురకాణ్యం ప్రబలమాయను గన్కు జమీందారు దేశముఖు దేశపాంఢ్య మజ్మూందారు మొదిలయిన బారాముస్సద్దీ హోదాలు నిర్ణయించ్చి సర్కారు సముతు బంద్దీలు యేర్పరచి ఆమీళ్ళ పరంగ్గా ఇబురాం పాదుశాహా వారి అమలు లాగాయతుసుత్తా నబ్బులా తానీషా అలంగిరి పాదుశహా అమలు పరియంత్తరం స్న........? పసలీ లగాయతు హైదరాబాదు నుంచ్చి పౌజుదారు మూలంగ్గా మామ్లియ్యతు జర్గించ్చినారు. నిజామిద్ధ..............పాదుశహావారి ఆధికారం అయ్ని తరువాత తింమ్మ భూపాల పట్నానిక్కి నిజాంపట్నం అని పేరు బెట్టి బస్తీచేశి పెదపల్లి ....... పెరలి యీ మూడు సముతులు యీ పట్నం కింధ్ద చెల్లేటట్టు చేశి నిజాంపట్నం సర్కారు అని త్నఖలీఫా కింధ్దను వుంచ్చుకునె గన్కు వారి తరుపున జమాలు ఖానుడు అనే పౌజుదారుడు యీ సర్కారు మామ్లియ్యతు చేస్తువుండ్డే ద్నిములలో మజ్కూరిలో పూర్వకుళోత్తుంగ్గ చోళరాజు తవ్వించిన పంట్ట చెర్వు కట్ట విస్తరించ్చి కృష్ణ వరద వచ్చి బహు ప్రవాహం చాతను కట్ట నిల్వక గడ్డి కలపాలెం కింధ్ధ దిగయేరు పడి సముద్రగామిని అయునంన్ను పౌజుదారుడు చెర్వు పనిను సీసు వుండ్డే బాన్న పనది వి...

గించ్చి మధ్యన ఉన్న బిడారు దిబ్బమీదుగా పడమరగా యాజిలి పొలిమేరకు అంట్టేటట్టుగా బందోబస్తుగా కట్టపోయించినారు. గన్కు చెరువు నీరు ఆగివుండి ఫలితములోకి వచ్చినది.

తదారభ్యం జమాలుకట్ట అనే పేరు వచ్చినది. ఆ జమాలు ఖానుకు చెర్వు మరమ్మతు నిమిత్తం చెరువు కింద పండినవల్లాకు ఖంకిం చొప్పున నిర్ణయం చేశి అందువల్ల వచ్చిన (అయివజు) హైవయిజు..................ప్రతి సంవ్వత్సరం కట్ట మరంమ్మతు చేశేటట్టు మామూలు యేర్పరచినారు. గన్కు తదారభ్యం అది మామూలుగా జరుగుతూ వున్నది. ఆంత్తకులో వయ్నుం లక్ష్మినృశింహస్వామి వారి ఆలయం భిన్నం అయినందున్నవక ఆది సర్పస్వామి దగ్గర ప్రవేశించ్చి వుండ్డినందున్న దర్శన స్పర్శనాధుల్కు భయంతో అర్చకులు ఆచర్నాదుల్కు పరిచారకులకు ఆలయములోకి పోకుండ్డా వున్నందు యీ గ్రామంలో వున్న కరణాలు యల్లా ప్రగడ వారికి కుర్రవారికి ఆచార్యులు అయివున్న కందాళం రామప్ప అయ్యవార్లగారు గోదావరీ తీరమందునుంచ్చి శిష్య సంచారం నిమిత్తం వచ్చి సంత్తనో యీ స్తశవు ప్రదవం తెలిశినవాడ్రై తమ ప్రభావము చాతను సర్పవుపద్రవం నివారణచేశి యీ స్తళాన్కు స్థానాబాధ్యత్వం వహించ్చి గ్రామంలో వున్న చవ్వదర్లు మెండ్డువారు వుప్పతీలు వగైరాలను శిష్యుల చేసుకొని నీజాంపట్న కాపురస్తుడైన నాశం గుర్విశెట్టి అనే కోమటి శ్రీ స్వామి వారి దేవాలయం జీర్నోద్ధారం చేశినంద్ను సర్కారు జమిందారు అయ్ను సూరానేని వెంక్కటపతి రాయనింగ్గారు యీయన కొమారుడైన శాయన్నగారు వుత్సవములకు వసతి జరిగించ్చిన మీదట తత్పౌత్రుకుడైన వెంక్కటపతి రాయనింగ్గారు ప్రభుత్వానకు వచ్చి ఈ గ్రామం వీరికి బల్మకాలో బిల్మకాలో (బిల్మఖ్తా:) గన్కు శాలివాహనం ౧౬౫౩ శకం (AD 1731) కంధ్దాళం వెంక్కటా చార్యులు గారికి యీ గ్రామాన్కు పశ్చిమ భాగమంధ్ధ్నకు ౨౦ యిరువై కుచ్చళ్ళ భూమి మాన్యం యిచ్చి యీ భూమికి సంవ్వత్సరం పనివుళ చొప్పున శ్రోత్రియం నిర్ణయించ్చినారు. సనదులు వ్రాయించ్చినారు.

శ్రీ స్వామివారికి కు౬కి పల్లంకు పల్లంకు ౧౦ మెర్కపొలంకు 480 వెరశి కు౬ కుచళ్ళు స్వామి వార్కి స్థానాచార్యులైన కంధ్దాళ రామప్ప అయ్యవార్లగారికి కు౧మరింన్ని యీ శకమందు శిష్టా వల్లంభోట్టు పల్లము ౦౧౦ యిచ్చి శంకర మంచ్చి చంద్రప్ప అనే గ్రామ పురోహితుడికి మెర్కకు ౦౪౦ పల్లంకు ౦౧౦ యిచ్చినారు. శ్రీకారం యీశ్వర బొట్లుగారికి పల్లంకు ౦౧౦ పాతిక యిచ్చి స్వామివారి భజంత్రీలకు మెర్కకు ౦౪౦ వుభయం వెరశి కు౨౪౦ రెండ్డు కుచ్చళ్ళు ముప్పాతికె యినాములు యిప్పించి సదరహీ ఫసలీలగాయతు సన్న ౧౧౬౪ ఫసలీ (AD 1754) వరకు యిరువై నాలుగు సంవ్వత్సరములు ప్రభుత్వం చేసినారు. తదనంత్తరం వీరిజ్ఞాతియైన పొట్టింన్న గారు ఫరాంసు వారిని అంద్ధు చేసుకొని ౧౧౬౫ (AD 1755) లగాయతు ప్రభుత్వాన్కు వచ్చి కొండ్డూరు వెంక్కటాచార్యులు గారికి కు౦౪౦ కుచళ్ళు గర్వు యిచ్చి సదరహీ ఫసలీ మొదలుకొని సన్న ౧౧౬౬ ఫసలీ (AD 1759) వర్కు అయిదు సంవ్వత్సరములు అధికారం చేసినారు. అటు పింమ్మట పయ్ను వ్రాశ్ని వెంక్కటపతి రాయనింగారి కొమారుడు వెంక్కంన్నగారు సన్న ౧౧౭౧

వచ్చినది గన్కువారి అనుగ్రహం చేతను తండ్రి హక్కుకు పాత్రుడై నిజాం పట్నం సర్కారు రుసుం సావరాలు (బిల్మక్తా) బిలుముక్తా గ్రామాదులు యేడు గ్రామాదులలోను కొండ్డూరు రమణాచార్యులు గారికి స్న ౧౧౭౦ ఫసలీ (1780 AD) లోను పల్లం పాతిక పొలం యిచ్చినారు స్న ౧౨౭౨, ఫసలీ (1862 AD) లోను శిష్టాగురువంబోట్ల గారికి పల్లం పాత్కె మెరక పాత్కె వెరశి కుచళ్ల ౦౪౦ యినాం యిచ్చిరంగ్గావఝుల వెంకటాచలం గారికి పల్లము పొలములోకు ౧౪౭ పర్కపాటి యినాము వెరశి పధ్నాలుగు వీశాలు యినాము యిచ్చి సదరహీ ఫసలీ లగాయతు స్న ౧౧౭౩ ఫసలీ (1763 AD) వరకు నాలుగు సంవత్సరములు ప్రభుత్వము చేసినారు తరువాతను యీయన కొమారుడైన అయ్యంన్నగారు స్న ౧౧౭౪ ఫసలీ (1764 AD) లగాయతు స్న ౧౧౭౬ ఫసలీ (1766 AD) వర్కు మూడు సంవ్వత్సరములు ప్రభుత్వము చేశ్ని తరువాతను తదనంత్రరం వీరిజ్ఞాతి అయ్ని వెంక్కయ్యగారు స్న ౧౧౭౯ ఫసలీ (1769 AD) లోను కద్ధెళం గోపాలాచార్యులు అయ్యవాల ౯ గారికి మెర్క వీశాలు కు ౦౪౦ పల్లపు పొలం కు ౦౧౦ పాతికె వెరశి ౦౺౦ ముప్పాతికె మోడూరు షఠగోపాలా చార్యుల వారికి మెర్క కు ౦౪౦ పల్లం కు ౦౦౨ వెరశి ౦౪౨ కొండ్ర కొండ్డ కృష్ణమాచార్యులు గారికి పల్లకు ౦౧౦ మెర్క పొలం కు ౦౧౦ యిచ్చినారు. సూత్రాల నరశింహ్మచార్యులుగార్కి గర్వ కు ౦౪౦ కళావంత్తి వీరసానికి పల్లం పాత్కి యిచ్చినారు. వెరశి కు ౨౪౨ రెండు కుచ్చళ్లు పది వీసాలు యినాము యిచ్చి సదరహీ ఫసలీ మొదలుకొని ౧౧౮౫ ఫసలీ (1775 AD) వరకు తొమ్మిది సంవత్సరములు ప్రభుత్వం చేశెను.

తర్వాతను వీరిజ్ఞాతియైన వెంకట్రాయనింగారు స్న ౧౧౮౬ ఫసలీ (1776 AD) లో ప్రభుత్వానికి వచ్చి బచ్చుపేట శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి పల్లము కు ౦౪౦ అరకుచ్చల మాన్యం యిచ్చి సదరహీ ఫసలీ మొదలుకొని స్న ౧౧౯౧ ఫసలీ (1781 AD) వరకు ఆరు సంవత్సరములు ప్రభుత్వము చేసినారు తదనంత్తరము స్న ౧౧౯౨ ఫసలీ (1782 AD) లోను సదరహీ వెంకట్రాయనింగ్గారు మొవాశిగిరి (మవాసిగిరి) చేసినందున్న కుంఫిణీవారు వెంకట్రాయనింగ్గారిని బేదఖలు చేసి జ్ఞాతి అయ్ని మల్లారాయనింగార్ని జమీంధారి హోదాలో ఖడాయించ్చినారు. గన్కు సదరహీ ఫసలీ మొదలుకొని స్న ౧౧౯౬ ఫసలీ (1786 AD) వరకు అయిదారు సంవ్వత్సరములు బిలుమక్త (బిల్మక్తా) అనుభవించ్చినారు. తరువాత స్న ౧౧౯౭ ఫసలీ (1787 AD) లోను బిలుమక్త (బిల్మక్తా) జప్తు చేసుకొని మల్లారాయనింగ్గారికి లవనసు నిర్ణయించ్చినారు. గన్కు సదరహీ ఫసలీ లగాయతు స్న ౧౨౧౧ ఫసలీ (1801 AD) వరకు పదహారు సంవ్వత్సరములు కుంఫిణీవారు కలకటలకు పరంగ్గా మామ్లియ్యతు చేసుకున్నారు. స్న ౧౨౧౨ ఫసలీ (1802 AD) సంవ్వత్సరములో కుంఫిణీ వారు తాలూకా యాలంవేసినందున్న రాజావాశిరెడ్డి వెంకట్రాది నాయుడు బహద్దరు మన్నె సుల్తానుగారు కొని ఖాజుపాలెంలో గ్రామం వారు శివాలయం కట్టిస్తే నిత్య నైవేద్య దీపారాధనలు జరుగ గలంద్దుల్కు పల్లమున మెరకను ౦౺౦ ముప్పాత్కి యినాము యిచ్చినారు. సదరహీ ఫసలీ మొదలుకొని స్న ఫసలీ ౧౨౨౫ (1815 AD) వర్కు అధికారం చేసినారు తరువాత స్న ౧౨౨౬ ఫసలీ (1816 AD) లగాయతు యిప్పట్కి అమీళ్ల పరంగ్గా అమాని మామ్లియ్యతు జరిగించుకుంటూవున్నారు.

# గుడిపూడి

కయిఫియ్యతు మం॥ గూడిపూడి సంతు పాలడ్గు తాలూకే
చింత్తపల్లి సర్కారు మృతుణ జాంన్నగరు స్న ౧౨౨౨ ఫసలీ. (1812 AD)

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చిన్నీ గుడిపాడు అనే పేరు వున్నది. గజపతి శింహాసనస్థుడయ్ని గణపతి దేవ మహా రాజులుంగారు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గర మహా ప్రధానులయ్ని గోపరాజు రామన్నగారు శా ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్తాక్షి సంవత్సర భాద్రపద బహుళ 30 అంగ్గార్కవారం సూర్యగ్రహణ కాలమంద్ధు ప్రభువు దగ్గర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరణీకపు మిరాశీలు నిర్ణయించే యడల యీ గ్రామానకు గౌతమగోత్రుడయిన రామరాజుకు మిరాశి యిచ్చి కుల భూమి యినాము యిప్పించ్చినారు గన్కు తదాది మొదలుకొని రామరాజు సంత్తతివారు కొంద్దరు గుడిపూడి వారిని కొంద్దరు పరమాత్మని వారనే పౌరుష నామము చేతను అనుభవిస్తూ వుంన్నారు. తదనంత్తరం కుళోత్తుంగ గొంక్క చోడరాజు ప్రభుత్వము చేశేటప్పుడు కొండ్డవీటి కొండ్డ పడమటి దేశాన్కు చతుర్ధకులుడైన కొండ్డమ నాయకునికి అధికాకారము యిచ్చినారు గన్కు అతను ప్రభుత్వము చేస్తూవున్న కాలమంద్ధు యీ స్థల మంద్ధు జరిగిన సంగ్గతి

శ్లో॥ శాకాబ్ధే నయనే చఖేందు గణిత
పుణ్యాయనే చోత్తర ఖ్యాతే కొండయ
నాయకస రమణీ ప్రోలాంబికా రాజితే।

[ శ్లో॥ శాకాబ్ధే నయనే చఖేంధు
గణితే పుణ్యాయనే చోత్తరే।
ఖ్యాతే కొండయ నాయకస్య రమణీ
ప్రోలాంబికా రాజతే।. ]

తాత్పర్యము:- శాలివాహన శకము 1102 నాటి యుత్తరాయణ పుణ్యకాలమందు ప్రసిద్ధిం జెందిన కొండయ నాయకునికి భార్య ప్రోలమాంబిక యొకతె ప్రకాశించు చుండెను).

శ్లో॥ సౌభాగ్య వరభీమనామ్న చేత యా లింగ్గ ప్రతిష్ఠా కృతా।
సప్రాసాదము తుల్యా భోగ నిలయం భూమింగ్గతై పశ్చిమే ॥.

శ్లో॥ సౌభాగ్యా పరభీమ నామ కలితా
లింగ ప్రతిష్ఠా కృతా।
తత్ర్పాసాదమ తుల్య భోగ నిలయం
భూమేగిరేః పశ్చిమే॥

తాత్పర్యము:- (అసలీ శ్లోకము సంపూర్ణముగా లేదు.)
ఉన్నదానికి మాత్రము భావము.

"కొండవీటి పశ్చిమముగా సాటిలేని భోగములకాస్పద మగునట్లు భీమేశ్వరుని యా ప్రోలమాంబ ప్రతిష్ఠించి యాలయమును గట్టించెను.)

స్వస్తి సమస్త గుణగణాలంకారవిగళితమద కళ ద్విమదహంకార కీతిఃరట్ల కులాచల మృగేంద్రి చతుర్థ కులకుముదినీచంద్ర అరి బిరుదు మదద్విరద మద నివారణ గొంక్క నరేంద్ర గంధ వారణ తనరం బళిఃపుర వరాధీశ్వర సమభ్యర్చిత భీమేశ్వర వితరణ రణవినోద సంపాదిత బుధజన ప్రమోద విపక్షస్థల దళన బెల్లగడికోట మల్లసులన.

[స్వస్తి సమస్త గుణ గణాలంకారు, విగళిత మదకళద్విరదాహంకార, కీర్తి, రాట్కుల కులాజల, మృగేంద్ర, చతుర్థకుల కుముదినీ చంద్ర, అరి బిరుద, మదద్విరద మద నివారణ గోంక నరేంద్ర గంధవారణ, .......... పుర వరదీశ్వర సమభ్యర్చిత భీమేశ్వర వితరణ, రణ వినోద, సంపాదిత బుధజన ప్రమోద, విపక్ష వక్షస్థల దళన, బెల్లగడికోట మల్లసులన.]

జనవన వసంత కాంతా జయంత గండరగండ గండనామాది సమస్త ప్రశస్త సహితం॥

[జనవన వసంత, కాంతా
జయంత, గండర గండ,
గండనామాది ప్రశస్త సహితం॥]

శ్రీ మన్మందటి కొండప నాయనుకు ద్వితీయ లక్ష్మి సమానము మనోనయన వల్లభియు ధర్మార్థకామ సమున్నిత యున్నర్థిజన చింతామణియునైన ప్రోలి మాంబిక తనకు ధర్మార్థముగా గొండ్డ పడమటిలోని గుడిపూడిలోన భీమేశ్వర దేవర ప్రతిష్ఠ చేశి గుడికట్టించ్చి యీ దేవరకు భోగార్థముగా శక పరుషంబులు ౧౦౮౨ (1160 AD) అగునేటి ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తమున గుడిపూడి నిచ్చిన వెలి పొలం ౬౬ పుట్లు దేవర పరిగ్రహమునకు ధారాగ్రహితం చేశి స్తానాపతి పూజారి మొదలయిన వినియోగములు జరిగించ్చి పరిచారిక జనంబులకు నిసఃయించిన వృత్తి క్షేత్రంబులు శాసన స్తంభంబుల మీదను లిఖియింపజేసి శ్రీ స్వామి వారిని పూజించ్చడానకు పద్మనాభుడనే పూజారిని నియమించ్చినారు తదనంతరం అమ్మకొండ్డ రాజులు కుమార కాకతీయ రుద్రదేవ మహా

రాజులు ప్రభుత్వం శా ౧౨౪౨ (1320 AD) శకం వర్కు జర్గిన తర్వాతను రెడ్లు ప్రభుత్వానకు వచ్చి వీరుంన్ను తర్వాత గజపతి గారుంన్ను అధికారము చేశిన తర్వాతను విజయనగరం నరపతి శింహ్వాసనస్థుడయిన కృష్ణరాయులు శా ౧౪౩౭ (1515 AD) శకం లగాయతు దేశం అక్రమించుకొని ప్రభుత్వము చేశిన తర్వాతను అచ్యుత రాయులు, సదాశివ రాయులు, రామరాయులు, తిరుమల రాయులు గారి అధికారములు జరిగిన పింమ్మట శ్రీరంగ్గరాయులు వారి ప్రభుత్వములో మజకూరిలో గ్రామానకు దక్షిణ భాగమంద్దు ప్రబలంగా విష్ణు స్తలం కట్టించ్చ వలననే ప్రయత్నము చేయించ్చి గర్భ గుడి తయారు చేయించ్చి ముఖమంట్టపములు మొదలయినవి విస్తారంగా కట్టించడానకు స్తంభాలు దూలాలు మాత్రము అమర్చించ్చి కప్పు బండ్డలు వేయించడానకు తజవీజు జరిగిస్తూ వుండ్డగా యింతలో విభురాహీము పాదుశాహా వారు సదరహి కర్నాట్కు పాదుశాహా అయిన శ్రీ రంగ్గరాయులును జయించ్చి శా ౧౬౦౨ (1680 AD) శకం యీ దేశం అక్రమించ్చిరి గన్కు అంతట దేవాలయం పని నిలిచి పోయినది. గర్భగుడి మాత్రము తయారు అయినంద్దున గ్రామస్తులు శ్రీ చన్నకేశవ స్వామి వారిని ప్రతిష్ఠ చేసినారు. ఆ సమయంలోనే మల్కి విభురాహీము పాదుశాహీ వారి తరపున అమానను ముల్లా యీ దేశాన్కు ప్రభుత్వానకు వచ్చి బాహారీ దేవాలయములు పాడు చేసే యడలను పయిన వ్రాసిన భీమేశ్వర స్వామివారి ఆలయములు పడగొట్టించ్చి స్తలం ఖిలపరచినారు. తదనంత్తరం గ్రామస్తులు పయిన వ్రాసిన చంన్న కేశవస్వామి వారి ఆలయానకు నైరుతీ భాగం శివస్థలం కట్టించ్చి శ్రీ సోమేశ్వర స్వామివారనే లింగమూర్తిని ప్రతిష్ఠ చేశినారు గన్కు వుభయ దేవస్థానములకు మొగలాయి వారు నిర్ణయించ్చిన క్షేత్రం యినాములు.

కు ౨ శ్రీ చంన్న కేశవస్వామి వార్కి
కు ౨ శ్రీ సోమేశ్వర స్వామి వార్కి

౪ అయిన దేవభాగం
కు ౦౪౦ భజంత్రీలకు
కు ౦౪౦ కళావంత్తి నీలకు

కు ౬

౬ కుచ్చళ్ల యినాము యిప్పించ్చి నిత్య నైవేద్య దీపారాధనలు జరిగించ నిర్ణయించ్చినారు.

పాదశాహీలు కొండ్డవీటి శీమ సముతు బంద్దీలుచేసి బారాముతసద్దీ హోదాలు నిర్ణయించ్చే యడల యీ గ్రామం పాంగ్గు సముతులో దాఖల్ చేసి సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా మల్కి విభురాం సుల్తానబ్దుల్లా తానీష అలంగ్గీరు మొదలయిన పాదుశాహీలు హైదరబాదు సుబాలో అమానీ మాఖ్లియ్యతు స్న ౧౧౨౧ ఫసలీ (1711 AD) వరకు జర్గించ్చినారు. గన్కుపైన వ్రాశిన

తానీషా పాదుశాహావారి ప్రభుత్వములో బడేఖానుడనే సర్దారుకు యీ గ్రామం జాగీరు యిచ్చినారు గన్కు అతను వచ్చి గ్రామంలో ప్రవేశించి జాగీరు అనుభవిస్తూ గ్రామానకు పశ్చిమపార్శ్వాన చెరువు త్రవ్వించ్చి.... తానీషావారి అధికారం మట్టుకు జాగీరు అనుభవించ్చినారు.

స్న ౧౧౨౨ (1712 AD) ఫసలీలో నవాబు ముఖారసుఖాను బహదురు సుబా దేశస్తులను పిలువనంపించ్చి కొడ్డపేటి శీమ మూడు పంట్లు చేశి జమీదాలరాకు పంచ్చి పెట్టెయడల యీ గ్రామం వాశిరెడ్డి పద్మనాభునింగారి వంత్తు వచ్చిన చింతపల్లి తాలూకాలో దాఖలు అయినది గన్కు పద్మనాభునింగారు, చంద్రమౌళిగారు, పెదరామలింగ్గంన్నగారు, నర్సంన్నగారు, సూరంన్నగారు, చిన నర్సంన్నగారు. చిన రామలింగ్గంన్నగారు, జగ్గయ్యగారు, రామంన్నగారు ప్రభుత్వములు చేశిన తర్వాతను రాజా వెంక్కటాద్రి నాయుడు బహద్దరు మంన్నె సుల్తానుగారు ప్రభుత్వము చేస్తూ వుంన్నారు.

మజుకూరిలో వున్న దేవాలయముల సంగ్గతి రామలింగ్గంన్నగారి ప్రభుత్వములో యీ సరకారు నాసరి జ గ్గుబహద్దరు సుబావారు ఫరాంసువారి పరం చేశిరి. గన్కు స్న ౧౧౬౨ (1752 AD) ఫసలీ లగాయతు స్న ౧౧౬౭ (1757 AD) ఫసలీ వర్కు యేడు సంవ్వత్సరములు అధికారము చేశి దేవాలయములు పాడుచేశి వృత్తి క్షేత్రాలు తీశివేసినారు గన్కు తదాది మొదలు కాని ఖిలపడి వుండెను.

స్న ౧౨౦౧ (1791 AD) ఫసలీ పరీధావి నామ సంవత్సరములో దేశ ప్రభువులయిన రాజావాశిరెడ్డి వెంక్కటాద్రి నాయుడు బహదురు మంన్నె సులతాను శ్రీ చంన్న కేశవస్వామి వారికి ఆలయం బాగుచేయించి స్వామివారికి సంప్రోక్షణము చేయించ్చి పూజించడాన్కు వెంక్కటాచార్యులు అనే విఘునునుంణ్ని నణయించ్చినారు. అప్పుడే గ్రామస్థులు శ్రీ సోమేశ్వరస్వామి వారికి ఆలయం జీర్ణోద్ధారం చేయించ్చి శ్రీ స్వామి వారికి పునః ప్రతిష్ఠచేశి పూజించడాన్కు రావిపాటి సుబ్బన్న అనే శివద్విజుని నిర్ణయించినారు గనుక ఉభయ దేవస్థానములకు నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగ గుండులకు రాజా వెంక్కటాద్రినాయుడు బహద్దరు మన్నె సుల్తానుగారు చేసిన వసతి.

కు ౧ శ్రీ చంన్న కేశవస్వామి వారికి
కు ౧ శ్రీ సోమేశ్వరస్వామి వారికి.

---

౨

రెండు కుచ్చళ్లు యినాం యిప్పించినారు గన్కు యీ వరకు సదరహి ప్రకారం జరుగుతూ వుంన్నది.

రిమార్కు గ్రామం గుడి కట్టు కుచ్చళ్లు ౧౮ బారల పగ్గానకు
కు ౧ కి ఇరవయి నాలుగు కుంట్టల ప్రాప్తిని.

౧౨౦ కి మినహాలు
౨ గ్రామకంథం
౨ తోటలు ४ కి
౧౧ గ్రామానకు పశ్చిమం సూరిరెడ్డి వారి వనం తోట ౧ కి
౦౪౭ గ్రామానికి పశ్చిమం మజకూరి మిరాశిదారులైన గుడిపూడి వెంకట్రాయుడి వనం ౧ కి.
౦౹౦ గ్రామానకు పశ్చిమం గుడిపూడి రామరాజు వనం తోట ౧ కి.
౦౦౭ గ్రామాన్కు తూర్పుభాగమంద్దు బండ్డారుపల్లె చిట్టెప్ప వేయించిన వనం తోట ౧ కి
౨౹౦ చరువులు కుంట్టలు ४ కి.
౩ గ్రామాన్కు దక్షిణం బండ్డారుపల్లి చిట్టెప్ప వేయించిన చెరువు ౧ కి.
౩ గ్రామాన్కు వుత్తరం కరారు రమణప్ప వేయించ్చిన చరువుతోట.
౧ గ్రామాన్కు తూర్పు భాగమంద్దు సూరిరెడ్డి వేయించ్చిన కుంట్ట వ ౧ కి.
౦౹౦ గ్రామాన్కు పశ్చిమం మజకూరి మిరాశీదారుడయిన గుడిపూడి రామరాజు వేయించిన కుంట్ట ౧ కి.
౨ డొంక్కలు.
४ చవుళ్లు, వాగులు
౬౪౦ యినాములు.
౨ శ్రీ స్వామి వారికాను చదరున వ్రాసిన ప్రకారం.
౦౪౦ శ్రీ సోమేశ్వరస్వామి స్థానాచార్యులయిన ముదిగొండ్డు బుచ్చిబోపయ్య అయ్యవార్ల గారికి.
౧ గ్రామ పౌరోహితులు బూసపాటి అయ్యంన్న గారికి.
౦౪౧ చింత్తలపాటి అయ్యంన్న గారికి.
౦౹౦ చే బియ్యం బుచ్చంన్నగారికి.
౦౹౦ దెంద్దుకూరి బుచ్చయ్యగారికి.
౦౹౦ బిదురు వెంక్కటేశంగారికి.
౦౪౦ భువనగిరి వెంక్కట సోమయాజులు గారికి.
౦౹౦ చట్టి వెంక్కట్రాజుకు.
౧ మజకూరి కాపు వేయించిన చెరువు

---

యినాం బండ్డారుపల్లె చిట్టెప్పకు వెరశి
వెరశి ౨౩౺౦ గ్కా తతింమ్మా సావరం సమేతు ౯౬౹౦
శ్రీముఖ నామ సంవ్వత్సర జ్యేష్ఠ శు ౧౨
గురువారం ది ౧౧ జూను ఆన ౧౮౧౩ (1813 AD) సంవ్వత్సరం.

# 15. చంద్ధవోలు

కయిఫియ్యతు మౌజే చంద్ధవోలు సర్కారు నిజాం పట్నం.

పూర్వం కృతయుగ మంద్దు సంవ్వాద పురమనింన్నీ త్రేతా యుగమందు సనక సనందన సనత్కుమార పురమనింన్నీ ద్వాపర యుగమందు ధనదు ప్రవాలు అనింన్నీ కలియుగమందు చంద్ధవోలు అనింన్నీ నాల్గు యుగములలో నాల్గు నామములు కలిగి వున్నది.

యీ పట్నానకు సదరహీనామము వచ్చిన హేతువు యేమంట్టే కృతయుగ మందునను బ్రంహ్మదేముడు సకల చరాచర జంత్తు జాల నిర్మాణకర్త అనింన్నీ ప్రథమ పురుషత్వంతన యంద్దే కాని యితరుల యందు లేదనింన్నీ ధిక్కరించ్చి గర్వోక్తిగా పల్కి నందున విష్ణుమూర్తి యీ వాక్యములు విని నీ యందు జగత్స్తితి విశేషము లేదు గదా. యిలాంట్టి గర్వోక్తులు ఎందుకు పల్కుతావు అని చెప్పగా అంన్యోన్యాధిక్యతకై చాలా సంవ్వాదంజర్గుతూ వున్నత్తల్లో వారివారి అపున్నత్యముల తెలియబడె కొరకు పరమేశ్వరుడు ఆద్యంత్తర పా...ద్భ....ల్లోస్వరూపుడైనను జడి నంన్ను హరి హిరంణ్యగర్భులు యీ జగదీశ్వరుని ఆద్యంత్తము ల చూచిన వారు అధికులని తమలో తమకు శపథం చేసుకొని విధించ్చి హంస స్వరూపుడై దూర్ధ్వావ లోచన చేశి వస్తానని చెప్పెను. విష్ణుమూర్తి వరాహస్వరూపుడై పాదములు చూచివత్తునని భూమి యందు ప్రవేశించ్చి వెళ్లతూ వుండ్డెను. అంత్తట ఊర్ధ్వగతుడై హంస స్వరూపుడై వెళ్లుతూ వున్న బ్రంహ్మ అత్యంత్త దూరం వెళ్ళె పరమేశ్వరుని యొక్క శిరస్సు కానలేక బహు అలయికను పొంద్ది ప్రతిజ్ఞా భగం వస్తుంది అని తిర్గి వెళ్లూతూ వున్నంత్తలో పరమేశ్వరుని యొక్క జటాజూటము నందు పూజింప్పబడ్డగెదంగ్గి పుష్పముంన్ను క్షీ రా భి షే కా ర్థ ము వెళ్లిన కామధేనువు వస్తున్నా మంన్నందున్న దృశ్యమాయ గనుక మీరలు యిక్కడ నుంచ్చి వస్తున్నారు అనే బ్రంహ్మ దేముడు అడిగినంత్తలో సదాశిముని మూర్ధ స్థానము నుంచ్చి వస్తున్నాము అని చెపితె యిక్కడికి ఆ జగదీశ్వరుడి యొక్క శిరస్సు యంత్త దూరం వున్నది చెప్పుమంన్నంత్తల్లో యింత్త దూరమని వచింప్ప డాన్కి మాకు అలవోరు అనేక యుగముల నుంచ్చి వస్తూ వున్నాము. అని చెప్పిన మీదట బ్రంహ్మ చాలా విచారమగ్నుడై తను పూనిన ప్రతిజ్ఞచెత యికను వెళ్ళటానకు సక్తత లేకుండ్డా వున్నది. నేను శిరస్సు చూచి వచ్చినట్టుగా మీరు యిద్దరుంన్ను విష్ణు దగ్గర సాక్షి పల్కుమని చాలా ప్రార్థించ్చి చెప్పేవర్కు అలాగున పలకడానకు సమాధానులై అక్కడ నుంచ్చి ముగ్గురున్ను ఆనంద్దోత్త రంగ్గులై తిర్గి పూర్వ స్థానమునకు వచ్చినారు శివసానదర్శనార్థమై పాతాళమునకు వెళ్లిన విష్ణు ఆ చిదలావుని యొక్క ఆ పాద పద్మములు కనలేక తిర్గి పూర్వస్థానానికి వచ్చి సంత్తోష యుక్తుడై యుంన్న బ్రంహ్మను చూచి నీవు శిరస్సు చూచి వచ్చినావా అని అడిగితె నేను శిరస్సు చూచి శివ నిర్మాల్ల్యముల్ను గెదంగ్గి పుష్పముంన్ను పంచ్చామృతాభిషేకార్థం వెళ్లిన కామధేనువను

సాక్షిగా తీస్కుని వచ్చినాను అని చెప్పే వర్కు విష్ణు తెల్సుకున్నంతలో ఆ గెదంగ్గి పుష్పము బ్రంహ్మ ప్రతిజ్ఞా ప్రకారం చూచే వచ్చినాడు అని చెప్పెను. కామధేనువ అసత్యానిధి వోధి సంశయిస్తూ ముఖంతో చూచి వచ్చినాడని చెప్పెను. నీవు పాతాళానికి వెళ్లితివి గదా పాదములు చూచి వచ్చినావా అని బ్రంహ్మ విష్ణువు తోటి అడిగితె యీ అఖండ స్వరూపుని యొక్క ఆద్యంతములు విమర్శ చెయ్యడాన్కు శక్య మయనెను. అనేక దూరం వెల్లి శివచరణ సరశిరంహములు దర్శనం చేయలేకను తిరస్కారంతోన్నే వచ్చినానని చెప్పెవర్కు విరియించ్చి మహా సంతోషయుక్తుడై యుండ్డె వరకు సదాశివుడు ఆ మహలింగ్గ మధ్యమంద్దు చంద్రశేఖర రూపముగా ప్రత్యక్ష్యమయి బ్రంహ్మను చూచి నీవు అప్రమాణ వాక్యములు పలికితివి గనుక లోకమందు జనులచేత అచార్చను ధూపార్హత లేక వుందువు అనింన్ని గెదంగ్గి పుష్పమును తమకం పూజార్హత కాకపో ననింన్ని శలవు యిచ్చి కామధేనువ ముఖంతో అసత్యం పలికి పుచ్ఛంత్తో బ్రంహ్మ చూడులేదని మనోయుక్తము చెప్పినది గన్కు ముఖం వుదయము నాడు చూచిన మహాపాతకులు అవుదురు అనింన్ని పుచ్ఛం చూచిన వారు అన్కే గంగ్గా స్నానములు పేర్న ఫలమున పొందుదు రనింన్ని పలికి బ్రంహ్మను చూచి యీలా గంట్టి అంన్యత సంవ్వాదములు యన్నటికి చేయవద్దని అజ్ఞ యిచ్చినారు గన్కు ఆ యఖండ్డితతో బొమ్మ యాకారమున లింగ్గమూర్తిని అనేక సంస్తుతులలో నర్చించి లింగోద్భవుడని పేరు బెట్టి ప్రతిష్ఠ చేశి హరి పాదరణ్య గర్భ వరాహ హంస స్వరూపులై ఆ లింగ్గ మూర్తి యందు యావహించ్చినారు యిదియంత్తనూ జరిగిన విచారం చేతను సంహ్వాద పురమయ్నిది.

త్రేతా యుగమందు బ్రంహ్మమాన సకృతులైన సనక సనందన సనత్కు మారుల యీ శిద్ధాశ్రమానకు వచ్చి లింగోద్భవుని గురించ్చి తపస్సు చేశి తత్ప్రసాదం చాతను కామిత ఫలప్రదులై అనేక బ్రంహ్మరుషి గణ సమేతంగా యిందు నివాసం చేశినందున సనక సనందన సనత్కుమార పురం అనిపించ్చు కుంన్నది.

ద్వాపర యుగమందు చంద్రవంశీకు లయ్ని రాజులు దుష్యంత్త శంత్తనాదులు దివ్య స్థలానికి వచ్చి యింమ్మహా దేవుని గురించ్చి వుపాస్తి చేశి మనోభిష్టములు వడశిన తర్వాత పాండవులు యీ దివ్య లింగ్గమును శేవించ్చి సకలోత్సములు చేయించ్చి ఆజ్ఞకాములై యీ పట్నం బస్తి చేశి లింగోద్భవునికి తూర్పు పార్శ్వ మందు కుడి యడమలు గోధర్మాజలంన్ను ఆ జలనిను లైన రెండు శేష లింగ్గములను ప్రతిష్ఠ చేశి ధర్మజు ప్రతిష్ఠ పొంద్దిననింన్ని ఆ జన ప్రతిష్ఠ పాండ్డేశ్వరుడనింన్ని నామములు యేపర్చ రచి యీ పట్నాన్కి ధనకనక వస్తువాహన సమృద్ధిగా చేశిరి గనుక ధనదు ప్రోలు అని నామం వహించినది.

కలియుగమందు యీ పట్నానకు చంద్దవోలు అనే నామం చాతను ప్రసిద్ధి అయి యుధిష్టర విక్రమార్క శకములు అతిక్రమించ్చి శాలివాహనం ప్రవేశించిన తర్వాత జర్గినక్రమం. చోళ దేశాధిపతి యైన అరుణాల చోళ మహారాజు యితని కొమారుడైన ధవళాంగ ముదిగొండ్డచోళుడు అతని కొమారుడు వీర విక్రమ చోళుడు ప్రభుత్వం చేశ్నె తర్వాత యితనికి యీశ్వరాంశ సంభూతు

లైన కరికాల చోళ మహారాజు జన్మించ్చి ముక్కంటి మొదలయిన్న రాజులను జయించ్చి కావేరికి ఆనకట్ట కట్టించ్చి దివ్య ప్రభావ సంపంన్నుడై ప్రభుత్వం చేశి చనిన పిమ్మట అతని కొమారుడైన కులోత్తుంగ్గ చోళ మహారాజు ప్రభుత్వానకు వచ్చి పరాక్రమం చాత సమస్త దేశాధిపతులను స్వవశీ కృతం చేసుకొని చోళ మండలానికి రాజధాని యైన విక్రమాపుర శింహ్వాసనంబ్బున ఆశీనుడై రాజ్యంబ్బు శేయు సమయంబ్బు నంద్దు అష్టాంగ యోగ ప్రభావ సంపన్నుడైన ఒక యతీశ్వరుడు గంగ్గా యాత్ర వెళ్ళె వాణికూర్కా ఘట్టమంద్దు స్నానం చేశి అక్కడ వక రాతి బండ్డ వుండ్డంగా దాని యందు శాసనాక్షరములు వుండ్డుట చూచి శ్రీ కాణ్వయం విచారించ్చే వర్కు గంగ్గా దక్షిణ తీరమంద్దు కొండ్డ వీటి శీమలో చేరిన వేమూరు అనే గ్రామానకు నైరుతి భాగమందు భైరవ పరిపాలిత యై యుంన్న ధనం వున్నట్టుగా తెలిశె గన్కు అక్కడ నుంచ్చి ఆ గ్రామానకు వచ్చి శాసన ప్రకారంగా విమర్శించగా అనేక ధనం వున్నట్టున్ను భైరవుడు నిత్యం కాశికి గంగా స్నానానికి వెళ్ళి యేడు ఘడియల్కు తిరిగి వచ్చి ఆ ధన ప్రదేశమందు వుంటూ వుండ్డే సంగ్గతిన్ని తన ప్రభావం వల్ల తెల్సుకుని అక్కడ నుంచ్చి శేతు యాత్ర వెళ్ళి శేతు స్నానమున్ను రామేశ్వర దర్శనమున్ను చేశి అక్కడనుంచ్చి చోళ దేశానికి వచ్చి రాజు దర్శనంచేశే వర్కు రాజు చాలా సన్మానించ్చి పూజించ్చే వర్కు సంత్తోషించ్చి యితనికి యక్కువ అయ్ని యుపకారం చేయవలెనని రాజు తోటి ధన వృత్తాంత్తం చెప్పి యేడు ఘడియలలోగా ధనం స్వవశీ కృతంగ్గా చేసుకొని కాల భైరవుడు రాకమునుపే ఆ గ్రామం పొలిమేర దాటి రావలెనని శృతపరచే వరకు రాజు సంత్తోషించ్చి అనేగ యేనుగులు ఒంటెలు బండ్లు మొదలయిన్నవి తీస్కుని యతీశ్వర సహితంగ్గా వేమూరు ప్రవేశించ్చి భైరవుడు కాశి వెళ్ళిన కాలం కనిపెట్టి ధనం తీశి యేనుగలు మొదలయ్ని వాటి మీదను పట్టించ్చి బండ్లు తెప్పించే వర్కు యేడు ఘడియల్కు మించ్చి నంద్ను భైరవుడు వచ్చి ఆవహించ్చి బండ్లు తర్ల చెయ్యక పాయె గన్కు యతీశ్వరునికి తెలిశి భైరవ ప్రార్ధన చేస్తె అన్కె కాలములనుంచ్చి నాచాత పరిపాలితమై యుంన్న ధనం మీకు రానివ్వ ననింన్ని తధేమీరు యీ ద్రవ్యాపేక్ష చాతయింత్త అధేక్యమయ్ని శ్రమపడ్డారు గనుక యీ ద్రవ్యం యిక్కడనుంచ్చి తీసుకుని పోవలెనని వుండ్డెనో మీయిద్దరిలో వొకరు బళిగా అయితే ధనం పోనిస్తాను అని చెప్పె గన్కు రాజు తాను బలిఅవుతాను అని నిశ్చయించ్చేవర్కు ఆ యతీశ్వరుడు రాజుతోటి నీవు అఖండ్డ భూమండ్డలాధిపతివి నీవల్ల నుంచ్చి అనేక ధర్మాభివృద్ధి కాగలదని నేను యతీశ్వరుణింన్ని నిస్సంగ్గుండ్నంనీ గనుక నేను బలి అవుతాను మీరు యీ పదార్ధము నిరాటంఖ్యముగా గ్రహించ్చి నిత్యము శివలింగ్గ ప్రతిష్ఠ విధిగా చేస్తూ ధర్మాభివృద్ధి చేయుమని శలవుయిచ్చి ముంద్దుగా వస్తూవుంన్న బండ్డికి సన్ముఖంగ్గా పడుకుండ్డి భైరవార్పణం అని వుంన్నంత్తల్లో బండ్లుపయిగా తోలిరిగన్కు ఆ యతీశ్వరుడు మృతిచెందెను. తదనంత్తరం బండ్లు వగయిరాలు తోలించ్చుకుని ఆ వేమూరికి నైరుతి భాగమందు రెండు కోసుల దూరానవుంన్న పెరవలి అనే గ్రామంలోకి వచ్చె వర్కు యతీశ్వరసంమ్మంధమయ్ని బ్రంహ్మ హత్య రాజుకు సంభవించ్చి నంద్ను యతి వాక్య పద్ధతిని ఆ గ్రామంలో ఆలయం కట్టించ్చి మల్లిఖార్జున లింగ్గమున్ను ఒకటి మాధవరాయుడు అనే విష్ణు మూర్తిని ప్రతిష్ఠచేశి

అక్కడనుంచ్చి నిడుబ్రోలు అనే గ్రామం వచ్చి అక్కడ శివాలయం ప్రతిష్ఠ చేశి తదనంత్తరం చందవోలు వచ్చినారు యీ స్తలములో చతుర్యోగములా వుచింప్పపడ్డ లింగోద్భవస్వామి వారి యొక్క ఆలయములు శిధిలీకృతములై అర్చనాది కృతములు జరుగకవుండి వుంన్నందున యిది గొప్పగా జర్గవలశ్ని స్తలం అని తోచి కైలాస ప్రస్థారముగా ఆలయములు నిర్మాణం చేయించ్చ వలెనని విచారించ్చి సద్విధాన ప్రకరణములు తెలియగలందుల్కు ఆగమజ్ఞులవల్లను శిల్పికారుల వల్లను విచారించ్చే వర్కు మనస్సు సమాధానంగ్గా చెప్పలేకపోయినారు. గన్కు తను సంక్కల్పం అవునని బహువిచార గ్రస్తతగా వుండ్డి వుంన్నంత్తల్లో ఆరాత్త్రి లింగ్గోద్భవ స్వామివారు ఆరాజు మానసం చొప్పున సంక్కల్ప శిద్ధిచేయ వలశ్నివాడై స్వప్నరూపముగా దృశ్యమయి యీ కైలాస ప్రస్థావ నిర్ణయమునకు లింగ్గానుచితదానకు నాయంద్దు స్కల (సకల) ధానా గరిష్ఠుడయి తన యొక్క హృత్పద్మమె కైలాస ప్రస్థావ నిర్ణయనుగా భావించ్చి తన్మద నివర్తనగు వంన్ను సంవ్విధాన అగమోక్త ప్రకారంగ్గా మానసే కంచేత పూజిస్తూ వున్న పూసులనయనారు అనే భక్తాగ్రంణ్యుడు యీ పట్నమంద్దే నివాసంచేశి పూసలు అంమ్ముకుంట్టు వుంన్నాడు. అతని దగ్గరకు వెళ్లితె కైలాసప్రస్థార విధానం యావత్తూ చెప్పగలడు అని తన భక్తుని మహిమ విస్తరింప్ప చెయ్యుమనేని ఎతద్విధంగ్గా వాక్యములు ప్రసాదించ్చి అంత్తర్ధానుడయినంద్ను రాజు మేలుకొచ్చి అత్యాశ్చర్యమనుస్కుడై వుదయమందు లేచి ఆనయనారు వుంన్న స్తలం విమర్శించ్చుకుని స్వప్న వృత్తాంత్తమాత్యంతముంన్ను వివరించ్చి నంత్తలో సంతోషించ్చి మరునాడు వుదయాన తన శివపూజ వేశకురంమ్మని చెప్పినంద్ను తత్ప్రకారంగ్గా మరునాడు రాజు వచ్చినంత్తల్లో ఆ భక్తుడు తన నిత్య నియమం యావత్తు జర్పుకుని తదనంత్తరం రాజును యదటికి పిలిచి తదేక నిష్ఠాగరిష్ఠతచేత తన యొక్క వుదరం ప్రక్కలు కావించ్చేవర్కు ఆ వుదర మధ్యమంద్దు కైలాస ప్రస్థారవిధానం యావత్తు కనిపించ్చె గనుక రాజు ఆత్యాశ్చర్యపరుడై ఆ భక్తుని మహిమలు వర్ణిస్తూ తత్ప్రకారం పఠమందు లిఖించ్చిన తదనంత్తరం ఆ భక్తుడు పూర్వపు విధానంగా మెచ్చె గన్కురాజు చాలా స్తోత్త్రం చేశి తాను లిఖించిన పటం శిల్పికారుడ్కి అగపడ్చి ఆ చొప్పున స్తల నిర్మాణముల చేయించ్చడాన్కు ఆరంభించ్చి శాలివాహనం ౧౦౪౨ శకమంద్దు (1120 AD) మధ్య గర్భగుడి లింగోద్భవ మూర్త్తిని ప్రతిష్ఠ చేశి చుట్టూ ఆవరణములు గాకట్టించ్చి లోపలినె పదహారు లింగ్గాలను ప్రతిష్ఠచేశి లింగ్గాల్కు అన్నింటికి అభిషేకం చేశ్ని వుదకం వక్క పానువట్టం సోమసూత్రం నుంచ్చి ప్రవహించ్చె లాగ్ను నిర్మాణం చేయించ్చినారు. యీ స్తలమందు గర్భగుడి అంత్తరానక ముఖమంట్టప ప్రముఖ మంట్టప గాలిగోపుర ప్రాకారములు కట్టించ్చి చుట్టూ వుపజగతి మహాజగతి మొదలయ్నువి కనక సుందర మీమాంస శాస్త్రోక్త ప్రకారంగ్గా కట్టించిరి గనుక యీ ప్రకారముగా తయారు చేయించ్చె వర్కు వక సంవత్సం అయ్నుది గన్కు రాజుకు బ్రంహ్మంత్తను గురించ్చి నిత్యం వక లింగ్గమును ప్రతిష్ఠ చేయవలశ్ని నియమం గన్కు మున్నూట అరవయి దినములు కొద్ధి ఆలయములుగా కట్టించ్చె మజుకూరిలోనే మున్నూట అరవయి లింగ్గాలను ప్రతిష్ఠ చేయించ్చినారు. యీ ప్రకారముగా కట్టించ్చే ఆలయముల్కు రాజు చేశే నిమిత్తం పది అయిదు వేల బండ్లు వుంచ్చి రాళ్ల తెప్పిస్తూ వుండ్డగా బండ్లు పట్నం దరికి వచ్చి అక్కడ నుంచ్చి కదలక పొయ గనుక యే విధం వల్లను బండ్లు

సాగించ్చే ఆలోచన తోచక రాజు చింత్ర క్రాంతుడై వుండగా ఆ రాత్రి స్వప్నమందు శక్తి స్వరూపముగా వచ్చి నేను యీ పట్నానికి చతుర్యుగములను కనిపెట్టి వున్న గ్రామ శక్తిని నీవు తెప్పించ్చె బండ్లకు నేనే ఆటంక్కము చేశినాను. నీవు తెప్పించే బండ్లకు బండికి వకరాయి చొప్పన అక్కడ వేయించ్చి తనకు గుడి కట్టించ్చి ప్రతిష్ఠ చేసి వుత్సవములు జరిగించ్చుమనిన్ని అక్కడ తవ్వించ్చితే తన స్వరూపములో విగ్రహం వున్నదని చెప్పె గనుక తదనంత్రరం రాజు మహా సంతోష యుక్తుడై ఆ ప్రకారంగ్గా బండికి వకరాయి చొప్పున వేయించ్చి ఆలయం కట్టించ్చి ఆ స్తలమందు తవ్వించ్చితె శిలావిగ్రహం అగపడ్డది. గన్క ఆ విగ్రహం గళ్లో ప్రతిష్ఠ చేశి సకలోత్సవములు జర్గించ్చి బండ్లంమ్మ అని ఆ శక్తికి పేరు బెట్టినారు విగ్రహం నిమిత్త జలధిమట్టు కంత వ్యాసంద్ధు మహా యోగ్యము లయ్ని వుధకం అపరిమితంగ్గా వున్నది గన్క అది భావి కట్టించి ఆ భావికి బండ్లంమ్మ భావి అంట్టూ వున్నారు. లింగ్గోద్భవుణ్ని ప్రతిష్ఠ చేశ్ని పెద్ద దేవాలయం తయారు అయ్ని తదనంత్రరం దక్షిణ భాగానకు వరిగినది గనుక కాశీబత్తులు అందరూ విచారించ్చి నాగులు అనేవాడు విచారించ్చి వుత్తరపు. పార్శ్వ మందు జలధి మట్టుకు చరువుగా తవ్వించినాడు గన్క ఆలయం ఎగ్గు తీరి తిన్నగా నిలచివున్నది. తదనంత్రరం ఆ చర్వున విస్తారపు నీరు నిల్చి పంట్ట చర్వు యేర్పడి నాగులు అనేవాడు తీయించినంద్ను నాగుల చర్వు అనే పేరు గల్గి యీ యేటికిన్ని పంట్ట చరువయి వున్నంది.

తర్వాత శాలివాహనం ౧౦౬౩ అగు నేటి (1141 AD) వుత్తరాయణ సంక్రాంత్తి మహ పుణ్యకాలమంద్ధు శ్రీ మన్మహా మండ్డలేశ్వర కొండ్డ పడమటి బుద్ధరాజులుంగారు శీధనదు పోలీ శ్రీపతిస్వర మహాదేవునకు నిత్య నైవేద్యములకు ఖండ్డెడు పుట్ల భూమిన్ని అఖండవర్తి దీపానకు ౨౫ గొరియలు బొంమ్మన బోయ్న కొడుకు సూరెన బోయన కొంమ్మన బోయ్న కొడుకు భీమన బోయుడు వీరి పరంగ్గా వుంచ్చి ఆ చంద్రార్కముగా నిత్యం మానెడు నెయ్యి సమర్పించ్చే లాగ్ను నిర్నయం చేశి సమర్పణ చేశి శిలాశాసనములు సంస్థాపించ్చినారు.

తదనంత్రరం తూర్పు దేశముల నుంచ్చి యీశ్వర వరప్రసాద జనితులయ్నిఘవంట్టి అఖండిత వీర శైవాచార వ్రతులయ్నిఘ వంట్టిన్ని వాససకలోద్భవుడైన శ్రీ మల్లికార్జున పండ్డితారాధ్యుల వారు శ్రీ శైల ప్రదక్షిణోత్సకుడై యీ మార్గాన చంద్ధవోలు వచ్చి శ్రీ పాండిశ్వర స్వామి వారి యొక్క ముఖ మంటపంలో వుండి వున్నంద్ను శ్రీ మన్మహా మండ్డలేశ్వర కొండ్డ పడమటి బుద్ధరాజులుంగారి గుర్వు బౌద్ధ మతానుసరణ శాస్త్ర ప్రవీణుడై బుద్ధాం అనే గ్రామంలో నివాసం చేస్కుని యిక్కడ వుండ్డి వున్నాడు గన్క మల్లికార్జున పండ్డితారాధ్యు వారి యొక్క బిరుదులు మొదలయ్ని పరిధవం చూచినంత ద్వేషం చాతను విరోధించ్చి పరాజయ పరచవలెనని ప్రసంగములు చేశ్నిందున యీశ్వరాంశ సంభూతుడు గనుక వారు యిచ్చిన ప్రశ్నలు పూర్వపక్షం చేశి జైన బౌద్ధ చార్వాక మతములు ఖండన చేసి పరాజయమును పొంద్దింప్ప చేశిరి తదనంత్రరం బౌద్ధులు మతగురువు పరాజయం విచారించ్చి పండితారాధ్యుల వారి శివపూజా నిష్ఠా గరిష్ఠతను చూచి తన్నిప్పుకు విఘ్నము చేయదలచి పండితారాధ్యుల వారు

శివలింగ్గార్చన కాలమంద్దు నిత్యవ్రతంగా సమర్పించ్చే నక్షత్ర హారతి బెజ్జుడనే బౌద్ధుడు యామరించ్చి చోరత్వం చేతను తీసుకొని పోతూ వుండగా పండితారాధ్యుల వారి శిష్యుల్కు తెలిసి చందవోలుకు పశ్చిమ మార్గంగ్గా వెళ్ళుతూ వున్న బెజ్జుంణ్ని కనుక్కొని అత్యంత్త కోపం చేసి గురు ద్రవ్యం హరించ్చినందున వాణ్ని వధచేసి ఆ నక్షత్ర హారతి తీస్కొని వచ్చి గురువుకు తెలియకుండా శివపూజా ద్రవ్యములో వుంచ్చినాడు. అటు పిమ్మట బౌద్ధులు కొందరు పండ్డితారాధ్యుల దగ్గరకు వెళ్ళి అక్రమంగా జీవహింస చేశ్ని వారికి శాస్త్రోక్త ప్రకారంగ్గా చేయ తగ్గ ప్రాయశ్చితముకు విధియేమో మా గురువు మింమ్ముల అడిగి రంమ్మంన్నాడని చెప్పెనంత్తల్లో యీ గంట్టి పని చేయించిన వారికి కంన్నులు తోడించ్చడం విధి యని చెప్పె గనుక బౌద్ధులు యీ అక్రమం మీవల్లనే జర్గినది అని తెలియచేసిరి గనుక పండ్డితారాధ్యులవారు దివ్య జ్ఞానంవల్ల విచారించ్చి యింద్కు ప్రతిహతం విచారిస్తిమా అసత్యం పల్కినవారు మవుతాము యిది బౌద్ధవులు చేశ్ని కృత్యముగదా అనీ తెలిశి స్నానసంధ్యాధ్యనుష్టానముతోను సరణశాస్త్రోక్త శివపూజా క్రియలు జర్పుకుని లింగ్గోద్భవ స్వామి వారి యదుట కూచుండి సంధ్యాశివుని యంద్దే భక్తి వుంచ్చి యీశ్వరుడికి తన నేత్రములు అర్పించ్చే కొరకు స్వయంకృతముగానే తమ యొక్క నేత్రములు తీశి లింగ్గోద్భవుని ముంద్దర పెట్టిన తర్వాత అతని భక్తి విశేషంవల్ల ఆ భక్తునికి తిర్గికంన్నులు ప్రసాధిస్తూ వచ్చి నంత్తల్లో తన ప్రభావం ప్రకటన చేసే కొరకు తిరిగి కంన్నులు తోడుతూ వచ్చినారు. యీ ప్రకారంగా ముప్పై ఐదు పరియంత్తరం కంన్నులు తోడి అంత్తట పండితారాధ్యులవారు బౌద్ధులు యీ ప్రకారంగా విష పరీక్ష చేశ్నిందున్న కోపం వచ్చి యంత్తట నుంచ్చి యీ చందవోలులో లింగధారులైనవారు శివపూజ చయ్యుడాన్కు అర్హత లేక పోననింన్ని యీ బౌద్ధుల్కు యీ స్తలంలో జయం లేకపోదురనింన్ని శాపం యిచ్చి అక్కడి నుంచ్చి లేచి ఆ గ్రామానకు దక్షిణ భాగమంద్దు వున్నఘ వంట్టి మహ ప్రభావం గల గోకన్నేశ్వరం వెళ్ళి శివసాన్నిధ్యమందు వున్న సమయమున గోకన్నేశ్వర స్వామి వారు పండితారాధ్యుల వారి యందు కరుణించ్చి నిలువు కంన్నులుగా దయ చేసినారు అక్కడి నుంచ్చి శ్రీశైల ప్రదక్షిణ నిమిత్యార్థము వెళ్ళినారు. యీ హెతువునుంచ్చి వచ్చిన శాపంవల్లను బౌద్ధులు దినేదినే అపజయులై ఖిలమయిపోయిరి.

తదనంత్తరం శ్రీ కుమార కాకతియ్య ప్రతాపరుద్ర దేవ మహారాజులుంగారు పృధివి పాలనం చేస్తూ ధనదు ప్రోలి పండిశ్వర మహదేవరకు శాలివాహనం ౧౨౧౫ (1293 AD) శక మందునను ఖ ౧ పుట్టెడు క్షేత్రము సమర్పించ్చి శ్రీ పాండేశ్వర మహదేవరకు పది దీపాలకుంన్ను పంచ్చ పర్వాల అధిక పడి ప్రయాలకుంన్ను శ్రీ దనధువోలు అంగడిని అంమ్మిన భండానికి నెలకు మాడకు రెండు వీసాలు లెఖను ఆయముగానను ఆ చంద్రార్కముగా సమర్పించ్చి శిలా శాసనం సంస్థాపించ్చినారు.

అటు పిమ్మట రెడ్లు ప్రభుత్వ సమయంలో అన వేమారెడ్డిగారు అధికారంగా వుండ్డే సమయ మందు తంమ్ముడయ్ని వీరభద్ర వేమారెడ్డిగారి రాజమహెంద్రంలో నివాసంగా వుండి పుంణ్య

స్తలములు పరిపాలనచేస్తూ యీ చందవోలుకు వచ్చి శ్రీ లింగ్గోద్భవ స్వామి శ్రీ పాండేశ్వర స్వామి వారి దర్శనం చేసి యీ స్తల ప్రభావం యావత్తూ చిత్తగించ్చి యిక్కడ కొంన్ని దినములు నివాసం చేయడానకు వుద్దేశించ్చి దేవాలయాల్కు దక్షిణ భాగమందునను కోట బెట్టించ్చవలెనని శాలివాహనం ౧౨౮౦ శక (1358 AD) మంద్ధు ఆరంభం చేయించ్చి కోట బెట్టించ్చి అందులో రాజమహళ్ళు కట్టించ్చి యీ మధ్య దేశం పాలనచేస్తూ స్వామి వార్లకు నిత్యోత్సవము, పక్షోత్సవ, మాసోత్సవ ములు మొదలయ్ని మహోత్సవములు జర్గిస్తూ అనేక ఆభరణములు సమర్పించ్చి కంచ్చు మద్దెళ్ళు, కంచ్చుదివిటీలు, ఆభరణములు సమర్పణ చేశి మహోత్సములు జర్గించ్చినారు.

తదనంత్తరం శాలివాహన ౧౩౦౦ (1378 AD) శకం మొదల్కుని శా. ౧౪౫౬ శకం (1534 AD) వరకు వడ్డెరెడ్డి కర్న్నాటక ప్రభుత్వములు జరిగిన మీదట మొగలాయి ప్రభుత్వము వచ్చిన తర్వాతను మల్కియిభరాహిం సుల్తానబ్దుల్లా తానీషా అలంగ్గీరు వారి ప్రభుత్వాలు జరిగిన మీదట నవాబు ముబారజు ఖాను సుభేదక్కన్ గారు యి నిజాం పట్నం సర్కారుకు మొహతశి అయ్ని శేఖు హబిబుల్లాకు కు ఒ అరు కుచ్చళ్ళు పొలము ఆ తర్వాత వారి తాల్కు ఆమీళ్ళు బందరు నిజాం పట్నం సర్కారులకు ప్రభుత్వం చేశినారు.

వీరి తర్వాత సయ్యిదు కుతుబీ ఆలంగారు సుబాకు ప్రభుత్వానకు వచ్చినారు గన్కు యీ చందవోలు నిజాంపట్నం సర్కారుకు చేరినది గనుక బందరు నిజాంపట్నం సర్కార్లకు వారి ఆమీళ్ళ పరంగా మామ్లియ్యతు జరిగినది. తదనంత్తరం నిజాముల్ ముల్కువారు సుబాకు అధ్యక్షు లయినారు గనుక వారి తరపున వ్యవహరస్తులు అబ్దుల్లా ఖాను అలీఖాలీ ఖాను రుస్తుంజంగ్గు మృషల్ ఖాలిబా(ఖాను) సరఫరాజి ఖా(ను) కలందర్ ఖా (ను) యీ అర్గురు బందరు నిజాంపట్నం సర్కార్లకు అధ్యక్షులయి వీరి పరంగ్గా మామ్లియ్యతు జర్గినది. నిజాముల్ ముల్కు బహద్దు సుబాగారి పెద్ద కుమారుడైన నాసరు జంగ్గు బహదుగారు సుబా ప్రభుత్వానికి వచ్చి యీ సర్కారుల్ ఫరాంసు వారికి యిచ్చిరి గన్కు సన్న ౧౧౬౦ (1750 A-D) ఫసలీ లో ఫరాంసువారు యీ తాలూకాలు ఆక్రమించుకుని బందరు డివిజను పెద్దల శేరు మువ్వే బిన్నల శేరు అనే.... దొరలు గారందరికి వచ్చిరి గన్కు వీరి అధికారం జర్గిన తదనంత్తరం ముశ్శే మురశేను అనే ధొరను యిక్కడ వుంచ్చిరి గన్కు బందరులో గోరందరి చేస్తూ వుండ్డే దినములలో సదరహీ మజుకూరులో వున్న దేముడు గుళ్ళు అంత్తరువు పడి పూజా నమస్కారము జర్గుకుండ్డా వున్నందున్న యీ దేవ స్తలాల్కు స్తానాచార్ల అయ్ని పిసపాటి వీరంన్న అయ్యవార్ల గారు గ్రామంలోకి వచ్చి యిలాగంటి మహ స్తలములు అంత్తరువు పడి వుండడం యుక్తముగా వుండదని ఆలయములు బాగు చేయించ్చి లింగోద్భ స్వామి వార్కి పునః ప్రతిష్ఠ చేయించ్చి నిత్యం వుత్సవములు జరిగిస్తూ యింకా అధికమయ్ని వుత్సవములు జర్గించవలెనని విచారించి ద్రవ్య సానుకూలము తగలక పులిచేరు పెద్దకు బాశి అయివున్న ఆనంద రంగ్గ పిళ్ళగారి దగ్గరకు వెళ్ళి అక్కడ వున్న వారి వల్ల ద్రవ్య సానుకూలము చేసుకుంటే సదరహి వీరంన్న అయ్యవారు పులిచేరులో వుండ్డగా ఫరాంసు వారి గురువయ్ని సత్యానందస్వామి వారనే పాదరి తన మతస్తులయ్ని శిష్యులను కొందరిని తీస్కుని

వచ్చి యీ చందవోలులో కాపురం వుంచ్చి తానుంన్ను యిక్కడనే నివాసం చేశి శిష్యుల్ను జీవనం జరుగ గలందుల్కు మజుకూరిలో వ్యవసాయం చేయించ్చి అందువల్ల వచ్చిన ఘ్రశాయి మత స్తులకు యిస్తున్నూ స్న ౧౧౬౫ ఫసలీలో (1755 AD) యిక్కడ వుండి దేవాలయములు దగ్గిర జర్గుతూ వుండే అన్య మత ప్రబలోత్సవములు చూచి మత ద్వేషం చేతను సహించ్చక బందరు వెళ్ళి గోరందరీ చేస్తూ వుంన్న ముశ్శే మురశేను ధోరగారితో మీరు బందరు కోటకు రాయి చేయుంచ వలెనని విచారిస్తూ వంన్నారు. గదా చంద్దవోలులో వుండ్డే ఆలయములు విప్పించ్చి పంప్పించ్చు మంట్టి మహాయోగ్యము లయ్ను రాయి అధికంగా పంపేస్తాను అని చెప్పె గన్కు ఆ మాటలు వినక వాంఢ్ల మతంలో చాలా భక్తి తాత్పర్యములు గల్గి వుత్సవములు జర్పుకుంటూ వుంన్న దేవస్తలాలు విప్పించడం శ్రేయస్కరం లో పనికాదు యీ మాట మీరు చెప్పవద్ధని యంత్తచెప్పి నా ఫాదరీ విననందునను యితని వల్ల నుంచ్చి యీ స్తలాల్కు విచ్చిత్తు రాగలదని తెలిశి ముశ్శే మురశేను దొరగారు ఆకుల మంన్నా యీ పరగణా దేశపాండ్యా అయ్ను భావరాజు పొట్టింన్నను కొండవీటి శీమ మజుముదారుడైన మానూరి వెంక్కట రాయినింగ్గారు సరదారిగా ప్రవర్తించ్చే వారు గన్కు యీ యిద్ధరిని పిలిపించ్చి చంద్దవోలు దేముడు గుళ్ళకు విచ్చిత్తుగా గల పాత వస్తు డయ్ను ఆనంద రంగ్గ పిళ్ళె పెద్ద వుత్తరం వ్రాసుకుని త్వరగా పంప్పించ్చుకొంమ్మని చెప్పె గన్కు ఆ ప్రకారంగ్గా వుత్తరం వ్రాశి పంప్పించ్చినందున సదరహి ఫాదరీ తన మనోఫలితం కాకపోయ గన్కు అక్కడ నుంచి పులిచెరు వెళ్ళి అక్కడవుంన్న ధోరలతో చెప్పి ముశ్శే మురశేను దొరగారికి అధికారం అక్కర లేకుండ్డా చేస్కుని ముశ్శే డివిసన్ దొరగార్ని యీ దేశముల్కు అధికార్నిగా తీస్కుని స్న ౧౧౬౬ ఫసలీలో (1756 AD) యీ చంద్దవోలు వచ్చి ఆ రాత్రి దేవస్తానముల దగ్గిర వుత్సవములు జర్గించ్చుకుంట్టూ వుండ్డబడిన వార్ని వెళ్ళగొట్టించ్చి ఆ ఫాధరినే దేవిసన్ దొరగారు కూడా యిద్దరు దేవాలయంలోకి వచ్చి జ్యోతిర్మయాకారమై వెల్గుతుంన్న అఖండ్డ దీపములు తీశి వేయించ్చి లింగ్గోద్భవస్వామి వార్ని ముట్టుకొని మరునాటి నుంచ్చి గుడి విప్పించడం మొదలు పెట్టినాడు. తదనంతరం పదిహేను రోజుల్కు సదరహి ఫాదరి మృతి నొందినాడు గన్కు తర్వాత చిదానందస్వామి అనే అతను వచ్చి యిక్కడ నివాసం చేశి గుళ్ళు యావత్తూ విప్పిస్తూ ఆ గుళ్ళల్లో వుంన్నటువంట్టి లింగ్గోద్భవ మహాలింగ్గమును పానువట్టంలో కూడా వుండ్డకుండ్డా పెళ్ళగించవలెనని యత్నం చేశ్తే యంత్తమటుకుంన్ను లింగ్గం రాకపాయ గన్కు పానుపట్ట మీదను మార్జాలాది క్షుద్ర జీవహింస చేయించ్చితే ఆ పానువట్టంలో నుంచ్చి సర్పం వంటి కనుపించ్చెను గనుక మరివక విధంచాత సాధించ్చడానకు శక్యం గాక తుపాకితో వారు చెట్టు కొట్టు ఆ సర్పాన్ని మృతి చేశి తదనంత్తరం లింగ్గాన్ని పెళ్ళగించ్చి పారవేశినారు. అటు తర్వాత ఆ గుళ్ళో వుడ్డే లింగ్గములు కొంన్ని భింన్నంచేశి కొంన్ని లింగ్గములు తీశివేశి గుళ్ళు అన్ని విప్పించ్చి పాడు చేయించ్చినారు.

స్న ౧౧౬౭ ఫసలీ (1757 AD) సాలువరకు ఫరాంసువారు అపజయులై ధర్మానుకూలులయ్ను మహారాజశ్రీ కుంఫిణీవారికి సకల తాలూకాలకు అధికారం అయ్నుది గన్కు యీ దినాల్కు ప్రభుత్వం చేస్తూవుండ్డగా సర్కారు నిజాంపట్నం దేశముఖు అయ్ను పులిగడ్డ వీరంన్నగారు మహామంత్రవేత్తలుంన్ను .... యీ దేవస్థళాల యొక్క పూర్వోత్తరము ఉద్భవలింగ్గం యొక్క

ఉన్నతము విచారించ్చి చతుర్భాగములలో పూజగొంన్న యీ లింగ్గము యీ ప్రకారంగ్గా వుండ్డడం వల్లను యీ దేశానకు శ్రేయస్కరంగా వుండకపోవునని తిర్గి ఆలయ నిర్మాణం చేయించ్చి ప్రతిష్ఠ చేయ్యవలెనని ప్రయత్నం చేశి ఆలయం పని ఆరంభింప్ప చేయించ్చి సఖంవర్కు కరిక్షేత్రంవర్కు ఆయ్నకు వ్యవహం వైపత్యములవల్ల ఆ పని సంపూర్ణం కాకపోయినది. యిటుతర్వాత విరోధికృత నామ సంవ్వత్సరంలో యీ సర్కారు దేశపాండ్యా అయ్ని కొమరవోలు నాగన్నగారు వకస్తలం నిర్మాణం చేయించ్చి పూర్వమంద్ధు ద్వాపరంలో ధర్మరాజు ప్రతిష్ఠ చేశ్ని పాండ్డేశ్వర లింగమును ప్రతిష్ఠ చేయించ్చి ముఖమంట్టప ప్రముఖ మంట్టపాలుంన్ను కట్టించ్చి పాండ్డేశ్వర లింగ్గమున్కు వుత్తర పార్శ్వమంద్ధు అంమ్మవార్నింన్ని దక్షిణభాగమంద్ధు వీరభద్రుడ్ని ప్రతిష్ఠ చేయించ్చినారు. తర్వాత పరీధావి నామ సంవత్సరములో పూర్వంనుంచ్చి యీ స్థళాలకు క్షేత్రపాలకుడయ్ని చంన్నకేశవస్వామివారికి నిజాంపట్నం కాపరస్థుడు అయ్ని వాళం నరశింపహ్వాలు అనే కోమటి ఆలయం కట్టించ్చి ప్రతిష్ఠ చేశినాడు. యీ రెండ్డు దేవాలయాలకు నిత్యనయివేద్య దీపారాధనల్కు వుత్సవములకు జరుగగలందులకు పూర్వంనుంచ్చి వుంన్న వృత్తులలో పునరోద్ధారకంగ్గా కు ౮ యనిమిద కుచ్చళ్ల మాన్యముంన్ను యిప్పించ్చినారు గన్కు యిప్పట్కు అంతర్వు పడకుండ్డా జర్గుతుంన్నది. యీ సర్కార్కు ప్రస్తుతమంద్ధు అధికారి అయ్ని రాజావాశిరెడ్డి వెంకటాద్రినాయుడుగారు మజ్కూరిలోకి వచ్చి చతుర్యోగములా వుండుగొంన్న లింగ్గోద్భవ మహాలింగ్గమును చూచి చేబ్రోలులో వారు తమరు కట్టిస్తూ వుంన్న దేవాలయములలో ప్రతిష్ఠ చేయించ్చవలెనని విచారించ్చి స్న ౧౨౧౬ (1806 AD) ఫసలీలో యడ్లుబండ్లు వగయిరాల్ను కామాటీల్ను పంప్పించ్చి యీ లింగ్గమును తీస్కురాపోతే అన్కే విఘ్నములు సంభవించ్చి బండ్లు విరిగి చాలా ప్రయాసములు జరిగినవి గన్కు తీస్కునిపోలేక లింగ్గమూర్తిని యిక్కడనే వుంచ్చివెళ్ళినారు. స్న ౧౨౧౯ (1809 AD) ఫసలిలో గ్రామస్థులు ప్రస్తుతం పూజా నమాస్కారములు జర్గుతూవుంన్న శివాలయం ముందరి పందిరి వేయించ్చి చతుర్యుగములనుంచ్చి వుంన్నటువంటి లింగ్గోద్భవమూర్తిని తీస్కునివచ్చి నిలువబెట్టి వుంచ్చినారు. ఆ లింగ్గమూర్తియందు.... మధ్యమును మహాసుందరమైనటువంట్టి చంద్రశేఖర విగ్రహమునన్ను ఊర్ధ్వ భాగమంద్ధు హంస రూపంగా బ్రంహ్మ అధో భాగమంద్ధు హంస రూపమయ్ని విష్ణుంన్ను ప్రతిమ యుపకములుంన్ను యేపడి వున్నారు. యీ లింగ్గమూర్తికాకుండ్డా యింకా నాల్గు లింగ్గములు విడిగా వుండ్డివుంన్నవి. యిక్కడ స్థలమువల్ల విమర్శ అయ్ని కయిఫియ్యతు మితి ప్రజోత్పత్తి నామ సంవ్వత్సర చైత్ర శు ౮ సోమవారం దినం.... తేదీ యేప్రియలు అన ౧౮౧౧ (1811 AD) సంవ్వత్సరం.

మల్లయ్య, వ్రాలు

# చుండూరు కైఫియ్యతు

కైఫియ్యతు మౌజే చుండ్డూరు సంతుకూచిపూడి తాలూకే రేపల్లె రాచూరు సర్కారు ముత్తుర్జాంన్నగరు.

పూర్వ్వయుగ మంధ్ధు బ్రహ్మదేముడు తుంగ్గభద్రక్షీర నది సంగ్గమ ప్రదేశ మంధ్ధు శివలింగ ప్రతిష్ఠచేశి పాప వినాశనేశ్వ్వరుడని ఆ లింగ్గమూర్తికినామం యేప్పరచినారు

యింద్కు శ్లోకం॥ తుంగ్గభద్రా క్షీరనదీ స్సంగ్గమేపుంణ్య పథనే
బ్రహ్మ గుండే నరస్నాత్వాదృష్ట్వా క్షేత్రేశ్వరం తథా॥

అని చెప్పబడ్డది. త్రేతాయుగమంధ్ధు శ్రీ రామమూర్తి అరణ్యవాసమునకు వచ్చి సితా లక్ష్మణ సమేతంగ్గా యీ తీరములయంధ్ధు విహరిస్తూ వుండ్డగా బ్రహ్మదేముడు అని వాడికి పొడచూసి శ్రీ స్వామి వారిని పూజించ్చి ఆ స్తలంమంధ్ధు వారి స్వరూపములుగా అచార్నను బింబ్బరూపములు జగమ్మోహనంగ్గా నిర్మాణం చేశి కోదండ్డ రామస్వామి వార్కి సీతాలక్ష్మణ సమేతంగ్గా తుంగ్గభద్రా నదికి తూపుర్న భాగమంధ్ధు ప్రతిష్ఠ చేశి యీ స్వామి వార్కి దక్షణ భాగమంధ్ధు విశ్వేశ్వరస్వామి అనే లింగమూర్తిని ప్రతిష్ఠచేశి యీ స్వామివారల్కు పశ్చిమద్వారములు యేప్పరచి ఆలయములు నిర్మాణం చేయించినారు గన్కు బ్రహ్మ ప్రతిష్టములైన యీ దివ్యదేశములు త్రేతాద్వాపరయుగ ములు యీ తీరములు సస్యప్రదేశములు గన్కు ఆ కాలమంధ్ధు ఋషులు పూజిస్తూ వచ్చినారు.

కలియుగ ప్రవేశమయ్ని తర్వాతను యుదిష్టర విక్రమ శకంబ్బులయంధ్ధు యీ అరణ్య ప్రదేశములు జనప్రదేశములాయగన్కు యిక్కడ యీ గ్రామం యేప్పరచి చుండ్డూరు అనే పేరు వచ్చెగన్కు సదరహి శకములయంధ్ధు ప్రభుత్వంచేశ్ని రాజులు యీ కోదండ్డ రామస్వామివారు బహుమూర్తివంతులై ప్రత్యక్ష ప్రమాణములు అగుపరుస్తూ వుంధ్ధరు గన్కు ఆలయ ప్రాకారములు పుష్కరిణి మొదలయ్నివి నిర్మాణం చేయించ్చి శివ స్తలముల సమేతు సకలోత్సవములు జర్గిస్తూ వచ్చినారు శాలివాహనం శక ప్రవేశమయ్ని తర్వాత ముక్కంటి మొదలైన రాజులు ప్రభుత్వం చేశ్ని తర్వాత యీ దేశాన్కు గజపతి, అశ్వపతి, అనేవి మూడు శింహ్వాసనాలు యేప్పడె గన్కు గజపతి శింహ్వాసనస్తుడై గజపతి ప్రభుత్వాన్కి వచ్చి రాజ్యం చేశే యడల వారి దగ్గిర మహాప్రధా నులయ్ని గోపరాజు రామంన్నగారు శాలివాహనం ౧౦౬౭ శకం (1145 AD) రక్తాక్షినామ సంవ్వత్సర భాద్రపద బ॥ ౩౦ అంగార్క వారం సూర్య్యగ్రహణ కాలమంధ్ధు కృష్ణవేణీ నది యంధ్ధు స్నాన కాలమంధ్ధున ధారాగ్రహితంగ్గా దానంబట్టి బ్రాహ్మణులకు గ్రామమిరాశీ స్నదులు వ్రాశి యిచ్చే యడల యీ చుండ్డూరు గ్రామాన్కు నంధ్ధవరీకులు భారద్వాజసగోత్రులు చుండ్డూరి వార్కి సంప్రతి

వకటి ఆరువేల నియ్యోగులు సంప్రతులు ౨ కి గౌతమ సగోత్రీకులయ్ను అన్నాప్రగడ నామసంప్రతి ౧, కౌండ్డిన్యసగోత్రికులయ్న చుండ్డూరి వారి సంప్రతి ౧, వెరశి మూడు సంప్రతులు నిర్ణయించ్చి ప్రభుత్వం చేశ్ని తర్వాతను సదరహి గణపతి మహారాజులుంగారి తరుణమంద్ధు ఆయన కుమారుడు కాకతి గణపతి ప్రభుత్వం చేశేటప్పుడు చోళదేశపు రాజులు యిద్ధరు రాచకామాళ్ళు భీమదేవు కేశవదేవు అనే వారు సకుటుంబ్బ సమేతముగా మితపరిజనం తోటి భద్రాచల యాత్రశాయదలచి పొంన్నూరు మొదలయ్ను దివ్యదేశములు శేవిస్తూ యీ స్తలాన్కువచ్చి ఆ రాత్రి యిక్కడ నివశించి యీ స్తలం మంద్ధువుంన్న కోదంద్డ రామస్వామి వారి కొద్ది ఆలయంలో వుండ్డివుంన్నారు గన్కు స్వామి వారి దర్శనాన్కు వచ్చి దర్శనంచేశి స్తల పూర్వోత్తరం అగ్నినంత్లో పూర్వప్రభావములు శ్రుతపరచే వర్కు విన్నవారై యీ స్తల గొప్ప చాయవలె నన్న తాత్పర్యం కల్గి తమరు సహ కుటుంబ్బ సపరివార సమేతులై అరణ్యములు ఆక్రమించ్చి శ్రీ భద్రాచలరామస్వామి వారి దర్శనం చేస్కుని సుఖులమై వస్తిమా యిక్కడ నిల్చి పూర్వప్రకారంగ్గా ఆలయ ప్రాకారమంట్టపములు మొదలయ్నువి నిర్మాణం చేయించి దివ్య తిరుపుల చేస్తామని ప్రార్థన చేస్కుని స్వామి వార్కి నమస్కరించ్చి తిరిగి దిడుదుల్కు వచ్చి ఆ రాత్రి సుఖ నిద్రచేశి మరునాడు అరుణోదయతత్పూర్వమే లేచి సదరహి అన్నదమ్ములయ్ను రాచకొమాళ్లు యిద్దరుంన్ను ప్రయాణమై తమ వారి తోటి గ్రామం అతిక్రమించ్చి వెళ్లుతూ వుండ్డె వర్కు శ్రీ రామస్వామి వారు లక్ష్మణ స్వామి సమేతంగ్గా మనుష్యరూపం ధరియించ్చి యిరువై అయిదు సంవ్వత్సరములు వయస్సు కల్గి నటువంటి రాచకొమారులై వుత్తమాశ్వముల నెక్కి శర చాపధరులై బయలుదేరి భీమదేవు. కేశవదేవు గాలకను కలియపొయ్యేవర్కు వారు చూచి మీరు యవరు యక్కడికి వెళ్లుతారని అడ్గితే మేము చుండ్డూరిలోవుండే రాచకొమాళ్లము మేము భద్రాచలం వెళ్లుతామని అనిరి గన్కు వీరి దేహకాంత్తులు మృదు వాక్యములు విని మేముకూడా వస్తాము సోబతుగా వెళ్లుతామన్నారు యీ ప్రకారంగ్గా వెళ్లుతూ నిత్యముంన్ను వీర్ని వకచోట శామణీ చేయించ్చి తదనంత్తరం తమరు వేరేటిఖాణాకు వెళ్లేటట్టుగా వెళ్లుతూ భద్రాచలం ప్రవేశించ్చి చేసి వారు యాత్ర చేస్కుని తిర్గి వచ్చేటప్పుడు పైని వ్రాశ్ని ప్రకారమే వీర్కి సహాయులై నిత్య ప్రయాణముల యంద్దు సంరక్షణ చేస్తూ భీమదేవు కేశవదేవు గార్లను చుండ్డూరి గ్రామంలో ప్రవేశించ్చి చేసి మానవవేషదారులైన శ్రీరామలక్ష్మణస్వామి వార్ల అదృశ్యమైరి గన్కు తదనంత్తరం పైని వ్రాశ్ని రాజులు వీరు కానక యీ స్తలమందు నిల్చి యీ గ్రామంలో వుండ్డె పెద్దలైన వార్ని పిల్పి నంప్పించ్చి యీ గ్రామంలో రాజులు వుంన్నారా అని అడిగితే లేదని చెప్పిరి గన్కు యీ స్వామివారి మహత్యమని తెల్సుకుని అక్కడ నివాసం చేశి తమ దేశం నుంచ్చి పదార్థం తెప్పించి శ్రీ కోదంద్డ రామస్వామి వారి గర్భగుడి అంత్తరాళిక ముఖమంట్టపములు మొదలయినవి కట్టించ్చి ముఖమంట్టపములో శ్రీ రామద్రామాయణం రామరావణ యుద్ధం శ్లోకార్థముతో విగ్రహ మోడీలక్క రంగ్గు నకషా చేయించ్చినారు పంన్నిద్దారాళ్వారాదులను వుంచ్చి శ్రీ రంగ్గరాజభట్టరు వార్ని స్తానాచార్యులుగా నిర్ణయించ్చి తీర్థప్రసాదములు జర్గించ్చి దివ్య తిరుపతి చేశి శ్రీ స్వామి వార్లను పూజించడాన్కు శ్రీకృష్ణమాచార్యులనే విఖనసుణ్ని నిర్ణయించ్చి శ్రీ విశ్వేశ్వర స్వామి వార్కి ఆలయం కట్టించ్చి

మరమ్మత్తు చేయించి వీరిని పూజించ్చడాన్కు పేరయలింగ్గమనేత సోదరుణ్ని నిర్నయించ్చి శ్రీపాప వినాశేశ్వరస్వామి వారిని పూజించ్చడాన్కు సదరహి వ్రాశ్ని తపోదరుణ్నే నిర్నయించ్చి సకలోత్స వములు జర్గించ్చి యీ దేశప్రభువైన కాకతీ గణపతి మహారాజులుంగారి తోటి చెప్పి శ్రీ కోదండ్ద రామస్వామి వార్కి సకలోత్సవములు జరగగలంద్లుకు యిప్పించ్చిన వసతులు

కుచ్చళ్లు

౧౨ గ్రామాన్కు పశ్చిమం భాగమంద్దు బండ్లడి పాటికి
తూపుర తుంగ్గభద్రకు పడమరదరికి

౮ గ్రామాన్కి వుత్తరభాగం తుంగభద్ర ౘ.... నది మధ్య నది గడ్డకు

---

౨౦ అయ్ను

౧౨ శ్రీ విశ్వేశ్వరస్వామి వార్కి గ్రామాన్కు తూపుర భాగమంద్దు
మానారెడ్డి కుంట్ట వుత్తరపు నంద్దు

---

౩౨

కేసరపాటిని ముప్పై రెండ్డు కుచ్చళ్ల పౌలాన్కు ఖ ౪ క్షేత్రం సమపర్ణ చేయించ్చి సకలోత్సవములు జరిగేటట్టు నిర్నయించ్చి పయ్ని వ్రాశ్ని రాజ కొమాళ్లు యిద్దరును నిజదేశముకు లబ్ధికాములై పెళ్లినారు కాకత గణపతి గారున్ను యీయన కొమారులైన కాకతీయ్య రుద్రమ మహారాజులుంగారున్కు శాలివాహనం ౧౨౪౦ శకం (1318 AD) వర్కు ప్రభుత్వములు చేశ్ని తరువాతను రెడ్లు ప్రభుత్వాన్కు వచ్చి రాజ్యం చేశే యడల మజుకూరి మిరాశీదారుడైన మామిడి శింగ్గన అనే అతను బహుభాగ్యవంత్తుడున్ను పరమార్థకుడున్ను అయివున్నంద్ను ఈ గ్రామంలోవున్న విశ్వేశ్వరస్వామి వారి ఆలయం పూర్వం గర్భగుడి అంత్తరాళికములు వుండ్డును గన్కు ముఖమంట్ట పములు కట్టించ్చి సకలోత్సవములు జర్గించ్చినారు వడ్డెరెడ్డి ప్రభుత్వములు శాలివాహనం ౧౪౩౬ శకం (1514 AD) వర్కు జర్గిన తర్వాతను శాలివాహనం ౧౪౩౭ శకం (1515 AD) మంద్దు కృష్ణదేవరాయలవారి పర్యంత్తరం శాలివానం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు కన్నాటక ప్రభుత్వములు జర్గిన తర్వాతను మదక పాదుశాహలు అయిదుగురు వికస్తులై హింద్దూ రాజైన రామ రాయలును జయించి తాలూకాలు ఆక్రమించ్చి సర్కారు సముతు బంద్దీలు మొదలయ్ని వ్యవహారపు కాయిదాలు యేర్పర రచి బారాముత సద్దీహోదాలు నిర్నయించ్చే యడల యీ గ్రామం కింద్ద శివారు అయ్ని గాదెంసర్వు గ్రామం చేశి చేబ్రోలు సముతులో దాఖలు చేశియీ గ్రామం కూచిపూడిసముతులో దాఖలుచేసి సర్కారు కన్నాటక ప్రభుత్వంలో కొండ్డవీటి కిల్లాకు హాజారీ నాయకరం కోట కిల్లేదారి హోదాలలో వుండ్డే దానక్షేత్రములయంద్దు ప్రవీణులైన తిరుమల మాణిక్యా రాయనింగారి కొమారుడైన చంద్రావంక్కభావంన్నా మాణిక్యారాయనింగార్కి సరి దేశముఖుమంన్నెవారి హోదానిర్నయించ్చి

పాతృనివార్ని దేశపాండ్యాలుగా నిన్నఁయించి సమతు ఆమీలు చవుదరి దేశపాండ్యాల పరంగ్గా అమానీ మామిలియ్యతు జర్గించ్చేయడల తానీషాపాదుశహావారి అధికారంలోవారి దగ్గర వజీరులైన అక్కంన్న, మాదంన్నగారు యీ కూచిపూడి సమతు కన్కదండ్డె లక్ష్మంన్న గార్కి హవాలకీ యిచ్చిరి గన్కు అతను ప్రభుత్వము చేశేటప్పుడు సీతానగరం దగ్గర కృష్ణలో నుంచ్చి గండ్డి వచ్చి తుంగభద్ర ప్రవాహం చాతను కూచిపూడి సమతు వగయిరా గ్రామాదుల పయిలుఁ నష్టం కింద్ద వస్తూ వుండ్డెవి గన్కు తుంగభద్రప్రవాహం రాకుండ్డా కట్టించ్చి బహు బంద్దో బస్తు చేశి తుంగభద్ర గుప్తగామిని చేసినారు.

యీ లాగ్గు మహాప్రవాహగామియైన తుంగభద్ర మనుష్య ప్రయత్నం చాతను గుప్త గామి కావడాన్కు హెతువు యెమంట్టెం పూర్వం తుంగభద్ర వుత్పత్తి స్థానం నుంచ్చి వచ్చి కృష్ణలో సంగ్గమమై ఒక ప్రవాహంగానే కొంతదూరం వచ్చి సీతానగరం దగ్గరను కృష్ణతోటే నేను నీతో కూడ సాగర సంగ్గమమయితే నా పేరు ప్రకటన యింతమాత్రం లేకుండ్డా పోతుండ్డి గన్కు నేను యిక్కడి నుంచ్చి ప్రత్యేకంగా ప్రవహించ్చి సాగరమంద్దు సంగ్గమ మవుతాను అని చీలే యడల కృష్ణకు కోపం వచ్చి నీవు పూర్వం నాతోటి కూడ సముద్ర సంగ్గమమయ్యేటట్టుగా వచ్చి కరారు తప్పితివి గన్కు కొంతకాలాన్కు మనుష్యుల చాత బంద్దించ్చబడి గుప్తగామి అవుదువుగాక అని శపించ్చినది అనిన్ని ఆ హెతువువల్ల తుంగభద్ర గుప్తగామి అయ్నుది అనిన్ని చెప్పినారు మహా ప్రవాహం కట్టుటవల్ల కన్కదండ్డివారు వృద్ధిలేకుండ్డా పోయినారు యీ దేముళ్ళకు పూర్వం యీ గ్రామంలో వుండే వృత్తి క్షేత్రములు మొగలాయీలోను హరించ్చబడ్డవి.

పయ్ని వ్రాశ్ని తానీషా అలంగ్గీరు వారి అధికారం జర్గిన పిమ్మట స్న ౧౧౨౨ ఫసలీ (1712 **AD.**)లో నవాబును మహిరజుఖాను బహద్దరుగారు కొండ్డవీటి శీమ ముండు వంట్లు చేశి జమీదాలఁకు పంచ్చి పెట్టేయడల యీ గ్రామం రమణయ్యా మాణిక్యారాయునిగారి వంట్టులో వచ్చి రేపల్లే తాలూకాలో చేరినంద్ను రమణయ్యా మాణిక్యారాయునింగారు మల్లంన్నగారు శీతన్నగారు గోపాలమాణిక్యారావుగారు స్న ౧౧౬౮ ఫసలీ (1758 **AD**) వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను శీతంన్న మాణిక్యరాయునింగారి కొమాళ్లు అయ్ని జంగంన్న మాణిక్యారాయునింగారు ౧౧౮౨ ఫసలీ (1772 **AD**) వర్కు పద్నాల్గు సంవ్వత్సరములు అధికారం చేశి విస్తరించ్చి బ్రాహ్మణ వృత్తులు కల్గచేశి శ్రీ స్వామి వాలఁకు సకలోత్సవములు జర్గించ్చి మీదట యీయన తమ్ము తిరుపతి రాయునిం గ్గారు స్న ౧౧౮౩ ఫసలీ (1773 **AD**)లో తాలూకా సఖం పంచ్చుకుంన్నంద్ను యీ గ్రామా రెండువంట్లు చేశినంద్ను జంగ్గంన్నగారి వంట్టు స్న ౧౨౦౦ ఫసలీ (1790 **AD**) వర్కు ౧౮ సంవ్వత్సరములు జంగ్గంన్నగారు అధికారం చేశ్ని తర్వాతను వారి కొమాళ్లు అయ్ని భావంన్నా మాణిక్యారాయునింగారు స్న ౧౨౦౧ ఫసలీ (1791 **AD**)లో ప్రభుత్వాన్కి వచ్చి స్న ౧౨౨౧ ఫసలీ (1811 **AD**) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు. రాయునింగ్గారి వంట్టు స్న ౧౧౮౩ ఫసలీ (1773 **AD**) లాగాయతు తిరుపతిరాయునింగ్గారు వీరి కొమాళ్లు అయ్ని అప్పారాయునింగారు యీయన తంమ్ములయ్ని శీతంన్నగారు స్న ౧౨౦౮ ఫసలీ (1798 **AD**) వర్కు అధికారం చేశ్ని

తర్వాత భావయ్యగారి పరం ఆయగన్కు స్న ౧౨౧౦ ఫసలీ (1800 AD) వర్కు ప్రభుత్వం చేశ్ని తర్వాతను రాచూరు తాలూకా స్న ౧౨౧౧ ఫసలీ (1801 AD) లో యాలం వేశిరి గన్కు రాజామల్రాజు వెంకట్కట గుండ్డా రాయునింగారు కొనుక్కుని స్న ౧౨౨౧ ఫసలీ (1811 AD) వర్కు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

రిమాకుణాను

శ్రీ స్వామి వాలుణ వగైరాల్కు వుండ్డె వనం తోటలు

కుచ్చళ్లు

౭ శ్రీ స్వామి వాలణకు

| | |
|---|---|
| ౧౻౦ | శ్రీ కోదండ్డరామస్వామి వార్కి |
| ౧ | కాశీ విశ్వేశ్వరస్వామి వార్కి |
| ౦౻౦ | పాప వినాశేశ్వరస్వామి |
| ౧।౦ | స్వస్తి వాచకులకు |
| ౨ | కీర్తణన భాగవతులకు |
| ౦౺౦ | భజంత్రిలకు |
| ౭ | |

చర్వులు

| | |
|---|---|
| ౧ | గ్రామాన్కు చరువునుంచ్చి నీళ్ల చెర్వు |
| ౧ | కాటిగట్ట చరుపు |
| ౧ | కొండ్డారెడ్డి చెర్వు |
| ౧ | దీన్కి తూపుణ మానారెడ్డి చెర్వు |
| ౪ | |

౨యీ గ్రామంలో వుండే తోటలు

| | |
|---|---|
| ౧ | గ్రామాన్కు పడమర తుంగభద్ర ఆవల మాణిక్యారావు వారి చింత్తల తోట |
| ౧ | దీన్కి పశ్చమం కొండ్రపాటివారి చింత్తలతోట |
| ౧ | మాణిక్యారావు వారి తోటకు వుత్తరం అంబ్బటి వారి వనంతోట |
| ౧ | అంబ్బటివారి తోటకు వుత్తరం ....ల వారి తోట |
| ౪ | |

గ్రామ గుడికట్టు కుచ్చళ్లు ౧౬౦

తఫశీలు

౪ గ్రామకంఠం

౩ పాలెలు

౧ వేటపాలెం

౧ నడి గడ్డిపాలెం

౧ కామమూడివారి పాలెం

———

౨ చర్వ్యలు ౪ కి

౪ తోటలు ౪ కి

౪ డొంక్కలు

౪ కాళ్లు కాలువలు

౪ తుంగ్గభద్ర

౧ చిన్న కుంట్టలు

౮ చవుట భూమి

౫ కొంగ్గలవాగు

———

౩౨ గార్కి

తతింమ్మా శేవ్యం పొలం ౧౨౧

ఇనాములు ౨ శెపె ౧౧౪

గ్రామం గుడికట్టు కుచ్చళ్లు ౧౬౦ ప్రజోత్పత్తి నామ సంవ్వత్సర మాగశిర శు ౨ సోమవారం ది ౧౬ నవ్వంబరు ఆ. న. ౧౮౧౧ (1811 AD) సంవ్వత్సరము.

మల్లయ్యవ్రాలు.

# నరసయపాలెం

భూ బంద్ధు జాబితా మవుంజె నరసయ పాలెం పర్గణె వినికూండ్డ ముప్పాతికె వంట్టు జమీదారు మ|లాజు వెంక్కట గూండ్డారావు స్న ౧౨౨౮ ఫసలీ ఆ. న. ౧౮౧౦ సంవత్సరం ప్రమాది నామ సంవ్వత్సరం చయిత్ర సుధ ౧౪ గురువారం ౨౦ బారలు పగ్గానకు ౧ కి ౬౪ కుంటలు ప్రాప్తిని అయ్ని కుచ్చళ్ళు షుమారు ౪౧౫౦ కి.

మ్నిహ భూములు - కు ౨౦౫౦

కు

౦।౦ గ్రామకంఠం

చింత్తవనాలు ౨ కి గ్రామాన్కు పడ్మర

౦౫౦ జినిగిరి యల్లప్ప చింత్త వనం ౧ కి

౦౫౦ కోమలి నరసయ్య చింత్త వనం ౧ కి

———

౧

———

౦।౦ రుద్రభూమి గ్రామాన్కు వుత్తరం

౪ గ్రామాన్కు పడ్మరను కొండ్డ కింద్దను

———

౪౫

———

కు

౧।౦ గ్రామాన్కు పడ్మర డొంక్క భాట ౧ కి

౭ వాగులు ౩ కి

౧ కతిశల వాగు

౧ పల్లెరు

౧ కొండ్డవాగు

———

3

———

౭౫౦ చవుట భూమి

———

౧౨

———

గ్రా॥ తతింమ్మా ౨౧ కి

సర్వ దుంబ్బాలా యీనాములు బెడిగె

యినాములు సమెతు కట్టుబడి దెఖలు కు ౧౨౹౦

సర్వదుంబ్బాలా యీనాములు కు ౧౦

కు ౮

౦౻౦ సాతాని తిరువెంగ్గళం భావనా శివాబత్తునికి....గపటి కి

౦౻౦ ......... .... త్త.... చెర్వు సూ..... .... .... ....

౦౻౦ జయీ నరసింహ్వాలు

౦౻౦ చాకల నాగుడు

౦౹౦ కుంమ్మర నాగడు

౧౻౦ వడ్ల కమ్మలకు

౦౻౦ బుక్కా రామాబత్తుడు

——

౪౹౦

— గ్రామ పౌరోహితుడు

— దేవులపల్లి సుబ్బాబొట్లు

— మంగ్గల రామేశం

౦౻౦ సూతాది పకిరా

౦౻౦ వెట్టి మాదిగెలూ

——

౫౻౦

——

బెడిగె యీనాములు కు ౧

కు

౦౻౦ కరణం చింత్తల చెర్వు అప్పరాజు

కట్టుబడి యీనాములు

కు

౦౻౦ బోంమ్మ గౌను కన్నప్ప

కు

౦౻౦ బత్తిని సుబ్బారాయుడు

గ్రా॥ తతింమ్మా కు ౮౻౦ కి

సావర తాలూకు రాజా మల్రాజు వెంక్కట గుండ్డారావు

జమీందారు కు ౩

గ్యా తతింమ్మా

శేవ్యం గర్వ్వ పొలం కనీసం కు ౫౻౦

కు

| | | | |
|---|---|---|---|
| ౪ | కనీసం | | |
| ౧౪౦ | బీడు | | |
| ——— | | | |
| ౫౪౦ | | | |
| — | పు........యం | | |
| — | పొంన్నలు | | |
| | ౧౨ | .........కు ౪ కి గ ౩ ప్రకారం | |
| | ౨ | బీడు ౦౻౦ కి శిస్తు కట్టడం లేదు | |
| | ౧ | బెడిగె యీనాము తాలుకు కు ౧ కి | |
| | ౨౪౦ | కట్టుబడి పొలం కు ౧౹౦ కి కు ౧ కి గ ౨ ప్రకారం | |
| | ౯ | సావరం తాలుకు కు ౩ కి కు ౧ కి గ ౩ ప్రకారం | |
| | ——— | | |
| | ౨౯౪౦ | హాలు శిస్తు స్న ౧౨౨౮ ఫసలీ తాలుకు | |
| | ——— | | |

# పూండ్లకథ

కయిఫియ్యతు మౌజేపూండ్ల సంతుపొన్నూరు తాలూకె రేపల్లి రాజాభావయ్య మాణిక్యరావు సర్కారు మ్మృత్తుజాంన్నగరు స్న ౧౨౨౨ (1812 AD) ఫసలీ.

ఈ గ్రామాన్కు పూర్వము నుంచ్చి పూండ్ల అనే వాడికె వున్నది. గజపతి శింహాసనస్థుడయ్న్ని గణపతి మహరాజులుంగారు శా ౧౦౫౬ శకము (1134 AD) లగాయతు ప్రభుత్వము చేస్తూ వున్న సమయమంద్దు వీరిదగ్గిర మహాప్రధానులయి గోపరాజున రామంన్నగారు శ ౧౦౬౭ శక (1145 AD) మందు బ్రాంహ్మణులకు మిరాశీలు సిన్న యించే యెడల యీ గ్రామాన్కు వెలనాడు భారద్వాజ గోత్రుడయ్ని భావరాజుకు కరణీకపు మిరాశి యిట్చినారు గన్కు తదార భ్యాయేతద్వంశజు లయినవారు పూండ్లవారనే అభిదానం చాతను గండవరపు అనే అభిదానం చాతను అనుభవిస్తూ వున్నారు.

సదరహి భావరాజు కరణీకపు హోదా అనుభవిస్తూ వుండి ా గ్రామంలో విష్ణ్వాలయం కట్టించి వేణుగోపాలస్వామి వారిని ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారధన్కు జరుగ గలంద్లుకు కు ౧౪ మెట్ట మాగాణి పొలం యినాము యిచ్చినారు గన్కు కొన్ని సంవత్సరములు జరిగినది. వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వం వచ్చె గన్కు సర్కారు సముతులు బంద్దీలు చేశే యడల యీ గ్రామం పొంన్నూరు సముతులో దాఖలు చేసి సముతు అమీలు చౌదరు దేశపాండ్యాల పరంగ్గా అమాని మామిలియ్యతు జరిగించినారు.

స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD) లో కొండవీటి జమీదారున్కు పంచ్చిపెట్టే యడల యీ గ్రామం రమణయ్య మాణిక్యరాయుని గారి వంట్టులో వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయినది. గన్కు రమణయ్యగారు మల్లంన్నగారు శీతంన్నగారు గోపంన్నగారు ప్రభుత్వము చేశిన తర్వాతను పయిన వ్రాశిన శీతంన్నగారి కొమారులయ్ని జంగ్గంన్న మాణిక్యరాయునింగారు స్న ౧౧౬౮ ఫసలీ (1758 AD) లగాయతు స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD) వరకు ప్రభుత్వము చేసిన మీదట తత్పుత్రులయ్ని భావన్నా మాణిక్యరాయినింగారు సదరహి ఫసలీ లగాయతు ప్రభుత్వం చేస్తూవున్నారు.

రిమాకున్ గ్రామం గుడికట్టు కుచ్చళ్లు ౧౧౨ కి మ్నిహాలు.

౧।౦ గ్రామకంఠం మాలపాడు సమేతు

౧౩।౦ చెరువులు కుంటలు ౩ కి

18)

౧ పూర చెరువు

౦।౦ వెంగన్న కుంట

౦౬ మిట్ట చెరువులో గట్టున వున్నం పొలం

గరవుతోట చింతలు అవురు దుబ్బులు వగయిరా ఆక్రమించుకున్నది.

౧౮ గుడికట్టు పడమ్రరేటూరి జిల్లేళ్లమూడి పొలిమేరలదనుకా అవురు దుబ్బులు ఆక్రమించుకొని వున్న భూమి.

౬౻ కాడు కాలువలు వాగులు...............

౨ డొంకలు ౩ కి

౮౪౽ యినాములు

౦౪౦ వలివేరు శాస్త్రులు గార్కి

౦౪౦ కంభంపాటి శ్రీ కృష్ణసోమయాజులగార్కి

౦౪౦ తూములూరి వెంక్కటావధానులుగార్కి

౦౪౦ కంభంపాటి కుమారస్వామిగార్కి

౦।౦ జొన్నలగడ్డ వెంకట నారాయణ

౦।౦ వలివేరు వెంక్కట నర్సుజోస్యులగార్కి

౦।౦ చె .........మావధానులు స్నదుకుం॥ పొలం అనుభవం.

౦।౦ అవధానులగార్కి

౦౪౦ వాది రామంన్నగారు

౦౪౦ ములుకుట్ల శంక్కరభట్లు

౫౦ గ్రామ పౌరోహితుడు బుడమపాటి సర్వభట్టు అనుభవం కొమా

౦౪౽ కౌతా వెంకట సోమయాజులుగార్కి సనదుకు జరుగుతూ వున్నది.

౦౪౦ మెట్ట

౦౪౽ మాగాని

——— తాడేపల్లి వెంకట నరసుగారికి ద్వాదశి బ్రాంహ్మణుల నిమిత్త్యం యిచ్చినది మాగాని పొలం.

౦।౦ మునగపాటి దక్షిణమూర్తులకి

౦ ధన్నవాడ హయగ్రీవుడు అనుభవంని జ్యోతీసుశేషాచలము ——— స్తులూ

౧ గొల్లపూడి అయ్యప్పశాస్త్రులుకు

౦।౦ ——— వెంక్కట రామదీక్షితులగారికి వెంక్కయ్యి

గాక శతిమ్మా ౩౩౪

శెరీ ౨౮౪౽ సావరం ౫

కయిఫియ్యతు మొతుజా

ఆ.న ౧౮౧౨ సంవత్సరం డి. ౬0 డిశంబ్బరు అంగ్గీరస నామ సంవత్సర మాగశిర బహుళ ౧౪ శుక్రవారం.

# బాపట్ల

కయిఫియ్యతు మౌజే బాపట్ల ఆముదాల పల్లి సర్కారు నిజాం పట్టణం

శ్లో॥ బ్రహ్మారణ్యేశరణ్యే కృతయుగ విహితే బ్రహ్మయజ్ఞేపరార్ధే ।
ఏతత్రాత్రా యుగే వ్యాక్పటుతరము నిభిఃపూజితం ద్వాపరాంత్రే శేషత్వం,
క్షీర వృక్షం శరణముప గతం తత్ఫలం భావనాఖ్యాం పిప్రాద్యాం
చోళపూజ్యం విమల కలియుగ్రే భావనారాయణాఖ్యం॥

[శ్లో॥ బ్రహ్మారణ్యే శరణ్యే కృతయుగ విహితే బ్రహ్మయజ్ఞే పరార్ధే ।
ఎతత్రే తాయుగే వ్యాక్పటుతరమునిభిః పూజితం ద్వాపరాంత్రే ।
శేషత్వం క్షీర వృక్షం శరణము పగతం తత్ఫలం భావనాఖ్యాం ।
ప్రాద్యాం చోళ పూజ్యం విమల కలియుగ్రే భావనారాయణాఖ్యం]

తా॥ పూర్వం కృతయుగమున సర్వులకు శరణ్యమైన బ్రహ్మారణ్యముండెడిది. అది బ్రహ్మదేవుని యజ్ఞోపయోగమైనది. అదియే త్రేతాయుగమున బ్రహ్మాది దేవతలకు మహా మునులకు తపస్సు నొనరించుకొను ప్రదేశమైనది. ఆ స్థలమున ద్వాపర యుగమందలి బ్రాహ్మణులు ఆదిశేషుని నిలిపి పూజించిరి. దానిని కలియుగమున చోళరాజులు - భావనారాయణ అనుపేరుతో పూజించిరి )

కృతయుగమందు నిర్మింపబడినటువంటి శ్రేష్ఠమయిన వంటి బ్రహ్మారణ్యమందు శ్రేష్ఠమైనటువంటి బ్రంహ్మయొక్క యజ్ఞం అవుతూవుండగా శేషభావమున పొంద్దినటువంటి శ్రీ స్వామి త్రేతాయుగాంత్యమందు వేద వేదాంగ్గాధ్యయనములు గలిగినటువంటి రుషులచేత ద్వాపర యుగాంత్రర పర్యంత్రరం పూజచేయబడినటువంటి .. ....................బట్టిచు. గృహమును తాను ఆశ్రయం యిచ్చినటువంటి భావన అనే పేరు గలిగినటువంటిన్ని యిద్దరు బ్రాంహ్మణులచేతను కలియుగమంద్దు చోళ చక్రవర్త్రికి పూజ్యం అయినటువంట్టింన్ని భావానారాయణస్వామి అనేటువంటి స్వరూపము ప్రకాశిస్తూ వున్నది. తదనంత్రరం అరణ్యంలోకి కొండ్డపాటూరి సంసార్లు భావమరది అనేవాండ్లు యిద్దరు కాష్ఠ భేదన నిమిత్తం కుద్దాలధరులై వచ్చి చేరి వకదార్నిబోయికొట్టి భేదన చేస్తూ వుండ్డగా అందులో పెద్దవాడు అయ్నువాడు పాలవృక్షమున గొడ్డలి వేసి నరికేవరకు ఆ చెట్టున రక్తం వడిశి వాడు మూర్చాక్రాంతుడై పడినందున్ను రెండ్డోవాడు సామీప్యమునకు వచ్చి భావా అని పిలిచే వర్కు ఆ చెట్టున హోహోయని ధ్వని వినబడెను గన్కు అంత్రట మరిది అనేవాడు వృక్షం వద్దకి వచ్చి భీతాహపడి యిలాగ్ను చేశిన దేమున్కి ప్రతియాదివారమున్ను పొంగళ్లు చేస్తామని ప్రార్ధన చేశినందున్ను అంత్రట పడియున్న వాన్కి దైవానుగ్రహం చేతను మూర్చ తెలిశి అచ్చటనుండ్డి బ్రొక్కులిడి

చెల్లించుకుంటూ వుండ్డిరి. తదనంత్తరం చోళదేశాధిపతి అయ్ని క్రిమి కంఠచోళ చక్రవర్తి అనేరాజు దిగ్విజయార్థమై బయలుదేరి సమస్తమయ్నిరాజులను జయించి జయస్తంభములు సంస్థాపించ్చి సేనా సమేతంగ్గా నిజదేశాన్కు వెళ్ళుతూ ఆముదాలపల్లి దగ్గిర సైన్యములు విడిపించ్చి మజలీ చేసే వరకు ఆ రాజు యొక్క యేనుగులు అరణ్యానకు మేత నిమిత్త్యం వెళ్ళి పాలవృక్షానకు తొండ్డము ఆనించ్చి మేతా నీళ్లకు పోకుండ్డా నిల్చివున్న సంగ్గతి చక్రవర్తిగారు విని విచారణ చేసేవరకు యిద్దరు బ్రాంహ్మణులు ప్రసంన్నులై భావనారాయణస్వామి వారు అనే నామం యేర్పరచి యేనుగ అడుగుల స్థంభాల ఆలయం కట్టిస్తే నీకు ప్రసంన్నులమవుతాము అని ఆ బ్రాంహ్మణుల వల్ల నుంచ్చిన్ని తెలిశే వర్కు చక్రవర్తిగారు సమ్మతించిరి గన్కు యేనుగులు యధాప్రకారం వెడలెను. అప్పుడు క్రిమి కంఠ చోళ చక్రవర్తిగారు యీ స్థలమంద్దు గ్రామం యేర్పరచి భావపట్ల అనే నామం చేశి శ్రీ స్వామివారికి ఆలయ నిర్మాణం చేయించ్చి శ్రీ భావనారాయణ స్వామి వారిని ప్రతిష్ఠ చేశి అర్చన శాయడాన్కు గౌతమ సగోత్రీకులయ్ని చంద్రగిరి వెంక్కంన్న అనే విఖానసు నియమించ్చినారు ఇందుకు శాసనం.

శరేందు బాణా సంయుక్తం శకాబ్దే మీన మాసకే।
ప్రమాధీ చేసితే పక్షే పోణ మ్యాం భాను వాసరే!
పంచకోశస్య మధ్యే నిఖిల భయహరే చాష్ఠ బంధీచ శక్తి
మధ్యే వృక్షా భవత్తద్గజ పదవిలోచే సమానే విమానే, స్వర్ణాలంకార
భాస్వ ద్విమలమణిల సద్దివ్య సింహాసనస్థో, భక్తానాం భాగ్యరాశిః
ప్రభురహిజగతాం భావనారాయణో భూత్॥

తా॥ శరేందు భాణ సంయుక్తె శకాబ్దే మీన మాసకే।
ప్రమాదీచేసితే పక్షే పౌర్ణమ్యాంభాను వాసరే।
పంచకోశస్య మధ్యే నిఖిల భయ
హరే చాష్టబంధేచ శక్త్యా
మధ్యే వృక్షోభవత్తత్ గజపద
విలసద్భా సమానే విమానే!
స్వర్ణాలంకార భాస్వద్విమల మణి
ల సద్దివ్య సింహాసనస్థః। భక్తా నాం
భాగ్యరాశిః ప్రభురహిజ గతాం
భావనారాయణో భూత్॥

తా॥ శాలివాహన శకము 515 నకు సరియగు - ప్రమాదీచ నామ సంవత్సరమీన మాస (ఫాల్గుణ) మందు శుక్ల పక్ష పూర్ణిమా ఆదివారమున 5 క్రోశముల మధ్య నున్నట్టియు, సర్వభయ హరమైనట్టియు, అష్ట శక్తులతో బంధితమైన నొక వృక్షము గలదు. ఏనుగు పాదముల

వంటి విమానముతో నా వృక్ష సన్నిరి భాగము ప్రకాశించుచుండెను. ఆ విమానము కడ బంగారు మయమైన సింహాసనము గలదు. ఆ సింహాసనము నధిష్ఠించి భక్తుల ననుగ్రహించుటకు భావనారాయణుడను పేరుతో జగద్రక్షకుడై భగవంతుడుండెను.

స్వస్తిశ్రీ శకవర్షంబులు ౫౧౫ 593 A D అగు నేటి ప్రమాధీచ నామ సంవత్సర మీన సంక్రమాణ యుక్త ఫాల్గుణ శు ౧౫ లు ఆదివారం శ్రీ మదఖిలాండ కోటి బ్రహ్మాండనాయక జగజ్జయ విభవ సచ్చిదానంద స్వరూప అమితాద్భుత అప్రమేయ అవ్యయ సాక్షాదివ్యవిగ్రహ, క్షీర, భూరుహ సంభూత త్రిగుణాత్మక స్వరూపా చోళ ప్రసన్న సుందర విమాన దక్షిణాభి ముఖా సాగరోత్తర కుండినీ పురవిషయే శ్రీ బాపట్ల ఆముదాలపల్లి పురనివాసులయ్ను శ్రీ మత్సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేతులయ్ను శ్రీ భావనారాయణస్వామి వారిని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారి చుట్టూ ప్రతిష్ఠ చేశ్ని దేవతలు.

శ్లో॥ ఈశాన్యం రంగనాథః తదనుపుర హరాఉత్తరం నారశింహః
ఆగ్నేయం భాష్య కారోనిరురుతి దిశయో అంజనేయో గరుత్మాన్,
ప్రిత్యంచ్యాం కేశవార్యః అనిల దిశి రమాచోత్తరం శేష భోగీ।
మధ్యేశ్రి భూమి యుక్తం సకల భయహరం భావదేవం నమామి

[శ్లో॥ ఈశాన్యం రంగనాథః తదనుపురహరా ఉత్తరం నారసింహః
ఆగ్నేయం భాష్యకారో నిరురుతి దిశయో అంజనేయో గరుత్మాన్
ప్రత్యంచ్యాం కేశవార్యః అనిల దిశిరమాచోత్తరం శేషభోగీ।
మధ్యే శ్రీ భూమి యుక్తం సకల భయ హరం భావదేవం నమామి.]

[తా॥ ఈ శాన్యభాగమున రంగనాథుడును, ఉత్తరమున నీశ్వరాదిగణములు నారిసింహు డాగ్నేయమునను, నిరురుతి దశయందు భాష్యకారులును, పడమర వైపు ఆంజనేయస్వామి-గరుత్మంతుడును, వాయువ్యమున లక్ష్మి దేవియు - మరలనుత్తరమున ఆదిశేషుడును మధ్యన శ్రీ భూదేవీ సమేతుడగు భావనారాయణుడు నుండిరి. వారందరిని నమస్కరించుచున్నాను.]

యీ ప్రకారంగాను శ్రీ స్వామివార్ని ప్రతిష్ఠచేశి శ్రీ మన్మహా మండలేశ్వరుని నిత్య ప్రత వీర ప్రతాపచోళ భల్లయచోళ మహారాజ రాజరాజభూపాల చక్రవర్తిగారు ప్రతిష్ఠాకాలమందు సకలోత్సవములు జర్గగలందుకు పంచ్చక్రోశ పరివృతుగాను, బాపట్ల ఆముదాలపల్లి యీ రెండు గ్రామాదులు యేకగ్రామం చేసి సహిరణ్యోదక దానధారాపూర్వకంగాను అగ్రహారం సమర్పించినారు ఇందుకు భూప్రమాణ నిర్ణయాలు షడలు 6 శ్లోకాలు —

శ్లో॥ ద్వాత్రింశత్సహస్రాణాం శతమష్టా చరాస్థిరాః
ఏతేదండ విశాలాస్తు భావనారాయణార్పణం॥

[శ్లో॥ ద్వాత్రింశస్తు సహస్రాణాం
శతమష్టౌ చరాస్థిరాః
ఏతేదండ విశాలాస్తు
భావనారాయణార్పణమ్॥]

[తా॥ భావనారాయణస్వామి కర్పించిన భూమి యొక్క కొలత-కుచ్చెల 1 కి 32108 చేతుల పొడవు గల కఱ్ఱతో కొలచబడునది చరస్థిరములతో సమర్పింపబడినది.]

శ్లో॥ ద్విసహస్రం పంచశతం చతుర్దిక్షు పరివృతం,
పంచక్రోశ మితిఖ్యాతం భావనారాయణార్పణం॥

[శ్లో॥ ద్విసహస్రం పంచశతం
చతుర్దిక్షు పరివృతం।
పంచక్రోశ మితిఖ్యాతం
భావనారాయణార్పణం॥]

[తా॥ 2500 వెడల్పు (చేతులు) ప్రమాణముగల భూమిని 5 క్రోసుల మేర గలదానిని భావనారాయణున కర్పించడమైనది.]

యీ ప్రకారంగా అర్పణ చేసిన భావపట్ల పురానకు వుండబడ్డ నిర్ణయం॥

యీ క్షేత్రానకు దక్షిణ భాగమంద్దు పావిలపట్నం యీ పట్నాన్కు పాగ్భాగమంద్ను వీరాంజనేయులు వారు వీరి గుడ్కి భావనారాయణ క్షేత్రాన్కు ౨౫౦ ఘడలు వీర ఆంజనేయులు వారి క్షేత్రాన్కు సహజా వుత్తరభాగమంద్దు కాశికాశక్తి గుడి ఆ గుడి యీ గుడికి ౩౫ ఘడలు కాశికాశక్తి గుడికి సహజా ప్రాగ్భాగం వళ్ళాలంమ్మపురం యీ రెంటికి ౬౦౦ ఘడలు వళ్ళాలంమ్మపురాన్కు వామభాగం ఆగ్నేయదిశ కుంచలమ్మపురం యీ వుభయపురాలు ౨౦౦ ఘడలు కుంచలంమ్మపురాన్కు వామభాగం దక్షిణదిశ శంకరమ్మపురం ఆ పురం యీ పురాన్కు ४०० ఘడలు శంకరమ్మ పురాన్కు వామభాగం నైరుతిమూల శింగ్గారమ్మపురం యీ రెండు పురాల్కు ౫౫౬ ఘడలు శింగ్గారమ్మపురాన్కు వామభాగం ధనుకొండమ్మపురం యీ రెండు పురాల్కు ౫౯౬ ఘడలు ధనుకొండమ్మపురాన్కు వామభాగం వాయువ్యపు మూల మూలకారంమ్మపురం యీ రెండు పురాల్కు ౬౦౦ ఘడలు యీ మూలకారంమ్మపురాన్కు వామభాగం నాగభూషణంమ్మపురం యీ రెండు పురాల్కు ౬౦౦ ఘడలు నాగభూషణమ్మపురాన్కు యీశాన్యపుమూల నాగారుబొమ్మపురం యీ

రెండు పురాలున్ను ౨౫౦ ఘడలు యీ అష్టశక్తులు యీ గ్రామాన్కు కావలి క్షేత్రాన్కు ఈశాన్యపు మూల ఆముదాలపల్లెలో కొండలమ్మపురం ఆముదాలపల్లికి కావలిశక్తి శ్రీ స్వామివారి క్షేత్రాన్కు వాయువ్యమూల నాగేశ్వరస్వామివారి క్షేత్రం శ్రీ భావనారాయణస్వామివారి క్షేత్రాన్కు నాగేశ్వర స్వామివారి గుడికి ౨౮౦ ఘడలు నాగేశ్వరస్వామివారి గుడిక్కి దక్షిణభాగం భైరవస్థానం ౨౦౦ ఘడలు భైరవస్థానాన్కి పడమటి భాగం శ్రీ ఆంజనేయులువారి గుడి భైరవస్థానాన్కి ఆంజనేయుల వారిక్కి ౧౬౬ ఘడలు ప్రావిలపట్నంలోవున్న వీర ఆంజనేయులవారి గుడిక్కి పడమటిభాగం భైరవ స్థానం వీర ఆంజనేయులవారి గుడిక్కి భైరవస్థానానకు ౨౮ ఘడలు భైరవస్థానమంధ్ధున నాగ స్తంభం తిరుకొళం ౧ అందులో డిగుడు బావి ౧ మంట్టి బ్రాంహ్మగుండ్డం ౧ రాతి బావులు ౬ కి ప్రావిల పట్నంలో సాళ్వపురం రామభద్రునింగారిది ౧ పన్నాల చంద్రగిరి వెంకన్నంన్నగారిది. ౧ అన్నంరాజు పురుషోత్తంగారిది ౧ ఆముదాలపల్లిలో కంఠిరాజు సుందరయ్యగారిది ౧ బాపట్లలో మజుందారు రామారాయినింగారిది ౧ చక్రవర్తిగారు కట్టించ్చిన్ని బావులు ౨ స్వామివారి సన్నిధిని ౧ నాగేశ్వర స్వామి గుడిదాపున ౧ యిటిక్కి బావులు ౩౭ కి ప్రావిల పట్నం ౧౩ బాపట్ల ౧౬" ఆముదాలపల్లి ౫ మొగలిపాటిలో తవ్వ చేర్వులు ౫ సంట్ల చెరువు ౧ నాగ స్తంభాలు ౨ కి వూరికె వున్న స్తంభం మీద సకృచ్చం గ్రామవలయ నిర్ణయంగా వ్రాసినారు.

పంచక్రోశ విస్తీర్ణంలో వున్నభూమికి మజాతు చేశ్ని ఘడల నిర్ణయం.

ద్వాత్రింశ స్సహ స్రాణాం శతమష్టౌ చరానిర్ధాః।
ఏకేదండ విశాలస్తు భావనారాయణార్పణం।
ప్రాక్పశ్చిమ దక్షిణోత్తరాలు ౩౨౮౦౦ ఘడలు కుచ్చెళ్లు—
ద్విసహస్రం పంచశతం చతుర్ద్విక్షు పరివృతం।
పంచ క్రోశ మితిఖ్యాతం భావనారాయణార్పణం।

| | |
|---|---|
| కుచ్చెళ్లు | ౨౫౦౦ |
| వనం తోటలు | ౨౦ |
| జయ స్తంభాలు | ౮ |
| విళాసాలు వేసిన రాళ్లు | ౩౨ |
| కక్రాళ్లు | ౪ |

ఈ ప్రకారంగ్గా చక్రవర్తి గారి ఆజ్ఞ మీదను ప్రభరాజు శింగ్గరిగారు అన్నంరాజు పురుషోత్తముడు చంద్రగిరి వెంకన్నంన్న పరాక్రమం వెంకట్రామారెడ్డి వీరు చేశ్ని మశాతు గుడికట్టు నిర్ణయం. యీ ప్రకారంగా భావపట్ల ఆముదాల పల్లి అగ్రహరమున్ను శ్రీ స్వామివారి యొక్క సకలోత్సవములు జర్గగలంద్లుకు నిర్ణయించిన వారై క్రిమికంఠ చోళ చక్రవర్తి గారు బహుదినములు రాజ్యము చేశినారు. తదనంత్తరం చోళ భూపాల దేవునింగ్గారు ప్రభుత్వం వహించ్చి రాజ్యం చేస్తూ శ్రీ స్వామి వార్లకు సదరహి అగ్రహరములు జర్గించిన వారై యీ దేశం కుండినం

రాఘవరెడ్డిగారి పరంగ్గా అధికారం నిర్ణయం చేసిరి గన్కు ఆ రెడ్డిగారు కాలువలు వరవచేశి గ్రామాన్కు వుత్తరం పంటచెరువు త్రవ్వించ్చి శ్రీ స్వామి వార్కి సమర్పించి యీ స్థళంలో నివాసంగా వుండ్డబడ్డ బ్రాంహ్మణులకు దేవతాస్థళాల్కు కుల్తుంగా చేశ్ని భూస్వాస్థ్య వివరం, భీమేశ్వరస్వామి సోమేశ్వర స్వామి శివాలయాలు౨కి నిత్య నైవేద్య దీపారాధనల్కు చర్వు కింద్ద కు౩కాళికాశక్తికి చర్వు కింద్దకు ౨ గర్వున కుచ్చళ్లు ౫ వీరాఆంజనేయులు వార్కి పల్లం కుచ్చళ్లు ౧౪, ప్రాచీనంగా వున్న ప్రావిల పట్నంలో వున్న వీరా ఆంజనేయులు వార్కి పల్లం కు ౧౫౦ శ్రీ రంగం ................ వున్న పెద్ద వెంక్కట భట్టరు వార్కి పల్లం కు ౧౨ స్థానీకుల్కు పల్లం కు ౬ అధ్యాపకులయ్యిన శ్రీ వైష్ణవులకు యన్మిది తెగలవారికి పల్లం కు ౪౫౦ స్వస్తి వాచకుల్కు యిరవై తెగలవారికి పల్లం కుచ్చళ్లు ౮ భోగం వాండ్లకు రెండ్డ తెగల వాండ్లకు కొత్తసానె వాండ్లకు రెండ్డు తెగల వాండ్లకు ౧ భజంత్రీల్కు పల్లం కొంత్త పూలతోటలు చేశే సాతానుల్కు రెండ్డు తెగల వాండ్లకు పల్లం కు ౦౫౦ బయిరాగుల్కు కు ౦౫౦ తిరుమాన్నాలు పూదే వాండ్లకు నల్గురికి పల్లం కు ౦౫౦ యీ ప్రకారం పల్లం ౪౯ నలభై తొమ్మిది కుచ్చళ్లు గర్వుకు ౫ గ్కా దేవభోగం కు ౫౨౦ గర్వు పంట్ట పండ్డే పొలం కు ౮౦౦ కుచ్చళ్లు జిరీబు చేశ్ని పొలం ఘడలు ౩౨౮౦౦ ఘడలు ప్రకారం గాను శ్రీ స్వామి వార్కి నిత్య తిరుపావళి బియ్యం తూమెడు యిరసా దీపారాధనపు వుభయం రెండ్డు వరాహలు రొఖ్ఖ జీతాలు రెండ్డు రూపాయీలు యీ ప్రకారంగ్గా నూట యెన్మిది వరహాల్కు శ్రోత్రియం యేర్పరచిన వారై మరిన్ని నిత్య సేవాకాలమంద్దు తిరుపావళి ప్రసాదములోను స్థానాచార్యులు కు ౧౨ పన్నెండ్డు గింన్నెలు అధ్యాపకుల్కు యెన్మిది గింన్నెలు, స్థానికుల్కు కరణాల్కు పది గింన్నెలు. భజంత్రీలక్కు ఐదు గింన్నెలు, సాతానుల్కు రెండు గింన్నలు, సానెల్కు రెండ్డు గింన్నెలు భోగం వాండ్లకు రెండ్డు గింన్నెలు, దివాణపు వినియోగం రెండ్డు గింన్నెలు యీ నియామక ప్రకారంగ్గాను ప్రసాద వినియోగం జర్గించ్చి స్వస్తిశ్రీ శాలిహహన శక వరుషంబ్బులు ౧౨౨౫ అగునేటి ప్రమాది నామ సంవత్సర చైత్ర శు ౧౦ జయవారం మొదలుకొని కొన్నిసంవ్వత్సరములు ప్రభుత్వంచేశెను. తదనంత్తరం స్వస్తిశ్రీ భావనారాయణ భరణ సరోరుహ విహిత విలోచన శ్రీ లోచన ప్రముఖాఖిల పృథివీశ్వరం కావేరీ తీర కలికాల కులాబ్ది రత్న ప్రమత్త రాజకుమార కంఠీరవ శ్రీ మన్మహా మండ్డలేశ్వర నిత్యక్రియా పుణ్య నిలయ వీర ప్రతాప శూర భల్లయ చోళ మహారాజులుంగ్గారు పట్టాభిషిక్తులై వుత్తరోత్తరాభివృద్ధి ప్రవర్తేయమానం ఆచంద్రతారాక్కముగాను స్వస్తిశ్రీ శాలివాహన శక వరుషంబ్బులు ౧౦౩౨ (1110 AD) అగునేటి విక్రమనామ సంవ్వత్సర ఆషాఢ శు ౧౧ స్థిరవారం కర్కాటక్క పుణ్య కాలమంద్దు శ్రీ మత్సుందర వల్లీ రాజ్యలక్ష్మి సమేతు లయ్ని శ్రీ భావనారాయణ స్వామి వార్కి అత్యంత్త భక్తిని సాష్టాంగ దండ్డ ప్రణామ శత సంఖ్య సమర్పించ్చి అంగ్గ రంగ్గ వైభవములో నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ వరుషోత్సవ తిరుపావళి మొదలయ్ని వుత్సవములు జర్గించ్చి యీ గ్రామాన్కు నలుదిక్కు దిక్కులా పొలిమేర చింన్నెలు యేర్పరచిన వారై ధర్మవంతుడై ప్రభుత్వం చేశెను.

తదనంత్తరం కులోత్తుంగ చోళయదేవ మహారాజులు శా ౧౦౩౯ (1117 AD) లగాయతు ప్రభుత్వం చేశే కాలమంద్దు గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి మహారాజు శా ౧౦౫౬ శకంలోను యీ రాజ్యం ఆక్రమించ్చి ప్రభుత్వం చేశే కాలమంద్దు వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ (1145 AD) అగునేటి రక్తాక్షి సంవ్వత్సర భాద్రపద బ ౩౦ అంగ్గార్క వారం సూర్యగ్రహణ కాలమంద్దు ప్రభువు దగ్గిర దానం పట్టి సమస్తమయ్ని నియ్యోగుల్కు గ్రామ మిరాశీ స్నదులు వ్రాయించ్ని యిచ్చే యెడల యీ గ్రామం బాపట్ల వారు శిఖరం వారు దేశిరాజు వారు ఆముదాలపల్లి వారు స్తానం వారు సూద్రులు శిఖరం వారు జుమలా నియ్యోగుల సంప్రతులు నాలుగు ఆంధ్ర శాఖ సంపతి ౧ సూద్రులు వఖ సంప్రతి వెరశి ఆరు సంప్రతుల వార్కి మిరాశీల. వాజుమాలలో యేర్పాటుచేశి భాగాల నిన్నర్ణయం బాపట్ల వారు మూడు వీసాలంన్నర శిఖరం వారు మూడు వీసాలంన్నర దేశిరాజు వారు వీసం ముక్కాని ఆముదాలపల్లి వారు వీసం ముక్కాని స్తానం వారు పరకా సూద్ర శిఖరం వారు మూడు వీసాలంన్నర అనుభవిస్తూ వుంన్నారు.

తదనంత్తర వీరి వంశీకులయ్ని కుమార కాకతీయ రుద్రదేవ మహారాజు గారి ప్రభుత్వం శాలివాహనం ౧౨౪౦ వర్కు (1318 AD) జర్గిన తదనంత్తరం రెడ్లు బలవంత్తులై గజపతి వార్ని జయించ్చి దేశములు ఆక్రమించ్చి శా ౧౩౪౦ శకం (1418 AD) వర్కు సహోదర పరంపరా ఆరుగురు రెడ్లు ప్రభుత్వం చేశి శ్రీ స్వామి వార్కి పూర్వోత్తరమైన వసతులు జర్పించినారు.

తదనంత్తరం గజపతి శింహ్వాసనస్తుడైన వాంగ్గూల గజపతి కట్కం మొదలుకాని వుదయగిరి పర్వత్తరం వుంన్న గిరి దుర్గస్తల దుర్గములు ఆక్రమించి అత్యంత్త శూరులై ప్రభుత్వం చేశేనుగన్కుయితని కొమారుడు కపిలేశ్వర గజపతి పురుషోత్తమ గజపతి ప్రతాపరుద్ర గజపతి అధికారం చేస్ని తర్వాతను తత్పుత్రుడైన వీరభద్ర గజపతిగారు అధికారం చేశేటప్పుడు నరపతి శింహ్వాసనస్తుడైన కృష్ణరాయలు విజయనగరం నుంచ్చి తూపుర్ దేశాన్కు దిగ్విజయార్ధం బయలు దేరి వీరభద్ర గజపతి వార్ని జయంచ్చి కొండ్డవీటి దుగ్గం పుచ్చుకొని శా ౧౪౩౭ (1515 AD) శకం లగాయతు శా ౧౪౫౫ (1533 AD) శకం వర్కు పద్దెనిమిది సంవత్సరములు ప్రభుత్వం చేశ్ని తరువాతను అచ్యుతరాయలు, సదాశివరాయులు, రామరాయులు, తిరుమల రాయలు, శ్రీ రంగ్గ రాయలు మొదలయ్ని కన్నాటక రాజులు ౧౫౦౦ వర్కు (1578 AD) ప్రభుత్వం చేసిరి. అటు పిమ్మట దేశములు మ్లేచ్చాక్రాంతమై నంద్ను మలికీ విభురాం పాదుషహా వారు త్మరు చేశ్ని వ్యవహారాన్కు సర్కారు సముతు బందీలు మొదలయ్ని కాయిదాలు యేపర్రచే యడల పెద్దపల్లి సంత్తులో దాఖలు చేసి తిమ్మ భూపాల పురాన్కు నిజాంపట్టం అనే నామం పెట్టె యీ గ్రామం నిజాంపట్టం సర్కారులో కలిపి దేశముఖి దేశ పాండ్యాలు మొదలయ్ని బారాముత స్నద్ది హోదాలు నిర్ణయించి మలికీ విభురాహాం సులతాను అబ్దుల్లా తానీషా ఆలంగ్గీరు వారు బహద్దరు నిజాంపట్నం సర్కార్కు బహు దినములు వారి తరఫు అమీళ్ల గుండ్డా అమాని మామ్లియ్యతు జరిగే గన్కు అప్పట్లో పూర్వపు రాజులు చేసిన బహరీ స్వాస్థ్యములు కాష్టుకింద్ద దాఖలు చేసి నిత్య నైవేద్య దీపారాధనలు జరగ గలంద్లుకు క్లుప్తంగా యినాములు మొదలయ్నవి దయచేసినారు.

19)

తదనంత్తరం .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .... .. .... ....
అలంగాలుఙ సుబాకు అధ్యక్షుడై ప్రభుత్వములు చేశ్ని తర్వాతను నిజాములు ముల్కువారు సుబా అధికారం చేసినారు గన్కు వారి తరపు వ్యవహారస్తులు అబ్దుల్లాఖాను, మ్యషలుఖాను, అలీఖోలీఖాను ఖలీఫరాజాఖాను రుక్తుంజంగ్గు కుంద్దురు ఖాను యీ ఆరుగురు నిజాంపట్నం సర్కారుక్కు అమీళ్ళు అయిరి గన్కు వీరి పరంగ్గా ప్రభుత్వం జర్గినది. నిజాములు ముల్కు బహద్దరు సుబావారి పెద్ద కుమారులైన నాసరు జంగ్గు బహద్దరు సుబా ప్రభుత్వం వహించి యీ సర్కాల్లుఙ ఫరాసువార్కి యిచ్చిరి గన్కు స్న ౧౧౬౦ ఫసలి (1750 AD) లగాయత్తు స్న ౧౧౬౭ 1757 AD) ఫసలీ వర్కు యేడు సంవ్వత్సరములు అధికారం చేసి దేవబ్రాంహ్మణ వృత్తులు తీసివేసి దేవాలయములు పాడు చేసి అధర్మ ప్రవర్తకులై ప్రభుత్వం చేసిరి గన్కు సదరహీ ఫరాసు వారి అధికారం యేడు సంవ్వత్సరములలో ఆఖరు సంవ్వత్సరం శ్రీ భావనారాయణస్వామి వార్కి పూజా నమస్కారములు జర్గలేదు తదనంత్తరం స్న ౧౧౬౮ (1758 AD) ఫసలీలో ధర్మాను కూలులై మహా రాజశ్రీ కుంఫిణీ వార్కి యీ తాలూకాల్కి అధికారము అయ్నిది. గన్కు వారి దివాంజీగారు అయిన రాజీ కాంద్రే గులజోగీ జగన్నాథరావు బహద్దరు సర్కారు రాజమహేంద్రిగారు శ్రీ స్వామి వార్కి పునః ప్రతిష్ట చేశి అర్చన శాయడాన్కు గౌతమ సగోత్రసులయ్ని నల్లూరు నృశింహచారుల్ను భార్గవ సగోత్రులయిన శ్రీనివాసుల భావనాచార్యులను నిర్ణయించ్చి యీ స్వామి వారి ఆలయంలో వుండే సోమేశ్వరస్వామి వార్కి ఈ ఆలయాన్కి తూర్పు భాగమంద్ను శివాలయం కట్టించ్చి ఆ లింగ్గ మూర్తిని తీస్కుపోయి ప్రతిష్టచేశి అర్చన శాయడాన్కు స్వర్ణ బ్రంహ్మన అనే శివద్విజుని నిర్ణయించ్చి శ్రీ స్వామి వార్లకు నిత్య నైవేద్య దీపారాధన మొదలయిన వుత్సవములు జర్గగలంద్లుకు చేస్న వసతి భూస్వాస్థ్యం—

నిత్య నైవేద్యాలకు—

| | |
|---|---|
| శ్రీ భావనారాయణ స్వామి పల్లపు పొలం | కు - |
| మెర్క పొలం | కు - |
| శ్రీ సోమెశ్వర స్వామి వార్కి | కు ౩ |
| మెర్క పొలం | కు - |

వుత్సవాల్కు పల్లాన పండ్డిన గల్లాకు పుట్టికి పల్లె అయిదు మానికెలు గర్వునచేశ్ని జరీబు చిరిమేరు కు ౧ కి

తిమిదె కుంట ౧ కి
ముప్పాతికె స్వస్తి వాచకులు కీర్తన భాగవతులు
అర్చకులు జ్న ౧ ౩ కి
పండ్డిన గల్లా రాశి ౧ కి

జ్నం ౧ కి దోశిలి చొప్పున ౧౩ పదమూడు దోశిళ్ళు భజంత్రీలకు
పల్లంభూమి కు ౦।౦ భోగంవాండ్లకు
పల్లం భూమి కు౧।౦ యీ ప్రకారంగ్గాను యినాములు

మొదలయ్న్ని స్వాస్థ్యములు యిప్పించ్చి సకలోత్సవములు జర్గిస్తూ వచ్చినారు. తదనంత్తరం స్న ౧౨౧౨ (1802 AD) ఫసలీ లో కుంఫిణీ వారు యీ సర్కారు యాలం వేసిరి గన్కు రాజా వాసిరెడ్డి వెంకట్టాద్రి నాయుడు బహద్దరు మన్నె సుల్తానుగారు కొనుక్కొని స్న ౧౧౨౧ ఫసలీ (1711 AD) ఫసలీ వర్కు ప్రభుత్వం చేస్తూ శ్రీ స్వామివార్కి కుంఫిణీ అమాని దినములలో జర్గిన ప్రాప్తిని స్వాస్థ్యములు జర్గిస్తూ వున్నాము

బాపట్ల ఆముదాలపల్లికి చక్రవర్తిగా నిర్ణయించ్చిన పొలిమేర చిన్నెల వివరం.

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శా ౫౧౫ అగు నేటి వర్ధమాన వ్యావహారిక చాంద్రమాన ప్రమాదీచ నామ సంవత్సర మీన సంక్రమాణ యుక్త ఫాల్గుణ శు ౧౫ ఆదిత్య వారము చక్రవర్తి గారు నిర్ణయించ్చిన పొలిమేర వివరములు.—

ఈ బావపట్ల అనే గ్రామాన్కు ఆజ్ఞేయ భాగమంద్దున పెరలి అనే గ్రామం వున్నది. ఆ పెరలి గ్రామానకున్ను బావపట్లకున్ను పొలిమేర దక్షణ సముద్రతీరమున పణికేరు అనే యేరు వున్నది. ఆ యేటి పొగరు తలకొమ్మున పొలిమేర కంభం ఆ కంభాన నుంచి దక్షిణ సముద్రమే పొలిమేరగాను పడమటి దిక్కుకై రాగాను మోటుపల్లి అనే గ్రామం వున్నది. ఆ మోటుపల్లికిన్ని బాపట్లకున్ను పొలిమేర సముద్రం దిన్నె మీదను మధ్య అనువు కద్దు ఆ అనువు తూర్పున దిన్నె మీదను పొలిమేర కంభం ౧ ఆ కంభాన నుండి వుత్తరపు దిక్కుకై అడివి చొచ్చి రాగాను యీద అనే వాలు వున్నది ఆ వాలందరిని పోలిమేర కంభం ౧ ఆ కంభాన నుండి యీద వాలె పొలిమేర గాను యీదలోనే వుత్తరపు దిక్కుకై రాగాను అడివి నడుము పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దునే పొలిమేర కంభం ౧ ఆ కంభాన నుండి ఉత్తరపు దిక్కుకై రాగాను అడివి బైలువ కుందేరు అనే పురం వున్నది. ఆ యేటి వద్దు దరినే పెద్ద అడివి పాయెను. లవణపుర్కి బాపట్లకుంన్ను పొలిమేర కంభం ఆ కంభాన నుండి కుందేటి దాటి వుత్తరపు దిక్కుకై రాగాను పొన్నడివి పాయెను. యేటి యొద్దున పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దుననే పొలిమేర కంభం అ కంభాన నుండి కుంద్దేలు పొంన్నడవి తూర్పున దిక్కుకై రాగాను వెదుళ్ల కట్టువ బాటను పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దుననే పొలిమేర కంభం ఆ కంభాన నుండి వెదుళ్ల కట్టువ బాటను పొన్నడవిని రాగాను లవణపుర్కి ఆగ్నేయ భాగమంద్దున పోతినేని పాలెం ఆ పొలాన్కు దక్షిణపు దిక్కున పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున పొలిమేర కంభం ఆ కంభాన నుండి తూర్పుగా రాగాను చెర్కూరి దక్షిణాన బేతిపూడి హద్దు ఆ బేతపూడి తూర్పు అంచ్చు మొదలుకొని వాద అంచ్చున వుండ్డు పుట్టహద్దు యీ సందున శివస్థానం హద్దు చేశుకొని దరివారను అల్లుల కట్ట వద్దున పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున పొలిమేర

కంభం ఆ కంభాన నుండి ఉత్తరపు దిక్కుకై రాగాను వుండ్డు గుంట్ట అనే పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వుత్తరపు దిక్కున పెద్ద పుట్టమీదను పొలిమేర కంభం ఆ కంభాన నుండి రేవడి దిగి వుత్తరం రాగాను పొలిమేర గుంట్ట వున్నది. ఆ గుంట్ట వెంబడినే పొలిమేర కాలువ వున్నది. ఆ కాలువ ముంద్ధర నేచ్చలి మడుగు వున్నది. ఆ మడుగు వద్దుననే పొలిమేర కంభం ఆ కంభాన నుండి యీశాన్యపు దిక్కుకై రాగాను చౌళ్ల దిబ్బ వున్నది. ఆ దిబ్బ దక్షిణపు దిక్కుకడను పొలిమేర కంభం ఆ కంభాన నుండి యీశ్యానపు కిక్కుకై రాగాను కాలువ వున్నది. ఆ కాలువ వొద్దున పొలిమేర కంభం ఆ కంభాన నుండి వుత్తరపు దిక్కుకై రాగాను బాకి కాలువ వున్నది. ఆ కాలువ దక్షిణపు దిక్కుకై రాగాను కాలువ ముందర పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున పోలిమేర కంభం ఆ కంభాన నుండి ఉత్తరపు దిక్కుకై రాగాను చాకి కాలువ అడ్డముగా రాగాను తూవుౙ నుండి అడ్డముగా వచ్చి కలసిన పుల్లవాగు కోడు కద్దు. ఆ కోడు కలిసిన చాకి కాలువ దరిని పొలిమేర కంభం ఆ కంభాన నుండి పుల్లవాగే పొలిమేర రాగాను ఆ మధ్యన చర్కూరికి బాపట్లకు పొలిమేర కంభం ఆ కంభం మధ్యను రెండు కంభాలు ఆ కంభానుండి పుల్లవాగు కోడు పొలిమేరగా ఆ కోడు తూప్పౙకై రాగాను కోటినడుమను పుల్లవాగు గుంట్ట అనే పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దుననే బాపట్లకు రేటూరుకు పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణంగా రాగాను మరిన్ని బాపట్లకు రేటూర్కు ఆ మధ్యను పొలిమేర గుంట్ట ఆ గుంట్ట దక్షిణపు దిక్కున పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణం రాంగ్గాను ఆ మధ్య పొలిమేర కాల్వ ఆ కాల్వ వెంట్టనే పొలిమేర కంభం ఆ కంభాన నుండి తూపుౙ దిక్కుకై రాగాను కోత పోగేరు వున్నది. ఆ పోగెరుదరిని పూండ్ల అప్పికట్ల గ్రామాలకున్ను బాపట్లకున్ను పొలిమేర కంభం ఆ పోగేరి పొలిమేర గాను దక్షిణపు దిక్కుకై రాగాను ముల మడుపున పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున బాపట్లకు వెలిచెలౙను పోలిమేర కంభం ఆ కంభానుండి దక్షిణపు దిక్కుకై రాగాను జే నెలగుంట్ట తూపుౙ దరిగా అడ్వీజొచ్చి రాగాను క్యానంకి మేడి పొలిమేర అక్కడనే నెలకుదుటిక్కి బాపట్లకు పొలిమేర కంభం,ఆ కంభానుండి అడవిబొబ్బ దక్షిణంగ్గా రాగాను అడ్డ గుంట్ట పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున పొలిమేర కంభం ఆ కంభానుండి దక్షిణ దిక్కుకై రాగాను అడ్వీలో బరువు గుంట్ట అనే పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దుననే పొలిమేర కంభం ఆ కంభాన నుండి ఆ దక్షిణపు దిక్కుకై అడ్వీజొచ్చిరాగాను వాలు అనే బయలు వున్నది. అవాలు వెంబ్బడిని మాటు గుంట్ట పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దుననే పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణపు దిక్కుకై రాగాను అడ్వీ జొచ్చి విన్నవాలె జిల్లేళ్ళ చర్వు పొలిమేర చర్వు ఆ చర్వు వద్దున పొలిమేర కంభం ఆ కంభంనుండి దక్షిణపుదిక్కుకైరాగాను అడ లో నూనె గుంట్ట పొలిమేర గుంట్ట ఆ గుంట్ట వద్దున పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణంగా అడవి జొచ్చిరాగాను చీమకోడు పొలిమేర కోడు ఆ కోడు వద్దున పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణంగా శేరం కాటికట్టు వసరియ దారిగాను పాలకాల్వలు దార్నె పొలిమేర కంభం ఆ కంభాన నుండి దక్షిణంగా అడవి జొచ్చిరాగాను పెరలికి బాపట్లకు కనికేటి పొగరు తలకొమ్మన వేశ్ని పొలిమేర కంభం వచ్చి కలిశెను. యీ బాపట్ల భావనారాయణ స్వామివారికి యిచ్ని భూమి తప్పక నడిపించిన రాజులకు మంన్నీలకు దొరలకున్ను నాయకులకున్ను. కాపుల కున్ను కరణాలకున్ను ఆయురారోగ్యములు గలిగి యుండ్దురు.

యీ దేవబ్రాహ్మణ భూమికి తప్పి అపహరించ్చినవారు బ్రహ్మక్షత్ర వైశ్య శూద్ర జాతములలో యవరు తప్పి అపహరించ్చినవారు కాశీలో గంగా గర్భమంద్దు కోటికపిలధేనువులను కోటి విప్రులను కోటి శిశువులను వధించిన పాపాన పోదురు.

కాశీలో యీ శాసనాలలో యెరింగించుచున్నది గన్కు ధర్మమే ఆర్జించుకొవవలశినది.

శ్లో॥ నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యం ధర్మసంగ్రహం।
క్షణం చిత్తం క్షణం విత్తం క్షణం జీవిత మావయోః।
యవస్య కరుణా (నా) స్తి ధర్మసత్వరి తాగతిః।

శ్లో॥ నిత్యం సన్నిహితో మృత్యుః
కర్తవ్యం ధర్మ సంగ్రహమ్।
క్షణం చిత్తం క్షణం విత్తం
క్షణం జీవిత మావయోః
యమస్య కరుణా నాస్తి
ధర్మస్యత్వరి రితాగతిః॥

తా॥ మరణము నిత్యమాసన్నమై యున్నది; ధర్మమును ఆచరించి తీరవలయును, మనస్సు గాని ధనము గాని జీవితము గాని యివి క్షణకాలములో మారును, యమధర్మరాజునకు దయలేదు, అందుచే తొందరపడి ధర్మాచరణ మొనరింపవలయును.

శ్లో॥ మద్వంశ జాః పరమహీపతి వంశ జాతః।
యో భూమిపాః । స్సతత ముజ్జ్వల ధర్మచిత్తాః ।
యేద్ధర్మ మేవ పరిపాలనమాచరన్తః
తత్పాదు కద్వయమహం శివసావ హామీ ॥

శ్లో॥ మద్వంశజాః పరమహీపతి
వంశ జాతాః - యే భూమి పాః
స్సతత ముజ్జ్వల ధర్మ చిత్తాః ।
యేధర్మ మేవ పరిపాలన
మాచరన్తః తత్పాదుకద్వయ
మహం శిరసావ హామి.

తా॥ నా వంశీకులు గాని - పర వంశీకులు గాని యే రాజులు ధర్మకర్మ నాచరించుచుందురో అట్టి మహానుభావుల చరణ ద్వంద్వములును నా తలపై ధరించుచున్నాను.

శ్రీ మత్సుందర వల్లీ సమేత శ్రీ భావనారాయణా ప్రాణమస్తు -

యీ గ్రామం గుడి కట్టుకుచ్చుళ్లు - ౧౭౮ ౩౪౦౻౦కి.

తఫిశీలు

| | | |
|---|---|---|
| ౧౩౫౩౪ | ౦౻౦ | శ్రీ వార్కి పన్కిరాని భూమి- |
| ౧౯-౨ | | చర్వులోపత్కులో వుండే లోదట్టు భూమి, |
| ౩౬౫ | | వాదచవిటి వర్రలు- |
| ౧౬ | | వనం తోటలు కింద్ద భూమితోటలు౨ కి. |
| ౨౩౦ | | అడ్వి కింద్ద వున్న భూమి |
| ౪౦ | | మెరక - చెర్వు గుట్టలు - దొర్వులు |
| | ౦౻౦ | పాడుబడ్డ ఆముదాలపల్లి కుంట్ట |
| ౪౦౪౦౫ | ౦౻౦ | గ్రామకంఠం పాలేలు యిండ్లు ఆవరణాలు. |
| ౧౩౫ | ౩౪౦౻౦ | సేద్యానకు లాయుఖు అయిన భూమి. |
| ౪౦౨ | | శెరీతాల్కు కుచ్చళ్లు |
| ౨౮ | | యినాములు |
| | ౨౪ | పల్లం కుచ్చళ్లు |
| | ౪ | మెర్కు భూమి. |

———

౪౩౦

———

౧౭౮ ౩౪౦౻౦

—: ౦ :—

# 30. బుద్ధాం

కయిఫియతు బుద్ధాం తాలుకే రేపల్లె సర్కారు మృత్యుజా జాంన్నగరు-

యీ గ్రామంలో పూర్వం జయినులు కాపురం చేశ్ని స్తలం యీజయినుల కందరికి కుల గురువు అయినటు వంటింన్ని తన్మతానుసరణ శాస్త్ర ప్రవీణుడయినటు వంటింన్ని మహా ప్రభావ సంపన్నుడయ్ని బిజ్జయుండనే అతను యీ పట్టణమంద్దే మటం కట్టించ్చుకొని నివాసంగా యుండి యీ గ్రామంలో వచ్చె ఫలశ్రియి అనుభవిస్తూ వుండి చందవోలులో వుండ్డే లింగోద్భవస్వామి కింన్ని వుత్సవములు వగయిరాలు జరుగగలందులకు కొండ్డ పడమటి బుద్ధరాజులుంగారి చేతను కొన్ని వృత్తులు ధారా గ్రహితం చేయించ్చి తాను బౌద్ధుడు అయినందున యీ స్వామి వాలజాకు లింగ్గోద్భవ మహాదేవర పాండేశ్వర మహాదేవర అనే నామాంకితములు వహియింప చేశి వుండ్డి వుంన్నంతల్లో తూర్పు దేశస్థుడు అయ్నిఘవంట్టి వానసుడు (?) యీ దేశములు చూడవలయునని వచ్చినంత్తల్లో యా దేశ బ్రాంహ్మణులు సహా పంక్తి యోగ్యత యివ్వక పోయిరి గను అభిమానియై శ్రీశైల పర్వతమునకు వెళ్ళి శ్రీ మల్లిఖార్జునస్వామి వారిదర్శనం చేసుకొని తదనంత్తరం ఆ పరబ్రహ్మ రూపుణ్ణి గూర్చి తపస్సు చేసినంతల్లో కొన్ని దినములకు ఆయన భక్తి తాత్పార్యములకు అనుగ్రహించ్చి ప్రత్యేకమయిన కోరిక యిస్తున్నానని శెలవు యిచ్చిరి. గనుక తమకు వంశపావనుడయినటు వంటింన్ని శివభక్తాగ్రిగణ్యుడయినటు వంటింన్ని సకల వేద శాస్త్ర ప్రవీణుడయినటు వంటింన్ని కొమారుడు కావలెనని కోరినంద్ధున ఆ ప్రకారం ప్రసాదించి అంతర్ధానితుడయినాడు. అటు పిమ్మట మరి కొన్ని దినములకు దివ్యతేజో పుంజుడు అయినటువంటి కుమారుడు వుద్భవించ్చినంద్ను ఆనంద మయుడయి శ్రీ మల్లిఖార్జున స్వామి వారి వరపుత్రుడగు నట్టి మల్లిఖార్జున పండితారాధ్యులు అనే నామాంకితం యేర్పరచినారు అంతట దినదిన ప్రవర్థమానుడై సకల విద్యాపరిపూర్ణుడయి అఖండిత వీర శైవాగమాంత ప్రవీణుడయి అనుపమానుడయి ప్రసిద్ధిపొంది తమ మతోద్ధారకుడయిన శ్రీ బసవేశ్వరుడనే మహాత్ముల దర్శనముచేసి తదనుజ్ఞ వడశి శ్రీశైల ప్రదక్షిణ నిమిత్తార్థమై వెళ్లవలెనని ప్రయాణమయి అనేక శిష్యజన సంఘముతో వస్తూ చందవోలు వచ్చి శ్రీ పాండేశ్వర స్వామి యొక్క ముఖ మంట్టపములో ప్రవేశించ్చి యున్నంతలో సదరహి బుద్ధాంలో నివాసంగా యుండ్డే బిజ్జయుడు యీ మల్లిఖార్జున పండితారాధులవారి విభవాతిశయములు చూచి బలాబలములు కనుక్కొనే నిమిత్తము ప్రసంగములు జరిగించినంద్ను ఆబిజ్జయుని యొక్క ప్రశ్నలు పూర్వపక్షముగా చేసి భౌద్ధమత ప్రభావములు ఖండన చేసి నంత్తల్లో పండితారాధ్యులవారి శివపూజా ద్రవ్యములలో నిత్యానియమముగా వుండ్డే నక్షత్ర హారతి తన శిష్యుడి చేత తెప్పించి బుద్ధాం పంపిస్తూ వుండేవరకూ పండితారాధ్యుల వారి శిష్యుడు గురువు చేత మాట వచ్చునని విమర్శించి ఆ నక్షత్ర హారతి తీసుకు పొయ్యేవాణ్ణి కనుక్కొని వధచేశి తిరిగి వచ్చినంత్తలో బౌద్ధ గురువు తన

శిష్యులను పిలిచి మీరు పండితారాధ్యుల వారివద్దకు వెళ్ళి అక్రమముగా జీవహింస చేశిన వారికి విధి తెలుసుకొని తదనంత్తరం తెలియ చేసి రమ్మనె గన్కు ఆ ప్రకారం వారు వెళ్ళి తెలుసుకొన్నంత్తల్లో యీ ప్రకారం చేయించ్చిన వారికి కండ్లు తోడించ్చడం విధి అని యేర్పరచె గన్కు యీ సంగ్గతి యావత్తు మీ వలనే జరిగినది అని విశదపరచి నంత్తలో ఆయ్న బహు కోపయుక్తుడయి బౌద్ధులు చేసిన కృత్రిమం అని తెలిశి ప్రభావం ప్రకటించవలయునని స్వయం కృతముగా తమ నేత్రములు తీసిరి గన్కు లింగ్గోద్భవస్వామి వారి అనుగ్రహం వల్లను కన్నులు తిరిగి రావడానకు సమాధాన పడక ముప్పంద్దుం పరియంతము యీ ప్రకారంగ్గా కంన్నులు తోడి తదనంత్తరం అక్కడికి దక్షిణం రెండ్డు కోసుల దూర గల గోకర్ణేశ్వరం వెళ్లి శ్రీ గోకర్ణేశ్వరస్వామి వారి దర్శనము చేశ్నింత్తట్లో నిలువు కంన్నులుగా ప్రసాదించ్చినారు గన్కు పండితారాధ్యుల వారు శ్రీ స్వామి వారి సన్నిధానమంద్ను వుండి యీ చందవోలులో శైవులకు శివపూజార్హత లేక పోదునిన్నీ యిక్కడ యీ బౌద్ధులు ఖిలమైపోదురనింన్నీ శాపం యిచ్చి శ్రీశైల ప్రదక్షిణార్థముగా వెళ్లినారు. అంత్తట యీ బుద్ధాంలో నివాసంగా యుండే జయినులు తశ్శాప విశేషం వల్ల దినే దినే ఖిలమై ఆ పట్ణం విచ్ఛిత్తం అయిపోయె గన్కు యిప్పుడు ఆ పట్నం గొప్ప దిబ్బగా యేర్పడి వున్నది. అందుల్లో యిప్పుడు యవరు అయినా తవ్వితే గొప్ప యిటికె రాళ్ళు వగయిరాలు బయలు దేరుతవి. అందులో జయినులు యొక్క శిలాప్రతిమలు మొదలయినవి వున్నవి అని చెప్పుతారు యిదివరకు అక్కడ కాపురముండ్డి విజయం పొందినవారు వేరు. అంతా పాడుగా వున్నది. యిది పూర్వము బౌద్ధులు కాపురం చేశ్ని పట్నం గన్కు బౌద్ధం అని నామం యిప్పటికింన్ని ప్రశిద్ధిగా వున్నది.

ప్రజోత్పత్తి నామ సంవ్వత్సర వైశాఖ బ ౧౩ సోమవారం ది ౨౦ (20) మెయి ఆ.న. ౧౮౧౧ (1811 AD) సంవ్వత్సరం -

మల్లయ్య వ్రాలు.

# అంగలూరు కైఫీయతు

కైఫీయతు మౌజే అంగ్గలూరు పరగణే వినుకొండ్ల ముప్పాతికె వంట్టు యిలాఖే మలరాజు వెంకట గొండ్డారాయునింగారు స్న౧౨౨౭ ఫసలీ (1817 AD) ఫసలీ యీశ్వరనామ సంవ్వతర ఫాల్గుణ శు ౫ లు మజ్కూరి కరణాలు బొగ్గరపు సుబ్బరాజు పాపయ్య వ్రాయించ్చినది.

పూర్వ్వం నుంచి యీ గ్రామానికి అంగ్గలూరు అనే వాడుక. తదనంత్తరం గజపతి వంశస్తుడయిన గణపతి దేవ మహారాజులుంగ్గారి ప్రభుత్వం జరిగిన మీదట కాకతియ్య వంశస్తుడయిన ప్రతాప గణపతి దేవ మహారాజులుంగారి దినాలలో యీ గ్రామం అగ్రహారంగా యేప్పర్చి త్రిపురాంతక దేవర మఠానికియిచ్చి వుండ్డగా కన్నాటకములో సదరహీ గ్రామం మఠస్థులయిన నీలకంఠ దేవరు బొగ్గరపు కస్తూరయ్య అనే ఆరువేల నియ్యోగికి కుచ్చలతో కూడ యీ గ్రామం క్రయదత్తిగా ౩౦౦ వరహాలకు మిరాశీ యిచ్చినారు. గనుక తదారభ్య తద్వంశజులయిన వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వం పరియంతరం అనుభవిస్తూ వున్నారు. తదనంతరం మలరాజు వారి జమీలో వచ్చినమీదట మలరాజు వెంకటాచలరాయునింగారు అధికారం చేస్తుంనది మెట్టలక్ష్మి నారాయణప్ప అనే బ్రాంహ్మడికి ౪౦ వరహాల శ్రోత్రియం నిన్నయించ్చి యిచ్చినారు గనుక తదారభ్య వారు కొంన్నాళ్ళు అనుభవించిన మీదట పెదగుండ్డా రాయనింగారి దినాలలో ఆనంద్ద సంవ్వత్సర మందు పునహా యీ గ్రామం సత్యనంద్ద స్వాముల వారికి యిరవై అయిదు వరహాలు శ్రోత్రియంగా నిన్నయించ్చి యిచ్చి వుండగా కొన్నాళ్ళ మీదట యిందులో ఫలం తక్కువ అయినందున వారు అంత్తట వదులుకొన్న మీదట మలరాజు వెంకట గుండ్డారాయనింగారు ప్రభుత్వానికి వచ్చినది మొదలుకొని అమాని చేసుకొని ప్రభుత్వం చేస్తూ వున్నారు.

కరణం బొగ్గరపు సుబ్బారాజు వ్రాలు —— యీ పాజరాజు వ్రాలు.

# అగ్నిగుండాల కైఫీయతు

కైఫీయతు మాజే అగ్ని గుండాలు పరగణె వినుకొండ ముప్పాతికి వంట్లు యీలాఖే మల రాజు వెంక్కటగుండ్డారావు స్న ౧౨౨౨ ఫసలీ యీశ్వర నామ సంవత్సర ఫాల్గుణ శు ౪ మజ్కూరి కరణం పాపయ్య వ్రాయించినది.

పూర్వం గుండమనే నామాభిధానంచేత గ్రామం వుండ్డగా యీ గ్రామానికి పడమటగా వుండ్డే గండ్లకొండ్డను రాగిచేశే నిమిత్త్యం తోవ్వకూవుండ్డగా విస్తరించ్చి సౌరంగం అయినంద్ను వకనాటి సమయమందున కామాటీల కామగారి విస్తరించ్చి చేస్తూ వుండ్డగా దైవానుగ్రహం తప్పి కొండవడ్డు విరుచుకపడినుంద్ను ఆ కామాటీలు యావత్తు పరలోక గతులయిన్నంద్ను వాండ్ల భార్యలు యావత్తు యీ పర్వత సమీపమందు గుండాలు తవ్వికొని చిచ్చుపేచుకొని అగ్నిప్రవేశమయి నందున తదారభ్యం అగ్నిగుండ్డాలు అనే నామాంక్కితం యేపడ్డది. తదనంత్తరం గజపతి శింహాసనస్తుడయ్ను గణపతిదేవ మహారాజులుంగ్గారి ప్రభుత్వములో వీరిదగ్గ వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శాలివాహన ౧౧౬౭ శకం (1145 AD) శకమంద్ధు ప్రభువు దగ్గిర వానం పట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరిణికపు మిరాశీలు నిన్నయించ్చే యెడల యీ గ్రామానికి శ్రీవత్సస గోత్రులయ్ను ఆపస్తంభసూత్రులు తిరు వెంగళప్ప అనే ఆరువేల నియ్యోగికి యేక భోగ మిరాశీ యిచ్చినారు. గన్కు తదారభ్యం యే తద్వంశజులయినవారు వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వం పరియంత్యం అనుభవిస్తూ వచ్చినారు తదనంత్తరం మొగలాయీలో యీ పరగణా రామరాజు వారికి యిచ్చివుండగా మలరాజు పెద రామారాయనింగారు ప్రబలుడయి రామరాజువారిని సాధించ్చి యీ పరగణాకు జమీ తెచ్చుకొని అనుభవించిన మీదట యీయన కొమారుడయ్ను కొండలరాయనింగ్గారు ప్రభుత్వం చేస్తూ వుండ్డంగా యీయన కామారుడయ్ను సూరన్నగారు చిన రామారాయునింగారు వెంకట నృశింహరాయనింగారు యిందులో వీరి అన్నఅయిన నీలాద్రిరాయినింగారు నరసింహరాయనింగారని దత్తుతీస్కుని ప్రభుత్వం చేశ్ని మీదట చ్ని రామారాయలంగారి కొమారుడయిన పెదగుండ్డా రాయనింగారుంన్ను ప్రభుత్వం చేశ్ని మీదట వెంక్కట గుండ్డారాయనింగారి కొమారుడయ్ను వెంక్కట గుండ్డా రాయనింగారు ప్రభుత్వం చేస్తూవున్నారు. యీ గ్రామ మధ్యమందు ౪ బురుజులు గల కోటవున్నది. యిది పూర్వం మలరాజు కొండ్డల రాయనింగారి తమ్ముడయ్ను వెంకట్కటవల రాయనింగారు యీ వినుకొండ పరగణాలో ముప్పై వూళ్లు పంచుకొని యీ అగ్ని గుండ్డాలలో వుండ్డి అధికారం చేస్తూ యీ గ్రామమంద్ధు కోట కట్టుకొని యిక్కడ కొన్నాళ్లు వుండ్డి అధికారం చేశినారు. తథనంత్తరం యీయన దత్తపుత్రుడయ్ను వల్లారాయనింగారు అధికారం చేశినారు. యీయనకు సంతానం లేదు.

౧ గ్రామానకు తూర్పున శితారామస్వామివారి దేవాలయం పూర్వం మల్లరాజు వల్లారాయనింగారు ప్రతిష్ట చేసినది. యిప్పుడు రెండు కుచ్చెళ్ళ మాన్యం జరుగుతూ వున్నది.

౧ శ్రీ రామలింగస్వామివారి దేవాలయం పూర్వం నెల్లూరివారనే కంమ్మవారు ప్రతిష్ఠ చేశినది. ఖిలమైతే వల్లరాయనింగారు జీర్నోద్ధారం చేశినారు.

గ్రామానికి పడమర సూది మోటకొండ అనేది కూచిగా వున్నందువల్ల దీసికి సూదిమోటకొండ అనే నామం అయ్యినది.

గ్రామానికి వుత్తరం తిరుమల దేవకొండ్డ అనేది వుంన్నవి. యిది స్వయంవ్యక్తమయినస్తళం. శనివారం గ్రామస్థులు కూడి దీపారాధన చేస్తూవుంట్టారు.

గ్రామానికి పడమర గోవులకొండ్డ గుండ్లకొండ అనేవి వున్నవి. యిది పూర్వం యిక్కడ కొంచ్చం గనులు చేశి కంచ్చు తామ్రం కొలుములుబెట్టి చేశినట్టుగా వాడుకొంట్టారు. అందుకు దాఖలా యిప్పుడు కంచు తామ్రం మొదలయ్యినవి కరిగినందుకు దాఖలా పూర్వపు కొలముల జాగా దిట్వెం మొదలయ్యినవి అగుపడుతున్నవి. గనులు సొరంగం తెలుస్తున్నది. తదనంత్తరం మేస్తరు వూబల కలెకటరు దినాలలో యి గ్రామానికి వచ్చి యీ గనుల రాళ్లు తవ్వుకొనిపోయి గుంట్టూరులో తామ్రం కరిగించ్చినారు.

కరణం పాపయ్య వ్రాలు.

# కల్లూరు

భూబందు జాబితా మవుంజె కల్లూరు పర్గణే వినుకొండ ముప్పాతికె వంటు యిలాఖె మల్రాజు వెంకటగుండారావు జమీదారు సన్న ౧౨౨౮ ఫసలీ (1818 AD) ఆ. న. ౧౮౭౯ (1819 AD) సం॥ ది. ౧౦ య్రెపియలు ప్రమాది నామ సం॥ చయిత్ర శుద్ధ ౧౫ శ్రిరవారము ౨౦ బాలజా పగ్గానకు ౧ కి ౬౪ కుంట్టలు ప్రాప్తిని అయ్ని కుచ్చళ్లు ౪౨ కి. మినహా భూములు—

కు ౦॥౦ గ్రామకంఠం
౪ గ్రామాన్కు తూర్పు బత్తిని అయ్యావారప్ప వేయించిన చెర్వు ౧ కి
౧ గ్రామాన్కు తూర్పు యేనె
౨ చవుట భూమి

౭॥౦

౧ డొంకలు ౨ కి
౦॥౦ అంద్దుగులపాటు డొంక ౧ కి
౦॥౦ గంగవరం పొయ్యే డొంక ౧ కి

౧

౪ గ్రామాన్కు పడ్మవ కుండ్ల యేరు
౦।౦ రుద్రభూమి

౫।౦

గాక తతింమ్మా కు ౨౯।౦ కి

సర్వ దుంబ్బాలా యినాములు తాలూకు కు ౪॥౦
కి తఫిశీలు
కు ౦॥౦ వుప్పల శివరామ సోమయాజుల్కు
౦॥౦ వడ్ల కమ్మల్లకు

కయిఫియ్యతు

౧ కరణం అంద్దుగుల పాటి పుల్లంరాజు.

౦౪౦ వెట్టి వాండ్లకు

౦।౦ మాదిగెవాడు.

———

౨౪౦

———

౦౪౦ అంద్దుగులపాటి నరసరాజు

౦౪౦ అందుగులపాటి బంగ్గారక్క

౦।౦ చాకలవాండ్లు

౦।౦ కుంమ్మరవాడు

౦౪౦ మహతాది.

———

౨

———

కట్టుబడి బత్తిని సుబ్బారాయునికి కు ౩ —

సావరం రాజా మన్త్రిరాజు వెంకట గుండ్డారావు సావరం కు ౩

జుమలా సర్వ దుంబ్బాలా యినాములు కట్టుబడి సావరం సమేతు

కు ౧౦౪౦

బాకీ కు ౧౮౪౦

కు

కి ————————————

౦౪౦ వంద్రడ తాలూక్క

౩ మాగాణి అనగా వరిమడి తాలూకు

———

౩౪౦ గ్యాక్క తతిమ్మా —౧౩

కి ————————————

శేవ్యం గర్వు పొలం మాగాణి ౧

సమేతు —

బీడు తాలూక్క కు ౮

జుమలా శేవ్యం కు ౧౮

శిస్తు నిర్ణయం ———

కూ ౪ వుత్తమం కు ౩ మధ్యమం

కు ౩ కనీసము - కు ౮ బీడు తాలూకు జుమలా శేవ్యం మాగాణి సమేతు బీడు సమేతు కుచ్చెళ్లు—౧౮ కి

హొన్నులు

౧౫ ౧ తరం కు ౩ కి కుచ్చెల ౧ కి ౫ వరహాల ప్రకారము
తరం జరిబు కుదెలు తోటలు తాల్కూ కు ౨ కి కు ౧ కి
౬ ప్రకారము.

— తరం కుచ్చెళ్లు ౫ కి మాగాణి గనుక ౧ కి
యిస్తారు గన్కు దానికి శిస్తు లేదు.

— బీడు తాల్కూ ౮ శిస్తు లేదు గనుక దానికి సముతు చేయలేదు.

౧౫ సావరం తాల్కూ కు ౩ కి కు ౧ కి ౫ ప్రకారం కట్టుబడి తాల్కూకు ౩ కి శిస్తులేదు
గన్కు సముతు చేయలేదు.

———

౪౨ హోలు శిస్తు.

———

# కనుమర్లపూడి కైఫీయతు

కైఫీయతు మౌజే కనుమర్లపూడి పరగణే వినుకొండ్డ వంట్టు పాతికె యిలాఖే వాశిరెడ్డి జగన్నాథబాబు స్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ యీశ్వర నామ సంవత్సర ఫాల్గుణ శు ౧౦ లు మజ్కూరి కరణాలు కనుమర్లపూడి మల్లమరాజు యీపిచ్చిరాజు వ్రాయించ్చినది.

పూర్వం కంచర్లలో కృష్ణ గంధర్వుడనే రాజు వుండ్డగా యీ రాజు కుమార్తె పల్నాడు శీమలో వుండే శీలం బ్రంహ్మనాయుడు అనే వెల్మవారు అయిన బ్రింహ్మనాయుడు అన్న పెద్దన్న అనే అతను యీ దేశానికి వచ్చి యీ రాజు కౌమార్తెను పెండ్లాడి వుండగా మరికొంన్ని దినములకు పెద్దంన్నగారు వెల్మవారు అని రాజుక్కు తెల్సి యితణ్ని మనచింన్నది యిక్కడ వుండగా చంపడం యుక్తం కాదని యోచ్న చేశి అప్పట్లో కంచర్ల చెరువులో మక్కు శనగ పండుతూ వుండగా దేవలోకం నుంచి వక దేవాశ్వం ప్రతిరోజున్నూ వచ్చి యీ చర్వులో వుండే శనగ మేశి పోతుంన్ను వుంన్నంతల్లో వక నాటి సమయమందు యీ చెర్వులో శనగ యక్కడపోయ్యేదింన్ని కనపడక వున్నంద్ను దీని కనిపెట్టవలెనని యోచ్న చేశి చర్వు చుట్టున్నూ యెవరు రాకుండా కావలి వుంచ్చి తాను దండ్డదారుడై కావలి వున్న సమయమందున యీ గుర్రం యెప్పటివలెనే దేవలోకాన్నించి యీ శనగనిమిత్తం రాగా ఆ సమయమందు రాజు గుర్రాని చూచి మంద్దుగుండ్డు తోటి వెయ్యగా అప్పుడు యీ అశ్వం గర్భిణీగా వున్నందువల్లనుంన్ను యీ దెబ్బలకు నిర్వహించ్చలేక అంత్తరిక్షాన యెగిరిపోతున్న సమయమంద్దున అశ్వం గర్భంభిన్నమై పిల్ల కిందపడగానే యీ రాజు చూచిన వాడై దీన్ని పట్టుకోవలెనని అనేకమందితో గుంపు కూడి రాగా యీ పిల్ల వీరిని లక్ష్యపెట్టక అందరినీ తరిమి కొట్టుతూ వుండగా అప్పుడు రాజు యీ అశ్వాన్ని సాధించి పట్టుకొని దీన్ని బయట వుంచ్చేది కాదని ముంద్ధు మనకు ప్రమాదం వచ్చునని యోచ్న చేశి భూగృహం యేర్పర్చి యీ భూగృహములో వుంచి వున్నారు. గన్కు యీ పెద్దంన్నను ప్రత్యేకముగా చంపడానకు యుక్తముగా దనింన్ని యీ భూగృహములో వుంచ్చి వుంన్న అశ్వం మీద యెక్కించి నట్టు అయితే యీ అశ్వమే యితనిని చంపుననిన్ని యోచ్న చేశి భూగృహమందు వుంన్న అశ్వాన్ని తీసుకువచ్చి దానికి సకల విదుల శృంగారించ్చి ఆ దేవతా అశ్వము మీద యీతణ్ణి యెక్కించేవర్కు యీ అశ్వము వాయు వేగ మనోవేగము వల్లను యితణ్ణి పల్నాటికి తీసుకొనిపోగా అప్పుడు యితడు దృఢవిత్తుడయినందు వల్లనుంన్ను సమర్థత్వం చేతనుంన్ను యీ అశ్వాన్ని సంబ్బాలించ్చుకొని తమవారి దగ్గరకు వెళ్ళి యీ వృత్తాంతం అంత్తా వారితో చెప్పి వారిని అంద్దరిని పిలుచుకొని యుద్ధ సంన్నద్ధుడై యీ స్తళానకు వచ్చి శత్రువుల యొక్క బలాన్ని కలశినంద్ను యీ గ్రామానకు కదమర్లపూడి అనే నామాంక్కితం వచ్చినది. తదనంత్తరం వాడుక వల్ల కనుమర్లపూడి అనే వాడుక ప్రజల వల్ల అయ్యినది. కలియుగ ప్రవేశం అయిన తనంత్తరం యుధిష్ఠర విక్రయ శకంబ్బులు జర్గిన మీదట శాలివాహన శకప్రవేశం అయ్ని మీదట యీ దేశానికి గణపతి, అశ్వపతి,

నరపతి అనే మూడు సింహ్వాసనాలు యేర్పడ్డవి. గజపతి శింహాసస్థుడయ్ని గణపతి దేవ మహారాజులుంగారు ప్రభుత్వం చేస్తూ వుండగా వీరివద్ద మహాప్రధానులయ్ని గోపరాజు రామన్న గారు శాలివాహనం ౧౦౬౭ (11 AD) శకమంద్దు ప్రభువు దగ్గిర దానం బట్టి సకల సమస్తమయ్ని నియ్యోగుల్కు మిరాశీలు నిన్నఁయించ్చే యెడల యీ గ్రామానికి వశిష్టసగోత్రుడయిన శ్రీశైలపతి అనే నంద్ధవరీకి యేక భోగముగా మిరాశీ యిచ్చినారు గన్కు తదారభ్య తద్వంశజులయినవారు వడ్డెరెడ్డి కన్నాఁటక ప్రభుత్వం పర్యంతరం మిరాశీ అనుభవిస్తూ వున్నారు. తననంత్తరం మొగలాయి ప్రభుత్వములో మల్కి విభురాం పాదుషాహా వారు దేశం ఆక్రమించ్చుకొని పరగణ దేశపాండ్యాలు అమీళ్ళ పరంగ్గా అమాని మామ్లియ్యతు జరిగించుకొంటూ వచ్చినారు. తదనంత్తరం రామరాజు వారికి యీ పరగణాకు జమీ ప్రభుత్వం యిచ్చి వుండ్డగా వారు కొన్నాళ్ళు అనుభవించిన మీదట మలరాజు పెద సూరంన్న గారు రామరాజు వార్ని సాధించి యీ పరగణాకు జమీ సాధించ్చుకొని ప్రభ్వుం చేస్తూ వుండి విస్తరించ్చి సర్కారుకు బాకీ వున్నందు వల్ల యీ పరగణాలో పాతికే వంట్టు గ్రామాలు వాశిరెడ్డి చంద్రమౌళి గార్కి విక్రయించినారు గన్కు అప్పట్లో యీ గ్రామం వాశిరెడ్డి వారి పాతికె వంటులో దాఖలు అయి తదారభ్య వాశిరెడ్డి చంద్రమౌళిగారు పెద రామలింగ్గంన్న గారు యీ పెద నర్సంన్నగారు సూరంన్నగారు యీ చ్ని నర్సంన్నగారు చ్ని రామలింగ్గన్నగారు, జంగ్గంన్నగారు, రామంన్నగారు ప్రభుత్వం చేశిన మీదట రాజా వాశిరెడ్డి వెంక్కటాద్రి నాయుడు బహదరు మన్నె సులతానుగారు ప్రభుత్వం చేస్తూ ఉన్నారు. యీయన కొమారుడయ్ని రాజా జగన్నాథబాబుగారు ప్రభుత్వం చేస్తూ ఉన్నారు.

గ్రామానకు ఆగ్నేయ భాగాన ఖిలమయ్ని రామలింగ్గస్వామి వారి దేవాలయం వున్నది.—పూర్వం మాక్కండ్డేయ ప్రతిష్ఠ.

గ్రామానకు ఆగ్నేయ భాగమందు ఆంజనేయస్వామి దేవాలయం వున్నది. నిత్య నైవేద్య దీపారాధనలకు అరకుచ్చల వెలిగడ పొలమున్ను పరక నీరుగడ పొలమున్ను జర్గుతూ వున్నది.

కరణాలు - కనుమల్లపూడి మల్లమరాజు అనుమతిని పిచ్చయ్యవ్రాలు -

—యీ పిచ్చయ్య వ్రాలు.

# కొచ్చెర్ల కయిఫియ్యతు

కైఫియ్యతు మౌజే కొచ్చెర్ల పరగణె వినికొండ వంట్టు యిలాఖే రాజా వాశిరెడ్డి జగన్నాధబాయి స్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ యీశ్వర నామ సంవత్సర ఫాల్గుణ శు ౫ బుధవారం మజ్కూరి కరణం బొగ్గరపు వెంకృమరాజు వ్రాయించ్నిది.—

పూర్వం నుంచ్చి యీ గ్రామానికి కొచ్చెర్ల అనే వాడుక వుండ్డగా గజపతి వంశస్థుడయ్ని విశ్వంభర దేవు ప్రబలుడై పన్నెండ్డు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశిన మీదట కొమారుడయ్ని గణపతి దేవ మహారాజులుంగ్గారు దేశం ఆక్రమించ్చుకొని ప్రభుత్వం చేశిన మీదట కోట భీమరాజు శింహ్వాసనా రూఢులై రాజ్యం చేస్తూ వుండ్డగా కుళోత్తుగ్గ గొంకృ చోళరాజు కొమారుడయ్ని రాజేంద్ర చోళమహారాజులుంగ్గారు యీ దేశానికి వచ్చి భీమరాజు తోటి యుద్ధం చేశి జయించ్చి దేశం ఆక్రమించుకొని శాలివాహన శకం ౧౦౯౯ శకం (1177 AD) వరకు ప్రభుత్వం చేశిన మీదట కాకతియ్య వంశస్థుడయ్ని గణపతి దేవ మహారాజులుంగారు పృధ్వీ సామ్రాజ్యంచేయుచుండగా శాలివాహన శకం ౧౧౭౦ (1248 AD) అగు నేటి సౌమ్య సంవ్వత్సరమంద్ధు వినుకొండ్డసీమ వెల్గుతూ వుండ్డే యీ కొచ్చెర్ల అగ్రహారంగ్గా యేర్పర్చి త్రిపురాంత్త కేశ్వర మఠానికి సమర్పించ్చి యిచ్చినారు. గనుకృ తధారభ్యం యీ గ్రామం అగ్రహారంగ్గా త్రిపురాంత్త కేశ్వర స్వామి వారి మఠానికి శాలివాహన శకం ౧౩౪౨ (1420 AD) శకం వరకు రెడ్ల ప్రభుత్వం ఆఖరువరకు జరుగుతూ వచ్చినది. తదనంత్తరం ఆనె గొందె. శింహ్వాసస్థుడయ్ని హరి హర దేవ మహా రాయలు ప్రభుత్వములో పూర్వము నుంచీ నడుస్తూ వున్న యీ గ్రామం సదరహీ త్రిపురాంత్త కేశ్వరస్వామి వారి మఠస్థుడయ్ని నీలకంఠ దేవర అనే అతను పూర్వం నుంచ్చి మఠానకు నడుస్తూ వుండే యీ గ్రామం కరణీకపు మిరాశీ గర్భ గ్రామా.... శకం ౧౩౬౬ (1444 AD) అగు నేటి రక్తాక్షినామ సంవ్వత్సర వైశాఖ శు ౧౫ లు భారద్వాజస గోత్రులయ్ని ఆపస్తంభసూత్రులయ్ని బొగ్గరపు కస్తూరయ్య అనే ఆరువేల నియ్యోగికి విక్రయించుకొన్నారు గనుకృ తదారభ్య బొగ్గరపు కస్తూరయ్య వంశస్థులయినవారు సదరహీ గ్రామానికి మిరాశీదార్లు అయి అష్టభోగ సహితంగ్గా అనుభవిస్తూన్నంద్దుకు దాఖలా యేమంటే వీరివద్ద పూర్వం అమరస్థులు వ్రాశియిచ్చిన క్రయదత్తి సనదులు హజరువున్నది. తదనంత్తరం లాంగ్గూల గజపతి, పురుషోత్తమ గజపతి, ప్రతాపరుద్ర గజపతి మొదలయిన గజపతులు ప్రభుత్వం చేశిన మీదట వీరభద్రగజపతి ప్రభుత్వం చేస్తూవుండ్డగా శ్రీ మన్మహామండలేశ్వరులయ్ని కృష్ణదేవ మహారాయలు శింహ్వాసనారూఢులయి పృధ్వీసామ్రాజ్యం శేయుచుండి దిగ్విజయార్ధము బయలువేరి యీ దేశానికి వచ్చి వీరభద్రగజపతితోటి యుద్ధం చేశి జయించ్చి పట్టుకొని దేశం ఆక్రమించుకొని ప్రభుత్వం చేశినమీదట అచ్యుతరాయులు, సదాశివరాయులు, రామరాయుల తిరుమలరాయులు ప్రభుత్వం జర్గిన మీదట శ్రీరంగ్గరాయులు ప్రభుత్వం చేస్తూవుండగా మొగలాయి ప్రభుత్వం వచ్చె గనుకృ మలికృ

విభురాం పాదుషాహోవారు ఫౌజు జమాయించ్చుకొని కన్నాటక పాదుషాహా అయిన శ్రీరంగ్గరాయు లును జయించ్చి దేశం స్వాధీనం చేస్కుని వినుకొండ్డ, బెల్లంకొండ్డ, కొండ్డవీడు దుగ్గాలలో తమ తరపు రాణా బందీలు వుంచి పరగణా దేశపాండ్యాల అమీల్లపరంగ్గా అమానీమాహ్లియ్యతు జరిగించు కొంట్టూవుండ్డే అప్పట్లో యీ వినుకొండ్డ పరగణాకు రామరాజువారు అనేవారు వుండ్డివుండ్డగా మలరాజు పెదరామారాయనింగ్గారి దినాలలో సుబావారి నుంచ్చి యీ పరగణాకు జమీ తెచ్చుకొని అనుభవిస్తూ వుండ్డి కొంన్నాళ్లకు సర్కారుపైకం విస్తరించ్చి బాకీ వుండ్డి యీ వినుకొండ్డ పరగణాలో పాతిక వంత్తు వాశిరెడ్డి చంద్రమౌళిగారికి ఖరీదుక్రింద యిచ్చినారు గన్కు తదారభ్య వాశిరెడ్డి చంద్రమౌళి గారు, పెదరామలింగన్నగారు, పెదనర్సంన్నగారు, సూరంన్నగారు, చ్నినర్సంన్నగారు, బుచ్చయ్యగారు రామంన్నగారు ప్రభుత్వం చేశిన మీదట రాజా వాశిరెడ్డి వెంకట్టాద్రి నాయుడు బహద్దరు మన్నే సులతాను గారు స్న ౧౨౨౫ ఫసలీ (1815 AD) వర్కు ప్రభుత్వం చేశినారు. యీయన కుమారుడయిన వాశిరెడ్డి జగన్నాధబాబు గారు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు. యీ గ్రామం వాశిరెడ్డి వారి వంత్తు కింద్ద వచ్చిన లాగాయతు యీ గ్రామం వాశిరెడ్డివారి సంబంధులయిన శాఖమూరి వారు అనేకంమ్మ వారికి మొఖాసా యిచ్చినారు గనుక వారు యీ గ్రామములో కోట కట్టుకొని బహు దినాలుగా పారంపర్యంగా అనుభవిస్తూ వుంన్నారు.

## యీ గ్రామంలో ఉండే దేవాలయాలు :-

౧ గ్రామ మధ్యమందు శ్రీ చెన్న మల్లేశ్వరస్వామి వారి దేవాలయం సదరహీ మొఖాసా దారు లయిన శాఖమూరి వారే ప్రతిష్ఠ చేశినది. యిప్పుడు అరకుచ్చల అరవీసం మాన్యం నిత్యం నైవేద్య దీపారాధనలకు జరుగుతూ వుంన్నది.

౨ దీనికి సమీప మంద్దు చెన్నకేశవస్వామి వారి దేవాలయం సదరహీ శాఖమూరి వారే ప్రతిష్ఠ చేసినది. యిప్పుడు అరకుచ్చల అరవీసం నీరు పొలం నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగుతూ వుంన్నది.

౧ గ్రామ మధ్యమంద్దు ఆంజ్జనేయుల గుడి, విఘ్నేశ్వరుడి గుడి వుంన్నది. యిదిన్ని శాఖమూరి వారే ప్రతిష్ఠ చేశినది. నిత్యనైవేద్య దీపారాధనలకు జరుగుతూ వుంన్నది. రాశి కాల్చేటప్పుడు సదరహీ దేముండ్లకు దేముడు ౧ కి మూడు దోశెళ్ళు యిస్తూ వుంట్టారు.

గ్రామానకు పడమర చెరువు కట్టమీద ఖిలమయిన శివాలయం. యిది పూర్వం యిక్కడ మఠం జంగాలు కాపురం వుండ్డేటప్పుడు లింగమూర్తిని ప్రతిష్ఠ చేశినందున దాఖలాలు చెర్వు కొమ్ము మీద శిలా శాసన స్తంభం వుంన్నది.

కరణాలు — బొగ్గరపు వెంకమరాజు వ్రాలు
యీ మోటుపల్లి వ్రాలు.

# గండి గనుమల కైఫీయతు

కైఫీయతు మౌజే గండిగనుమల పరగణె వినుకొండ్డ ముప్పాతికె వంట్టు ఇలాఖే మలరాజు వెంక్కట గుండ్డారావు స్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ మజ్కూరి కరణాలు నారాయణప్ప కృష్ణమ్మ వ్రాయించినది.

పూర్వ్వం యీ స్తళానికి పడమర కాకిర్యాల కనుమ వుత్తరం కంబాల కనుమ యీరెండ్డు కనుమల గండ్డి స్తలమంద్ధు గ్రామ నిర్మాణం చేశినంద్ను గండ్డి గనుమల అనే నామం వాడికె అయ్యినది. తదనంత్తరం గజపతి శింహ్వాసనస్టుడయ్ను గణపతి దేవమహారాజులుంగారి ప్రభుత్వములో వీరివద్ద వుండే మహా ప్రధానులయ్ను గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ (1145 AD) రక్తాక్షి నామ సంవ్వత్సరమందు ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయ్ను నియ్యోగులకు గ్రామకరిణీకపు మిరాశీలు నిన్నర్ణయించ్చే యెడల యీ గ్రామానికి భారద్వాజస గోత్రులయ్ను ఆపస్తంభ సూత్రులయ్ను కేసిరాజు రంగరాజు అనే అతనికి మిరాశీ యిచ్చి వుండ్డగా అయ్న మిరాశీ అనుభవిస్తూవుండ్డి ఆయ్నకు మొగసంత్తు లేనంద్ధువల్ల కౌండిన్యస గోత్రులయ్ను చిరుకూరి నర్సరాజు అనే ఆరువేల నియ్యోగికి కుమార్తెను యిచ్చి పెండ్లి చేశి దహోత్ర భాగం చాతమిరాశీ యిచ్చినాడు గన్కు తదారభ్యం చిరుకూరివారి సంత్తతివారు వడ్డెరెడ్డికన్నాటకములో యీ గ్రామం శ్రోత్రియంగ్గా అగ్రహారంగ్గా యేప్పర్చి భాగివారు అనే బ్రాంహ్మలకు యిచ్చి వుండ్డంగా వారు కొంన్నాళ్లు అనుభవిస్తూ వుండ్డి భిలమయినమీదట మొగలాయిలో యీ పరగణా అమానీగా దాఖలు చేస్కుని పరగణా దేశపాండ్యాల పరంగ్గా అమానీ మామ్లియ్యతు జర్గించ్చుకొంట్టూ వచ్చి తదనంత్తరం రామరాజువారికి యిచ్చివుండ్డగా మరికొంన్నాళ్లు అనుభవిస్తూ వుండ్డంగా మలరాజు పెద రామారాయలింగ్గారు హైదరాబాదు సుబావారి నుంచ్చి యీ పరగణాకు జమీ సంపాదించుకొని రామరాయనింగ్గారు, కొండలరాయనింగ్గారు, పెదనర్సన్నంగారు, నీలాద్రిరాయనింగ్గారు, చ్నిరామారాయనింగ్గారు, పెద్ద వెంక్కట నరసింహ్వరాయనింగ్గారు, పెదగుండ్డారాయనింగ్గారు ప్రభుత్వం చేశ్నిమీదట వెంకట గుండ్డారాయనింగ్గారు స్న౧౨౨౭ (1817 AD) ఫసలీవరకు ప్రభుత్వంచేస్తూవున్నారు.

౧ వూరికి పడమర భిలమయిన రామలింగ్గస్వామి వారి దేవాలయం. యిది పూర్వ్వం మజ్కూరి మిరాశీదారుడయిన మల్లపరాజు సంజీవరాయుడు అనే వారు ప్రతిష్ఠ చేశినారు. యిప్పుడు పూజా నైవేద్యాలు జరుగడం లేదు.

౧ గ్రామానికి ఉత్తరం ఘట్టు మీద చక్రాలదు మల్లేశ్వరస్వామి వారి దద్దళం వున్నది. - యిది స్వయం వ్యక్తమయిన స్థళం. పూజా నైవేద్యం జరగడము లేదు. గ్రామములో ఆంజనేయ విగ్రహము వున్నది. పేరంట్టాల పోలేరమ్మ దద్దళం వున్నది. గ్రామానికి పడమరయిన రాతికొండ అనేది వున్నది. పూర్వ్వం యీ ఘట్టు తొవ్వి గవులు చేశి యిన్మ చేశిన్దందుకు దాఖలా పూర్వ గవులు విస్తరించ్చి యీ ఘట్టున వున్నవి. యిక్కడ విస్తరించిన వేపచెట్లు వున్నవి.

— కరణాలు చిల్కూరు కృష్ణమ్మ వ్రాలు
నారాయణప్ప వ్రాలు.

# గుంటుపల్లె కైఫియతు

మహారాజశ్రీ కల్నల్ కాలిన్ మెకెంజీ సర్వెయర్ జనరల్ దొరగారి సముఖానకూ గుంటుపల్లి శ్రీశైలపతి దేశపాండ్యా పరగణె వినికొండ వ్రాయించ్చిన హకీఖతూ.

శాలివాహన శక ప్రవేశమయిన తర్వాతను యేతచ్ఛక గత వత్సరంబ్బులు ౧౦౫౫ (1133 AD) జరిగిన మీదట యీ దేశాల్కు గజపతి, నరపతి, అశ్వపతి, అనేవి మూడు సింహ్వాసనాలు యేర్పడెగనుక గజపతి శింహ్వాసనస్థుడయిన గణపతి మహారాజు శాలివాహన ౧౦౫౬ శక (1134 AD) మొద్దు పట్టాభిషిక్తుడై రాజ్యం చేశేటప్పుడు వీరిదగ్గిర మహాప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ (1145 AD) మంద్దు ప్రభుపు దగ్గిర దానంబట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు నిర్ణాయించ్చి స్థలకరణీకపు మిరాశీలు నిర్ణాయించ్చినారు. తదనంతరం వోరుగల్లు శింహ్వాసనస్థుడయిన ప్రతాపరుద్రదేవ మహారాజు సంతతివారయిన గణపతి కాకతీయ్యా రుద్రదేవ మహారాజుల వారి ప్రభుత్వం శా ౧౨౪౨ శకం (1320 AD) వర్కు జరిగెగనుక వారి సంబంధులయిన కోట భీమరాజు, కేతరాజు మొదలైనవారు ధరిణికోటలో వుండి సదరహీ శకం వర్కు రాజ్యం చేశినారు.

అటుపిమ్మట దొంత్రి అల్లాడరెడ్డి పర్వవేదివల్ల నుంచ్చిన్నీ బలవంత్తుడైనాడు గనుక యితని కొమారుడైన పోలయ వేమారెడ్డి అన్కె ఫౌజును గూర్చి గిరిదుర్గ స్థలదుర్గములు నిర్మాణం చేయించ్చే యెడల యీ వినికొండ్ద కొండ్దమీదను దుర్గం కట్టించ్చి యిక్కడ కొంత్త ఫౌజు వుంచ్చి తాను కొండ్దపీటిలో వుండి పోలయ వేమారెడ్డి, అనవోత వేమారెడ్డి, అన వేమారెడ్డి, కొమరిగిరి వేమారెడ్డి, కోమటి వేమారెడ్డి, రాజన వేమారెడ్డి గార్లు శాలివాహనం ౧౨౪౩ శకం (1321 AD) లగాయతు శా ౧౩౪౨ శకం (1420 AD) వర్కు క్రమేణా నూరు సంవ్వత్సరములు ప్రభుత్వం చేశినారు. అటువెనుక గజపతి శింహ్వాసనస్థుడైన లాంగ్గూల గజపతి గిరిదుర్గ స్థలదుర్గములు ఆక్రమించ్చుకుని శా ౧౩౬౪ శకం (1442 AD) వరకు రాజ్యం చేశెను.

తదనంత్తరం ఆనెగొంది నరపతి శింహ్వాసనస్థుడయిన ప్రౌఢదేవరాయలు ప్రభుత్వం చేశేటప్పుడు రాయని మంత్రి భాస్కరుడు అదివరకు కొండ్దపల్లిశీమ స్థలకరిణీకములో వుండి బహుదానశీలత చేత కీర్తివశుడై రాయల దర్శనానికి కొండపల్లినుంచి విజయనగరం వెళ్ళుతూ వినికొండకువచ్చి వుండగా అక్కడ అదివర్కు వుండే స్థలకరిణీ యొకశేషియై రాగాతురత చాతవుండి తనకు సంభవిచ్చిన రాజబాధలు తెలిపిడిచేసి నన్నువుద్ధరించి మీరాశీ ౧ గ్రహించ్చుమని ప్రార్థించ్చినందున అదే ప్రకారం నిర్వహించ్చి అక్కడ నుంచ్చి విజయనగరం వెళ్ళి యిష్టదేవతా అనుగ్రహం చాతను దానపరీక్షయందు రాయలువారిని మెప్పించ్చి వినికొండ శీమ మీరాశీ రాయపత్రీగా గ్రహించ్చి బహు

మానం పొంది పరగణె మజుకూరు గ్రామాదులలోవున్న భూమికి నాలుగోపాలు భూస్వాస్యమున్నూ వో ౧ వరహాకు పావు చొప్పున సుకరాణాదాయమున్ను వేల్పూరు, గంన్నవరం, భారతాపురం, తిమ్మాపురం, లక్కావరం మొదలయ్ని అయిదు గ్రామాదులు సర్వాగ్రహారములున్ను వ్రాయించ్చుకుని అనుభవిస్తూ వుండగా సదరహి ప్రౌఢ దేవరాయులువారి పింమ్మట గజపతివారు శా ౧౪౩౬ శకం (1514 AD) వర్కు అధికారంచేశిన మీదట నరపతి శింహ్వాసనస్థుడైన కృష్ణరాయలు గజపతివారిని పలాయనంచేశి యీదేశం ఆక్రమించ్చి యావినికొండ్డ శీమకు నాదేండ్ల అప్పయ్యగార్కి అధికారం యిచ్చినారు గన్కు అప్పట్లో రాయని మంత్రి భాస్కరుగార్కి శా ౧౪౩౮ శకం (1516 AD) ధాతునామ సంవ్వత్సరమంద్దు భర్తపూడి అనే గ్రామం అగ్రహారం యిచ్చినారు గన్కు అనుభవిస్తూ ప్రజల నిమిత్తం దేహంచాలించ్చెను. శాలివాహనం ౧౪౫౫ (1533 A D) సంవ్వత్సరమువర్కు కృష్ణరాయలు అధికారం జరిగిన మీదట అచ్యుతరాయులు ప్రభుత్వం చేశేటప్పుడు పయిన వ్రాశిన రాయని మంత్రి భాస్కరునిగార్కి జ్ఞాతి అయ్ని రామయామాత్య భాస్కరుడు ప్రతాపవంత్తుడై అచ్యుతదేవరాయులవారి అనుగ్రహం సంప్పాదనచేస్కుని ఆంధ్రదేశాన్కు ప్రభుత్వంచేశి వినికొండ్డ శీమ స్తలకరిణీకము వుద్ధరించ్చి జ్ఞాతుల రక్షించ్చి కొండ్డవీటి గోపీనాథపట్ల నిర్మాణం చేయించ్చి అచ్యుతరాయులవారి ప్రభుత్వం శా. ౧౪౬౩ శకం (1541 AD) వర్కు ప్రభుత్వంచేశెను.

తదనంత్తరం సదాశివరాయులు రామరాయులు తిరుమల రాయులు శ్రీరంగ్గరాయులు శా. ౧౪౬౪ శకం (1542 AD) లగాయతు శా. ౧౫౦౧ శకం (1579 AD) వర్కు ప్రభుత్వం చేశే యెడల పయిన వ్రాశిన రామయామాత్య భాస్కరునిగారికి జ్ఞాతి అయిన కొండ్డప్ప భాస్కరుడు మహాప్రబలుడై క్షత్రియ కంన్నియను రాయబంధువులు యింట్టను వివాహమై విస్పష్టాలయిన జ్ఞాతులు మీరాశీ నిమిత్తం కలత చేస్తే రాయులవారి అనుమతిని విరూపాక్షస్వామి వారి ఆలయమంద్దు జయరేఖలు కట్టుకుని ప్రమాణ పూర్వకముగా గెలిచి రాయులవారి చాతను పూర్వ మిరాశీ స్వాస్త్య నిర్వాహకాలకు సనదులు వ్రాయించ్చుకుని కొండ్డా దండ్డనాథాగ్రణి అనేష్వంట్టి (అనేటటువంటి) బిరుదు పద్యములు కలవాడై ప్రభుత్వం చేశెను.

శా ౧౫౦౨ (1580 AD) అగునేటి విక్రమ నామ సంవ్వత్సరములో హాజరతు విభురాహీముపాదుశాహా గారు కన్నాటక్కపాదుశాహా అయ్ని శ్రీ రంగ్గరాయ దేవ మహారాయల వారిని జయించి యీదేశం ఆక్రమించుకొని సదరు పాదుశాహాగారున్ను వీరి కొమారులయిన మహంమ్మదు కొల్లిపాదుశాహాగారున్నూ ప్రభుత్వం చేశినారు గన్కు మహమ్మదు కొల్లిపాదుశాహా వారి ప్రభుత్వ కాలమంద్దు కొండ్డప్ప భాస్కరుని వంశీకుడయిన రామలింగ్గ భాస్కరుడు బహుగొప్పగా ప్రవర్తిస్తూ వుండ్డి గుంటుపల్లి వీరమరాజు కొమారుడయిన ముత్తరాజును. బాల్యకాలాన చూచ్చియాదు వుండ్డి అతని యంద్దు రేఖావిశేషాలు చాలావుండ్డుట చేతను శ్రేయోవంత్తుడని విచారించ్చి వినికొండ్డకు కాట్రగుంట్టవారి వెంబడి పోయినప్పుడు తనతోబుట్టు అయిన గంగమ చింత్తగుంట్ట పెంట్టమ రాజ్కు కొమార్తె అయిన తింమ్మగారిని యీ ముత్తరాజ్కు యిచ్చి వివాహంచేశి అవివాహ కాలాన తిరుమలయగారి చేతను అంన్నగారి వెంక్కటయ చేతను అనుమతి వడశి తన తాతలు

కొండ్డపు బాచన్న, చిన్నన్న, క్రిష్టప్పగారి నలుగురిలోను తనతాత. బాచన్న హంశపాతికెను సహిరణ్యోదక కన్యాదాన పూర్వకంగ్గా ధారపోశి తింమ్మగార్కి తన పేరిటి దానపత్రికె యిచ్చి ఆ పడుచుకు జనియించ్చిన కొమాళ్లు తన వంశ భాస్కరులని నియతి పరచి ఆ నియతికి తిరుమలయ గారిని వెంకటయగారిని పడంబరచి అనంత్తర కాలాననే అస్వాస్త్యానకు దక్షత ముత్తరాజు యంద్దే వుంచ్చి యీలాగుగా తన సంస్థానం ఆయన అధీనంగా చెశివుండగా అంత్తట కొంన్ని దినములకు దైవయొగం చేతను దేశంలో కుట్రములు బలిశి భాస్కరునివారునితో పగగొని పోరుతూవుండ్డంగ్గా అకాలోచితోన్కి వారిబలిమి యెక్కువ గన్కు యేనుగవారు. పట్టి కుంట్టివారు కురుచెటివారు, రామ రాజులు వారు, మొదలయినవారు బహుపగతులు గన్కు దేశం విడిచి తిరుమలయగారు వకస్తలాన్కి భాస్కరయగారు వకస్తలాన్కి పోయిరి. మంగ్గళకుంట్టలో వాడవారి దగ్గర పిన్నవారికి ముత్తరాజును వుంచ్చి భాస్కరయగారు గోలుకొండ్డపోయి పాదుశాహ వారి దర్శనం అయి సకల బహుమానాలు పొంద్ది పగవారిని అణచే యత్నాలకు స్నదులు పుట్టించ్చుకోగానే ఆ పగవారె వేగువుండ్డి రామలింగ్గ భాస్కరుని గారి శ్రేయస్సు సంహించ్చక శాబర కృత్యం చేశిరి గన్కు, భాస్కరయగారు అక్కడనే అంత్తరించ్చేను ఆ ప్రాణోత్క్రాంత్తి కాలమంద్దు తన పగ అణచగల వాడు ముత్తరాజు వున్నాడని స్మరించ్చి శరీరం విడిచెను.

ఆ స్థితి విని పరితపించ్చి ముత్తరాజు అనంతకాలమందు రామలింగ్గ భాస్కరున్కి వూర్ధ్వ దైహిక క్రియలు నిర్వర్త్తించ్చి ఆయన పోష్యమయిన పరిజనమును రక్షణచేసుకుంట్టూ వుండ్డి అంత్తట కొంత్తకాలానకు దేశములో కుట్రలు బలుసుట రాజు తెలుసుకొని తమరు అదుర్గములు సాధించుటకు తడవులేదు గన్కు చాలిన తరఫుదారుణ్ని అంపదలచి యఖిలాసుఖానుడు బహుశాస్త్ర హితుడయినందున ఆ కాలానకు తగినవాడని మహమ్మదుఖుల్లీ పాదుశహాగారు అతణ్ని కొండపల్లిలో వుంచినవారై తరఫు ఆతనికి ఇచ్చెను. అతను పాలిస్తూ వుండగా ముత్తరాజు మంగళకుంట నుండి వచ్చి యఖిలాసుఖానుని (యిఖ్లాస్ ఖాన్) తోను ప్రవేశం కల్పించుకొని యుండి అంతకంతకు భాగ్యోదయం చాతకు దాక్షిణుకుడై కార్యదక్షతతో నుండి భాస్కరుని భాస్కరయగారు అవసానమందున్న వుత్తరం చిత్తమందు వుంచి వారి పగతులైన మన్నెవారిని వొకరొకరిని వొకనెపం చాతచంపించి యీలాగుగా కొంతపగ పలుచనగా చేసి దేశముఖుడు భాస్కరుని తిరుమలయ్యగారు విద్వరంచావ వున్నారని ప్రభువుకు తెలుపుడుచేసి, కౌలు యిప్పించి, పిలిపించి, వారికి బహుమానం చేసేందుకు మగడీసీమకు వచ్చి వుండిరి. అనంతరమందు ముత్తరాజుని కొండసీమ మాత్రం ప్రభువు చాతను గుత్తకు పుచ్చుకొని కడమ తరఫులకు పెత్తనం చేస్తూ వుండగా గోలకొండ మహారాజుగారు తలబు చేస్తే ఖానుడుపోయెను అయన వెంబడిని ముత్తరాజు పోయెను. అక్కడ యఖిలాసుఖానుడువారు గతించినందున ఆయన కొడుకు శభానుఖానుకు తరఫు కట్టించు కొనివచ్చి యిక్కడ ముత్తరాజు అతను నిరోధించి, తిరిగి ముత్తరాజు గోలకొండ వెళ్ళి వెనకటి కసుభానిమిత్తం ప్రత్యేకం కచేరీవెళ్లతూ ఒకనాటి రాత్రి కచేరీలో మరచి నిద్రించగా అర్ధరాత్రి ఢిల్లీ నుంచ్చి వుత్తరములు వచ్చి నందున ఆ సమయములో ప్రభుత్వం చేస్తూ వున్న షాహే మహమూదు పాదుశాహాగారు నిషాగావుండ్డి ముతసద్దీని పిలువమని కోరుపద్దార్లకు ఫరుమాయించ్చి నంత్తల్లో వారువచ్చి చూడగా ముత్తరాజు

కచేరిలో నిద్రపోతూ వుంన్నాడుగన్కు లేపుకొనిపోయి హాజరు చేసినంద్దున పాదుశాహావారు ఢిల్లీ నుంచ్చి వచ్చిన వుత్తరాలు యీయనచేత్కి యుంచ్చి వుత్తరాభిప్రాయం చిత్తగించి జవాబు చెప్పకనే మారుత్తరములు వ్రాయమని అజ్ఞాపించ్చి నిద్రాసక్తులయినారు గన్కు ముత్తరాజుగారు దైవజ్ఞుడై నంద్దున వుత్తరాభిప్రాయం చొప్పున బదులు వుత్తరం వ్రాశి పాదుశాహావారు నిద్రలేచిన తర్వాతను అగపరచినాడు గన్కు తమ మనస్సున వుంన్న మతంబే వుత్తరములలోను వుంన్నంద్దున యితను ప్రజ్ఞాశాలి అని తోచిన వెనకటి ... బహుమానం చేయించ్చి కొండపల్లి వినుకొండ్ల బెల్లంకొండ్ల, కొండ్డవీడు యీ నాలుగుదుర్గాలున్నూ, అద్దంకిశీమ, పలనాటి శీమ, కందుకూరి శీమ, నెల్లూరిశీమ, వుదయగిరిశీమ, ... శీమ, పొదిలిశీమ, మారెడ్లశీమ, ధూపాటిశీమ, ధరణిశీమ, కంభం మెట్టుశీమ, నంద్దిగామశీమ, వల్లగొండ్లశీమ, మొదలయ్ని పద్నాలుగు శీమల్కు అధికారంయిచ్చి పంన్నెండ్డువేల గుర్రం నలభైవేల బారున్ను తయినాతిచేశి యేనుగరాయుడు, చుండివారు, జిల్లివారు, మొదలయిన పాళెగాండ్లను శిక్షించ్చేటట్లు పలకుందయచేశి యేనుగ బహుమానమున్ను అందలాలు ... కాశ్వములు మొదలయ్ని వాహములు యిచ్చి పాదుశాహా అనే ఖితాబుంన్నుదయచేశినారు గన్కు ముత్తరాజయ్యవారనే పద్దుపుచ్చుకొని దేశములోకివచ్చి సదరహి పాళేగాండ్లను శేపించ్చిన భాస్కరుని వారి పగవారిని, కొంద్దరిని తలలుకొట్టించ్చి కొంద్దరిని యేనుగు కాలకట్టించ్చి నశింపచేసి యట్లు చెడదుంన్నవ స్వాస్థ్యాలుపునః నిర్వహించ్చి భాస్కరుని తిరుమలయగారు వెంకటయగారికి కూచుణకొని రామలింగ్గ భాస్కరుడు యిచ్చిన దానపత్రిక చూపి మీరున్ను దానపత్రిక యిచ్చి పంచ్చి యియ్యవలెనని చెప్పకుంట్టె సంతోషపడి పశ్వాది పంచ్చి లోహ విభూతిగాగృహారామ సస్యక్షేత్రవాపీకూనతటాకవననిధి నిక్షేప గ్రామ గ్రామ కరణిక అగ్రహార ఖంద్రికె ఆగామి గ్రామ భవిష్యల్లోభసహితంగ్గా పంచ్చి దాసదాశి జనులను కమతగాండ్లను దేఖీలు పంచ్చి, పాతికె భాగం యిచ్చి ప్రతిగ్రామ స్వాస్థ్యం పంచ్చి యిచ్చి అగ్రహారాలు తోటలు చెట్లు పంచ్చి యిచ్చి పునః తమరు దానపత్రికె యిచ్చి పరమేశ్వరార్పితంచేశిరి గన్కు తదాదిగా అవిచ్చినా సంభవం అవుతూవుంద్దెను వారు యిచ్చిన దానపత్రం తింమ్మగారి పెద్దకొమారుడు భాస్కరయగారి పేరిటికి భాస్కరయకేయిచ్చిర్. యీలాగుగా పాతికెముప్పాతికె భోగాలు చొప్పున భోగభోగాలు చెల్లుతూరాగాను బహుదినములు ముత్తరాజయ్యవారు రాజ్యంచేశి సకల దానాల చాతను అర్థిజన దారిద్ర్యమును దరిద్రిపెట్టి రెండవ పాదుశాహు పదురెండ్లవ రుద్రుడుయది ప్రతాపమార్తాండుడు వీరముత్తడు ప్రథాన శిఖామణీ ఎడు ... మండలీకృత పిచండ్ల ... మత్త వేదండ్ల భుజాభుజాగళలుడు ... ధనాఢ్యుడు ... బిరుదో, రెండవ పాదుశా... అనే పద్యాలు రాజసాన్నిధ్యమంద్దు చెల్లించుకుని సరసకీర్తులు వరశి దానస్తోత్రాల చెతను కీర్తి ప్రతాపాలు వడశి సకలమన్నలను గెలచి సకల పగలు అణచి వసువేటి నంద్దాపురాలకు పోయి జయించ్చి జయమురొజ్కు వచ్చి సర్కారు నవుకరీలో మజీణముబారకు దయ సంపాదించ్చుకొని సదరువ్రాశిన ... ములకు శాలీవాహనశక వరుషంబులు ౧౫౨౪ (1602 AD) అగునేటి శుభకృతుసంవ్వత్సరం లగాయతు శా ౧౫౯౦ (1668 AD) అగునేటికీలక సంవ్వత్సరం వర్కు అరువైఆరు సంవ్వత్సరములు రాజ్యం చేశి శివఅయిక్యము పొంద్దెను. ఆయన కొమారుడు భాస్కరయగారు సకల విద్యాపారంగ్గతుడై రాజ్యంచేశి సకల ధర్మాలుచేశి రాజింట్ల గణికులకు షంట్టాల్ల పంన్ను తగిలితేను తనదేషట్టంగ్కా

ఘరికలదో అని గోలకొండ్డకు పోయి బహుగా జయించ్చి అదిపనిలేకుండ్డా ఫరమానాతెచ్చి యిటు వలెగా రాజ్యంచేస్తూ తమ తండ్రిగారు పాదుశాహా నవుకరిచేశినారున్ను తాను పాదుశాహా హోదానే పొంద్ధవలెనని రాజమాతను గూర్చి పునశ్చర్యచేశి సంత్తలో అంమ్మవారు ప్రత్యక్షమయి యీ జన్మ మంద్దు నలభ్యముకాదు జన్మాంతరముంద్దు నీ మనోభీష్టం జరుగుతుంద్ది అని ఆనతిచ్చినంత్తల్లో జగన్మాత వాక్యములు ఆనందించ్చక ప్రస్తుతమంద్దే కావలెనని మూర్ఖించ్చిరి గన్కు దేవి భార్యా రూపంగ్గావచ్చి హతంచేశినంద్దున ఆయన లింగ్గైక్యమాయెను. అనంత్తరకాలాన ఆయన తంమ్ములు రామలింగ్గంన్న ముంమ్మడి ముత్తరాజు అనెపద్దు వడశి పాదుశాహావల్ల యేనుగు బహుమానం పొంద్దె, బహుదినాలు వినికొండ్డ కొండ్డవీటి హవేలీని యేలి ఆయన అంత్తరించ్చెను. అటుపింమ్మట యీ రామ లింగ్గంన్నగార్కి అంన్నగార్రైన సదరహి భాస్కరయ్యగార్కి కొమారుడయి. మృత్యుంజయుడు వినికొండ్డ పరగణాకు మాత్రం అధికారంచేశి మిరాశీల వాజుమాలును గురించ్చి పాదుశహా ఫరమానా సంప్పాదనచేస్కుని చనిపోయిన సమయమంద్దు వీరి కొమారులయ్ను యల్లప్పగారు భాస్కరుని బాచంన్నగారు చింన్నవార్రై యుండ్డంగ్గా సదరహి తానీషా పాదుశాహా వారు అక్కన్నమాదంన్న గార్లను వజీలుగావుంచ్చుకుని ప్రభుత్వంచేశేయెడల పలనాటి తాలూకా జమీదారుడయిన రామరాజవారు వినికొండ్డ పర్గణాకు దేశాహి సనదు తెచ్చుకుని నూటికి అయిదు మాడల రుసు మున్ను పరగణా దరోబస్తు గ్రామాదులలో నూటఅరువై కుచ్చళ్లు భూమి సావరం వ్రాయించ్చ కుని పరగణా అధికారంచేస్తూ దేశపాండ్యాలను లక్ష్యపెట్టకుండ వుండిరి గన్కు గుంట్టుపల్లి యల్లప్ప గారు ప్రవీణులయి భాస్కరుని బాచంన్నగారు తమరు కలుసుకొని రామరాజు వీరంన్నగారిని ఫలా యనం చేశేటి కొరకున్ను ౧౧౦౬ ఫసలీలో (1696 AD) బెల్లంకొండ పరగణాదేశ పాండ్యాలు బెల్లంకొండ్డ ఖిల్లా నాయకుడుగా వుండ్డే మల్రాజు సూరంన్నగారికి పరగణా మజుకూర్కు దేశము సనదు వ్రాశియిచ్చినారు గన్కు నంన్నూరు మంద్దితో స్తొమంగ్గా వుండి వున్నంత్తల్లో ఆయన దగ్గిర్కి వెళ్ళి భాస్కరుని బాచంన్నగారు గుంట్టుపల్లి యల్లప్పగారు సూరంన్నగారికి సాహాయం తెచ్చుకునీ రామరాజువారి తెటి రెండ్డు మూడు లడాయిలు చేశి తుదకు సంమ్మతి పడుకొని దేశపాండ్యాలు మల్రాజు సూరంన్నగార్కి వినికొండ్డ పరగణాకు స్న ౧౧౧౧ ఫసలీ (1701 AD) సాలువృష సంవ్వత్సరములో మంన్నె కావలి మిరాశీ వ్రాశియిచ్చి నూటికి అయిదు మాడలు రుసుం పరగణా మజుకూరులో పెద్దవూర్కి కుచ్చల చింన్నవూరికి అరకుచ్చల ఖుల్లసు నూటయాభై కుచ్చళ్ళ పొలం సావరం వ్రాశియిచ్చినారు. ఆ ఫసలీలో దేశాహి (దేశాయి) రామరాజు వీరంన్న వక వంట్టుంన్ను మల్రాజు సూరంన్న వక వంట్టుంన్ను దేశపాండ్యా లయ్ను భాస్కరుని బాచంన్న గుంట్టుపల్లి యల్లప్పగారు వకవంట్టూ, యీ ప్రకారంగ్గా మూడు వంట్లు చేస్కుని పదిసంవ్వత్సరములు జరుపుకున్నారు. అమలు ముబారసుఖానుని వారిది యీ సర్కారులో ఆమీలుశేకుసాహెబు వున్నారు స్న ౧౧౨౧ ఫసలీ (1711 AD) సాలు శేకుసాహెబు అముల్లో మల్రాజు సూరంన్న బేరీజు చడావు మూడువంట్లుకు తానే తాహదు (తహద్దు) వ్రాశి అర్ధం చెల్లించలేక ఖయిదులోవచ్చి కొమారుణ్ని గిరువులో వుంచ్చి పైకం చెల్లించుకుంటూ ఆయివజు లేక పోయినబాకీకి పరగణె మజుకూరు నాల్గువంట్లుచేసి అందులో నందిపాటి వంట్టు అనే వకవంట్టు చింత పల్లి తాలూక జమీదారుడయిన వాసిరెడ్డి చంద్రమౌళిగార్కి స్న ౧౧౨౪ ఫసలీ (1714 AD) జయ

నామ సంవ్వత్సరములో యెనిమిదివేల వరహాలకు విక్రయించి సదరహి పైకం సర్కార్కు చెల్లించి కొమారుడయిన రామారాయునింగ్గారిని గిరవువదలించ్చుకుంన్నారు.

తదనంత్తరం అల్లీజాబేగు అనే అమీలు వచ్చి స్న ౧౧౨౬ ఫసలీ (1716 AD) పర్యంత్తరం తాలూకా అమానీచేశి అమలుచేశినాడు. స్న ౨ ౧౧౨౭ ఫసలీ (1717 AD) లో మల్రాజు సూరంన్నగారు ఆత్మరోగంచేతను అంతరించిపోయినాడు. యీయన కొమారుడయిన రామారాయునింగారు ప్రభుత్వం చేశినాడు. స్న ౧౧౨౮ ఫసలీ (1718 AD) లగాయతు స్న ౧౧౩౩ ఫసలీ (1723 AD) వర్కు ఖాజ్జాబాదుల్లాఖాను అమలు తాలూకా అమానీచేశి జమీదాలఁకు రోజు ౧ కి గ ౨ రెండు వరహాల చొప్పున యిస్తూ వచ్చినాడు.

మినయి ప్తిదాయ (మొదటనుంచి) స్న ౧౧౩౪ ఫసలీ (1724 AD) లగాయతు స్న ౧౧౩౬ ఫసలీ (1726 AD) వర్కు అమీలు కశింబేగుఖాను ఆయ్న పరగణా జమీదారుకు తెరుగడ. చేశి యిచ్చినారు. స్న ౧౧౩౭ ఫసలీ (1727 AD) లగాయతు స్న ౧౧౩౯ (1729 AD) పర్యంతం ఖాజారహమతుల్లాఖాను అమీలు ఆయన అమల్లోను పరగణా జమీదారు పరంగ్గానే యుస్న స్న ౧౧౪౦ ఫసలీ(1730 AD)లగాయతు స్న ౧౧౪౨ ఫసలీ(1732)వర్కు అమీలు యహతిదాహోతు ఖానుడు ఆయన అమలులోను తాలూకా అమానీచేశి జమీందాలఁకు రోజుఖర్చుఁకు యిస్తూవచ్చినాడు. స్న ౧౧౪౩ ఫసలీ (1733 AD) సాలు హలాఖాలీఖాఁ అమీలు ఆయ తిరిగి జమీదాలఁ మారీఫత్తు చేశినాడు. ఆ ఫసలీ లగాయతు స్న ౧౧౪౫ ఫసలీ(1734 AD)పర్యంత్తం అమీలు జాఫర్‌అల్లీఖానుడు వశము.ఆయన కమామీసు కొంచ్చం దినములు తాలూకా అమానీచేశి ఆఖరు జమీదాఁ పరంచేశినాడు. స్న ౧౧౪౬ ఫసలీ(1736 AD)సాలు,జాఫరల్లీఖాన్ తాలూకు సాయబు మహమ్మదు ముబారకుఖాను ఆ ఫసలీ లగాయతు స్న ౧౧౪౪ ఫసలీ (1734 AD) పర్యంతరం అమీలు హసఁమును వరఖాను స్న ౧౧౪౯ ఫసలీ (1739 AD) లగాయతు స్న ౧౧౫౦ ఫసలీ (1740 AD) పర్యంత్తరం అమీలు........మల్రాజు రామారాయనింగ్గారు పరగణే మజుకూరి తాహదు (తహద్దు) పయికం చెల్లించి నుదున మద్దిరేల దగ్గిరను నష్టపెట్టి తాలూకా అమానీ చేశినాడు. ఆ దినములలో పయిన వ్రాసిన గుంటుపల్లి యల్లప్పగారి కుమారుడయ్ను శ్రీశైలపతిగారు తండ్రిగారి తరుణమందు రాజవోలు మజుకూరు దేశపాండ్యాగిరి హోదాలో వుండివుంన్నారు. స్న ౧౧౫౧ ఫసలీ (1741 AD) లగాయతు స్న ౧౧౫౩ ఫసలీ (1734 AD) పర్యంతం అమీలుహసన్ మునువరఖాను ఆయన కమామీసు కొంన్ని దినములు తాలూకా అమానీచేశి పయ్ని వ్రాశిన రామారాయునింగారికి సంత్తు లేనందున వారి జ్ఞాతి అయ్ని నీలాద్రిరావు రాపిపోడు మనవతిఁ అనుభవిస్తూవుండగా తీస్కువచ్చి తాలూకా అతని పరంచేశినారు. ఆఫసలీ లగాయతు స్న ౧౧౫౪ ఫసలీ (1744 AD) సాలుతిర్గి అమీలు బాలకిసఁ అతని అముల్లో తాల్లూక జమీదాలఁ పరంగ్గానే వుంన్నది. స్న ౧౧౫౫ ఫసలీ (1745 AD) హిస్సామోహద్దీనుఖాఁ అమీలు స్న ౧౧౫౬ (1746 AD) లగాయతు స్న ౧౧౬౦ ఫసలీ (1750 AD) పర్యంత్తం అమీలు మెహతరంఖానుడు ఆయన కమామీసు కొంన్ని దిన్నములు తాలూకా

అమానీచేశి ఆఖరు జమీదాలక పరంచేశినాడు సన్ ౧౧౫౭ ఫసలీ (1747 AD) సాలు పరగణా మజుకూరు తాహదు (తహద్దు) పయ్కుం చెల్లించనందున నీలాద్రిరావుగారిని హతం చేసినాడు. తిర్గి మల్రాజు చినసూరంన్న యేడాది దొరతనంచేశి పరగణె వినికొండ్డ పాతికెవంట్టున గురించి వాసిరెడ్డి చిన్ననర్సంన్నగారి తోటి విరోధించి వీరపల్లిపాయ దగ్గిర లడాయీచేశి హతమయినాడు. అటు తరువాతను చినసూరంన్న తమ్ముడయిన చినరామారాయునింగ్గారు దొరతనం చేశినారు. సన్ ౧౧౬౨ ఫసలీ (1752 AD) లగాయతు సన్ ౧౧౬౭ ఫసలీ (1757 AD) పర్యంతం ఫ్రాంసువారి అమీలుమురుషదు ఆమీలు వారి కమామీసు తాలూకా జమీదాలక పరగ్గాంనే వున్నది. వారి అములు ఆఖర్కు ఆ చినరామారాయునింగ్గారు ఆత్మరోగంచేతను హతమయినాడు.

సన్ ౧౧౬౮ ఫసలీ (1758 AD) సాలు మొదలుకొని ౧౧౭౦ ఫసలీ (1760 AD) పర్యంతరం అమీలు హసనల్లీఖాన్ మల్రాజు నరసారావు జమీదారిలోనే వున్నాడు సన్ ౧౧౭౧ ఫసలీ (1761 AD) సాలు మొదలుకొని సన్ ౧౧౭౩ ఫసలీ (1763 AD) పర్యంతరం అమీలు మనుసర జంగ్గు సన్ ౧౧౭౪ ఫసలీ (1764 AD) లగాయతు సన్ ౧౧౭౮ ఫసలీ (1768 AD) పర్యంతరం అమీలు ఫైజల్లీఖానుడు సన్ ౧౧౭౮ ఫసలీ (1769 AD) లయగాతు సన్ ౧౧౮౩ ఫసలీ (1773 AD) పర్యంతరం రాజాచిరంజీవనదాసు అమలు చేసినాడు అతని అమాని అముల్ సన్ ౧౧౮౦ ఫసలీ (1770 AD)లో మల్రాజు నరసారాయినింగ్గారు ఆత్మరోగంచేతను చనిపోయినాడు గన్క జమీదారి పెదగుండ్డారావుగారు చేశినారు. సన్ ౧౧౮౪. ఫసలీ (1774 AD)లో శలింఖాన్‌భాయి జప్తికివచ్చినారు. ఆనీల్ ముష్వెజషేక్ జనాభావారు సన్ ౧౧౮౬ ఫసలీ (1776 AD) వర్కు ప్రభుత్వంచేశినారు. సన్ ౧౧౮౭ ఫసలీ (1777 AD) లో తాజుద్దీన్‌ఖానుడు అమీలు సన్ ౧౧౮౮ ఫసలీ (1778 AD)లో సయ్యదు ఫత్తుల్లాఖాను అమిలైవచ్చి సదరహి ఫసలీ లగాయతు సన్ ౧౧౯౦ ఫసలీ వర్కు మూడు సంవ్వత్సరములు అధికారంచేశి వినికొండ్డఖిల్లా తీస్కుని ఠాణ్యంవేసినాడు.

సన్ ౧౧౯౧ ఫసలీ (1781 AD)లో యీసర్కారు సయిపుజంగ్గువారి పరమయినంద్దున అతని తరపున యిభరాంఖానుడు అమీలైవచ్చి అధికారంచేశే యెడల మల్రాజు చినరామారాయినింగ్గారి కొమారులయ్ను పెదగుండ్డారావుగారుంన్ను నరసారాయినింగ్గారి కొమారులయిన వెంకట్రగుండ్డారావుగారుంన్ను తాలూకా పంచ్చుకొని దొరతనంచేశినారు

సన్ ౧౧౯౭ ఫసలీ (1787 AD) పర్యంతం సయిపు జంగ్గుగారి ప్రభుత్వం జరిగెగన్కు తాలూకా జమీదాలక పరంగ్గాన్నేవుంచ్చినారు సన్ ౧౧౯౮ ఫసలీ (1788 AD)లో యీసర్కారు కుంఫిణీవారు పరమాయగన్కు మూడు సంవ్వతరములు అమానీచేశి మేస్తరు సట్లేరుదొరగారుంన్నూ మేస్తరు యాజుదొరగారుంన్ను పరగణె మజుకూరు దేశపాండ్యా పయిన వ్రాశిన గుంట్టుపల్లి

శ్రీశైలపతిగారి కొమారులయ్ని సాంబంన్నగారి పరంగ్గా అమాని మాఖ్లియ్యతు జరిగించినార. స్న ౧౨౧ ఫసలీలో గుంట్టూరు సరకారు బంద్దరు డివిజన్ కలిశి మేస్త్రరు సట్లేరు ధోరగారి పరమాయ గన్కు సదరహి ఫసలీ లగాయతు స్న ౧౨౦౨ ఫసలీ (1792 AD) పర్యంత్రం దేశపాండ్యా అయ్ని గుంట్టుపల్లి సాంబంన్నగ్గారి పరంగ్గా ఆమాని అముల్ జరిగ్గించినారు.

స్న ౧౨౦౩ ఫసలీ (1793 AD) పరగణే మజ్కూరు జమీదాలకు తెసగడచేశియిచ్చి నారు గన్కు స్న ౧౨౦౭ ఫసలీ (1797 AD) లో ... పెదగుండ్డారావు వెంక్కట గుండ్డా రావుగారు తాలూకా విభాగములు అధికారం చేశినారు.

తర్వాత పెదగుండ్డారావుగారు తాలూకా భరించ్చలేక వెంక్కట గుండ్డారావుగారి పరం చేశినారు గన్కు దరోబస్తు తాలూకా అయ్ని ప్రభుత్వంలో జర్గుతూవుంన్నది. పెదగుండ్డారాయినిం గారు తాలూకా వెంక్కట గుండ్డారావుగారి పరంచేశ్ని కొద్ది దినములలో చనిపోయినారు.

## రుసుం సావరాల సంగతి :

తానీషావారి ప్రభుత్వములో రామరాజువారు దేశాహి స్నదు (సనదు) తెచ్చు కొంన్నారు. గన్కు నూటికి అయిదు మాడలు రుసుం పరగణా దరాబస్తు గ్రామాదులలో కు ౧౬౦ కుచ్చళ్ల భూమి సావరం యీప్రకారానకు స్నదు (సనదు) తెచ్చుకుంన్నారు గన్కు ఆచొప్పున నడుస్తూవుండ్డగా స్న ౧౧౭౫ ఫసలీ (1765 AD) సాలు రాజావారు యతిరాజ్ ఫర్మాయించ్చి తాలూకా పలునాడు బేధఖలుచేశి ఆమానీ చేయించ్చి మాపర్గణా మిరాశి బాపతులు రుసుం సావరాలు దాఖలు సర్కారు చేయించ్చుకుంట్టూ వత్తురు స్న ౧౧౭౬ ఫసలీ (1766 AD) వర్కు మల్రాజు వారి తాలూకా వినికొండ్డ పర్గణాలో వో ౨౫౦ రుసుం వుండ్డును. స్న ౧౧౮౦ ఫసలీ(1770 AD)లో ఖాజాహసన్‌ఖాన్ వీరి తరఫునుంచ్చి భగవంత్తరాయుడు వచ్చి వరహాకు మూడు మాడలు ఛడాయించ్చి వో ౬౨౫ రుసుం దేహతు తాల్లూకు సాయరీ (?) మీదను వో. ౧౨౫ సావరం కు ౧౨౦ కి కు ౧౩ పొన్నులు (హోన్నులు) ౧౦ చొప్పున పోన్నులు (హోన్నులు) జుమలా వో. ౧౯౫౦ నిర్ణయంచేస్కుంన్నారు యిదే ప్రకారం వాశిరెడ్డి వారి తాల్లూక వంట్టు నంద్దిపాడు పరగణే వినికొండ్డ మీదను నిర్ణయంచేశినారు. అచొప్పుగా స్న ౧౧౮౯ ఫసలీ పర్యంత్తరం జర్గినది. స్న ౧౧౯౦ ఫసలీ (1780 AD) సాలులో యీసర్కారు హయిదరాబాదు కింద్దికివచ్చినది గన్కు యీ సర్కారు అమీలు అయ్ని సైఫత్తుల్లాఖానువారు మీకు రుసుం యిచ్చే నిమిత్తమే మీమిరాశిదాలు మీకు యతిరాజీలోవత్తే మాకు యతి రాజీలో రాలేదుగదా మిరాశిదాలకు అయినా యిస్తాము దాఖలు సర్కారు అయినాచేయించ్చుతాము అనీ యియ్యలేదు గనుక తదాదిగా ముట్టలేదు.

మలార్జువారి సంగ్గతి మా పెద్దలు మంన్నెకావలి మిరాశి వ్రాశి యిప్పుడు దేశాహి మిరాశి దార్లతోపాటు నూట్కి గ ౫ అయిదు మాడలు రుసుం పర్గగణా గ్రామాదులలో కు ౧౫౦ నూట యాభై కుచ్చెళ్ళు భూమి సావరం వ్రాశియిచ్చినారు.

మజుందారు మిరాశి మానూరి వార్కి రుసుం నూట్కి వో- చొప్పునను స్నదు (సనదు) వున్నది గన్కు ఆ ప్రకారంగ్గా పర్గణాలో దేహయ దేహయ బద్దెహి (?) జారీ వున్నది. సావరం పరగణాదరోబస్తు గ్రామాదులలో కు ౧౨౦ కుచ్చళ్ళ భూమి సావరం జరుగుతూ వుంన్నది.

## దేశపాండ్యాలు :

పూర్వం ప్రౌఢ దేవరాయల వారి కమామీసులో పర్గణా దరోబస్తు వసూల్కు- వరహాకు పావు రుసుం గ్రామాదులలో జిరాయతీ భూమికి నాలుగు హిస్సాభూమి సావరం వ్రాశియిచ్చి వారు. యిటు తర్వాతను మొగలాయి అయ్ని తరువాతను నూట్కి వో ౫ అయిదు మాడల చొప్పున రుసుం నిష్కర్షణ చేశినారు గన్కు ఆ ప్రకారం జరుగుతూ వున్నది. సావరం ప్రస్తుతంలో జరుగుతూ వున్న భూమి

| ఖాస్కరుని వారు | గుంటుపల్లి వారు |
|---|---|
| ౩౮౦ వెలిపొలం కుచ్చెళ్ళు | ౩౫౦ వెలిపొలం కుచ్చెళ్ళు |
| బ ౧।౦ నీరు పొంతకు | బ ౧।౧ నీరుపొంతకు |

యీ ప్రకారంగ్గా జరుగుతూ వచ్చినది.

జమీదాలుణ ప్రజలుణ గన్కు అంద్దిక వచ్చినంత్త అనుభవిస్తూ వున్నారు.

దేశపాండ్యాలకు నడిచే గ్రామాలు —

| ఖాస్కరుని వారు | గుంటుపల్లి వారు |
|---|---|
| ౧ చిన జమ్మలమడక | ౧ జొన్నెతాలి |
| ౧ చరికొండ్డ పాలెం | ౧ తాత పూడి |
| ౧ తిమ్మాపురం | ౧ చంన్నపల్లె |
| ౧ వింజనంపాడు | ౧ నాయునిపాలెం |
| ౧ ఆరెపల్లి | ౧ రెగడమూడి |
| ౧ గోగులపాడు | ౧ రవ్వవరం |
| ౧ యిలణపాడు | ౧ చిలుమక్రా గ్రామం |
| ౧ తెమిడిద్దెపాడు | ౧ ముల్కిపూడి - |
|  | ౧ సామవరప్పాడు |
| ౮ | ౯ |

నాయరు మీదటను రుసుం వో ౧ కు వో ౦।౦ రుసుం అంద్కు తఫిశీలు.

| | |
|---|---|
| వో ౦౦౨ | దేశమిరాశి రామరాజు వారికి |
| ౦౦౨ | మంన్నెగావలి మిరాశి మలార్రాజు వార్కి |
| ౦౦౨ | దేశ పాండ్యాల్కు |
| ౦౦౨ | మానూరి వారికి |
| ౦౪౦ | |

యీ ప్రకారం పాయ్య (పామిణి) ౧౮ బేడకు తఫిశీలు చొప్పున జారీ వున్నది.

# గుంట్లపల్లి. గంగ్గువల్లి. జాలకల్లు యొక్క కైఫియతు

కైఫీయతు మౌజే గుంట్లుపల్లి, గంగ్గుపల్లి, జాలకల్లు పరగణే వినుకొండ్ల పాతికె పంట్టు యిలాఖే వాశిరెడ్డి జగన్నాధ బాబు స్న ౧౨౨౨ ఫసలీ యీశ్వర నామ సం॥ పాల్గుణ శు॥ మజ్కూరి కరణాలు దంమ్మవళం నర్సరాజు వ్రాయించ్చినది.

పూర్వం నుంచ్చి యీగ్రామాలకు పూర్వనామధేయాల చేతనే కల్గి వుండ్డగా గజపతి శింహ్వాసనస్థుడయ్ని గణపతి దేవమహారాజులుంగ్గారి దినాలలో వీరి వద్ద వుండ్డే మహాప్రధానులయ్ని గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ (1145 AD) శకమంద్ధు ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామకరిణీకపు మీరాశీలు నిన్నర్ణయించ్చే యెడల యీ గ్రామాలకు శ్రీ వత్స గోత్రు య్ని అశ్వలాయన సూత్రులయ్ని దంమ్మవళం యల్లమరాజు అనే నంద్ధవరీకి యేకభోగంగ్గా రస్మి తేజో పార్జనలతో కూడా మిరాశి యేపర్చి యిచ్చినారు గనుక్కా తదారభ్యంల యేతద్వంశజులయ్ని వారు మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. శాలివాహన శకం ౧౬౦౦(1678 AD)వరకు వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వం జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వం వచ్చె గనుక్కా మల్కి విభురాం పాదుషాహా వారు వచ్చి దేశం ఆక్రమించ్చుకొని పరగణా దేశపాండ్యాల అమీళ్ల పరంగ్గా ఆమాని మామ్లియ్యతు జర్గించ్చుకుంట్టూ వచ్చినారు. తదనంత్తరం వాశిరెడ్డి చంద్రమౌళిగారు వినుకొండ్డ పరగణాలో పాతికె వంట్టు మలరాజు పెదరామారాయనింగ్గారి దగ్గిర క్రయానకు పుచ్చుకొన్నారు గనుక్కా అప్పట్లో యీ మూడు గ్రామాలు వాశిరెడ్డి వారివంట్టులో దాఖలు అయి వాశిరెడ్డి చంద్రమౌళిగారు, పెదరామలింగ్గన్నగారు, పెదనర్సంన్నగారు, సూరంన్నగారు, చ్ని నర్సంన్నగారు, చ్ని రామలింగ్గంన్నగారు, జగ్గన్నగారు, రామన్నగారు ప్రభుత్వం చేశ్ని మీదట రాజా వాశిరెడ్డి వెంకట్టాద్రినాయుడు బహద్దురు మన్నె సులతానుగారు ప్రభుత్వం చేశ్ని మీదట యీయన కొమారుడయిన జగన్నాధబాబుగారు ప్రభుత్వం చేశినారు.

(ఇక్కడ మాతృకలో కొంత భాగం కానరాదు)

———

# బొల్లాపల్లి కైఫీయతు

కైఫీయతు మౌజే బొల్లాపల్లి పరగణె వినుకొండ ముప్పాతికె పంట్టు యిలాకే రాజా మలరాజు వెంక్కటగుండ్డారావు స్న ౧౨౨౭ ఫసలీ (1817 AD) యీశ్వర నామసంవత్సర ఫాల్గుణ శు॥ లు మజ్కూరి కరణాలు కుండు రామన్న యరికలయ్య వ్రాయించ్చినది.

— ० —

పూర్వం నుంచ్చి యీ గ్రామానికి బొల్లాపల్లి అనే వాడుక చేత వుండ్డగా గజపతి సింహాసనస్థుడయిన గణపతి దేవ మహారాజులుంగ్గారి దినాలలో వీరి వద్ద వుండ్డే మహాప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ (1144 AD) శకమంద్ధు సమస్తమయిన నియోగులకు గ్రామకరిణీకపు మిరాశీ నిర్నయించ్చే యెడల యీ గ్రామానికి వశిష్ఠ సగోత్రులయిన ఆశ్వలాయన సూత్రులయిన నారపరాజు అనే నంద్దవరీకి యేకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు. గనుక తదారభ్య తద్వంశజులయినవారు మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. తదనంత్తరం శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వరకు వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వం వహించ్చేను గనుక యీ శీమ మల్కి- ఇభురాం పాదుషా వారు ఆక్రమించ్చుకొని సముతు బంద్దీ పరగణాలు నిర్నయించ్చే యెడల యీ గ్రామం వినుకొండ్డ పరగణాలో దాఖలు చేసి పరగణా దేశపాండ్యాల పరంగ్గా అమానీ మామ్లియ్యతు జరిగించుకొంట్టు వచ్చినారు. తదనంత్తరం మలరాజు పెదరామారాయనింగ్గారు ప్రబలుడయి పూర్వం వినుకొండ్డ పరగణాకు వుంన్న రామరాజుగారిని సాధించ్చి యీ పరగణాకు జమీ సంపాదించ్చుకొని ప్రభుత్వం చేసిన మీదట మలరాజు కొండ్డలరాయనింగ్గారు నీలాద్రిరాయనింగ్గారు సూరన్నగారు చిన రామారాయనింగ్గారు. వెంక్కట నరసింహారాయనింగ్గారు ప్రభుత్వం చేసిన మిదట వెంక్కట గుండ్డారాయనింగ్గారు ప్రభుత్వం చేసినారు. సదరహీ మలరాజు వారికి జమీ వచ్చిన (గా) యితు గుత్తి వెంక్కట నాయకుడు అనే వాడి కట్టుబడి కింద యీ గ్రామం ౧౦౦ నూరు వరహాలకు ౪౦ నలభై యింటికి జవానులు (?) కొలిచేటట్టుగా నిర్నయించ్చి యిచ్చినారు గనుక తదారభ్యం సదరహీ నాయకుడి వంశస్థులు అనుభవిస్తూ వుంన్నారు.

రామన్న యెరికెలయ్య వ్రాలు.

———

# జంగ్గాలపల్లె కైఫీయతు

కయిఫియ్యతు మౌజే జంగ్గాలపల్లె సముతు నాదేండ్లతాలూకే చిలుకలూరిపాడు రాజామానూరి వెంక్కట కృష్ణారావు జమింవారు వా — — జమీద్దారు సరకారు మృత్యుజాంన్నగరు స్న ౧౨౨౨ ఫసలి (1812 A.D)

* * *

యీ గ్రామానకు పూర్వంనుంచ్చి జంగ్గాలపల్లె అనే వాడికె వుంన్నది. గజపతి శింహాసనస్తుడయిన గణపతి మహారాజులుంగ్గారు శా ౧౦౫౬ శకం (1834 A D) లగాయతు ప్రభుత్వం చేశేటప్పుడు వీరిదగ్గర మహాప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శా ౧౦౬౭ శక (1145 A D.) మంద్దు ప్రభువు దగ్గిర దానంబట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు వ్రాయించి యిచ్చేయెడల యీ జంగ్గాలపల్లెకు వెలనాడు కాశ్యపసగోత్రులయిన కిష్ణమరాజుకు ఏకభోగంగ్గా మిరాశీయిచ్చిరి గన్కు తదాదిమొదలుకొని యేతద్వంశజులయినవారు జంగ్గాలపల్లివారు అనే గ్రామనామాంక్కితులై అనుభవిస్తూ వుంన్నారు. వడ్డెరెడ్డి కన్నాటక్క ప్రభుత్వములు శా ౧౫౦౦ (1578 A D) శకం వరకూ జరిగిన తరువాత మొగలాయి ప్రభుత్వం వచ్చెగన్కు పాదుశాహీలు దేశముఖు దేశపాండ్యాలు మొదలయ్ను బారాముతసద్ది హోదాలు నిన్నయించ్చి సర్కారు సముతు బందీలు చేశేటప్పుడు యీ గ్రామం నాదెండ్ల సముతు (సర్కారు) లో దాఖలుచేశి సముతు అమీలు చౌదరు దేశపాండ్యాలపరంగ్గా బహుదినములు హైదరాబాదు సుభాలో అమీని మామ్లియ్యతు జరిగించ్చినారు. స్న ౧౧౨౨ ఫసలీ (1713 A.D.) లో కోంద్దవీటిశీమ వంట్లుచేశి జమీదాల్లకు పంచిపెట్టేయెడల యీ గ్రామం సరకారు మజుంద్దారులయిన మానూరి వెంక్కంన్న పంత్తులుగారి వంట్లులోవచ్చి చిల్కలూరిపాటి తాలూకాలో దాఖలు అయినది గన్కు వెంక్కంన్న పంత్తులు అప్పాజీ పంత్తులు వెంక్కటాద్రియునింగారు వెంక్కటకృష్ణునింగ్గారు నరసంన్నగారు స్న ౧౨౧౭ ఫసలీ (1807 A.D) లో ప్రభుత్వముచేశిన తర్వాతను చినవెంక్కటకృష్ణునింగ్గారు సదరహీ ఫసలీ లగాయతు ప్రభుత్వంచేస్తూ వుంన్నారు. శా ౧౪౩౭ (1515 A D.) శకం లగాయతు శా ౧౫౦౦ శకం (1578 A D.) వర్కు కన్నాటకరాజులు అయిన కృష్ణరాయలు మొదలయినవారు ప్రభుత్వం చేశేటప్పుడు యీ గ్రామంలో గ్రామమధ్య మంద్దు శ్రీ వీర ఆంజనేయ స్వామివార్కి ఆలయం కట్టించ్చి ప్రతిష్ఠ చేయ్యవలెనని విగ్రహాంన్ని మాత్రం మలిపించినారు. దేవాలయం తయారుకాలేదు. విగ్రహాంన్ని మాత్రం నిలువపెట్టి వుంచ్చినారు—

రిమాకు గ్రామం గుడికట్టు కుచ్చళ్ళు పదహారు బారలు పగ్గాన అరవైనాలుగు కుంట్లలు ప్రాప్తిని ౪౫ కిమ్మిహోలు————————

౦౪౦ గ్రామ కంఠం

౦౪౧౦ తూటలు ౨ కి

౦౧౭ గ్రామానకు పశ్చిమం ---- బారాల కోనప్పగారి తూట ౧ కి

౦౧౭ దీక్షై నైరుతిమూలను యీ కృష్ణంమ్మగారి తోట ౧ కి

౧ చెరువులు కుంటలు ౨ కి

౦।౦ గ్రామానకు పడమట భాగాన బారాల కోనప్ప గారి చెరువు వ ౧ కి.

౦।౦ గ్రామానకు దక్షిణం యీపుల్లపూడి చెరువు ౧ కి.

౦।౽ గ్రామానకు యీశాన్య భాగమంధ్ధు గంగ్గా చంద్రయ్య చెరువు ౧ కి.

౦౦౽ గ్రామానికి పశ్చిమం ఆనంగోగి రెడ్డి చెరువు వ ౧ కి.

౦౪౦ నక్కవాగులు మడుగులు

౦।౦ చవుటు భూమి

౦।౦ డొంక్కలు

---

౩

గాక తింమ్మా ౪ కి యినాములు.

౧ కరణాలకు పూర్వం నుంచ్చీ జరుగుతూ వున్నది.

....౦ రాళ్లఖండ్డి పద్మనాభ జోస్యులగార్కి పూర్వం మనూరి వెంకట్రాయనింగ్గారు యిచ్చినది కు ౧ కి యిప్పడు అనుభవం.

౦౪౦ సదరహి జోశ్యుడి తమ్ముడి కొమారుడయిన సుబ్బంన్న గార్కి

౦౪౦ ఆయన మనుమలయిన రాయుడు నరశింహ్వులు.

గ్రామ చాకలు౬.

౧ వడ్ల కమ్మర్లు

౧ మోతాదు.

౧ యలవర్తి కోనప్పా చార్యులు వారికి

౦।౦ కేటి క్రిష్ణమాచార్యులు.

౪ బారాల కోనప్పగారికి

౦౪౦ బారాల వెంకయ్యకు.

---

౦౦౪।౦

గ్కానిలువ ౩౦।౦

శెరీ సొవర

౨౨।౦ ౪

శ్రీముఖనామ సంవ్వత్సర చైత్ర బ ౯ (9) స్తిరవారం ది ౨౩(23) యేప్రియలు ఆన ౧౮౧౩ (1813 AD) సంవత్సరం.

—०—

# జంగాలపల్లె

కయిఫియ్యతు మవుంజె జంగాలపల్లె పర్గణె వినుకోండ ముప్పాతికె వంట్లు జమీదారు రాజా మల్రాజు వెంకట గుండారావు సన్న ౧౨౨౮ ఫసలీ (1818 A.D.) ది ౧౪ మార్చి ఆ. న. ౧౮౧౯ (1819 AD.) సంవ్వత్సరము బహుధాన్య నామ సంవ్వత్సర ఫాల్గుణ బహుళ ౩ ఆదివారం సర్కారు ముర్తుజా నగరు జిల్లా గుంటూరు.

* * *

కసుబా వినుకోండ గ్రామము పొలములో కేసరపాటికి పదహారు బారా పగ్గానకుచ్చల ౧ వకటింటికి అరవైనాల్గు ౬౪ కుంట్లల ప్రాప్తిని అయ్ని కుచ్చళ్ళు ౨౫ యిరవై అయిదున్ను మవుంజే పెదకంచ్చెర్ల గ్రామము పొలములోను యిరువై కుచ్చళ్ళు ఝుమలా ౪౫ నలుబై అయిదు కుచళ్ళ పొలం హాయిదరాబాదా రాజధానియందు తానేషాః పాదుషాః వారు ప్రభుత్వం చేస్తూవుండ్డే కాలమందు శ్రీశైల మఠపతి అయ్ని శంభులింగ్గ దేవర అనే జంగ్గముకు సదరహి పొలం సర్వ మాన్యముగా పాదుషాః వారు దయ చేయించ్చినారు గనుక్కా ఆ జంగ్గము తన మాన్యపు పొలములో గ్రామము యేప్పాటు చేసుకుని ఆ గ్రామాన్కి జంగ్గాలపల్లె అనే పేరు ప్రశస్తం చేశినాడు. తదారభ్యం ఆ జంగ్గం సంతతివార్కి నూరు సంవ్వత్సరములు పర్యంత్తరం భుక్తి కింద్ద వచ్చినది. ఆ సమయాన సదరు గ్రామానకు కరణాలు జంగ్గాలే యీ లాగున్న నూరు సంవ్వత్సరములు జరిగిన తర్వాతను యీ జంగ్గాలు ఖిలమయి పోయ్నందున్న యీ గ్రామము అమానిలో వుండ్డగా యీ వినుకోండ్డ పర్గణాకు దేశపాండ్యాలు అయ్ని రాయని భాస్కరు అనేవారున్ను గుంట్టుపల్లి ముత్తరాజు అయ్యవారున్ను యీ రెండ్డు సంప్రతులు భాస్కరునివార్కి ముప్పాతికె వంట్లున్ను గుంట్టుపల్లి వార్కి పాతికె వంట్లున్ను యీ ప్రకారాన్కు దేశపాండ్యాగిరి చేస్తూ వుండ్డే యడల యీ గ్రామాన్కు యజుశ్శాఖాధ్యాయులున్ను గౌతమ గోత్రోద్భవులున్ను వేమరాజు అయ్యప్ప రాజు అనే ఆరువేల నియ్యోగికి యేక భోగం కరిణీక మిరాశీ ధారాగ్రహితంగాను దేశపాండ్యాల వారు యిచ్చినారు గనుక్క తద్వంశీజులే అనుభవిస్తూ వున్నారు.

## ఈ గ్రామాన్కు పొలిమేర హద్దులు :

తూర్పునకు తోడేటి కొల్వుమీద మంచిపాటి పడ్మటి పొలిమేర -

దక్షణ పొలిమేర గుండ్ల కమ్మ హద్దు

పడమటి పొలిమేర వాగు పరియంత్తరం వినుకోండ తూర్పు పొలిమేరన్ను లింగ్గన పాలెం తూర్పు పొలిమేరన్ను హద్దు -

వుత్తరాన్కు పెదకంచర్ల దక్షిణం పొలిమేర ....................సీ పాలెం పొలిమేర వద్దనుంచ్చి కలివె గుంట్టల కరమీదుగారాగా గుండెపోయిన వాని కుంట. వుత్తరపు కొమ్మమీదుగా అక్కడ నుంచ్చిరాగా జిక్కిరెడ్డి, యల్లారెడ్డి కుంట్ట వుత్తరపు కొమ్ము మీదుగా కలివెకుంట్ట బోయినకు వచ్చి యదమంచిపాడు కంచ్చర్ల మూలను తోడేటి కాల్వను యీశాన్య భాగమందున కలిసినది.

హద్దు :

యీ గ్రామాన్కు తూపుర్ల శ్రీ ఆంజ్జనేయులు వున్నారు. గ్రామస్తులు ప్రతిష్ఠ చేశినారు. యిప్పటికి యెనుభై సంవ్వత్సరములు అయినది. ఈ గ్రామములో శిలా శాసనాలు తామ్రి శాసనాలు లేవు. శ్రీ ఆంజ్జనేయస్వాములవారికి నైవేద్య దీపారాధనులు జరుగుతూ వున్నది.

187

# యీపూరు కైఫియతు

కైఫియతు మం॥ యీపూరు ప॥ వినుకొండ్డ ముప్పాతికె యిలాఖె మలరాజు వెంక్కట గుండ్డారావు స్న ౧౨౨౨ ఫసలీ యీశ్వర నామ సంవ్వత్సరం ఫాల్గుణ శు ౧౦లు మజ్కూరి కరణాలు గోపాలుని వెంక్కట నర్సు వ్రాయించినది.—

పూర్వం యీ స్థలమందు విస్తరించి కంచల్లుర్ వచ్చి సోమ సూర్య వీధులు తీచిర్ వుత్తర దక్షిణంగా ప్యాట(పేట) కట్టుకొని కంచ్చరప్యాట అనే నామాంక్కితం చాత వుంట్టూవుండ్డగా కొంన్ని సంవ్వత్సరములకు యీ కంచల్లుర్ యావత్తు బయలు దేరి కంచ్చి చూడ వలెననే తాత్పర్యం చేత పోయినంతల్లో వీరికి కాంచ్చి నగరం గొప్పగా తోచినంద్దున వీరు యోచన చేసిన దేమంటే మనము కంచ్చి పట్నం గొప్పదనింన్ని చూడడానికి వస్తిమి మన కంచ్చరపేట అంత్తలేదు అని నిల్లర్క్ష్యం చేత యోచన చేయంగా అప్పుడు వీరు చేసిన యోచన కంచ్చిలో వుండే వీరభద్రుడుంన్ను పూడు చల్లర్గురప్పనుంన్ను అగ్నిగుండ్డాల తిరుమల దేవుడుంన్ను వనికుంట్ట వల్లభరాయుడుంన్ను యీ నలుగురుంన్ను విన్నటువంటి వారలయి బ్రాహ్మణ రూపకంగా యీ కంచల్లర్వాండ్ల దగ్గరికి వచ్చి మేముంన్ను మీతో కూడా వస్తాము మీరు మాదేశానికి పోయేటప్పుడు మమ్ములను పిలువ వలసినదని ఆలోచన చేసి చెప్పినంత్తలో అందుకు వీరు అమోదించ్చి మరికొంన్ని దినాలకు యీ కంచల్లుర్ యావత్తు బయలుదేరి తమ దేశానికి వెళ్లవలెనని ప్రయత్నం చేసి యెద్దులు కంట్లాలు మొదలయినవి వేసుకొని సదరహీచెప్పిన వారిని మరిచిపోయి తల్లిర్ వెళ్లే సమయమంద్దు వీరి యెద్దులు ఆకస్మికముగా కదలల్యేక పోయెటప్పటికి అప్పుడు వీరు యీ కంచల్లుర్వ్యక్తవంతులయి మనవల్ల ఆపచారం వచ్చినది. ఆ బ్రాంహ్మలు మనము పొయ్యేటప్పుడు తంమ్ముమ్మను పిలువమని చెప్పియుండిరి గదా అని ఆలోచన చేసి అప్పుడు సదరహీ బ్రాంహ్మలను పేల్లర్తోటి కూడా పిలిచిటప్పటికి వారు అప్పుడు పలికిన వారయి అప్పుడు యీ నలుగురు దేముండ్లు బ్రాంహ్మణ రూపంగా యేకస్థులయి యీ కంచల్లర్వాళ్లతోటి కూడా బయలుదేరి యీ దేశానికి వచ్చి అదృశ్యములు వీరభద్రుడు కంచర పేటలో శివరూపముగా వెలసి ఆవేళ ముఖ్యంగ్గా యీ పేటలో వుంట్టే వారికి తన పూర్వోత్తరం సంగతి యావత్తు తెలియచేసి తనపేరిట యిక్కడ గ్రామ నిర్మాణం చేసి తనకు నిత్య నైవేద్య దీపారాధనలు యావత్తు యధావిదిగా జరుపుమని చెప్పినందున వారయి యీ గ్రామానికి వీపూరు అనే నామాంక్కితం వుంచ్చినారు గనుక తదారభ్యం గ్రామానికి వీపూరు అనింన్ని వాడుక ఆయినది. సదరహి కంచి నుంచ్చి వచ్చి నలుగురు దేముండ్లలోనుంన్ను వీపూరిలో వీరభద్రుడుంన్ను అగ్ని గుండ్డాల గట్టుమీద తిరుమల దేముడుంన్ను పూడుచల్లర్లో గురుప్పా నుంన్ను వనికుంట్టపాటిమీద వల్లభరాయుడుంన్ను యీ చొప్పున నాలుగు స్తలాలలో నలుగురు వెలసినారు. కలియుగానంత్తరం యుధిష్ఠర విక్రమ శకంబులు జరిగిన మీదట శాలివాహన శకం ప్రవేశమయిన తదనంత్తరం కొంన్ని సంవ్వత్సరములకు యీ దేశానికి గజపతి అశ్వపతి నరపతి అనేవి మూడు సింహాసనాలు యెప్పడ్డవి.

యిందులో గజపతి సింహాసనస్థుడయిన విశ్వంభరం దేవుడు ప్రబలుడయి ప్రభుత్వం చేసిన మీదట యితని కొమారుడయిన గణపతి దేవ మహారాజుంగ్గారు ప్రభుత్వం చేస్తూ వుండ్డగా వీరి వద్ద వుండ్డే మహా ప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ శకమంధ్ధు (1145 AD) ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామమిరాశీలు నిన్నాయించ్చేయెడల యీ గ్రామానికి మాద్గల సగోత్రులయిన ఆపస్తంబ సూత్రులుంన్ను అయిన గోపాలుని సీతారాముడు అనే ఆరువేల నియోగికి యేకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు గనుక తదారభ్యం తద్వంశజులయిన వారు మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. శాలివాహనం శకం ౧౫౦౦ (1578 AD) వరకు వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వం జరిగిన మిదట మొగలాయి ప్రభుత్వం వచ్చెను. గనుక యీ సీమలోనికి విభురాం పామషహా వారు దేశం అక్రమించ్చుకొని ఆమాని మాఖ్లియ్యతు జరిపించ్చుకుంటూ వుండ్డి తదనంత్తరం రామరాజు వారికి యీ పరగణా అధికారం యిచ్చినారు గనుక వారు కొంన్నాళ్లు అనుభవించిన మీదట మలరాజు పెదరామారాయనింగ్గారు ఈ పరగణాకు జమి నంపాదించుకొని ప్రభుత్వం చేసిన మీదట మలరాజు కొండ్డలరాయనింగారు నీలాద్రి రాయనింగ్గారు, పెద సూరన్న గారు చినరామారాయనింగ్గారు, వెంక్కట నరశింహ్వ రాయునింగారు పెద గుండ్డారాయనింగ్గారు ప్రభుత్వం చేసిన మిదట వెంక్కట నరసింహరాయునింగారు కొమారుడయిన వెంకట గుండ్డారాయునింగ్గారు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

ఈ గ్రామంలో వుండే పాళ్యాలు యరప్రపాలెం తూపున పాలెం———————— చేను రాజు పాలెం.

ఈ గ్రామంలో వుండ్డే దేవాలయాలు:-

గ్రామానికి ఈశాన్య భాగాన వీరభద్రుడి దేవాలయం స్వయం వంక్త స్త్రలం యిప్పుడు కుచ్చల వెలి పొలముంన్ను తూమెడు విత్తుల వరిమడిన్ని నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగుతూ వున్నది. దీనికి సమీప మందు చీకటి మల్లేశ్వరుడిది ఖిలమయిన దేవాలయం వున్నది. ఇది పూర్వం కార్త్తవియ్యార్జునుడు (కార్తవీర్యార్జునుడు) ప్రతిష్ట చేసినదట యిప్పుడు ఖిలమైపోయినది,

వూరికి తూపున ఖిలమయిన గోపాలస్వామి దేవాలయముంన్ను లింగపాన వట్టముంన్ను వున్నది. ఇదిన్ని పూర్వం కంచల్లన దినాలలో ప్రతిష్ట చేసినది.

రిమార్కులు:-

పూర్వం ఈ స్థలమందు కంచలవార విస్తరించ్చి పేట కట్టుకొని ఈ పేటచుట్టు ౨౨పాశేల్లున కంచల్లున వుంటున్ను ఆగ్నిగుండ్డాలు మొదలయిన స్థలాల కొండ్డ గనులు చేసి విస్త్తరించ్చి కంచు తామ్రం చేసేది. రాళ్లు త్రవ్వి తీస్కువచ్చి వూడు కంచల్లలో ఈ వూళ్లో కొలిమి పెట్టుకొని వున్నందుకు దాఖలా పూర్వపు కొలుములు చిట్టేలు మొదలయిన విస్త్తరించ్చి అగుపడుతున్నవి. ఆ కంచల్లవ వాండ్లు వుండే పాడుబడి విస్త్తరించి దిన్నెలుగా కండ్ల బడుతున్నవి.

**ఈ గ్రామములో పండ్డే ధాన్యాలు :**

| | |
|---|---|
| ౧ | జొన్నలు |
| ౧ | కొఱ్రలు |
| ౧ | తమిదెలు |
| ౧ | అలచందలు |
| ౧ | ప్రత్తి |
| ౧ | ఆమిదెలు |
| ౧ | పొగాకు |
| ౧ | ——— |
| ౧ | పాలచంద్దులు |

కరణం గోపాలుని కనకయ్య వ్రాలు.

# రావులాపురం కైఫీయతు

కైఫీయతు మౌజే రావులాపురం ప॥ వినుకొండ్డ ముప్పాతికె వంట్టు యిలాఖె మలరాజు వెంక్కటగుండ్డారావు సన్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ యీశ్వర నామ సంవ్వత్సర ఫాల్గుణ శు ౪ లు మజ్కూరి కరణాలు బీమిరాల అప్పయ్య వ్రాయించినది.

పూర్వ్వం యీ స్థళమందు విస్తరించి రావులు వున్నందువల్ల దీనికి రావులాపురం అనే నామాంక్కితం వాడుక అయినది. తదనంత్తరం గజపతి సింహ్వాసనస్థుడయిన గణపతి దేవ మహారాజులుంగ్గారి దినాలలో వీరి దగ్గర వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ (1145 AD) శకమంద్ధు ప్రభువు దగ్గర దానం పట్టి సమస్తమయిన నియ్యోగులకు మిరాశీలు నిన్నరయించ్చే యెడల యీ గ్రామానికి కౌండిన్యసగోత్రులయిన అశ్వలాయన సూత్రులయిన చంన్నమరాజు అనే ఆరువేల నియ్యోగికి యేకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు గనుక తదారభ్యం మిరాశీ అనుభవిస్తూ వున్నారు. శాలివాహన శకం ౧౫౦౦ (1578 AD) వరకు వడ్డెరెడ్డి కన్నాటక ప్రభుత్వం జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వం వచ్చెగనుక యీ సీమ మలికి విభురాం పాదుషహా వారు దేశం ఆక్రమించ్చుకొని పరగణా దేశ పాండ్యాలు పరంగ్గా అమానీ మామ్లియ్యతు జరిగించుకొంటూ వచ్చినారు. తదనంత్తరం రామరాజు వారికి మొఖాసా క్రింద యిచ్చి వుండ్డగా వారు కొంన్నాళ్లు అనుభవించిన మీదట మలరాజు రామారాయనింగ్గారు యీ పరగణాకు జా తెచ్చుకొని రామారాయనింగ్గారు కొండల రాయనింగ్గారు సూరంన్నగారు చిన్న రామారాయని...రు నీలాద్రిరాయనింగారు వెంకటనృసింహారాయునింగారు పెద గుండ్డారాయునింగారు ప్రభుత్వంచేశిన మీదట నర్సింహరాయునింగ్గారి కొమారుడయిన వెంక్కట గుండ్డా రాయనింగారు ప్రభుత్వం చేస్తూ వున్నారు. యీ గ్రామం కింద వుండేది గోపన పాళెం అనేది వున్నది.

యీ గ్రామంలో వుండే దేవాలయాలు :

గ్రామానికి నెరుతి మూల ఖిలమయిన రామలింగస్వామి వారి దేవాలయం. పూర్వ్వం చోళ ప్రతిష్ట అని వాడుకొంటు ఉన్నారు. గ్రామానికి పడమర ఆంజనేయులు మిద్దె వున్నది. యిప్పుడు కుచ్చల మాన్యం జర్గుతూ వున్నది.

యీ గ్రామంలో వుండే గవులు కొండలు :

పెద గవుల కొండ్డ చిన గనుల కొండ్డ అనేవి వున్నవి. పూర్వ్వం కన్నాటకములో యిక్కడ విస్తరించి గవులు త్రవ్వి తాంబ్రం కంచ్చు తీశినందుకు దాఖలా పూర్వ్వపు గవులు విస్తరించ్చి వున్నవి. సొరంగాలు తెలుస్తున్నవి.

కరణం బీమిరాల అప్పయ్య వ్రాలు

———

# వడ్డెంగుంట్ట, పేరూరిపాడు, నాయునిపాళెం, కనుమలచెర్వు గ్రామాదుల కైఫీయతు

కైఫీయ్యతు మౌజే వడ్డెం గుంట్ట పేరూరిపాడు, నాయుని పాళెం, కనుమల చెర్వు, యిలాఖే వాశిరెడ్డి జగన్నాథబాబు సన్న ౧౨౨౭ (1817 A D ) ఫసలీ యీశ్వర నామ సంవ్వత్సర ఫాల్గుణ కు ౫ లు మజ్కూరి కరణాలు కుడుముల పెదనర్సరాజు చిన రామంన్న బచ్చిరాజు రామంన్న పాపరాజు వ్రాయించినది.

పూర్వ్వం నుంచ్చి యీ గ్రామానకు పూర్వ నామధేయాల చాతనే వాడుకగా వుండ్డగా యీ దేశానకు మూడు సింహాసనాలు యేర్పడ్డవి యిందులో గజపతి సింహాసనస్థుడయిన గణపతి దేవ మహారాజు లుంగ్గారు తఖ్తు బితాయించుకొని ప్రభుత్వం చేస్తూ వుండ్డగా వీరి వద్ధ వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శాలివాహన శకం ౧౦౬౭ (1145 A.D.) శకమంద్దు ప్రభువు దగ్గిర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరణీ పు మిరాశీలు నిన్నర్ణయించ్చే యెడల యీ గ్రామాలకు వశిష్ఠ సగోత్రులయిన అశ్వలాయన సూత్రులయిన నారాపరాజు అనే నంద్ధవరీకికి రస్మి తేజో పాజుర్ణనలతో కూడా మిరాశీ యిచ్చినారు. గనుక తదారభ్యం యేతద్వంశజులయిన వారు మిరాశీ అనుభవిస్తూ వున్నారు. తదనంత్తరం కోట భీమరాజు దేశం ఆక్రమించ్చుకొన్ని ప్రభుత్వం చేస్తూ వుండ్డగా చోళ దేశాధీశ్వరుండయిన కులోత్తుంగ గొంక్క చోళ మహా రాజులుంగ్గారు యీ దేశానికి వచ్చి భీమరాజును హతించ్చి దేశం పరిపాలన చేసినమీదట అనుమకొండ్ద సింహాసనాధీశ్వరుండయిన ప్రతాపరుద్ర దేవ మహారాజుల ప్రభుత్వం శాలివాహన శకం ౧౨౪౨ (1320 A D ) శకం వరకూ జర్గిన మీదట రెడ్ల ప్రభుత్వం శాలివాహనం ౧౩౪౨ (1420 AD) శకం వరకూ జరిగిన మీదట కన్నార్ణటక ప్రభుత్వం వచ్చెను గనుక శాలివాహక శకం ౧౫౦౦ (1578 A.D ) శకం వరకు వడ్డెరెడ్డి కన్నార్ణటక ప్రభుత్వం జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వం వచ్చెను గనుక మలికీ పిభురాం పాదుషహా వారు దేశం ఆక్రమించ్చుకొని సంత్తు బందీ పరగణాలు నిన్నర్ణయించ్చేటప్పుడు యీ పేట వినుకొండ్ద పరగణాలో దాఖలు చేసి పరగణా దేశపాండ్యాలు అమీల్ల పరంగ్గా అమానీ మామ్లియ్యతు జర్గించ్చుకొంట్టు వుండ్డి తదనంత్తరం యీ పరగణా రామరాజు వారికిచ్చి వుండ్డగా రామరాజు పెద రామారాయనింగ్గారు ప్రబలుడయి యీ పరగణాకు జమీ సంపాదించ్చికొని అనుభవిస్తూ వుండ్డి యీ పరగణాలో పాతిక వంట్టు గ్రామాదులు వాసిరెడ్డి చంద్రమౌళి గారికి క్రయదత్తిగా పన్నెండ్డు వేల వరహాలకు యిచ్చినారు గనుక అప్పట్లో యీ గ్రామాలు వినుకొండ్ద పరగణా పాతిక వంట్టులో దాఖలు అయి వాసిరెడ్డి చంద్రమౌళి గారు మొదలుకొని వాసిరెడ్డి పెదరామలింగన్న గారు, పెద నర్సంన్నగారు, సూరన్నగారు, చిన నర్సంన్నగారు, చిన రామలింగ్గంన్న గారు, జగ్గయ్యగారు ప్రభుత్వం చేసిన మీదట రాజా వాసిరెడ్డి వెంక్కటాద్రి

నాయుడు బహద్దరు మంన్నెసులతాను గారు ప్రభుత్వం చేసిన మీదట యీయన కొమారుడయిన వాసిరెడ్డి జగన్నాధ బాబుగారు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు.

## దేవాలయాల వివరాలు :

వడ్డెగుంట్ల గ్రామంలో

౧ యీ గ్రామ మధ్యమంద్దు ఆంజ్జనేయస్వామి వారి గుడి వుంన్నది. యిది పూర్వం మలరాజు వారి శేవకుడు అయిన మడుగుల రామలింగ్గం అనే అతను ఆలయం కట్టి ప్రతిష్ట చేసినది. యిప్పుడు కుచ్చల మాన్యం జరుగుతూ వుంన్నది.

౧ వూరికి దక్షిణాన కాళహస్తీశ్వరుడి దేవాలయం వుంన్నది. యిది పూర్వం చోళ ప్రతిష్ఠ అని జనులు వాడుకొంటారు. యిందుకు మరేమిన్ని దాఖలా కనుపించలేదు. ఇప్పుడు కుచ్చల అరవీసం మాన్యం జర్గుతూ వున్నది. యీ గ్రామదేవతలయిన పాత పాలింమ్మ, అంకమ్మకు యేటా శిడి మాన్యాలకు అరకుచ్చల మాన్యం జరుగుతున్నది.

**పెరూరి పాడు గ్రామములో :-** గ్రామానికి దక్షిణం కొండ్డమీద త్రిపురాంతకేశ్వరస్వామి వారి దేవాలయం వున్నది. పూర్వం కొప్పసాని, దొండ్డసాని, నిమ్మసాని యీ ముగ్గురున్ను యీ ప్రాంతమందు వుండె ప్రతి నిత్యము దూపాటిశీమలో చేరిన త్రిపురాంతకేశ్వరుడి దర్శనానకు పోతూ వస్తూ ఒకనాటి సమయమంద్దున వీరి మీద కరుణించ్చి స్వామివారు మీరెందుకు కష్టపడి యింత దూరం వస్తారు. నేనే అక్కడికి వచ్చి వెలుస్తాను అని చెప్పి అదే ప్రకారం స్వామివారు స్వయం వ్యక్తముగా యీ గ్రామానికి దక్షిణం కొండ్డ మీద ఆ విర్భావించ్చినందువల్ల సదరహీ భోగంవారింద్లు ప్రతిష్ట చేసినారు. ఇప్పుడు నిత్య నైవేద్య దీపారాధనలకు కుచ్చల మాన్యం జర్గుతూవున్నది.

**నాయుని పాళెంలో :-** ఆంజ్జనేయుల మంటపం వున్నది. నిత్య నైవేద్య దీపారాధనలకు అర కుచ్చల మాన్యం జర్గుతూ వున్నది.

**కనుమల చెర్వులో :-** ౧ గ్రామ మధ్య మంద్దు ఆంజ్జనేయుల దేవాలయం వుంన్నది. ఇది పూర్వం మజ్కూరి మిరాశీ దార్లేన ప్రతిష్ట చేసినది. ఇప్పుడు అరకుచ్చల మాన్యం నిత్య నైవేద్య దీపారాధనలకు జరుగుతూ వున్నది.

దీనికి సమీపమంద్దు పోలేరమ్మ, బంగ్గారమ్మగుండ్లు వుంన్నవి. వీటికి అరకుచ్చల మాన్యం జర్గుతుంన్నది.

కుడుమల బుచ్చిరాజు చిన రామన్న వ్రాలు,
రామన్న గోపాళయ వ్రాలు,
కడుమల నరసరాజు,
చిన రామన్న వ్రాలు,
నరసరాజు వ్రాలు,
చిన రామన్న వ్రాలు.

# విఠంరాజుపల్లె

కైఫియ్యతు మపుంజె విఠంరాజుపల్లె పర్గణె వినుకొండ ముప్పాతికె వంట్టు జమీదారు మల్రాజు వెంక్కట గుండ్డారావు ౧౨౨౮ ఫసలీ (1818 AD) ది ౧౪ మాచి౯ ఆ. న ౧౮౧౯ (1819 AD) సంవ్వత్సరము. బహుధాన్య నామసంవ్వత్సరం బ ౩ ఆదివారం సర్కారు ముత్తు౯ జాంన్నగరు సర్కారు జిల్లా గుంటూరు.

— : —

వినుకొండ గ్రామము పొలములో యీశాన్య భాగమంద్ను పదహారు బాల౯ పగ్గానకుచ్చళ్ల ౧ వకటి యింటికి ౬౪ అరవైనాల్గు కుంట్టలు ప్రాప్తిని అయ్ని కుచ్చళ్ళు 30 ముప్పయి కుచ్చళ్ళ పొలం హైదరాబాదా రాజధాని యందు తానీషా పాదుషాహా వారు ప్రభుత్వం చేస్తూ వుండ్డే కాలమందు వినుకొండ్డ పర్గణాకు దేశపాండ్యా అయ్ని భాస్కరుని కొండ్డప్పగార్కి సదరహి పొలం సదరహి పాదుషాహా వారు సర్వ మాన్యముగా దయ చేయించ్చినారు. గన్క ఆ సమయాన రామరాజు అయ్యప్పరాజు అనే ఆరువేల నియ్యోగి బ్రాంహ్మడు గురవ్రం కొండ్డసీమ నుంచ్చి కుటుంబ సమేతంగ్గా వచ్చివినుకొండ్డలో కాపురం వుండ్డే రాయని భాన్కరు వాని౯స్ని గుంట్టుపల్లి ముత్తరాజు అయ్యవాని౯ అనుసరించ్చి వుండగా సదరు దేశపాండ్యాలు తమకు యిచ్చిన సర్వమాన్యపు పొలాన్క కరిణీకం మీరాశినినిన౯యించినారు. గన్క గౌతమ సగోత్రోద్భవులయ్ని యజుశ్శాఖాధ్యాయులయ్ని రామ రాజు అయ్యప్పరాజు అనే ఆరు వేల నియ్యోగి బ్రాంహ్మణునికి కరణీకపు మిరాశి ధారాగ్రహితం చేసి యిచ్చినారు గన్క సదరహి అయ్యప్పరాజు కొంన్ని స్సంవ్వత్సరములు మిరాశి అనుభవిస్తూ బ్రతికి వుండి మరికొంన్నాళ్ళకు చనిపోయ్ని తదనంత్తరం యీ అయ్యప్పరాజు కొమారుడైన విఠంరాజు అనే కరణం సదరు పొలములో గ్రామం నూతనంగా యేర్పాటుచేశి ఆ గ్రామాన్క తన పేర(?) విఠంరాజుపల్లె అని ప్రశస్తం చేసినాడు. గన్క యిప్పటికింన్ని లేఖల్లో అదేపేరు ప్రశస్తంగా వ్రాస్తూ వున్నారు. యీ గ్రామాన్క సమీపాన పశ్చిమ భాగమందు వినుకొండ నుంచ్చి కొండ్డపేటికి పొయ్యేరహదారిలో సదరహిఅగ్రహారీకులయ్ని దేశపాండ్యాలు చలివేంద్ర మంట్టపం రాతితో కట్టించి వచ్చే పోయ్యే మార్గస్తుల్క వుదకం పరామృకే (సరఫరా) చేయిస్తూవుండ్డే గన్క అది చలివెంద్ర మంట్టపం అని యిప్పటికింన్ని ప్రశస్తంగా వుండ్డి వుంన్నది. ఆ మంట్టపాన్క నూరు సంవ్వత్స రములప్పటికి అవుతూ వుంన్నది. యీ గ్రామాన్క తూపు౯ భాగాన గ్రామకరణం అయ్ని రామ రాజు సంజీవప్ప వేయించ్చిన చెరువు వకటి యీ చెరువు క్రిందను వడ్లు తమిదెలు పంట పండుతూ వుండ్డి అతి వరషాల చాతను చెరువు తెగి యిప్పటికి 30 సంవ్వత్సరములు అపుతూవుంన్నది. ఇప్పుడు చెరువు క్రింద మాగాణ లేధు. ఈ గ్రామన్క వుత్తర భాగాన పిచికల పాలెం కుంన్నూ మజుకూరు కుంన్ను షరాకతు పొలంలో వినుకొండ్డ కాపురస్తుడైన వినుకొండ శీమకు షరాఫుగా వుంన్న దొడ్డా

వెంక్కట చలం అనే కోమటి శెట్టి చెరువు వేయించ్చినాడు. తూము పెట్టలేదు. ఆ చెరువుకు తూము పెట్టి మాగాణి చేయించినట్టు అయెనా వడ్లు తమిదెలు పండ్డును. ఈ చెరువు వేయించ్చి నలుబై అయిదు సంవ్వత్సరములు యిప్పటికి అవుతూ వుంన్నది. గ్రామమ్ములో దేశపాండ్యాలవారు ప్రతిష్ఠ చేయించ్చిన శ్రీ ఆంజనేయుల వారి విగ్రహం వున్నది. ఈ గ్రామం జమీదారు అయ్ని రాజా మలాౣజు సూరంన్నగారు అద్దంకి తిరుమల బుచ్చయ్యాచార్యులవారికి శ్రోత్రియంగాను కరకు రెండ్డు వరహాల్కు కట్టడిచేశి యిచ్చి వుండ్డిరి గన్కు ముప్పయి సంవ్వత్సరం పరియంతరం శ్రోత్రియంగా జరిగినది. యిప్పుడు వుండే జమీదారు అయ్ని రాజా మల్రాజు వెంక్కట గుండ్డారావు. శ్రోత్రీయం అక్కరలేకుండ్డా చేశిత్న తన జమీలో దాఖలు చేసుకుని యిప్పటికి యిరవై సంవత్సరములు అవుతూ వుంన్నది.

## యీ గ్రామాన్కు హద్దులు :

తూపున కంచెర్ల పిచికలపాలెం, పడ్మట పొలిమేర దక్షిణం వినుకొండ్డ, వుత్తరవు పొలిమేర పడ్నటి బ్రాంహ్మణపల్లె. తూపున పొలిమేర వుత్తరాన్కు కొండప్రోలు, దక్షిణ పొలిమేర.

యీ గ్రామంలో పండ్డే ధాన్యాలు : సజ్జలు, కొఱ్ఱలు, జొన్నలు, పత్తి, ఆముదాలు వుల్వలు. వరిగెలు, శనగలు, ........ యిలాగ్ను పండ్డుతూ వుంన్నవి.

గ్రామాన్కు రహదారి తూర్పున పిచికల పాలెం వకకోసు, దక్షిణం కంచలన శివారు హాసన నాయకుని పాలెం వక కోసు, పడ్మటికి బ్రాంహ్మణపల్లె అరకోసు, వుత్తరాన్కు కోండ్రపల్లు శివారు బోడవారి పాలెం అరకొసు యీలాగున పదరహి గ్రామం కైఫియ్యతు వ్రాశ్నిది.

— — —

# శానంపూడి కైఫీయతు

కైఫీయతు మోజే శానంపూడి పరగణే వినుకొండ వంట్టు పాతికె స్న ౧౨౨౭ (1817 A.D) ఫసలీ యిలాఖే రాజా వాశిరెడ్డి జగన్నాథ బాబు యీశ్వర నామ సంవత్సర పాల్గుణ శుద్ధ ౧౧ బుధవారము మజ్కూరి కరణం శానంపూడి కోటమరాజు వ్రాయించినది.

పూర్వం పెదకంచర్లలలో కృష్ణ గంధర్వుడనే రాజు వుండగా పల్నాటి సీమలో వుండే శీలం బ్రహ్మనాయుడు అనే వెలమ వారి తమ్ముడు అన్న పెద్దన్న అనే అతను కంచర్లకు వచ్చి యీ రాజు కుమార్తెను పెండ్లాడిన మీదట కొన్ని దినాలకు యితను వెలమవాడు అని యీ రాజుకు తెలిసి చంప వలెనని ప్రయత్నం చేసేటప్పుడు యీ రాజు దగ్గిర పూర్వం దేవలోకం నుంచి వచ్చిన అశ్వము వుండగా యీ రాజు యోచన చేసిన దేమంటే, మన చిన్నది యిక్కడ వుండగా యితన్ని ప్రత్యక్షముగా చంపుట యుక్తము కాదనిన్ని యీ దేవాశ్వము మీద యితణ్ణి యెక్కించి నంతలో అశ్వము బహు వాయువేగము చేత యితణ్ణి పల్నాటికి తీసుకొని పోయినది. అప్పుడు యితడు దృఢ చిత్తుడయినందువల్లనున్ను, శక్తివంతుడయినందువల్లనున్ను యీ గుర్రాన్ని సంభాళించు కొనిపోయి యీ వృత్తాంత మంతా తన వారితో యావత్తు తెలియచేసి, తమ వారిని తిరిగి యావత్తు కూర్చుకొని తన భార్యను తీసుకొని పోయె నిమిత్తమై యీ స్థలానికి వచ్చి, కంచర్లకు వుత్తరముగా రెండు పర్గుల దూరాన పరివారముతో మకాంచేసి రాజుకు వర్తమానం చెప్పి, అంపించి నంతలో యీరాజు కోపాగ్ని తప్తుడై, యుద్ధ సంన్నద్ధుడై యీ స్థలానికి రాగా, యిక్కడ వుభయుల శేనం కూడి నందువల్ల యీ గ్రామానికి శానంపూడి అనే నామాంక్కితం వచ్చినది. తదనంతరం గజపతి సింహ్వాసనస్థుడయిన గణపతి దేవ మహారాజులుంగ్గారు పృథ్వీ సామ్రాజ్యము వహించి ప్రతి పాలన చేస్తూ వుండగా వీరివద్ద వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామన్నగారు శాలివాహనశక వరుషంబ్బులు అగునేటి రక్తాక్షి నామ సంవత్సర భాద్రపద బ॥ ౩౦ అంగారకవారం (మంగళవారం) సూర్యో పరాగ మహా పర్వ పుణ్య కాలమందున ప్రభువుదగ్గిర దానంపట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరణీకపు మిరాశీలు నిర్ణయించ్చే యెడల యీ గ్రామానికి ఆత్రేయ సగోత్రులున్ను అశ్వలాయన సూత్రులయిన కలకోట కృష్ణమ రాజు అనే నందవరీకికి అష్ట భోగ సహితముగా మిరాశీ యిచ్చినారు. గనుక తదారభ్యం తత్సంతతి వారు మిరాశీ అనుభవిస్తూ వున్నారు. తదనంతరం హనుమకొండ సింహ్వాస నాధీశ్వరు డయిన ప్రతాప రుద్రదేవ మహారాజులుంగారి ప్రభుత్వం శాలివాహన శకం ౧౩౪౨ (1420 AD) వరకు జరిగిన మీదట రెడ్లు ప్రబలులయి శాలివాహన శకం ౧౩౪౨ (1420 AD) సంవత్సరము వరకు ప్రభుత్వం చేసినారు. తదనంతరం గజపతులు దేశం ఆక్రమించుకొని ప్రభుత్వం చేస్తూ వుండగా కర్ణాటకాధీశ్వరుడైన కృష్ణదేవ మహారాయలుంగారు విజయనగర మందున రత్న సింహ్వాసనారూఢులై ప్రభుత్వం చేస్తూ పైనవ్రాసిన గజపతివారిని సాధించి దేశం ఆక్రమించుకొని ప్రభుత్వం చేసిన మీదట అచ్యుతరాయలు, రామరాయలు, సదాశివరాయలు, తిరుమలరాయలు ప్రభుత్వం చేసిన

మీదట శ్రీ రంగ్గరాయలు ప్రభుత్వం చేస్తూ వుండగా మొగలాయి ప్రభుత్వం వచ్చెను గనుక యీ సీమకు మల్కి ఇభురాం పాదుషహా వారు శ్రీ రంగ్గరాయలును జయించి యీ దేశం ఆక్రమించుకొని దేశపాండ్యాలు అమీల్ల పరంగా పరగణా అమానీ మాల్గియ్యతు జరిగించుకొంటూ వచ్చినారు. తదనంతరం యీ పరగణాకు రామరాజు తమ జమీ ప్రభుత్వం తెచ్చుకొని ప్రభుత్వం చేసిన మీదట మలరాజు పెద సూరన్నగారు రామారాయనింగారు ప్రబలులయి యీ పరగణాకు జమీ తెచ్చుకొని ప్రభుత్వం చేస్తూన్న సర్కారుకు విస్తరించి, పయికం బాకీ వుండి యీ పరగణాలో పాతిక వంట్లు గ్రామాదులు వాసిరెడ్డి చంద్రమౌళి గారికి విక్రయించినారు. గనుక అప్పల్లో యీ గ్రామం పాతిక వంట్లు కలసినది గనుక దాఖలు అయి తథారభ్యం వాసిరెడ్డి చంద్రమౌళిగారు పెద్దరామలింగ్గన్నగారు పెదనరసన్నగారు, సూరన్నగారు, చిన్ననరసన్నగారు, చిన్నరామలింగన్నగారు, జగ్గన్నగారు, రామన్నగారు ప్రభుత్వం చేసిన మీదట రాజా వాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు బహదరు మన్నె సులతాను ప్రభుత్వం చేసిన మీదట రాజా జగన్నాథ బాబుగారు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

గ్రామానికి నైరుతిన ఆంజనేయ స్వామివారి దేవాలయం శనివారం రోజున నైవేద్య దీపారాధనలు జరుగుతూ వున్నవి. పూర్వం వాసా రామయ్య చేసిన ప్రతిష్ఠ. శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం ఖిల పడిపోయినది. యీ గ్రామం మిరాశీదారులైయిన శానంపూడి ఆచార్యులు చేసిన ప్రతిష్ఠ చోళ ప్రతిష్ఠ.

మజ్కూరి కరణాలు - శానంపూడి కోటమరాజు అనుమతిన -

— యీ అయ్యప్ప వ్రాలు.

———

# శావల్యాపురం కైఫీయతు

కైఫీయతు మవుజే శావల్యాపురం పరగణే వినుకొండ్డ ముప్పాతిక వంట్టు యీలాఖే వాసిరెడ్డి జగ్గంన్నాధబాబు సన్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ యీశ్వర నామ సంవ్వత్సర ఫాల్గుణ శు ౧౦ లు మజ్కూరి కరణాలు చింత్తకుంట్ట సూరయ్య రామయ్య, వ్రాయించినది.

పూర్వం యీ గ్రామానికి పులుకూటిపాడు అనే నామధేయం వుండ్డగా కొంన్నాళ్ళకు గజపతి, అశ్వపతి, నరపతి అనేవి మూడు సింహాసనాలు వుండగా యిందులో గజపతి సింహాసన స్థుడైన విశ్వంభరదేవు కుమారుడు గణపతిదేవ మహారాజులుంగారు తక్తు బిరాయిచ్చి పృథ్వీ సాంమ్రాజ్యం శేయుచుండ్డగాను వీరివద్ద వుండ్డే మహాప్రధానులయిన గోపరాజు రామంన్నగారు శాలివాహన శకమంద్దు ౧౦౬౭ (1145 AD) శకములో ప్రభువు దగ్గిర దానం పట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామకరణీకపు మిరాశీలు నిన్నఁయించ్చే యెడల యీ గ్రామానికి సామంత్తపూడి వారు అనే ఆరువేల నియ్యోగులకు మిరాశీ యిచ్చినారు గనుక తధారభ్యం వీరి వంశస్థులు కన్నాఁటక ప్రభుత్వ పర్యంతం అనుభవిస్తూ వచ్చినారు. తదనంత్తరం వారు ఖిలపడిపోయినందున పరగణా దేశపాండ్యాలు అయిన భాస్కరుని వారుంన్ను గుంటుపల్లి వారుంన్ను మిరాశీ తమపరం చేసుకొని అనుభవిస్తూ వుండ్డి మరి కొంన్ని దినములకు శంతస్స గోత్రులున్ను ఆశ్వలాయన సూత్రులయిన చింత్తకుంట పద్మనాభుడు అనే నంద్ధ వరీకికి తమ చిన్నదాన్ని యిచ్చి వివాహం చేశి దహోత్రభాగం చేత యీ గ్రామ మిరాశీ యిచ్చినారు గనుక తదారభ్యం యేతద్వంశజులయినవారు మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. తదనంత్తరం మొగలాయి ప్రభుత్వం వచ్చె గనుక మల్కీ ఇభురాం పాదుషాహావారు డక్కం పాదే (దుష) ఖే సుభాకు అధికారులై యీ దేశానకు వచ్చి కన్నాఁటక పాదుషాహా అయిన శ్రీ రంగ్గరాయలను జయించ్చి దేశం ఆక్రమించ్చుకొని పరగణా దేశపాండ్యాలు అమీళ్ల పరంగ్గా అమానీ మామ్లియ్యతు జర్గించ్చుకొంట్టూ వచ్చినారు. తదనంత్తరం రామరాజువారు యీ పరగణాకు జమీ తెచ్చుకొని ప్రభుత్వం చేసినమీదట మలరాజు పెదరామారాయనింగ్గారు యీ పరగణాకు జమీ తెచ్చుకొని ప్రభుత్వం చేస్తూ సర్కారు పయికం విస్తరించ్చి బాకీవుండ్డి వాసిరెడ్డి చంద్రమౌళిగారికి యీ పరగణాలో పాతిక వంట్టు గ్రామాదులు ఖరీదుకు యిచ్చినారు గనుక అప్పట్లో యీ గ్రామం పాతిక వంట్టులో దాఖలు అయి తదారభ్య వాసిరెడ్డి చంద్రమౌళిగారు, పెదరామలింగన్నగ్గారు యీ పెద నర్సంన్నగ్గారు, సూరంన్నగారు, చిన నర్సంన్నగారు, చిన రామలింగ్గంన్నగారు, జంగ్గంన్న గారు, రామంన్నగారు ప్రభుత్వం చేసినమీదట రాజావాసిరెడ్డి వెంకటాద్రినాయుడు బహదరు మన్నెసులతానుగారు ప్రభుత్వం చేసినమీదట యీయన కొమారుడైన జగన్నాధబాబుగారు ప్రభుత్వం చేస్తూ వుంన్నారు. మొగలాయి ప్రభుత్వంలో ఇభరాం పాదుషాహా యీ గ్రామం........అనే భోగము దానికి మదువత్తిఁ కింద్ద యిచ్చినారు గనుక అప్పట్లో యీ గ్రామం బస్తీ తప్పి ఖిలపడివుండ్డగా

యిది తన పేరిట పూర్వపుపాటికి దక్షిణముగా గ్రామం యేర్పర్చినందున శ్రీ హలీపురి అనే నామాం క్కితం వచ్చినది. వాడుకవల్ల జనులు శహలీపురి అనే నామాంక్కితం వచ్చినది. వాడుకవల్ల జనులు శావల్యాపురం అనే వాడుకొంట్టూ వున్నారు.

గ్రామానకు తూపు్ప గోపాలస్వామి దేవాలయం పాడుపడిపోయ్నుది. యిది పూర్వం మాక్కండేయ ప్రతిష్ఠ. యీ స్తలానకు వుత్తరముగా శివస్తళం రామలింగ్గస్వామి దేవాలయం వుండి ఖిలపడిపోయినది. యిది చోళ ప్రతిష్ఠ.

కరణాలు : చింత్తకుంట్ట సూరయ్య అనుమతిన రామయ్య వ్రాలు.

యీ కామయ్య వ్రాలు.

# ౧౯౯

# సరికొండ పాళెం కైఫీయతు

కైఫీయతు మౌజే సరికొండ్డ పాళెం పరగణే వినుకొండ్డ ముప్పాతికె స్న ౧౨౨౭ (1817 AD) ఫసలీ యీశ్వర నామ సంవ్వత్సర ఫాల్గుణ శు ౧౦ లు మజ్కూరి కరణాలు కుడుముల బుచ్చిరాజు చిన రామంన్న వ్రాయించినది.

పూర్వ్వం గ్రామ నిర్మ్మాణం చేశేటప్పుడు యీ స్థళానికి దక్షిణంగ్గా వుండే కొండ్డ నామధేయం చేత గ్రామ నిర్మ్మాణం చేశినందువల్ల సరికొండ్డ పాళెం అనే నామం ప్రసిద్ధి అయినది. కలియుగా సంత్తరం యుధీష్టర విక్రమ శకంబ్బులు జర్గిన మీదట శాలివాహన శక ప్రవేశమయిన మీదట కొంన్ని సంవ్వత్సరములకు యీ దేశానికి గజపతి అశ్వపతి, నరపతి అనేవి మూడు సింహాసనాలు యేపర్పడ్డవి. యిందులో గజపతి సింహాసనస్తుడయిన విశ్వంభర దేవు ప్రబలుడయి పన్నెండ్డు సంవ్వత్సరములు ప్రభుత్వం చేసిన మీదట యితని కొమారుడయిన గణపతి దేవ మహారాజులుంగ్గారు పట్టాభిషిక్తుడయి రాజ్యం శేయుచుండగాను వీరి వద్ద వుండే మహా ప్రధానులయిన గోపరాజు రామంన్న గారు శాలివాహన శకం ౧౦౬౭ (1145 AD) అగు నేటి రక్తాక్షినామ సంవత్సర భాద్రపద బ 30 అంగారక వారం సూర్యోపరాగ పుణ్యకాలమంద్దున ప్రభువు దగ్గిర దానం పట్టి సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరణీకపు మిరాశీలు నిర్ణయించ్చే యెడల యీ గ్రామానికి వశిష్ట సగోత్రులయిన అశ్వలాయన సూత్రులయిన నారపరాజు అనే నందవరీకికి యేకభోగంగ్గా మిరాశీ యిచ్చినారు. గనుక తదారభ్య యేతద్వంశజులయినవారు మిరాశీ అనుభవిస్తూ వుంన్నారు. శాలివాహనం శకం ౧౫౦౦ (1578 AD) వరకు వడ్డెరెడ్డి కర్నాటక ప్రభుత్వం జర్గిన మీదట మొగలాయి ప్రభుత్వం వచ్చెను గనుక యీ శీమ మల్కి విభురాం పాదుశహా వారు దేశం ఆక్రమించ్చుకొని పరగణాలు సంత్తు బందీలు నిర్ణయించ్చే యెడల యీ గ్రామం వినుకొండ్డ పరగణాలో దాఖలు చేసి పరగణా దేశపాండ్యాలు అమీళ్ళపరంగా అమానీ మాఖ్లియ్యతు జరిగించుకొంటూ వచ్చినారు తదనంత్తరం రామరాజు వారు అనేవారు యీ పరగణాకు జమీ ప్రభుత్వం చేస్తూ వుండగా మరికొంన్ని దినములకు మలరాజు వారు ప్రబలులయి లోవయినంవున్న రామరాజు వారిని సాధించ్చి యీ పరగణాకు జమీ సంపాదించ్చుకొని ప్రభుత్వం చేస్తూ మలరాజు పెదసూరంన్నగారి యీ పరగణాలో దేశపాండ్యాలు అయిన భాస్కరుని బల రామంన్నగారికి మనోవర్తి క్రింద యిచ్చినారు గనుక తదారభ్యం వీరి వంశస్తులయినవారు అనుభవిస్తూ వుంన్నారు. పెదసూరన్నగారి ప్రభుత్వం జర్గిన మీదట యితని కొమారుడయిన పెద రామారాయినింగ్గారు జమీ ప్రభుత్వం చేస్తూ వుండి వీరికి సంత్తు లేనందువల్ల దాయాది అయిన నీలాద్రి రాయనింగ్గారు జమీ ప్రభుత్వం ఆక్రమించ్చుకొని వీరుంన్ను వీరి దాయాదు

లయిన కొండ్డల రాయనింగ్గారున్ను వీరి కొమాళ్లు చిన రామారాయనింగ్గారు, నర్సరాయనింగ్గారు పెదగుండ్డారాయనింగ్గారు ప్రభుత్వం చేసిన మీదట వెంకట్రట నరసింహ్వా రాయనింగ్గారు కొమారుడయిన వెంకట గుండ్డారాయనింగ్గారు ప్రభుత్వం చేస్తూ వున్నారు.

గ్రామానికి పశ్చిమం చెరువు కట్టమీద నృసింహ్వాస్వామి వారి గరుడ స్తంభం వున్నది. యిది పూర్వం దేశపాండ్యాలు అయిన భాస్కరుని వారు ప్రతిష్ట చేసినారు. యిప్పుడు అర వీసం మాగాణిన్ని కుచ్చళ వెగడ పొలందీపారాధనలకు జరుగుతున్నది.

భాస్కరుని నర్సయ్యవ్రాలు — కుడుముల బుచ్చిరాజు వ్రాలు
ఆ వెంకటేశం వ్రాలు — యీ చిన రామన్న వ్రాలు

———

# యింజినంపాడు

కయిఫియ్యతు మౌజే యింజినం పాడు పరగణే వినికొండ్ద సర్కారు ముర్తుజా నగరు.

యీ గ్రామానకు పూర్వం నుంచ్చిన్ని వింజినంపాడు అనే పేరు వున్నది. గణపతి శింహాసనస్తుడయ్ని గణపతి మహారాజు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గర మహా ప్రధానులయ్ని గోపరాజు రామన్నగారు బ్రాహ్మణులకు మిరాశీలు యిచ్చే యడల యీ గ్రామాన్కు తాతగుంట్ల వార్కి మిరాశి యిచ్చినారు. గన్కు తాదారభ్య వింజినంపాటి వారు అనే పేరు చాతను అనుభవిస్తూ వున్నారు. రిమార్కు గ్రామ గుడి కట్టు కుచ్చెళ్ళు

౨౫కి మ్నిహాలు.

౦ ౪ ౦ గ్రామకంఠం

౦ ౻ ౦ చరువు కుంట్లలు ౨కి.

౦ ౪ ౦ గ్రామ చెరువు

౦ ౹ ౦ కుంట్ల వ ౧కి

౦ ౪ ౦ వాగులు

౦ ౹ ౦ డొంకలు

౪ ౪ ౦ యినాములు

౨ కరణాలు

౦ ౹ ౦ పౌరోహితులు

౧ కుంతేటి వారు అనే బ్రాంహ్మలు

౦ ౹ ౦ పద్ల కమ్మలక్కు

౦ ౪ ౦ చర్వు కుంట్ల మాన్యం

౦ ౪ ౦ వెట్టి వాండ్ల మాన్యం

౩ ౪ ౦ గాక తతిమ్మా ౨౧౮౪౦

కయిఫియ్యత్తు ముర్తజా—

ఆంగ్గీరస నామ సంవత్సర పుష్య బ॥ ౧౩ శ్థిర వారం

ది. ౨౮ జనవరి ఆ. స. ౧౮౧౩ సంవత్సరం (1812 AD)

# యినగర్తిణ పాడు

కయిఫియ్యతు మౌజే యినగర్తిణపాడు సంతు పొంన్నూరు తాలూకే రేపల్లె జిల్లా భావంన్నా మాణిక్యరావు.

యీ గ్రామాన్కు పూర్వం నుంచ్చి యినగర్తిణ పాడు అనే పేరు వున్నది. విష్ణు వర్ధన రాజు రాజ్యం చేశేటప్పుడు యీ గ్రామం చర్యూరు తివిక్రమ స్వామి వారికి అగ్రహారం యిచ్చినారు.

గజపతి గణపతి మహారాజులుంగారు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న గారు సమస్తమయ్ని నియ్యోగులకు గ్రామ మిరాశీలు వ్రాయించ్చి యిచ్చె యడల యీ గ్రామాన్కు భారద్వాజ గోత్రుడయ్ని భావరాజుకు కరిణీకపు మిరాశి నిర్ణయించినారు గన్కు యేతత్సంతతి వారు పూర్వ వారనే వాడిక చాతను అనుభవిస్తూం వున్నారు పద్దెరెడ్డి కర్ణాటక ప్రభుత్వములు శాలివాహనం ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జరిగిన తరువాతను మొగలాయి వారు సముతు బందీలు చేశే యడల యీ గ్రామం పొంన్నూరు సంతులో దాఖలు చేసినారు. గన్కు జమిందారులు వంట్లు పంచుకునే యడల యీ గ్రామం రమణయ్య మాణిక్య రాయనింగారి వంట్టులో వచ్చి రేపల్లె తాలూకాలో దాఖలు అయ్నిది. గన్కు తదారభ్యం యే తద్వంశజులైన వారు భావన్నా మాణిక్యరాయనింగారి ప్రభుత్వం యీ వర్కు జరుగుతున్నది.

రిమార్కుల గ్రామం గుడికట్టు కుచ్చళ్ళు ౧౩

కి మ్నిహాలు

౦ ౻ ౦ గ్రామ కంఠం

౩ । ౦ అవురు కాడు

———

౪

౩ ౻ ౨ యినాములు

| | |
|---|---|
| ౦ । ౦ | కాతా వెంకట్కట సోమయాజులు |
| ౦ । ౦ | జొన్నలగడ్డ బ్రహ్మావధానుల గార్కి |
| ౦ ౦ ౨ | గుండ్లమల్లి...చిన్న అయ్యప్పకు |
| ౦ ౦ ౨ | గాలి......ప్రభాకరుకు |
| ౦ ౦ ౨ | పొతుడు బుడంపాటి......న్కకు |

| | |
|---|---|
| ౦ ౪ ౦ | గరిమెళ్ల సుబ్బంన్న. |
| ౦ ౪ ౦ | జొన్నలగడ్డ వెంక్కట నారాయణ. |
| ౦ ౦ ౽ | మల్లాది సుబ్బావధానులు |
| ౦ ౦ ౽ | కొండూరి రామక్రిష్ణ సోమయాజులు |
| ౦ । ౦ | చింత్తలపాటి శివంన్నకు |
| ౦ । ౦ | పూండ్ల చనప్ప శీతారా............ |
| ౧ | బుక్కరాజు రామయ్యా |
| ౦ । ౦ | కుంటలరాజు రామస్వామి |
| ౦ ౦ ౽ | పంన్నాల పద్మనాభుడు. |
| ౩ ౪౹ ౽ | |

గాక తతిమ్మా ౩౧....౽ సావరం ౧ శెరి ౪౹౪౽

కయిఫియ్యతు మొతబాజా. ఆ. న. ౧౮౧౨ సంవ్వత్సరం ది. 30 డిశెంబరు ఆంగ్గీరస నామ సంవ్వత్సర మాగబశిర బహుళ ౧౪ శుక్రవారం.

గుమాస్తా పులిగడ్డ మల్లయ్య వ్రాలు.

# వొణుకుబాడు

కైఫియ్యతు మ॥ వొణుకుబాడు సంత్తునాదెండ్ల తాలూకే చింత్తపల్లి సర్కారు ముతుఃజాంన్నగరు ౧౨౨౭ ఫసలీ (1817 AD) మజుకూరి కరణాలు దేవళ రాజు అప్పన్నయ్య యీ గోపరాజు వ్రాయించ్చినది.

పూర్వం నుంచ్చి యీ గ్రామానకు వొణుకుబాడు అనేవాడికె వున్నది. తదనంత్తరం కొన్ని సంవ్వత్సరములకు కుళోత్తుంగ చోళ మహారాజు యీ దేశం ప్రభుత్వం చేస్తూంన్నూ యీ గ్రామ మధ్యమంద్దు ఆలయం కట్టించ్చి రామేశ్వరుడనే లింగమూత్రిఃని ప్రతిష్ఠ చేశి శాలివాహనం ౧౦౩౯ (1117 AD) శకం లగాయతు కొన్ని సంవ్వత్సరములు రాజ్యం యేలిన మీదట గజపతి శింహ్వాసనస్తుడయ్ని గణపతి దేవమహారాజు ప్రభుత్వం చేశే యడల వీరి ప్రధానులయ్ని గోపరాజు రామంన్న మిరాశీలు నిన్నఃయించ్చే యడల కౌండిన్యస గోత్రులుంన్ను ఆపస్తంబసూత్రుల్ను సంప్పటం వారికి యేకభాగంగ్గా మిరాశీ నిన్నఃయించ్చి నారు గన్కు తత్సంత్తతివారు పరంపరా అనుభవిన్తూ వుంన్నారు.

వద్దెరెడ్డి కనాఃటక ప్రభుత్వం జరిగిన మీదట మొగలాయి పభుత్వములో బాహాముత సర్ధీ వగైరా కాయిదాలు నిన్నఃయించ్చే యడల మజ్కూరి కరణాలు అయ్ని సంప్పటం వారికి కొండ్డవీటి శీమ స్తళం కరిణీకపు హోదా యిచ్చినారు గన్కు వారు యీ రెండ్డు హోదాల వల్లగజాంత్త ఐశ్వర్య సంప్పన్నులయి వుండ్డగా నదురుబాటి యఱ్ఱయ్య అనేవాడు అగ్నిస్తంభన జలస్తంభన గరడేసాము మొదలైయ్ని విద్యను గ్రహించ్చి యీ సంప్పటి వారివద్దకు వచ్చి వీరి వద్ద నౌకరీ వుండ్డి తన్న విద్యలు యావత్తూ చూపుతూ వుండి వకానొక కాలమంద్దు అప్రమాణంచ్రాతను కుటిల విద్యచ్రాతను కారువద్దుతూ వార్ని మొప్పించి వారి స్తళకరిణీకం హరించ్చినాడు గన్కు సదరహీ సంప్పటివారు గ్రామ కరిణీకపు హోదాలలో నేవుండ్డి వున్నారు. అప్పట్లో యఱ్ఱయ్య అనేవాడు యీ గ్రామ మధ్యమంద్దు విస్తారమయ్ని చెర్వు తవ్వించ్చి జలస్తంభన భావి అనే పేరు పెట్టి యీ భావిలో ప్రతి నిత్యముంన్ను జలస్తంభన సాదనం చేస్తూ వుండేదట యిప్పుడు ఆ స్థళానకు జలస్తంభన భావి తరాలు వాదు కొంట్టుంన్నారు. సన్ ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి రాజు జమీదాఃఽకు పంచ్చిపెట్టేయడల కొండ్డవీటి శీమ నాయకులయ్ని కటికవీటి వారు తాళ్లూరు వగైరా యేడు గ్రామాదులు ముఃతాచేశి వాశిరెడ్డి పద్మనాభునింగ్గారి తాలూకాలో పోయి కాశీ చేశివారికి జాహగీరు కింద యిచ్చినారు గన్కు అప్పట్లో యీ గ్రామం తాళ్ళూరి పల్లెలో దాఖలు అయి కటికెనేని వారికి కొంన్ని దినాలు జాహగీరు కింద్ద చెల్లుతూ వచ్చినది.

తదనంత్తరం వాశిరెడ్డి పద్మనాభుసింగ్గారు తమ పంట్టులో దాఖలు చేస్కుని వారున్ను వారితంమ్ముడయ్ని చంద్రమౌళిగారు, పెదరామలింగ్గప్ప గారు, నర్సంన్న గారు, చిన్న రామలింగ్గంన్నగారు, అధికారం చేశ్ని మీదట జగ్గన్న గారి కొమారుడయ్ని రాజావాశిరెడ్డి వెంకట్టాద్రినాయనింగారు అధికారం చేస్తూ వుండే యడల సిద్ధార్తి నామ సంవ్వత్సరములో మజుకూరి మిరాశీదారుడయ్ని పాపరాజు గ్రామానికి తూర్పు పాశ్వ్యమంద్ధున ఆలయము కట్టి ఆంజ్జనేయస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి పూజించ్చడానకు శ్రీ పెరుంబ్బుదూరా కేశవాచార్య్యులు అనే పాంచ్చరాత్రుని నిన్నయించ్చి వెంకట్టాద్రిరాయనింగారి తోటి చెప్పి నిత్యనై వేద్య దీపారాధనలక్కు జరుగగలంద్దులకు అరకుచ్చల యినాం భూమి యిప్పించినారు.

వాశిరెడ్డి వెంకట్టాద్రి నాయనింగ్గారి ప్రభుత్వం జర్గిన మీదట తత్పుత్రుడయ్ని జగన్నాధబాబు అధికారం చేస్తూ వుంన్నారు పూర్వ్వం నుంచ్చి యీ గ్రామాన సూరేకారం చేస్తూ వుంట్టారు.

# చిన నందిపాడు కయిఫియ్యతు

కైఫియ్యతు మ॥ చిననంద్ధిపాడు ప॥ బెల్లంకొండ్డ యిలాకే మలరాజు వెంక్కట గుండ్డారావు జమీదారు స్న ౧౨౦౮ ఫసలీ (1798 AD) మజుకూరి కరణాలు పంకా కోదండ్రాముడు బుచ్చయ్య వ్రాయించినది—

పూర్వం అరణ్య ప్రదేశంగా వుండ్డగా పెదనంద్ధిరెడ్డి, చ్చిన నందిరెడ్డి అనే యిద్దరు దక్షిణాది నుంచ్చి యీ దేశానకు వచ్చి యీ స్తళమందు చ్చిన నంద్ధిరెడ్డి తన్న పేరిట చ్చిన నంద్ధిపాడు అనే పాళెం కట్టుకొని కాపురం వున్నందున్న నాటినుంచ్చి చ్చిన నంద్ధిపాడు అనే నామాంక్కితం వల్ల వరగాణి కింద్ద శివారుగా బహుదినములూ జర్గుతూ వచ్చినది గజపతి శింహాసనస్తుడయ్ని గజపతి దేవ మహారాజులుంగ్గారు రాజ్యం చేశే యడల వీరి వద్ద వుండ్డే మహా ప్రధానులయ్ని గోపరాజు రామంన్న శాలివాహనం ౧౦౩౨ శక (1146 AD) మంద్ధు సమస్తమయిన నియ్యోగులకు గ్రామ కరిణీకపు మిరాశీలు నిన్నణాయించ్చే యడల అప్పట్లో యీ గ్రామం శివారుగా వున్నది వరగ్రామమయినందున యీ గ్రామానికి సంకా వారి సంప్రతి ౧ చ్చిన రావూరి వారి సంప్రతి ౧ న్ని యీ రెండ్డు సంప్రతుల వారికి మిరాశీ నిన్నణాయించ్చిరి గన్కు యిదివర్కు తత్సంతతి వారు అనుభవిస్తూ వున్నారు వడ్డెరెడ్డి కన్నాణాటక ప్రభుత్వములు జర్గిన మీదట మొగలాయి వారు దేశం ఆక్రమించ్చుకొని సముతు బంద్ధీ పరగణాలు నిన్నణాయించ్చే యడల యీ గ్రామం వినికొండ్డ ముష్పాతికె వంట్టులో దాఖలు చేశినారు. అప్పట్లో రామరాజు వారు కొంన్ని సంవ్వత్సరములు అధికారం చేశినారు. తదనంత్రరం మలరాజు పెదసూరంన్న గారు, యీ పరగణాకు జమీ యేర్పాటు చేసుకొని పెదసూరన్న గారు, రామారాయనింగ్గారు, నీలాద్రిరాయనింగ్గారు, చ్చిన సూరంన్నగ్గారు, చ్చిన రామారాయనింగ్గారు, వెంక్కట నరశింహ్వారాయనింగ్గారు, అధికారం చేశ్ని మీదట తత్పుత్రుడయ్ని వెంక్కటగుండ్డారాయనింగ్గారు అధికారం చేస్తూ వున్నారు. గ్రామానికి పడమట రామలింగ్గస్వామి రామస్వామి అనే రెండ్డు శివకేశవ స్తళాలు వున్నవి. యివి కాళయుక్తి నామ సంవ్వత్సరమందు మజుకూరి కాపురస్థుడయ్ని వోపూరి రఘునాయకులు కట్టి ప్రతిష్ఠ చేశినాడు.

# పెద చరర్కారు

కయిఫియ్యతు కసుబె పెదచర్కారు సర్కారు ముర్తుజా నగరు తాలూకే చిల్కలూరిపాడు.

పూర్వం కృతయుగమందు బలిచక్రవర్తి గురు కటాక్షం వల్లను బలవంతుడై దేవేంద్రుని పలాయనంచేశి అమరావతిపట్నం తీసుకొని త్రిలోక్య సాంమ్రాజ్య దురంధరుడై రాజ్యం చేస్తూవున్న యడల యింద్రాదులు మొదలయిన దేవతలు వెళ్ళి, విష్ణువును గురించ్చి మొదలుబెట్టినందున్ను యింద్రాదర్ధమై విష్ణు త్రివిక్రమావతారం దాల్చి బలిచక్రవర్తిని మూడు అడుగులు భూమి ధానం అడ్గి ధారాగ్రహితం చేయించ్చుకొని విశ్వరూపం ధరించ్చి త్రిలోకములు ఆక్రమించ్చి బలిని రసాతలగతుని చేశి యిందునికి త్రిలోకాధిపత్యము పునహాయిచ్చిరి గనుక దేవేందుడు త్రివిక్రమ స్వామి వారిని ప్రతిష్ఠ చేశినారు. స్వామివున్న వయిరం—

శ్లో॥ ఛత్రం భూర్ధ్నే వహం త్రం రవిశశి యుగళం
నారదం రుష్యశృంగ్గం రాహుగ్రస్తోర్ధ్వ పాదం।
సృకం కర జలక్షాళితం బ్రంహ్మణేవ।
ఏకం ప్రంహ్లాద యుక్తం బలిమపద పార్శ్వే శుక్ల
వింధ్యావళీనాం। తార్క్ష్యావక్రారమేత మదగజ
విజయంత్రి విక్రమ మూర్తిం నమామి।

(శ్లో॥ ఛత్రం మూర్ధే వహంతం
రవిశశియుగళం, నారదం, రుష్యశృంగం।
రాహుగ్రస్తోర్ధ్వ పాదం స్వకరసురజల
క్షాళితం బ్రహ్మణాచ। ఏకం ప్రహ్లాద
యుక్తం బలిపద పార్శ్వే శుక్ల వింధ్యా
వళీనాం। తార్క్ష్యే వక్రార మేతే
మదగజ విజయం త్రివిక్రమ మూర్తిం నమామి।)

(తా॥ తలపై గొడుగును ధరించినట్టియు, సూర్యచంద్రుల జంటలయు, నారద ఋష్య శృంగ మహర్షులతో గూడినట్టియు, బ్రహ్మదేవుని స్వీయకరములచే కడుగబడినట్టియు, బలి చక్రవర్తి ప్రక్కనమన్న అతనిభార్య వింధ్యావళితో గూడి పూజింపబడినదియు ఏకపాదము ప్రహ్లాదునితో గూడినదనియు, ఒక పాదము గరుడుని యందుంచబడినదియునగు ఆ గజేంద్ర త్రాణుని త్రివిక్రమ మూర్తిని నమస్కరించుచున్నాను.)

యీ ప్రకారం గర్భగుడియుంద్ధు వుంచ్చి వున్నారు.

తదనంత్తరం తపస్సంపన్నులయ్ని ఘవంట్టి శ్రీఅగస్త్యమహాముని యీ త్రివిక్రిమ స్వామివారి ఆలయానికి యీశాన్యభాగమంద్ధు శ్వేత లింగ్గమూర్త్తిని ప్రతిష్ఠ చేశినారు. గన్కు అగస్త్రేశ్వరస్వామివారనే వామం చాత తదారభ్యా యీపర్కు పూజింపబడుతూ వున్నారు.

కలియుగం ప్రవేశించిన తర్వాతను చాళుక్య కులోద్భవుడయ్ని విష్ణువర్ధనమహారాజు రాజమహేంద్రివరమంద్ధు రత్నశింహాసనాశీనుడై రాజ్యం చేస్తూవుండ్డి దిగ్విజయార్ధమై మంత్రి సామంత్త సేనాధ్యక్ష సేనాసమేతంగ్గా బయలుదేరి కళ్యాణం మొదలయ్ని గడీలు సాధించ్చి అక్కడి రాజులను జయించ్చి జయ స్తంభములు సంస్థాపించ్చి యీస్థలానకువచ్చి శ్రీ త్రివిక్రమస్వామివార్కి ఆలయ ప్రాకార మంటప నిర్మాణం చేయించి గర్భగుడి అంత్తరాంకములచుట్టూ బయటిపార్శ్వం రామరావణ యుద్ధం దశావతారములు మొదలయ్ని ప్రతిమ మోదిన కషా చేయించ్చి యీ స్వామి వార్కి స్కలోత్సవములకు జర్గగలంద్లును మజ్కూరి పొలములో చేర్చ్క [illegible]ండ్రాళ్ళ పాలెం పెద్ద వోబళసానిపాలెం అవి రెండ్డుపాలెములు యింక్కా కేసరిపాటిని ౨౦ కుచ్చళ్ల పొలమున్ను మరిన్ని కుసుకుర్తిపాడు గ్రామం ౧ కొండ్డపాటూరు గ్రామం ౧ యినగర్త్తిపాడు గ్రామం ౧ వెరసి నాలుగు గ్రామాదులు ౪ వీడికి సీమ చిహ్నలు యేర్పరచి ధారాగ్రహితంచేశి యేతత్క్రమంబులు శాసన స్తంభం మీదట లిఖించ్చి శ్రీ త్రివిక్రమస్వామివారి దేవాలయముంద్దర సంస్థాపించ్చినారు. అంద్కు నకలు-

| | |
|---|---|
| ౨ | శ్రీ స్వామి వార్ల శతకాలు |
| ౧ | శ్రీ త్రివిక్రమ స్వామి వారి శతకం |
| ౧ | శ్రీ అగస్త్రేశ్వర స్వామి వారి శతకం |
| ౪ | |

యీ ప్రకారాం ధారాదత్తం చేసెగన్కు ఆ చంద్రార్కస్థాయిగాను అనుభవించ్చిరి జయంత్తి జగదాశా ।

జంభారిపుర శాసనాసురా శివశిరోభూపా మురారేః పాదపాంస్పవః

శాలివాహనశక ప్రవేశమయ్ని తర్వాతను యేతచ్ఛక గతవత్సరములు ౧౨౨౦ (1298 AD) జర్గిన పింమ్మట కుమార కాకతీయరుద్రదేవ మహారాజులుంగారు సర్వాధికారములతో పూర్వం ముక్కంటి మహారాజులుంగార్ని జయించ్చి కరికాల చోడమహారాజు వంశీకుడయిన మల్లిదేవమహారాజు వంశీకుడయ్ని మల్లిదేవమహారాజు ప్రభుత్వము చేస్తూ స్వస్తిశ్రీ శాలివాహనం ౧౨౨౦ (1299 AD) శకం అగు నేటి యీశ్వర సంవ్వత్సర మాఘ శుద్ధ ౧౩ సోమవారం సోమ గ్రహణ పుణ్య కాలమంద్ధు పూర్వ సముద్రా తీరమంద్ధు శ్రీ అగస్త్రేశ్వర

స్వామివార్కి పంకపల్లి గొల్లపూడి అంన్నపత్రిణా యీ మూడు గ్రామాదులు సర్వాగ్రహారములుగాయిచ్చి మరిన్ని శ్రీస్వామివార్కి నృత్యగీతాది వుత్సవములు జర్పె తిప్పసానిఆనే వేశ్యకు కేసరి పాటిని ఖ ౹౩౹ క్షేత్రం యిప్పించి పొలిమేర హద్దులునిల్పి యేతత్క్రమంబులు శిలాశాసన స్తంభముంమీద లిఖింపచేశినారు. ఆ యొక్క శాసనం నకలు-

శ్రీ విష్ణోర్వట పాదపచ్ఛదపుటే పర్యంకి కాశాయి నోగం
భీరస్ఫుట శోభినాభి సరసీ సత్పద్మ సద్మోదరే వేదాభ్యాసమ
భూత్ జగత్రయ లతాభిం జంచ్చతుర్మోర్ధకః ।
తస్యాంతః కశ్యపః । తస్మాత్సోర్యో మనుస్త
స్మాతస్మాదిక్ష్వాకు భూపతిః । తస్మాద్వికుక్ష స్తద్వంశే ।
కరికాలనృపోజని ।

(శ్లో॥ శ్రీ విష్ణోర్వట పాదపచ్ఛదపుటే పర్యంకికాశాయినో
గంభీరస్ఫుట శోభినాభి సరసీ సత్పద్మ సద్మోదరే ।
వేదాభ్యాసమ భూజ్జ గత్రయ లతాంభింక చతుర్మూర్ధకః ।
తస్యాంతః కరణాన్మనోభిరభవ త్తస్యాత్మజః కశ్యపః ।
తస్మాత్సూర్యోమనుశ్చాసీత్ తస్మాదిక్ష్వాకు భూపతిః ।
తస్మాదిక్ష్వాకు స్తద్వంశేకరికాల నృపోజని ॥)

(తా॥ వటపత్రశయానుడైన విష్ణుమూర్తి నాభికమలమునుండి వేదాభ్యాస పరాయణుడైన బ్రహ్మదేవు జగత్సృష్టి నిమిత్తముద్భవించెను. ఆయన మానసికి సృష్టిగా కశ్యప ప్రజాపతియు, ఆయనకు సూర్యుడును. ఆయనకు మనువు - ఆయనకిక్ష్వాకువును, జనించిరి. ఆ ఇక్ష్వాకు వంశములో కరికాల చోళుడను రాజుద్భయించెను.)

శ్లో॥ యస్సంహ్యో చలకన్యకా జలపరీవాహ ప్రవాహవశి శశ్వీత్పావిత
శాసనస్య విసర శ్రీరక్షితక్ష్మాజనః ।
పాదాంగుష్టహృతత్రిమోచన మహీపాలాగ్రణేలోచనేనాత
శ్రీ కరికాల చోళ నృపతేస్తుల్యో మహీవల్లభః ।

శ్లో॥ యస్సహ్యో చలకన్యకా జలపరివాహ ప్రభావాపశి ।
శశ్వత్పాలిత శాసనస్య విసర శ్రీరక్షితక్ష్మాజనః ।
పాదాంగుష్ట హృతత్రిలోక గమహిపాలాగ్రణేః పాలనే
నాస్తి శ్రీ కరికాల చోళ నృపతేస్తుల్యో మహీవల్లభః ॥

తా॥ ఏకరికాల చోళరాజు కావేరీనదీ తీరమునంతయు తన శాసనముచే లక్ష్మీవంతముగ జేసినవాడును, కాలిగోటితోడనే సమస్తరాజుల సంపదను వశము జేసికొనెనో అట్టి కరికాల చోడ నృపతికి సముడే లోకమున లేడు.

శ్లో॥ జాత శ్రీ కరికాల పార్థివ కులే రత్నాకరే చంద్రవత్
శ్రీ మద్రాజ సమాజ భూషణ మణి శ్రీ మల్లిదేవాం
హ్వయః। నిస్త్రింశ తృటితారి ఘోటక భట స్తంబేరమ గ్రామణే।
మ స్తేష్కాశ పిశాచ భూతనివహా శ్లాఘ్య ప్రతాపోదయః।

(శ్లో॥ జాతశ్రీ కరికాల పార్థివకులే రత్నాకరే చంద్రవత్
శ్రీ మ దాజ సమాజ భూషణమణి శ్రీమల్లిదేవాహ్వయః।
నిస్త్రింశతృటి తారి ఘోటక భట స్స్తంబేరమ గ్రామణేః।
మ స్త్రిష్కాశ పిశాచ భూత నివహా శాఘ్య ప్రతాపోదయః॥)

(తా॥ పాలసముద్రములో చంద్రుడుదయించినట్టుల కరికాల చోడ వంశపు రాజ కులమున - రాజులకెల్ల నలంకార ప్రాయుడైన మల్లిదేవ మహరాజుదయించెను. అతడు తన కత్తిచే శత్రుసైన్యమునంతయు నాశనముచేసి ప్రసిద్ధి నొందినవాడును తన పరాక్రమ ముచే భూతప్రేత పిశాచాదుల గూడ ధిక్కరించినవాడయ్యెను.)

శ్లో॥ సైన్యశ్రీ వా.........తుర్విధ సైన్యాన్య
గ్రహెర ఖిల దిగ్విజయలక్ష్మీం। పల్లవి దేవ
జగతీ.........శక్రాంశ క్రిసూనురివచ
శ్రీ సమాయః॥

(శ్లో॥ సైన్యశ్రీ వాడినాగ భట చతుర్విధ
సైన్య నిగ్రహో ఒ ఖిల దిగ్విజయ లక్ష్మీం
పల్లవ దేవ జగతీ ధరహరణే శక్రాంశః
చక్రిసూనురివచ శ్రీ సామోయః॥)

(తా॥ ఎవ్వాడు తన చతుర్విధ సైన్యముచే నన్యరాజుల దిగ్విజయలక్ష్మిని నిగ్రహించెనో- పల్లవ దేవ మహారాజునోడించి దేవేంద్రతుల్యుడై - మారుని వలె శోభతోనుండెనో ఆ మల్లిదేవు డంతగా ప్రకాశించువాడు.)

శ్లో॥ చక్ర విశ్వంభరాచకి విశ్వంభర విభోదయః।
మల్లిదేవ మహీజా నిమఃహాదానానిపాదశ॥

శ్లో॥ చక్రే విశ్వంభరా చక్రీ విశ్వంభర విభూదయః।
మల్లిదేవ మహీజానిః మహాదానాని షోదశ॥

తా॥ భూతలమందు విష్ణ్వంశసంభూతుడై - ప్రపంచ సంపదకు కారణభూదుడైన మల్లిదేవమహారాజు షోడశ మహాదానములను జేసెను.

శ్లో॥ కోటీన ప్రతికోటి రుచ్చుట తలాకోటీ భవద్యాసుకిః।
పేటేర్రాత్రి నభస్వతో రధవతోధాడేరయోత్పాటనః।

శ్రీ మిత్రా వరుణాత్మ జేన ముని నాపూర్వం ప్రతిష్ఠా
పితసాక్షాదిక్షు పురాగ్రహార వరదః । పాయాదీపాయా జగత్ ॥

(శ్లో॥ కోటీన ప్రతికోటిరుద్భట ఘటాకోటీ భవద్వాసుకిః ।
పేటీరాత్రి నభస్వతో రఘపతోదాటీ రయోత్పాటకః ।
శ్రీ మిత్రా వరుణాత్మజేన ముని నాపూర్వం ప్రతిష్ఠా పితః
సాక్షా దిక్షు పురాగ్రహార వరదః పాయాదపాయజ్జగతే ॥)

(తా॥ కోటి సూర్య ప్రభా భాసమానుడును - ఉద్ధతులు (గర్వితులు) అయిన వారి సమూహమునకు కోటి వాసుకులవలెనున్నట్టియు రాత్రియు - వాయువును, సూర్యునకు సంరక్షకమై వారి దాటివేగమును పోగొట్టువాడును. మిత్రావరుణాత్మజుడైన అగస్త్యునిచే ప్రతిష్ఠింపబడిన అగస్త్యేశ్వర స్వామి చెరుకుపల్లి గ్రామమునను గ్రహించుచు జగత్తున పాయము నుండి రక్షించుగాక ॥)

శ్లో॥ తారారాట్కర పద్మినీ హితమితే శాకాబ్దజాతే గతే, సాక్షా
దీశ్వర వత్సరే శుభకరే మాఘాఖ్య మాసేసితే, పక్షే
పర్వణీ సోమవార సహితే సోమగ్రహో ప్రక్రమే,
కృత్వాస్నాన మానూన మంత్ర విధినాపా ధోసిద్ధేస్సంన్నిదౌ ।

(శ్లో॥ తారారాట్కర పద్మినీ హితమితే శాకాబ్ద జాతేగతే
సాక్షాదీశ్వరవత్సరే శుభకరే మాఘాఖ్య మాసేనితే ।
పక్షే పర్వణి సోమవారసహితే సోమగ్రహోపక్రమే
కృత్వా స్నానమంత్ర విధినాపాదోనిధే సన్నిదౌ ॥)

(తా॥ శాలివాహనం శకం 1221కి సరియగు-చాంద్రమాన ఈశ్వర నామ సంవత్సర మాఘ శుద్ధ పూర్ణిమా సోమవారము చంద్రగ్రహణ సమయమునందు సముద్రస్నానమునొనరించి తత్తీరమందు.)

శ్లో॥ పంచోత్తర దశ రిపరిమేయ మహిమ గస్త్యనాథాయ
శ్రీ మల్లిదేవ నృపతిః ప్రాదాదిహా ॥

(శ్లో॥ పంచోత్తరదశా పరిమేయ మహిమాగస్త్య
నాథాయ శ్రీమల్లిదేవ నృపతిః ప్రాదాత్ ఇహ ॥)

(తా॥ షోఢశ మహిమాన్వితుడైన మల్లిదేవ మహారాజు అగస్త్యేశ్వర ప్రీతికై అగ్రహార ముల దానమును చేసెను.)

శ్లో॥ నంద్దికుంట్ట నామ శ్రీప్రాబ్యాం కుంమ్మరి కుంట్టేన
పంకల్వధ్వనాత్వ । వాణాపశ్చాతత్పిల్లి సీమ్నోధ ।
క్షిప్నితాం గొల్లపూడినా । అస్తగస్త్య మహేశస్య ।

వాస్వార్ధం లాసికాగణః । తిప్పసాని పరాతస్మిౝ ।
రంభై వాప్పరాంగణే ॥ అగ స్త్రేశోత్సనారాయ తిప్పసాంన్యహ్వా
యాన్వితం । దదౌపం బో త్తర త్రింశ ॥ ఘూరికాక్షేత్ర
ము త్తమం । కారం బేట్యద్వనా ప్రాబ్యాం । దక్షిణే పరి
యోర్ధిశోః । లవణ గ్రామ సీమ్నో దక్షిణ్ద్ధి కొక్కుల
పాడునా । బొల్లి పెంద్ధి వందూరు నాబాంక్కితం శుభ
దంనృణాం । చణాకా వ్రీహి ముఖ్యనాం ధాన్యానామా
భివృద్ధిభిః । అగస్త్రేశాంగ్గ బోగార్ధౝ । మున్న పతిౝవ ప్రరందదౌ ।
మల్లి మహినాధో । దదావా చంద్రతారకం ॥

(శ్లో॥ నందికుంట నామవి ప్రేభ్యో కుమ్మరికుంటేక........ఆర్వాక
పశ్చాత్తత్పల్లి సీమ్నాఽథ చిహ్నితాం గొల్లపూడినా-
అగ స్త్య మహేశస్య వాసార్ధం లాసికా గణః ।
తిప్పసానివరా తస్మిౝ రంభై వాప్పరాంగనా ।
అగస్త్యేశోత్సవార్థాయ తిప్పసాన్యన్వయాన్వితం ।
దదౌపంచో త్తర త్రింశత్ కేదార క్షేత్ర ము త్తమం ।
కారం చేట్యు ధ్వనా ప్రాచ్యాం దక్షిణే పార్శ్వయోర్ధిశోః ।
లవణ గ్రామ సీమ్నోఽ థ పందికొక్కుల పాడునా ।
బోల్లిపెంది మందూరు నాచాంకి - తం శుభదం నృణాం ॥
చణకా వ్రీహి ముఖ్యానాం ధాన్యా నామభివృద్ధిభిః ।
అగస్త్యేశాంగ భోగార్థం అన్నపత్రిపురందదౌ ।
మల్లిదేవ మహీ నాదోదదావా చంద్రతారకం ॥)

తా॥ ఆ మల్లిదేవ మహారాజు బ్రాహ్మణులకు నందికుంట, కుమ్మరికుంట - బొల్లపూడి మొదలైన అగ్రహారములనిచ్చెను - యగస్త్రేశ్వర భోగర్థం నాట్య క త్రియల నిచ్చుచునందు తిప్పసానియను భోగము దానిని రంభతో సమానమైన దాసినొసగెను. ఆ విధముగ 35 మందిని తిప్పసాని వంశీకుల నగస్త్రేశ్వరుని సేవకుంచి వారి పోషణకై - కారంచేడు, ఉప్పటూరు, పందికొక్కులపాడు, బొలిపెంది, వందూరు, నాంచాంకి, అను గ్రామముల గూడ దానమును చేసెను- మరియు అనపర్తి అను దానిని గూడనిచ్చెను- ఇందు మంచి సెనగ వరి ధాన్యములు మేలురకముగా పండును.

శ్లో॥ స్వదత్తాంద్వి గుణం పుణ్యం పరదత్తాను పాలనం
పరదత్తాపహరణె స్వదత్తా నిష్ఫలం భవేత్ ।

శ్లో॥ స్వదత్తాద్ద్వి గుణం పుణ్యం
పరదత్తాను పాలనం ।

పరత్తాప వహారేణ
స్వదత్తం నిష్ఫలంభవేత్ ॥

తా॥ తానొసగిన దానికంటె యితరులు భగవంతునికి సమర్పించిన దానిని రక్షించుట ద్విగుణమైన పుణ్యమును గలిగించును- ఇతరులిచ్చిన దానినపహరించగ తానిచ్చినచో నధి ఫలము లేని వ్యర్థదానమగును.

శ్లో॥ స్వదత్తం పరదత్తం వాయో హరేతి
వసుంధరా షష్టి వర్షసహస్రా విష్టాయాం జాయతే క్రిమిః ।

శ్లో॥ స్వదత్తం పరదత్తం వా
యో హరేత వసుంధరాం ।
షష్టిర్వర్ష సహస్రాణి
విష్టాయాం జాయతే క్రిమిః ॥

తా॥ తానిచ్చిన దానిని గాని పరులిచ్చినదానిని గాని- స్వామి వారికిచ్చిన భూమినెవడు హరించునోవాడు 60 వేల సంవత్సరములు పురుగుగా బుట్టును.

శ్రీ మల్లిదేవ శ్రీ శ్రీ శ్రీ...............

వద్దెరెడ్డి కర్నాటక ప్రభుత్వములు గడిచ్ని తర్వాతను తురకాణ్యము ప్రబలమాయె గన్కను కొండ్డవీటి శీమ సమితు బంద్దీలు చేశేటప్పుడు యిది కసుపా చేశి వుప్పుటూరు కొంమ్మూరు వగయిరా గ్రామాదులు దీనికింద్ద చెల్లేటట్టు చేశినారు గనుక సమితు అమీలు దేశస్తుల పరంగ్గా బహుదినములు అమాని మామ్లియ్యతు జర్గినది. స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లోను సుబావారు కొండ్డవీటి శీమ మూడు వంట్లు చేశి జమీదార్లకు పంచ్చిపెట్టే యడల యీకసుపా సమేతు గ్రామాదులు సర్కారు మజ్ముందార్లు అయిన మానూరి వెంక్కంన్న పంత్తులు గారి వంట్లులో వచ్చి చిల్కలూరి పాటి తాలూకాలో దాఖలు అయినందున్న తదాప్రభృతి వెంక్కంన్న పంత్తులుగారు అప్పాజీపంత్తులు గారు వెంక్కట్రాయునింగారు ప్రభుత్వములు చేశ్ని తర్వాతను వెంక్కటకృష్ణునింగారు ప్రభుత్వాన్కు వచ్చి దాని క్షేత్రముల యందు ప్రవీణులయిన తన తాలూకాలో వుండ్దే దేవస్థానములు మరమ్మతు చేయించ్ని విశేష వృత్తులు కల్గజేసినారు గన్కు అప్పట్లో వారి దివాను అయ్ని బాతికోన్నప్ప పంత్తులు పరంగ్గా మజ్కూరిలో వుంన్న త్రివిక్రమస్వామి వారికి చుట్టూ ప్రాకారమున్ను గాలి గోపురము కట్టించ నియమించ్చి స్కళోత్సవములు చేయించినారు. తదనంత్తరము వీరి కొమారులయ్ని నర్సన్నారావు ప్రభుత్వమునకు వచ్చి తండ్రిగారి వలనే జరిగించినారు. గ్రామం మీకు శ్రోత్రియంగ్గా యిప్పించినాము. విస్తారంగా వులవలు పండుచున్నవి. ప్రతి సంవత్సరం శ్రోత్రియం వరహాలు చెల్లించ్కనే తతింమ్మా ఫలప్రాయిలు మీ పుత్రపౌత్ర పారంపర్యం అనుభవిస్తూ సుఖంగ్గా వుండ్డుకోవలెను. అని యిచ్చ ప్రకారంగ్గా సనదు వ్రాయించ్చి వుంచ్చి

స్న ౧౨౧౫ ఫసలీ (1805 AD) వరుక్కు పయ్ని గ్రాశ్ని చింతలపాటిక్కి రామలింగ్గాచార్యుల గారికి అగ్రహారం జర్గించ్చిరి. తదనంత్తరం అగ్రహారీకులు గ్రామం తరదద్దు చేసుకోవ దాన్నుకున్ను జమీదారు నిర్ణయించ్చి శ్రోత్రియం బేరీజు చెల్లించుకోవడాన్నుకున్ను శక్తత లేకనుంన్ను పాయగన్నుక్కు ఖాసయ్య మాణిక్యారాయనింగ్గారు అగ్రహారం జప్తుచేసుకొని వ్యవహారం ఖుద్దున విచారించ్చుకొంట్టూ వున్నార్రు.

రిమార్కు గ్రామ గుడికట్టు కుచ్చళ్ల ౨౫

కి మ్నిహాలు :

| | |
|---|---|
| ౦ । ౦ | గ్రామ కంఠం |
| ౦ ౻ ౦ | వనంత్తోట కటం రాజు వెంక్కన్న పంత్తులు వేయించ్చినది. |
| ౦ । ౽ | కటంరాజు వెంక్కన్న పంతులు వేయించ్చిన్న చెరువు. |
| ౧ ౺ ౦ | వాగులు ౩కి |
| ౨ | చవిటి భూములు |
| ౦ ౺ ౦ | కొండ్డకు పొయ్యే డొంక్కలు |
| ౨ | గుంట్టలు యిక్కె దిబ్బెలు ౨కి |
| ౩ | కొండ్డపూడి కాలువ |
| ౦ । ౦ | మిట్టపాలెము కొత్తగా కట్టినది. |

౧౪౮ యినాములు

| | |
|---|---|
| ౦ । ౦ | దెంద్దుకూరి సదాశివ శాస్త్రుల్లు గారికి |
| ౦ ౦ ౽ | రాచకొండ్డ రామంన్న |
| ౦ ౻ ౦ | గ్రామ కరణం |
| ౦ ౦ ౽ | రాచకొండ్డ కొండప్ప |
| ౦ । ౦ | బోగం వెంకసాని |
| ౧౨।౽ | |

గాక తతింమ్మా ౧౧౺౽—కి సాలు

పరుపు మాన్యము

| | |
|---|---|
| ౧ | చింత్తలపాటి రామలింగన్న దీక్షితులు |
| ౧ | శేవకులు |
| ౨ | |

గాక తతిమ్మా ౯౺౽ శేరి

కయిఫియ్యతు మొరతజా—ది ౬ డిశంబరు ఆ. స. ౧౮౧౨ సంవ్వత్సరం ఆంగ్గీరస నామ సంవ్వత్సర మార్గశిర శుద్ధ ౩ ఆదివారము.

# వేరూరు

కయిఫియ్యతు మౌజే వేరూరు ముతే మజుకూరు సముతు నాదెండ్ల సరకారు మృత్యుజాంన్నగరు యిలాకే రాజా వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు బహదరు మంన్నె సులతాను స్న ౧౨౨౨ ఫసలీ (1812 AD).

పూర్వం యీ స్థలం బహు అరణ్యంగ్గా వుండ్డు గనుక యిక్కడ రుషి ప్రార్థన చాతను శ్రీ ములస్థాన సోమేశ్వరస్వామి వారు స్వయం వ్యక్తంగ్గా అవతరించినారు అనువాడికె వుంన్నది.

తదనంతరం కలియుగ ప్రవేశమయిన తరువాతను యీ స్తలమందు గ్రామము యేర్పడి వేరూరు అనే వాడికె వచ్చినది.

శాలివాహన శక ప్రవేశమయిన తర్వాతను శ్రీ మన్మహా మండ్డలేశ్వర త్రిభువన బిరుదులు వెంన్ను సంచ్చేల అలమండ్దల కారాకొల్లి దేవ చోడ మహారాజులు ప్రభుత్వం చేశే టప్పుడు పయిన వ్రాశిన మూలస్థాన సోమేశ్వర స్వామి వాల్ల్గి ఆలయం మంట్టపములు నిర్మాణం చేయించ్చి స్వస్తిశ్రీ శక వరుషంబ్బులు ౧౪౫౦ (1528 AD) అగునేటి సౌమ్య సంవత్సరం జ్యేష్ఠ బ॥ ౨ శుక్రవారం శ్రీమతు వేమూరి మూలస్తాన సోమేశ్వర దేవరకు యిచ్చిన ధర్మశాసనం కొండ్డవీటి శీమ మాకు చెల్లే వేరూరి గ్రామాన సోమేశ్వర దేవరకు బెట్టిన చేనుమూడు పుట్లకుంన్నూ వృత్తిపంన్ను కట్నముకాని కౌలు దారవోసి సమర్పిస్తిమి. అని యీ ప్రకారంగ్గా యేతద్ధర్మంబ్బులు శాసన స్తంభాల మీద లిఖింపచేసినారు.

ఆ పింమ్మట శ్రీ మన్మహా మండలేశ్వర పరిణేధ్ర తిక్క భీమరాజులు ప్రభుత్వానకు వచ్చి స్వస్తిశ్రీ శకవరుషంబ్బులు ౧౯౩౦ (1008 AD) అగునేటి వుత్తరాయణ సంక్రాంత్రి తిధియందు వేరూరి మూలస్థాన సోమేశ్వర దేవరకు హవిబలి అర్చనాదులకు బెట్టిన వృత్తి ఖ ౨ యీ స్తానపతి సూరేశ్వర పండితుల పుత్రుడు సోమనాధులు అతని పుత్రాను పౌత్రికము యప్పుడూ ఆరాధించువారు. అని యీ ప్రకారంగ్గా స్తానపతి వారి పరం చేశినారు. తదనంతరం స్వస్తి సమధి గత పంచ మహా శబ్ద మహామండ్డలేశ్వర కొల్లిపాక పురవరా ధీశ్వం చలమత్రిగ గండ్డ స్వస్తి చతుస్సముద్ర ముద్రిత అఖిల నిఖిల వసుంధరా పరిపాలక శ్రీ మత్రినయిన పల్లవ ప్రసాదాసాదిత కృష్ణ వేణ్యానది దక్షణ షట్సహస్ర గ్రామవనీ వల్లభ సహకార చోళ చాళుక్య సామంత్త మరావేక మృగేంద్ర విభవామరేంద్ర గండ్డర గండ్డ బేరండ్డ జగ మెచ్చుగండ్డ నగ్ని మత్రాండ్డ శ్రీ మన్మహా మండ్డలేశ్వర పరోదభీమ రాజులు కొమారులయిన కుసుమ రాజులు సమస్త బిరుదాంకితంబ్బుల ప్రశిద్ధి వడశి శ్రీ స్వామి వార్కి సకలోత్సవములు చేయించ్చి సూర్యగ్రహణ కాలమండ్దు అనేకములయిన బ్రాహ్మణ్యులకు

భూస్వాస్త్యములు యిచ్చి యేతధర్మణంబ్బులు శాసనం మీద లిఖింపచేశినారు. గజపతి శింహ్వాసనస్థుడయిన గణపతి మహారాజులుంగ్గారి శాలివాహనం శకం ౧౦౬౬ శకం (1144 AD) లగాయతు ప్రభుత్వం చేశేటప్పుడు వీరి దగ్గర మహా ప్రధానులయిన గోపరాజు రామంన్న గారు శా ౧౦౬౭ శక (1145 AD) మంద్ధు గ్రామ కరిణీకపు మిరాశీలు సమస్తమయిన నియ్యోగులకు నిన్నణయించ్చే యెడల యీ వేరూరు గ్రామానకు వెలనాడు కౌండ్డిన్య స్వగోత్రుకులయిన అచ్చిరాజు వారికి సంపతి ౧ యీ గోత్రీకులయిన పొత్తూరి వారి సంప్రతి, ౧ కాశ్యప గోత్రులయిన నంన్నం వారి సంప్రతి ౧ యాజ్ఞుముల్కులయిన శిరిగిరాజు వారనే కౌండ్డిన్యసగోత్రులు సంపతి ౧, వెరసి సంప్రతులు ౪కి మిరాశీలు నింన్నణయించ్చినారు గనుక్క తదాది మొదలుకొని యేతద్వంశజులయిన వారు అనుభవిస్తూ వుంన్నారు.

శా ౧౨౪౦ శకం (1318 AD) లగాయతు రెడ్లు ప్రభుత్వానకు వచ్చి రాజ్యము చేశేటప్పుడు యీ గ్రామములో గ్రామున్కి పశ్చిమ పార్శ్వమంద్ధు విష్ణుస్తలము కట్టించి శ్రీ కేశవస్వామి వారిని ప్రతిష్ఠ చేశి నిత్య నైవేద్య దీపారాధనలు జరుగగలందులకు ఖ ౧ భూమి యినాము యిప్పించినారు తదనంత్తరం గజపతి వారి అధికారములో మజుకూరి కాపు అయిన కందిమళ్ళ బయ్యంన్న నేడనే అతన్ని పయిన ప్రాశిన సోమేశ్వర స్వామి వారు ప్రసన్నమయినారు గనుక్క అతను శ్రీ స్వామి వారి యంద్ధు చాలా భక్తి కలిగి అలయము జీర్ణోద్ధారం చేయించ్చి పునఃప్రతిష్ఠ చేశినారంన్న వాడికె చాలా వుంన్నది. నరపతి శింహ్వాసనస్తుడయిన శ్రీ వీర ప్రతాప కృష్ణదేవమహారాయులు గజపతి వారిని జయించ్చి రాజ్యము చేశేటప్పుడు స్వస్తిశ్రీ శక వరుషంబ్బులు ౧౪౪౨ (1520 AD) అగునేటి వ్రిషు సంవ్వత్సర కార్తీక శు॥ ౧౫ (15) సోమవారం శ్రీ మంన్మహా రాజాధి రాజ పరమేశ్వర శ్రీ వీర ప్రతాప శ్రీకృష్ణ దేవమహారాయులు ప్రుథివీ సాంమ్రాజ్యము శేయుచుండ్డగాను వేరూరి సోమేశ్వర మహాలింగ్గాన్కి శ్రీ కేశవరాయునికి కౌశిక గోత్ర ఆపస్తంబ సూత్రులయిన నాదెండ్ల తిమ్మర్సు గారి కొమారులయిన గోపర్సు గారు యిచ్చిన దాన ధర్మ శాసన క్రమ మెట్లంన్నను శ్రీ మంన్మహా ప్రధాన సాళ్వ తింమ్మరసయ్య వారు మానాయంక్కరానకు పాలించనవుధరించ్చిన కొండ్డవీటి శీమలోని వేరూరి గ్రామానకు యిచ్చిన క్షేత్రం మూలస్తాన సోమేశ్వరునికి ఖ ౧ కేశవరాయునికి ఖ ౧ విఘ్నేశ్వరునికి ఖ ౧ వీరభద్రునికి ఖ ౧ వెరశి ఖ ౪ క్షేత్రం అచణన దీపారాధనలకు సమర్పించి అంద్దుల పండ్డిన నానాధాన్యములు స్వామి వారలకు ఆరగింపు చేయ నిర్ణయించ్చి యీ గ్రామానకు కరణాలు అయిన అచ్చిరాజు వారి సంప్రతి ౧కి బ॥ ౦౹౨౪౦ పొత్తూరి వారి సంప్రతి ౧కికే సరిపాటిన క్షేత్రం బ॥ ౦౹౨౪౦

శ్రీ గిరి వారి సంప్రతి ౧కి కేసరిపాటిన క్షేత్రం ఖ ౦౹౨౪౦

చన్నయ బేహరా వారి సంప్రతి ౧కి ఖ ౦౹౨౪౦

వీటిని యిప్పుడు నంన్నెంవారా అందురు. యీ ప్రకారంగా నిర్ణయించ్చి గోపరసు ప్పరసు గారు ప్రభుత్వం చేశిరి సదరహి కృష్ణ రాయల అధికారములో శాలివాహన శకం

౧౪౪౩ (1521 AD) అగునేటి చిత్రభాను సంవ్వత్సర శ్రావణ శు॥ ౧౧ (11) సోమవారం రోజున శ్రీ వేరూరి శ్రీ చంన్న కేశవరాయుడి భోగమంట్టపము అచ్చిరాజు వెంకట యోగి కట్టించ్చినారు గనుక సూరనేని అచ్చిరాయునింగ్గారు ప్రభుత్వం చేస్తూ కు ౩ భూమి యినాం యిప్పించినారు.

కృష్ణరాయులు, అచ్యుత రాయులు, శ్రీ రంగ్గరాయులు మొదలయిన కంన్నాటక్క రాజులు శా ౧౫౦౦ శకం (1578 AD) వర్కు ప్రభుత్వము చేశిరి గన్కు ధర్మవంత్తులయిన పయిన వ్రాశిన దేవ బ్రాహ్మణ వృత్తులు నిరాటంకక్కంగా జరిగించినారు. శా ౧౫౦౨ శకం (1580 AD)లో కర్నాటక పాదుశహా అయిన శ్రీ రంగ్గారాయలును జయించ్చి మల్కి విభురాము యీ తద్రాజ్యమున్నూ ఆక్రమించ్చుకొని కొండ్డవీటి దుర్గ్గం పుచ్చుకొంన్నారు గన్కు అప్పట్లో శ్రీ స్వామి వార్లకు పూర్వపు రాజులు నిర్ణయించ్చిన బాహరి స్వాస్త్యముల జప్తు చేసుకొని క్లుప్తంగ్గా చేసిన స్వాస్త్యము :

కు ౧ శ్రీ మూలస్తాన సోమేశ్వర స్వామి వారికి

కు ౧ శ్రీ కేశవ స్వామి వారికి

కు ౧ శ్రీ వీరభద్రస్వామి వారికి

———

౩

యీ ప్రకారంగ్గా నిర్ణయించ్చి అధికారం చేస్తూ కొండ్డవీటి శీమ సముతు బంధ్దీలు చేశేటప్పుడు మౌజే మజుకూరు నాదెండ్ల సముతులో దాఖలు చేశి సముతు అమీలు బేదరు దేశపాండ్యాల పరంగ్గా ఆహాని మాఖ్లియ్యతు జరిగించే యడల శా ౧౬౦౯ (1687 AD) అగునేటి క్షయ సంవ్వత్సరమునంద్దునను సంభవించిన క్షామము చాతను దేవస్తానములకు అర్చనాదులు జరుగక ఖిలపడ్డది. స్న ౧౧౨౨ ఫసలీ (1712 AD)లో కొండ్డవీటి శీమ వంట్లు చేశి జమీవార్లకు పంచ్చి పెట్టే యడల యీ గ్రామం సర్కారు మజుందారులయిన మానూరి వెంకన్న పంత్తులు గారి వంట్టులో వచ్చి చిలకలూరి పాటి తాలూకాలో దాఖలు అయినది. గన్కు వెంకంన్న పంత్తులు గారు అధికారం చేస్తూ అర్ధతోందరను గురించి యేలూరు వగయిరా తొమ్మిది గ్రామాదులు వాశిరెడ్డి పద్మనాభనింగ్గారు విక్రయించ్చి యిచ్చినారు ముతే దేహాయి విప్సీలు.

కసుబే వేరూరు ౧ తులాపాడు కాపుగ్రు ౧ సొలస ౧ చిరుమామిళ్ళ ౧

కావూరు ౧ గోవిందపురం ౧ బయిశిరాపురం ౧

గంన్నేపూడి ౧ వెరశి తొంమ్మిది గ్రామాదులు ముతాచేశి వేరూరు ముతా అని పేరు బెట్టి పద్మనాభనింగ్గారికి యిచ్చిరి గన్కు పద్మనాభనింగ్గారు, చంద్రమౌళిగారు, పెద రామలింగ్గంన్న గారు నర్సంన్నగారు, సూరంన్నగారు, చిన నర్సంన్నగారు, చిన రామలింగ్గంన్న గారు జగ్గయ్యగారు ప్రభుత్వము చేశిన తర్వాతను రామంన్నగారు ప్రభుత్వము వహించి అధికారము చేస్తూ వుండ్డగా స్న ౧౧౮౨ ఫసలీ (1772 AD)లో మజుకూరి మిరాశీదారుదయిన అచ్చిరాజు నరశింగ్గరాయుడు యీ గ్రామంలో వుండే మూలస్తానేశ్వర స్వామి వారి ఆలయం జీర్ణోద్ధారం చేయించ్చి శ్రీ స్వామి వారిని పునః ప్రతిష్ఠ చేయించినాడు గన్కు యీ దేముని నిత్య నయివేద్య దీపారాధనలకు రామంన్నగారు కు ౧ భూమి యినాం యిప్పించ్చి దీపారాధనల్కు పండుగలకు సాలియానా జరుగడాన్కు వో అరు వరహాలు చొప్పున నిర్ణ

యిచ్చినారు తదనంతరం పయిన వ్రాసిన జగ్గయ్యగారి కొమారులయిన రాజా వెంకటాద్రి నాయుడు గారు ప్రభుత్వానకు వచ్చి అధికారము చేస్తూ ఫసలీ ౧౨౦౮ (1798 AD) ఆనంద్ద నామ సంవత్సర వైశాఖ మాసములో యీ గ్రామంలో యుండ్డే కేశవస్వామి వీరభద్ర స్వామి వాల్లకు ప్రతిష్ఠలు చేయించ్చి నిత్య నయివేద్య దీపారాధనలకు చేశిన వృత్తులు యినాములు :

౧ శ్రీ కేశవస్వామి వారికి
౧ శ్రీ వీరభద్ర స్వామి వారికి

౧౨..................—దీపారాధన పండుగలు మొదలయినవి సాలీనా జరుగగలందులకు.

౬ శ్రీ కేశవస్వామి వారికి
౬ శ్రీ వీరభద్రస్వామి వారికి

యీ ప్రకారంగ్గా నిన్నయం చేశి పభుత్వము చేస్తూ వున్నారు.
రిమాకు గ్రామం గుడికట్టు కుచ్చళ్ల ౨౦౨కి ఖునహాలు.

౨౻౨ గ్రామ కంఠాలు

౧ ౺ ౦ కసుబే మజుకూరు
౦ । ౨ పంగ్గులూరి వారికి పాలెం ౧కి గ్రామానకు తూర్పు
౦ ౺ ౦ కుక్కపల్లి వారి పాలెం గ్రామానకు ఆజ్ఞేయ భాగము
౦ ౦ ౨ గ్రామానకు దక్షిణ భాగం మారెడ్ల వారిపాలెం వ ౧కి
౦ ౦ ౨ మానికొండ్డ వారి పాలెను గ్రామాన్కు దక్షిణం
౦ ౦ ౨ గ్రామాన్కు నైరుతి భాగమంద్ధు పుల్లగాలపాడు అనేటి దిబ్బ
౦ ౦ ౨ మాలపల్లె

౨౻౨ వనం తోటలు ౮కి

౦ । ౨ గ్రామాన్కు దక్షిణ భాగమంద్ధు అచ్చిరాజు నరసింగరాయు తోట వ ౧కి
౦ । ౦ గ్రామాన్కు దక్షిణ కొమ్మ సానెమ్మ తోట వ ౧కి
౦ ౺ ౦ గ్రామానకు పశ్చిమం యర్రంశెట్టి వారి తోపు వ ౧కి
౦ ౺ ౦ గ్రామాన్కు వాయువ్య భాగమంద్ధు సంన్నె రామరాజు తోట వ౧కి
౦ ౦ ౨ గ్రామానకు వుత్తర భాగమంద్ధు అచ్చిరాజు అచ్చమ్మసాగుమానం పేరంటాలు తోపు ౧కి
౦ ౨ ౨ మన్నుపాటి ఆదిప్ప గ్రామానకు తూర్పు భాగం తూపు వ౧కి
౦ ౺ ౦ కుక్కపల్లి వారి పాలెం తూపునను మండ్డా పెరుమాళ్లు తూపు వ౧కి
౦ ౺ ౦ గ్రామానకు ఆజ్ఞేయ భాగమంద్ధునను పొలిమేర మీదను నాగేశ్వర నరసయ్య తోపు వ ౧కి

చెరువులు, కుంట్టలు

౦ ౻ ౦ గ్రామాన్కు నైరుతి భాగమంద్ధు అచ్చిరాజు వెంకటాచలం గారి చెరువు వ ౧కి
౦ । ౦ గ్రామాన్కు పడమట అచ్చిరాజు వెంగ్గన్న చల్లా కృష్ణంమ్మ పరాఖతు చెరువు వ ౧కి

| | |
|---|---|
| ....... | సదరహి చెరువుకు పశ్చిమం పొలిమేరలోగా గుండ్లవెల్లి పద్మనాభాచార్యుల గారి చెరువులు వ ౧ కి |
| ౦ ౦ ౽ | గ్రామాన్కు వాయువ్య భాగమంద్ధు కళ్ళివారు అనే రెడ్ల చెరువు వ ౧కి |
| ౦ ౦ ౽ | గ్రామాన్కు ఉత్తర భాగమంద్ధు బాకు కుంట్ట వ ౧కి |
| ౦ ౦ ౽ | గ్రామాన్కు యీశాన్య భాగమంద్ధు దండా పెరుమాళ్ళు చెరువు వ౧కి |
| ........ | సదరహి చెరువుకు యీశాన్య భాగమంద్ధు పొలిమేర మాదయ కుంట్ట వ ౧కి |
| ౦ ౦ ౽ | గ్రామాన్కు తూపుణ భాగమంద్ధు వంగులూరి అయ్యంన్న కుంట్ట |
| ౦ । ౽ | యీ చెరువుకు తూర్పు భాగమంద్ధు జొన్నలగడ్డ మల్లయ్యకుంట |
| ౦ ౦ ౽ | గ్రామాన్కు నైరుతి భాగమంద్ధు అయ్యేటి అక్కులు కుంట్ట వ ౧ కి |
| ౩ ౪ ౦ | గ్రామాన్కు పశ్చిమమందు మొదలుకొని తూర్పుకు వెళ్ళిపోయిన కప్పగంతుల వారు............... |
| ౧ | పోలేరు గ్రామానకు ఆజ్ఞేయం |
| ౧ ౪ ౦ | దొంక్కలు...కి |

గ్కా తతిమ్మాలు ౧౮౮౩ కి

యినాములు

| | |
|---|---|
| ౩ | శ్రీ స్వామి వార్లకు |
| ౧ | గుండవెల్లి పద్మనాభాచార్యులు |
| ౧ | శ్రీనుల వల్లు శాస్త్రుల్ల గారికి |
| ౦ ౪ ౦ | గుడివెంళ్ళ రామానుజా చార్యులు వారికి |
| ౦ ౪ ౦ | భట్రాజు గోవిందరాజులు |
| ౦ ౪ ౦ | అవ్వాం వెంక్కట్రామా దీక్షితులు |
| ౦ ౪ ౦ | గ్రామ పురోహితులు |
| ౦ ౪ ౦ | స్వామి వారి భజంత్రీలు |
| ౦ ౪ ౦ | వడ్ల కమల్లు |

౮

గాక నిలువ ౧౮౦౩

శెరి ౧౬౮౩

సావరం ౩

శ్రీముఖ సంవ్వత్సర బహుళ స్థిరవారము ది. ౨౩ (23) య్యేప్రియలు ఆ.న. ౧౮౧౩ (1813 AD) సంవత్సరము.

# భట్లు అన్నవరం

కైఫియ్యతు భట్లఅన్నవరం సంతు నాదెండ్ల తాలూకే చిల్కలూరిపాడు సర్కారు ముర్తుజాంన్నగరు యిలాకె మానూరి వెంకట నరసింహ్వారావు మయినరు జమీందారు సన్ ౧౨౨౭ ఫసలీ (1817 AD) యీ.........మజ్కూరి కరణాలు పచ్చుక నర్సరాజు యీ తాతయ్య వ్రాయించ్చినది.

పూర్వం జయ్యిపాడు ఖిలమయి వుండ్డగా మొగలాయీలో యీ స్తళమంద్దు పది కుచ్చళ్ళ ఖండ్రికెగా మేరకర్చి భట్టురాజుకు మాన్యంయిచ్చినందువల్ల తదారభ్యం భట్లఅన్న వరం అనె నామాంక్కితం యేర్పడ్డవి యీ గ్రామానికింన్ని పాకాలపాటి కరణాలె మిరాశీదాలున. యీ గ్రామం అంత్తా ఖిలపడి జ్యయ్యిన్నలువుంట్టూ వుంన్నారు. పూర్వం జయ్యిపాడు ఖిలమయి వుంన్నది. అంద్దుమీద పగిలిపోయ్ని కంధ్ధిపలయం వుంన్నది.

పచ్చుక నర్సరాజు వ్రాలు.

యీతాతయ్య వ్రాలు.

# బొప్పూడి

కైఫియ్యతు మౌజే బొప్పూడి పరగణే వినుకొండ్డ పాతికెవంటు తాలుకే రాజా వాశిరెడ్డి వెంక్కటాద్రినాయుడు బహదరు మంన్నెసులతాను సరకారు మృత్తుర్జాంన్నగరు స్న ౧౨౨౨ ఫసలీ (1812 AD).

యీ స్థలం పూర్వం బహు దుర్గ్గారణ్య ప్రదేశములు గన్క్క యీ పర్వతాగ్రమంద్ధు ఋషులు నివాసము చేశి తపస్సు చేసుకుంటూ వుందురు గన్క్క రుషి ప్రాధ్ధన చేతను శ్రీ వెంక్కటేశ్వర స్వామి వారు స్వయం వ్యక్తముగా అవతరించ్చినారు పూర్వ యుగముల యందు రుషుల చాత పూజింపబడుతూ వుంన్నారన్న వాడికె చాలా వుంన్నది. యిప్పటి కింన్ని యీ పర్వతమంద్ధు మహానుభావులయ్నిషు వంట్టి రుషులు ఆ పర్వతము యొక్క రహస్య ప్రదేశములయంద్ధు తపోనిష్ఠపలుపుతూ వుండ్డి నిశిరాత్రులయంద్ధు శ్రీ స్వాములవారిని పూజ చేశి వెళ్ళుతూ వుంట్టారు యీ ప్రకారం కొంద్ధరు పుణ్య పురుషులు అయినషు వంట్టివార్కి దరిశనం యివ్వడము కద్ధు గన్క్క యీ స్థలము పుణ్య స్థలమనిపించుకొంన్నది. కలియుగం ప్రవేశించ్చి తర్వాతను కరికాలచోడ కులమంద్ధు బుట్టిన బచ్చిదేవమహారాజు ప్రతాపవంత్తుడై ప్రభుత్వం వహించ్చి రాజ్యం చేస్తూ యీ స్థలాన్క్కు వచ్చి యిది మహాదివ్య స్థలమయినంన్ను శ్రీ వెంక్కటేశ్వర స్వామి వారి ప్రసాదలబ్ధుడైనంన్ను యిక్కడ నివాసం చేశి యీ స్థల మందున శ్రీ వెంక్కటేశ్వర స్వామి వారి పర్వతం చుట్టూ పట్నం నిర్మాణం చేయించ్చి శ్రీ వెంక్కటేశ్వర స్వామి వార్లకును ఆలయ ప్రాకార మంట్టపములు నిర్మాణం చేయించ్చి పర్వతం దిగువను వుత్తర భాగమంద్ధు విష్ణుస్తలం కట్టించ్చి శ్రీ చంన్న కేశవస్వామి వార్ని ప్రతిష్ఠ చేశి యీ స్వామి వారి దేవాలయాన్కి దక్షిణ భాగమంద్ధు శివస్థలం కట్టించ్చి శ్రీ మల్లేశ్వర స్వామి వారనే లింగమూర్తిని ప్రతిష్ఠ చేశి యీ వుభయ దేవస్థానముల్కు నిత్యోత్సవ, పక్షోత్సవ, మాసోత్సవ అయనోత్సవములు, సంవత్సరోత్సవములు బహు ప్రబలంగ్గా జరిగించ్చి యెల్లప్పుడు జరిగేటట్టుగా విశేషములయ్ని వృత్తి క్షేత్రములు కలుగ జేశ్ని వారై యీరాజు చాలాదినములు ప్రభుత్వము చేశెను. అదిమొదలుకొనింన్ని యీ గ్రామం బొబ్బిదేవ మహారాజు పురమనింన్ని అనంత్తరం బొప్పూడి అని నామధేయం యేర్పడ్డది. తదనంత్తరం యితని వంశీకులయ్ని స్వస్తిశ్రీ సమధిగత పంచ్చమహారవ శబ్దానేక ధవళ ఛత్ర చామర వ్యజనాదిక మహారాజు చరణ సరోరుహ విహారవిలోచన ప్రముఖాఖిల పృధ్వీశ్వర కావేరీతీర కరికాల కులరత్న ప్రతీపాహితకుమారాంక్కుశ శ్రీ మన్మహా మండ్డలేశ్వర గంన్న చోడ నరదేవ చోడదేవ మహాచోడ భీమ మహీ పాలేస్థిత కంమ్మ రాష్ట్ర కూట ప్రముఖానేక కుటుంబ్బేసంద్ధాన సమాహూయ మంత్రి పురోహిత సేనాపతి యువరాజ సామకర మిత్ర సామంత్తపుత్రకుళత్రాధ్యక్ష మిత్రమాజ్ఞా పయితి యశః

(గ॥ స్వస్తి సముధిగత పంచమహారవ శబ్దానేక ధవళ ఛత్ర చామరవ్య జనాధిక మహారాజ చరణ సరోరుహ : విహార విలోచన ప్రముఖా ఖిల పృధ్వీశ్వర కావేరీతీర కరికాల కులరత్న; ప్రతీపాహిత కుమారాంకుశ; శ్రీ మన్మహామండలేశ్వర గన్నచోడ, నరదేవచోడ దేవ మహాచోడ భీమ మహీపాలాధిష్ఠిత కమ్మరాష్ట్రికూట ప్రముఖానేక కుటుంబేన సంధానః. సమాహూయ మంత్రి పురోహిత సేనాపతిః, యువరాజ సామకర మిత్ర సామంత పుత్రకళ త్రాధ్యక్ష మి తమాజ్ఞా పయతిసు యశాః ॥

తా॥ మంగళమగు గాక! పంచమహారావములు- (మంగళ వాద్యములు) మొదలైన శబ్దములతో గూడిన మహారాజుల పాదపద్మములతో నలంకరింపబడినవాడును, ఎల్లప్పుడు విహారించుచున్న పృధ్వీపతులుగలవాడును, కావేరీ నదియందలి తీరభూముల పాలించు కరికాల చోడకులరత్నమైనట్టియు, శత్రురాజులకంకుశమైనట్టియు, మహామండలేశ్వరులైన గన్నె చోడాది చోడ రాజుల కుటుంబముతో సంబంధ బాంధవ్యము గలవాడునైన వాడై యశస్వంతు డగు యాగన్నెచోడుడు సమస్తమంత్రి పురోహితాదులను సాదరముగ బిలిచినవాడై )

శ్రీ పెనుగొండ్డా ఖావిఖాత మహిత స్వాస్థవ్య విశారద ధ్యాయ శ్రీమాణ భీమనాయక నిజాన్వయ దై వర్ధిణకనద నదీ సుధాకరః పూధచోతి రఖిలా తల ధర్మ కర్మత తయాదయా పగః । పాత్ర సౌత్క్యత సర్వసంప్రవ త్రిణదమః ప్రభావః శాశ్వితానేక వాపీ కూప నిర్మితో రుసరాలయః, తపస్పోట నానాభీలగాత్రె ధాత్రీ పధికోత్పంన్న సర్వత్రాత్ నంన్న సత్రః గురుస్స పూజ యాతాం తనయావత్ ధన కనక సమృష్టాష్టక సమశిద కీత్రిణ నిజపుంజలజ శ్రీ భాస్కర ధైర్య శౌర్యః సుమహిత మహిమనా మార్జితో గంణ్యో ధంన్యః త్రిభువన ధీనధీన గాత్రజః. శ్రీ మతుతయా సత్య పదాన్యస్య శ్రీ చోడనాఖ్య స్య దివం శాంవరిష్ఠోః సుతోః ప్రశిధోభువి భీమ నళపతిః పోలనార్సః, జలజాబ్ధినార్యః ధర్మాళంక్కరణః, శర్మయ జాంక్కర జితాలంకృతయః, హరిహర చరణసపర్యా చర్యపర్యయ చారు చేతోగలయః గన్నచోడ భూపాలః".

(గ॥ శ్రీ పెనుగొండాఖ్యా విఖ్యాత మహిత స్వాస్థ్యః, వ్యవహార విశారధః, శ్రీమాన్ భీమనాయక నిజాన్వయ- సంవర్ధిత నదనదీసుధాకరః- ఊధ భూతిః- అఖిలామలధర్మ కర్మ పరతయా దయాపరః- పాత్ర సాణ్కృత సర్వసం పత్ప్రదః- మహాప్రభావః శాశ్వతానేక వాపీకూపనిర్మితోరు సరాలయః ॥)

తపస్స్ఫుటనాభీలగాత్రో దాత్రీ పధికోత్పన్న సర్వత్రాన్న సత్రః గురుస్స పూజయతాం వరః, యావద్ధనక నక సమృద్ధోఽష్టక సమిద్ధ కీర్తిః, నిజపుర జలజ శ్రీ భాస్కర ధైర్య శౌర్యః, సుమహిత మహిమ్నార్జితో గణ్య ధన్యః. త్రిభువనదీనాధీన గాత్రః, శ్రీ మత్రయా సత్యపదాన్యస్య శ్రీ చోడ నాఖ్యస్య వంశాతి వరిష్ఠోః సుతః ప్రసిద్ధో భువి భీమ నరపతిః పోలినార్యః, జలజాబ్జ సూర్యః, ధర్మాలంకరణః, కర్మయజాం, కరజితాలంకృతికః, హరి హరచరణ సపర్యాచర్య పర్యయ చారుచేతో విలయః గన్నెచోడ భూపాలః ॥

తా॥ ఐదు విధములగు మంగళవాద్యములతోడను, ఛత్ర చామరాందోళికాది రాజ భోగములతో నొప్పారెడి భయంకర దేహుడును, ధాత్రి (భూమి) యందున్న బాటసారుల కన్న సత్రము వంటివాడును, పూజ్యులకు గూడ పూజ్యుడును, ధనకనకాదులచే వృద్ధిబొందిన కీర్తిగలవాడును, తన గ్రామమును సరోవరమునకు సూర్యునివంటివాడును, గొప్ప మహిమచే నాశ్రింపబడిన ధన్యుడును, మూడు లోకములందలి దీనులవశ మొనర్చిన శరీరము గలవాడును, ధనమధికముగనుండుటచే సత్యసంధుకనిపించుకొన్న చోడ వంశతిలకుడును, అగు భయంకర మూర్తి ప్రోలచక్రవర్తి- ఆ వంశమనెడు పద్మాకరము నాకు భాస్కరుని వంటివాడును, కార్మికులలో (సత్కార్మానుష్ఠానపరులకు) ధర్మమూర్తియు, హరిహరుల సేవా పరాయణుడగు గన్నెచోడ మహారాజాకడు యను సార్ధక బిరువాంక్కితులు ప్రసిద్ధిపడశి ప్రభుత్వం చేస్తూ శ్రీ కేశవస్వామి వార్కి సూరనగుంట్ట పాటి గ్రామంలోను పది పుట్ల భూమి ధారాగ్రహితం చేశెను. ఇందుకు శ్లోకము :

శ్లో॥ శ్రీ శాలే శకవత్సరే నిధిదివి వ్యోమ క్షమా
సౌంజ్ఞికే, కార్తీకాక్యాంగ్రహణాధీ పాన్య నృపతే
శ్రీ గన్న చోడేసుధిగ్రామేసూదనపాటి నామ్మి దశకే
భూమిం తదా ఖండకై తస్మా దేవతయా త్రీ లోక గురవే
శ్రీ కేశవాయాదదాత్.

శ్లో॥ శ్రీ శాలేశ్శక వత్సరే నిధి దివివ్యోమ
క్షమాసంజ్ఞికే కార్తిక్యాం గ్రహణె౽ ధిపో౽ న్యనృపతేః
శ్రీ గన్నెచోడస్సుధీః గ్రామే సూదన పాటి నామ్ని
దశకే భూమింత దాఖండకిం- తస్మాద్దేవత యాత్రి
లోక గురవే శ్రీ కేశవాయాదదత్ ॥

తా॥ శాలివాహన శక వత్సరములు- 1009కి సరియగు చాంద్రమాన వత్సర క్షయ నామక కార్తీక శుద్ధ పూర్ణిమాగ్రహణ కాలమందు- సామంతరాజులకు రాజైన గన్నెచోడ రాజు సూదనపాటి గ్రామమున దేవతగా నెలకొన్న కేశవస్వామికి సమర్పించెను.)

అని యీ ప్రకారంగ్గా స్వస్తిశ్రీ శాలివాహన వరుషంబులు ౧౦౦౯ (1087 AD) అగునేటి కార్తీక బ॥ 30 రోజున గంన్నచోడ మహారాజులుంగ్గారు, సూరనగుంట పాటి గ్రామంలో పది పుట్లభూమి త్రిలోక గురువైనఘవంట్టి శ్రీ కేశవస్వామి వారికి ధారాగ్రహితం చేశి యేతత్ధ్రమం శిలాశాసనం మీద లిఖింప్పచేశిచేనారు.

వడ్డెరెడ్డి కన్నాటక్క ప్రభుత్వములు ౧౫౦౦ శకం (1578 AD) వర్కు జరిగిన తర్వాతను మొగలాయి ప్రభుత్వము వచ్చెను గనుక్క పూర్వపు రాజులు నిర్ణయించ్చిన స్వామివార్లకుయొక్క బహకీ (బహులు) స్వాస్త్యములు జప్తు చేస్కుని నిత్య నైవేద్య దీపారాధనల్కు మొగలాయి వారు నిర్ణయించ్చి నుచ్చేశ్రు.

౫ శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి

౨ ౪ ౦ శ్రీ చంన్నకేశవస్వామి వారికి

౨ ౪ ౦ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి

౧ ౦

యినాములు యిప్పించి తమరు చేశే వ్యవహారాన్కు సరకారు సముతు బంద్దీలు చేశి దేశముఖ దేశపాండ్యాలు మొదలయ్ని బారాముత సద్దీ హోదాలు యేర్పరచి పాదుషావారు అమాని మాఖ్లియ్యతు జరిగించే యడం దేశముఖులయ్ని రామరాజు వారి తోటి విరోధమున గురించ్చి పరగణా దేశముఖ పాండ్యాలయ్ని భాస్కరుని వారు గుంట్టుపల్లివారు బెల్లంకొండ పరగణా జమీద్దారీ చేస్తూ మలారాజు సూరంన్న గార్ని తీస్కుని వచ్చిరి గన్కు ఆయన అధికారం చేస్తూ సర్కారుకు తాహదు పైకం బాకీ వున్నందున్న అర్ధతొందరము గురించి వినుకొండ్డ శీమలో పాతికె వూళ్ళు వంట్లు చేశి వాశిరెడ్డి చంద్రమౌళి గార్కి విక యించ్చి యిచ్చిరి గన్కు యీ గ్రామం పాతికెవంట్టులో చేరినందున్న చంద్రమౌళిగారు బొప్పూడి అంన్నవరం రెండ్డు గ్రామాదులు సర్కారు మజ్కూరువారులయ్ని చిల్కలూరిపాటి తాలూకా జమీదారులయ్ని మానూరి వెంకన్న పంత్తులుగార్కి మనవర్తీ కింద్ద యిచ్చి సదరహి చంద్రమౌళిగారు పెదరామలింగ్గంన్నగారు, నరసన్నగారు, సూరన్నగారు, చినసరసన్నగారు, చిన రామలింగ్గంన్నగారు, జగ్గయ్యగారు, రామంన్నగారు, రాజావెంకటా ది నాయుడుగారు స్న ౧౧౯౭ ఫసలీ (1787 AD) వరకు మొదలాయీ అములు ఆఖరు వర్కు జరిగించ్చినారు గన్కు సదరహి వెంకంన్న పంత్తులుగారు అప్పాజీపంత్తులు వెంకట్రాయునింగారు వెంకటకృష్ణుంగ్గారు నర్సన్నగారు, యీ గ్రామాన్కు ప్రభుత్వము చేశినారు. సదరహీ ఫసలీలో నవాబు నిజాం మల్లిఖాను బహద్దురు సుబేదర్కరుగారు యీ మృత్తుజాంన్నగరు సర్కారు కుంఫిణీవారి అధీనం చేశిరి గన్కు మూడు సంవ్వత్సరములు అమానీ చేశి తదనంత్తరం జమీదార్ల పరం జేసిరి గన్కు స్న ౧౨౦౧ ఫసలీ (1791 AD) లగాయతు రాజా వెంకటాద్రినాయుడు గారు మాఖ్లియ్యతు చేసుకుంట్టూ వుంన్నారు.

యీ గ్రామాన్కు కరిణీక స్తితి సంప్రతులు ౨కి బొప్పుడి వారి సంప్రతి ౧ తుమ్మలకుంట్ల వారి సంప్రతి ౧ యింన్కు భాగ నిర్నయం వీసాలు ౪౦కి భారద్వాజ గోతుృలయ్ని బొప్పూడి వార్కి సంపృతి ౧కి కౌండిన్యస గోతృలయిన తుమ్మలకుంట్ల వారికి సంప్రతి ౧కి ౧౨ యీ ప్రకారంగ్గా భాగభోగాలు చెల్లుతూ వుంన్నది.

స్న ౧౧౭౭ ఫసలీ (1767 AD)లో పూర్వం శా ౧౬౦౯ శక (1687 AD)మందు వచ్చిన క్షయ సంవత్సరము యొక్క మహా క్షామమును గురించ్చి మజుకూరిలో వుంన్న శ్రీ చంన్నకేశవ మల్లేశ్వర స్వామి వార్లకు పూజా నమస్కారములు జర్గక దేవస్తానములు

ఖిలపడి యుండ్డెగన్కు మజుకూరి మిరాశీదారుడయిన బొప్పూడి రాజంన్న ఆలయములు జీర్ణోద్ధారములు చేయించి ప్రాకారమంటపములు కట్టించి స్న ౧౧౭౭ ఫసలీ (1767 AD) సర్వధారీనామ సంవత్సర వైశాఖ శుద్ధ ౧౫ రోజున పునః ప్రతిష్ఠలు చేశి కళ్యాణోత్సవములు మొదలయినవి జరిగించ్చి శ్రీ స్వామి వాల్లకు నిత్యనయివేద్య దీపారాధనలు జరగడాన్కు దివాణం వారితో చెప్పి చేయించ్చిన వసతులు.

౦ ౪ ౦ శ్రీ కేశవస్వామి వారికి

౦ ౪ ౦ శ్రీ మల్లేశ్వరస్వామి వారికి

౧ శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి

రిమార్కు గ్రామగుడికట్టు కుచ్చళ్ళు ౯౩కి మిన్హాలు.

౧ ౪ ౦ గ్రామకంఠం మాలపల్లె సముతు

౧ ౻ ౦ తోటలు ౪కి.

౦ ౪ ౦ మానూరి వెంకట్రామరాజు గారి తోట వ ౧కి

౦ । ౦ బొప్పూడి రాజంన్న తోట వ ౧కి

౦ । ౦ గోపాళం యల్లప్ప తోట వ ౧కి

౦ ౻ ౦ తోట అమృతయ్య తోట వ ౧కి

౧ ౻ ౦ చెరువులు కుంట్లు ౮కి.

౦ । ౨ మానూరి వెంకట్రాయునింగ్గారి చెరువు కుంట్ట వ ౧కి

౦ ౦ ౨ కొప్పురపు మంగ్గంమ్మ కుంట్ట ౧కి

౦ ౦ ౨ స్వాములవారి కుంట్ట వ ౧కి

౦ ౦ ౨ గోరంట్ల చంద్రప్ప కుంట వ ౧కి

౦ । ౦ కోమటి కుంట్ట వ ౧కి

౦ । ౦ కాణాయ కుంట వ ౧కి

౦ ౦ ౨ భూదన కుంట్ట వ ౧కి

౦ । ౨ —రో....గక కుంట్ట వ ౧కి

౧ ౦ కొండ్డలు

౧ ౩ హోగేరు

౨ చవిటి దిబ్బలు

| | | |
|---|---|---|
| ౨ | డొంక్కలు | |
| ౬ । ౦ | యినాములు | |
| | ౨ | శ్రీ స్వామి వాల్లకు సదరు వ్రాశిన ప్రకారం |
| | ౦ ౪ ౦ | స్వాముల వారికి... |
| | ౦ । ౦ | వులవల వెంక్కట నరసావధానులకు |
| | ౦ । ౦ | నల్లా వెంక్కటనర్సు |
| | ౧ ౪ ౦ | కరణాలకు |
| | ౦ ౪ ౦ | గ్రామ పురోహితులు గబ్బెట బ్రహ్మ జోశ్యుల గారికి |
| | ౦ ౪ ౦ | వడ్ల కమ్మల్లకు |
| | ౦ ౪॥ ౦ | నిమ్మతోట మారంకు........ |
| ౮ ౦ । ౦ | గ్కా తతిమ్మా | శెరి ౮౨౪॥౦ సావరం ౨ |

శ్రీ ముఖ నామ సంవ్వత్సర చైత్ర బ॥ ౬ స్థిరవారం ది. ౨౩ (23) యిప్రెయిలు ఆ. స. ౧౮౧౩ (1813 AD) సంవత్సరం.